ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
రాష్ట్ర ఆడిటు శాఖ

సంపుటి -2

# 2003-2004 సంవత్సరపు మున్సిపాలిటీల, వ్యవసాయ మార్కెటు కమిటీల మరియు జిల్లా గ్రంథాలయ సంస్థల ఖాతాల పై ఏకీకృత ఆడిటు మరియు సమీక్షా నివేదిక

సంచాలకులు, రాష్ట్ర ఆడిటు శాఖ,
ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు

# ముందు మాట

2003-04 సంవత్సరపు ఆడిటు సమీక్షా నివేదిక రెండు సంపుటములుగా తయారు చేయడమైనది.

సంపుటి-1 - పంచాయితీ రాజ్ సంస్థలు

సంపుటి- 2 - మున్సిపాలిటీలు,
వ్యవసాయ మార్కెటు కమిటీలు మరియు
జిల్లా గ్రంధాలయ సంస్థలు.

రెండు సంపుటములు స్వతంత్రముగా మరియు సమగ్రంగా రూపొందించబడివి. మొదటి సంపుటము ను పార్టు-ఎ మరియు పార్టు-బి గా విభజించడమైది. పార్టు-ఎ పంచాయితీ రాజ్ సంస్థలకు సంబంధించిన ఉపోద్ఘాతము మరియు కొన్ని ఎంపిక చేసిన ఆడిటు అభ్యంతరములు కలిగి ఉంటుంది. ఆడిటు అభ్యంతరములు 19 నిర్దిష్ట వర్గములుగా వర్గీకరించబడినవి. పార్టు-బి ఆడిటు చేయబడిన ఖాతాలకు సంబంధించి ఖాతాల పద్దుల వారీ పట్టికలను మరియు అభ్యంతరముల పట్టికలను కలిగి యుంటుంది.

రెండవ సంపుటములో 3 భాగములు కలవు.

భాగము - 1 మున్సిపాలిటీలు
భాగము - 2 వ్యవసాయ మార్కెటు కమిటీలు
భాగము - 3 జిల్లా గ్రంధాలయ సంస్థలు

ప్రతి భాగములో పార్టు-ఎ మరియు పార్టు-బి కలవు. పార్టు - ఎ సంస్థను గురించిన పరిచయము మరియు 19 నిరిష్ట భాగములుగా వర్గికరించబడిన అభ్యంతరములలో కొన్ని ఎంపిక చేసిన అభ్యంతరములు కలిగి ఉంటుంది. పార్టు-బి ఆడిటు చేయబడిన ఖాతాలకు సంబంధించి ఖాతాల పద్దుల వారీ పట్టికలను మరియు అభ్యంతరముల పట్టికలను కలిగి యుంటుంది.

# విభాగము - I

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
రాష్ట్ర ఆడిటు శాఖ

# 2003-2004 సంవత్సరపు మున్సిపాలిటీ ఖాతాల పై ఏకీకృత ఆడిటు మరియు సమీక్షా నివేదిక

సంచాలకులు, రాష్ట్ర ఆడిటు శాఖ,
ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు

విషయ సూచిక

## పార్టు- ఎ


| వరుస సంఖ్య | విషయం | పేజీ సంఖ్య |
|---|---|---|
| I. | ప్రవేశిక | ii |
| II. | సింహావలోకనము | iii |
| 1. | ఉపోద్ఘాతము | 1 |
| 2. | ఆడిటు పరిస్థితి | 2 |

కేటగిరీ వారీగా కొన్ని ఎంపిక చేసిన ఆడిటు ఆభ్యంతరములు 3-84


## విషయ సూచిక
## బి - భాగం


| పట్టిక సంఖ్య | విషయము | పుట సంఖ్య |
|---|---|---|
| 1. | ఆడిట్ల స్థితిని తెలిపే ఏకీకృత పట్టిక | 85 |
| | 1. జిల్లాల వారీగా మునిసిపాలిటీల ఆడిటు స్థితిని తెలిపే పట్టిక | 86 |
| 2 | 2003-04 సంవత్సరానికి మునిసిపాలిటీల వసూళ్లు, వ్యయాలను తెలిపే ఏకీకృత పట్టిక | 87 |
| | 1 వసూళ్లు, వ్యయాల ఏకీకృత పట్టిక (జిల్లాల వారీగా) | 88 |
| | 2. సాధారణ నిధుల క్రింద మునిసిపాలిటీల వసూళ్లు, వ్యయాలను తెలిపే ఏకీకృత పట్టిక | 89 |
| | 3. లైటింగు అకౌంటు క్రింద మునిసిపాలిటీల వసూళ్లు, వ్యయాలను తెలిపే ఏకీకృత పట్టిక | 90 |
| | 4. విద్యా నిధుల పద్దు క్రింద మునిసిపాలిటీల వసూళ్లు, వ్యయాలను తెలిపే ఏకీకృత పట్టిక | 91 |
| | 5. నీటి సరఫరా మరియు డ్రైనేజీ అకౌంటు క్రింద మునిసిపాలిటీల వసూళ్లు, వ్యయాలను తెలిపే ఏకీకృత పట్టిక | 92 |
| | 6. టౌను ప్లానింగు అకౌంటు క్రింద మునిసిపాలిటీల వసూళ్లు, వ్యయాలను తెలిపే ఏకీకృత పట్టిక | 93 |
| | 7. డిపాజిట్లు అకౌంటు క్రింద మునిసిపాలిటీల వసూళ్లు, వ్యయాలను తెలిపే ఏకీకృత పట్టిక | 94 |
| | 8. అడ్వాన్సుల అకౌంటు క్రింద మునిసిపాలిటీల వసూళ్లు, వ్యయాలను తెలిపే ఏకీకృత పట్టిక | 95 |
| | 9. పింఛను నిధి అకౌంటు క్రింద మునిసిపాలిటీల వసూళ్లు, వ్యయాలను తెలిపే ఏకీకృత పట్టిక | 96 |
| | 10. ప్రావిడెంటు ఫండు అకౌంటు క్రింద మునిసిపాలిటీల వసూళ్లు, వ్యయాలను తెలిపే ఏకీకృత పట్టిక | 97 |
| 3. | 2003-04 సంవత్సరములో మునిసిపాలిటీలకు మంజూరు కాబడిన ప్రభుత్వ గ్రాంట్లు | 98 |

| | | |
|---|---|---|
| | వాని వినియోగపు వివరములు | |
| | 1. టీచింగు గ్రాంటు కు సంబంధించిన ఆదాయ వ్యయములను తెలిపే ఏకీకృత పట్టిక | 99 |
| | 2. నెహ్రూ రోజ్గార్ యోజన గ్రాంటు కు సంబంధించిన ఆదాయ వ్యయములను తెలిపే ఏకీకృత పట్టిక | 100 |
| | 3. పరిసరాల అభివృద్ధి స్కీము గ్రాంటు కు సంబంధించిన ఆదాయ వ్యయములను తెలిపే ఏకీకృత పట్టిక | 101 |
| | 4. చిన్న, మధ్య తరహా పట్టణ అభివృద్ధి గ్రాంటు కు సంబంధించిన ఆదాయ వ్యయములను తెలిపే ఏకీకృత పట్టిక | 102 |
| | 5. మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమం గ్రాంటు కు సంబంధించిన ఆదాయ వ్యయములను తెలిపే ఏకీకృత పట్టిక | 103 |
| | 6. మురికివాడల అభివృద్ధి గ్రాంటు కు సంబంధించిన ఆదాయ వ్యయములను తెలిపే ఏకీకృత పట్టిక | 104 |
| | 7. కరువు మరియు వరద నివారణ గ్రాంటు కు సంబంధించిన ఆదాయ వ్యయములను తెలిపే ఏకీకృత పట్టిక | 105 |
| | 8. లో కాస్టు పారిశుధ్య స్కీము గ్రాంటు కు సంబంధించిన ఆదాయ వ్యయములను తెలిపే ఏకీకృత పట్టిక | 106 |
| | 9. మాస్టరు ప్లాను గ్రాంటు కు సంబంధించిన ఆదాయ వ్యయములను తెలిపే ఏకీకృత పట్టిక | 107 |
| | 10. అర్బను పావర్టీ అల్లీవియేషను గ్రాంటు కు సంబంధించిన ఆదాయ వ్యయములను తెలిపే ఏకీకృత పట్టిక | 108 |
| | 11. జన్మ భూమి గ్రాంటు కు సంబంధించిన ఆదాయ వ్యయములను తెలిపే ఏకీకృత పట్టిక | 109 |
| | 12. అసెంబ్లీ/ పార్లమెంటు నియోజక వర్గ అభివృద్ధి నిధి గ్రాంటు కు సంబంధించిన ఆదాయ వ్యయములను తెలిపే ఏకీకృత పట్టిక | 110 |
| 4. | 2003-04 సంవత్సరంలో లేవనెత్తిన ఆడిటు అభ్యంతరములను తెలియ చేసే పట్టిక. | 111 |
| 5. | 2003-04 సంవత్సరానికి మునిసిపాలిటీల విషయంలో ఆడిటు అభ్యంతరములసంఖ్యను (వర్గాల వారీగా), అందుకు సంబంధించిన మొత్తములను తెలియ చేసే పట్టిక. | 112 |
| | 5(1) లెక్కలలో అంకెల తేడాలు పై తలెత్తిన ఆడిటు అభ్యంతరములసంఖ్యను, మొత్తములను తెలియ చేసే పట్టిక. | 113 |
| | 5(2). కేటాయింపును మించి గ్రాంట్లు/ నిధులు అధికంగా వినియోగించడం పై ఆడిటు అభ్యంతరములసంఖ్యను, మొత్తాలను తెలియచేసే పట్టిక. | 114 |
| | 5(3) గ్రాంట్లు / నిధుల మళ్లింపు పై ఆడిటు అభ్యంతరములసంఖ్యను, మొత్తములను తెలియ చేసే పట్టిక. | 115 |
| | 5(4) రద్దు కాదగు తేదీకి ముందుగా నిధులు/గ్రాంటులను వినియోగించక పోవడం పై ఆడిటు అభ్యంతరములసంఖ్యను, మొత్తాలను తెలియ చేసే పట్టిక. | 116 |
| | 5(5) నిధులు/గ్రాంటులను సక్రమంగా వినియోగించక పోవడం పై ఆడిటు అభ్యంతరములసంఖ్యను, మొత్తాలను తెలియ చేసే పట్టిక. | 117 |
| | 5(6). బకాయిలు వసూలు చేయకపోవడం పై ఆడిటు అభ్యంతరముల సంఖ్యను, మొత్తాలను తెలియ చేసే పట్టిక. | 118 |
| | 5(7). అడ్వాన్సుల పెండింగు సర్దుబాటు పై ఆడిటు అభ్యంతరముల సంఖ్యను, మొత్తాలను తెలియ చేసే పట్టిక. | 119 |

| | | |
|---|---|---|
| | 5(8). నియమ ఉల్లంఘన పై ఆడిటు అభ్యంతరముల సంఖ్యను, మొత్తాములను తెలియ చేసే పట్టిక. | 120 |
| | 5(9) వోచర్లు, జీతభత్యముల నుండి కంటింజెంట్ బిల్లుల నుండి తగ్గించిన మొత్తాన్ని సదరు ఖాతాలకు జమ చేయక పోవడంపై ఆడిటు అభ్యంతరముల సంఖ్యను, మొత్తములను తెలియ చేసే పట్టిక. | 121 |
| | 5(9)(1) తగ్గింపులు జమ చేయక పోవడం / మినహాయించిన ఆదాయపు పన్ను జమ చేయక పోవడం/ కొంత మేరకే జమ చేయడం పై ఆడిటు అభ్యంతరముల సంఖ్యను, మొత్తములను తెలియ చేసే పట్టిక. | 122 |
| | 5(9)(2). తగ్గింపులు జమ చేయక పోవడం/ మినహాయించిన అమ్మకపు పన్ను జమ చేయక పోవడం/ కొంత మేరకే జమ చేయడం పై ఆడిటు అభ్యంతరముల సంఖ్యను, మొత్తములను తెలియ చేసే పట్టిక. | 123 |
| | 5(9)(3)తగ్గింపులు జమ చేయక పోవడం/ మినహాయించిన సీనరేజి ఛార్జీలను జమ చేయక పోవడం/ కొంత మేరకే జమ చేయడం పై ఆడిటు అభ్యంతరముల సంఖ్యను, మొత్తములను తెలియ చేసే పట్టిక. | 124 |
| | 5(9)(4). తగ్గింపులు జమ చేయక పోవడం/మినహాయించిన జి.ఐ.ఎస్. జమ చేయక పోవడం/ కొంత మేరకే జమచేయడం పై ఆడిటు అభ్యంతరముల సంఖ్యను, మొత్తములను తెలియ చేసే పట్టిక. | 125 |
| | 5(9)(5). తగ్గింపులు జమ చేయక పోవడం/మినహాయించిన ఎ.పి.జి.ఎల్.ఐ. జమ చేయక పోవడం/ కొంత మేరకే జమ చేయడం పై ఆడిటు అభ్యంతరముల సంఖ్యను, మొత్తములను తెలియ చేసే పట్టిక. | 126 |
| | 5(9)(6)తగ్గింపులు జమ చేయక పోవడం/ మినహాయించిన జి.పి.ఎఫ్. జమ చేయక పోవడం/ కొంత మేరకే జమ చేయడం పై ఆడిటు అభ్యంతరముల సంఖ్యను, మొత్తములను తెలియ చేసే పట్టిక. | 127 |
| | 5(9)(7) ఉద్యోగ సంక్షేమ నిధి మినహాయింపక పోవడం పై ఆడిటు అభ్యంతరముల సంఖ్యను, మొత్తములను తెలియ చేసే పట్టిక. | 128 |
| | 5 (9)(8) యితర తగ్గింపులు అనగా, మ్యారేజి అడ్వాన్సు, గృహ నిర్మాణ అడ్వాన్సు, మొదలైనవి, జమ చేయక పోవడం/ కొంత మేరకే జమ చేయడం పై ఆడిటు అభ్యంతరముల సంఖ్యను, మొత్తములను తెలియ చేసే పట్టిక. | 129 |
| | 5(9)(9). ఆదాయపు పన్ను మినహాయింపక పోవడం పై ఆడిటు అభ్యంతరముల సంఖ్యను, మొత్తములను తెలియ చేసే పట్టిక. | 130 |
| | 5(9)(10). అమ్మకపు పన్ను మినహాయింపక పోవడం పై ఆడిటు అభ్యంతరముల సంఖ్యను, మొత్తములను తెలియ చేసే పట్టిక. | 131 |
| | 5(9)(11) సీనరేజి ఛార్జీలు మినహాయింపక పోవడం పై ఆడిటు అభ్యంతరముల సంఖ్యను, మొత్తములను తెలియ చేసే పట్టిక. | 132 |
| | 5(9)(12) జి.ఐ.ఎస్. మినహాయింపక పోవడం పై ఆడిటు అభ్యంతరముల సంఖ్యను, మొత్తములను తెలియ చేసే పట్టిక. | 133 |
| | 5(9)(13) ఎ.పి.జి.ఎల్.ఐ. మినహాయింపక పోవడం పై ఆడిటు అభ్యంతరముల సంఖ్యను, మొత్తములను తెలియ చేసే పట్టిక. | 134 |
| | 5(9)(14) ఉద్యోగ సంక్షేమ నిధి మినహాయింపక పోవడం పై ఆడిటు అభ్యంతరముల సంఖ్యను, మొత్తములను తెలియ చేసే పట్టిక. | 135 |
| | 5(9)(15). యితర తగ్గింపులు అనగా, మ్యారేజి అడ్వాన్సు, గృహ నిర్మాణ అడ్వాన్సు, | 136 |

| | | |
|---|---|---|
| | మొదలైనవి, మినహాయింపక పోవడం పై ఆడిటు అభ్యంతరముల సంఖ్యను, మొత్తములను తెలియ చేసే పట్టిక. | |
| | 5(9)(16). గ్రంధాలయ రుసుము వసూలు చేసి జిల్లా గ్రంధాలయ సంస్థలకు జమ చేయక పోవడం పై ఆడిటు అభ్యంతరముల సంఖ్యను, మొత్తములను తెలియ చేసే పట్టిక. | 137 |
| | 5(10). రికార్డులు చూపించకపోవడం పై ఆడిటు అభ్యంతరముల సంఖ్యను, మొత్తములను తెలియ చేసే పట్టిక. | 138 |
| | 5(11). దుర్వినియోగము పై ఆడిటు అభ్యంతరముల సంఖ్యను, మొత్తములను తెలియ చేసే పట్టిక. | 139 |
| | 5(12). అధికంగా చెల్లించడం పై ఆడిటు అభ్యంతరముల సంఖ్యను, మొత్తాలను తెలియ చేసే పట్టిక. | 140 |
| | 5(13). అనవసర/వృధా ఖర్చులు పై ఆడిటు అభ్యంతరముల సంఖ్యను, మొత్తాలను తెలియ చేసే పట్టిక. | 141 |
| | 5(14). లెఖ్ఖకు అందని కేసులు (మొత్తంలో తరుగు/ స్టోర్‌లోని వస్తువులు) పై ఆడిటు అభ్యంతరముల సంఖ్యను, మొత్తాలను తెలియ చేసే పట్టిక. | 142 |
| | 5(15). యుటిలైజేషన్ సర్టిఫికేట్లను పెండింగులో పెట్టడం పై ఆడిటు అభ్యంతరముల సంఖ్యను, మొత్తాలను తెలియ చేసే పట్టిక. | 143 |
| | 5(16). ఇతరముల పై ఆడిటు అభ్యంతరముల సంఖ్యను, మొత్తాలను తెలియ చేసే పట్టిక. | 144 |
| | 5(17). అందుకొన్న డిమాండు డ్రాఫ్టులు/ చెక్కులు/ బ్యాంకుల చెక్కులు మొదలైనవి సకాలంలో సొమ్ము చేసుకొనక పోవడం పై ఆడిటు అభ్యంతరముల సంఖ్యను, మొత్తాలను తెలియ చేసే పట్టిక. | 145 |
| 6. | 31.3.2005 తేది నాటికి మిగిలిన ఆడిటు అభ్యంతరములను తెలిపే పట్టిక | 146 |


## ప్రవేశిక

ఆంధ్రప్రదేశ్ శాసన సభచే ఆమోదించబడిన రాష్ట్ర ఆడిటు చట్టం 1989 ద్వారా రాష్ట్ర ఆడిటు శాఖ డైరెక్టరు (గతంలో లోకల్‌ఫండ్ ఆడిటు డైరెక్టరుగా పిలువబడిరి) కు పట్టణ స్థానిక సంస్థలయిన మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పోరేషనుల ఆడిటు నిర్వహించుటకు అధికారము యివ్వబడినది. గతంలో ప్రభుత్వ ఉత్తర్వుల ద్వారా సదరు ఆడిటు నిర్వహించడమైనది.

§·«µÛë ™º˜¿ ª·ù ™Ê§Æ ¶Û§¶¿ ¡É œÆ¨»¡¹þ¶ ¬µ§¬µá¨ ±Î¬µ¿Û ™º˜¿þ¶¿

œ¶†¶¿¡µ§º §ºá ¶ ¬µ§Ô¶œ¶ð§¶Ô¶¿¿¨Í þº§¶íÔº·³·à§¶¿.

ఆడిటు సమయంలో గమనించిన వివిధ ఆడిటు అభ్యంతరముల నివేదిక సంస్థల వారీగా సంబంధిత కార్యనిర్వాహక అధికారులకు జారీచేయడం జరుగుతుంది. వారు ఆడిటు నివేదికలో సూచించిన తప్పులను సవరించి, జనరల్ బాడి ఆమోదం పొందిన సమాధానములను ఆడిటుకు చూపవలసి ఉంటుంది.

2004-05 సంవత్సరములో రాష్ట్ర ఆడిటు శాఖ డైరెక్టరు మొత్తం ప్రస్తుతపు 84 ఆడిట్లతో పాటు 152 మునుపటి ఆడిట్లను అనగా మొత్తము 236 ఆడిటు సంవత్సరముల ఆడిటును ఈ దిగువ తెలియ చేసిన విధంగా నిర్వహించడం అయినది.

ఆడిటు చేసిన మొత్తము

| | |
|---|---|
| రాబడులు | : రూ. 696.28 కోట్లు |
| వ్యయాలు | : రూ. 656.48 కోట్లు |

రాష్ట్ర ఆడిటు చట్టం 1989 లోని సెక్షను 11 ప్రకారం , రాష్ట్ర అడిటు శాఖ డైరెక్టరు స్థానిక సంస్థల ఏకీకృత ఆడిటు మరియు సమీక్షా నివేదికను ప్రభుత్వమునకు సమర్పించవలెను. సదరు నివేదిక రాష్ట్ర శాసన సభకు సమర్పించబడును.

చట్టంలో సూచించిన విధంగా రాష్ట్ర అడిటు శాఖ డైరెక్టరు,12003-04 సంవత్సరమునకు సంబంధించిన మున్సిపాలిటీల ఖాతాల ప్రస్తుత మరియు బకాయిల ఆడిటును 2004-05 సంవత్సరములో నిర్వహించి సమర్పించడమైనది.

# సింహావలోకనము

## సింహావలోకనము

రాష్ట్ర ఆడిట్ శాఖ డైరెక్టరు ఆతరువాత వచ్చే ఆర్థిక సంవత్సరంలో మునిసిపాలిటీల అకౌంట్లకు సంబంధించి పోస్టు ఆడిట్ (చెల్లింపు అనంతర ఆడిట్) ను నిర్వహిస్తారు. సంబంధింత ఆడిట్ నివేదికలలో సంస్థ వారీగా దృష్టికి వచ్చిన వివిధ లోపాలను ప్రస్తావించడమయినది.

జిల్లా ఆడిట్ అధికారి అధిపతిగా జిల్లా ఆడిట్ కార్యాలయల ద్వారా రాష్ట్ర ఆడిట్ శాఖ డైరెక్టరు ఈ మునిసిపాలిటీల ఆడిట్‌ను నిర్వహిస్తారు. జిల్లా ఆడిట్ కార్యాలయాన్ని సర్కిల్ కార్యాలయం అని అంటారు. జిల్లా ఆడిట్ అధికారి పరిపాలనాపరంగాను, ఆడిట్ పరంగాను ఉభయ విధులలోను జిల్లా అధిపతిగా ఉంటారు జిల్లాలోని జిల్లా పరిషత్తు మండల పరిషత్తులు, గ్రామ పంచాయతీలు, మునిపిపాలిటీలు మున్నగు వాటి ఆడిట్‌ను నిర్వర్తించే నిమిత్తం జిల్లా ఆడిట్ అధికారికి ప్రత్యేక ఆడిట్ కార్యాలయాలు వుంటాయి. ఈ కార్యాలయాలకు అసిస్టెంటు ఆడిట్ అధికారి అధిపతిగా ఉంటారు. ఆయన పరిధిలోని సంస్థల సంఖ్యను బట్టి ఆయనకు సహాయంగా 4 నుండి 5 గురు సీనియరు ఆడిటర్లు ఉంటారు. అసిస్టెంటు ఆడిట్ అధికారుల కార్యాలయాన్ని యూనిట్ కార్యాలయం అంటారు. ప్రాంతీయ డిప్యూటి డైరెక్టరు అధిపతిగా ఆరు జోన్ల లో ఒక్కొక్కదానికి ఒక్కొక్కటి వంతున రాష్ట్రంలో ఆరు ప్రాంతీయ కార్యాలయాలు వున్నాయి.

మునిసిపాలిటీల అకౌంట్లపై ఆడిటు నివేదికలు సంబంధిత జిల్లా ఆడిటు అధికారిచే ఆమోదించ బడతాయి.

మునిసిపాలిటీల విషయం లో ఆడిటు మిగిలి పోవడానికి నిర్ణయించిన వివిధ అనుసంబంధ రిజిష్టర్లను నిర్వహించకపోవడం, వార్షిక అకౌంట్లను సరిచేయక పోవడం అనేది ప్రధాన కారణాలలో ఒకటి.

నివేదికలో సంవత్సరంలో, ఈ క్రింది చూపించిన విధంగా డైరెక్టరు వర్తమాన ఆడిట్లతో పాటు మిగిలి పోయిన ఆడిట్లను కూడ చేయగలిగారు.

| వ. స. | సంస్థ పేరు | ఆడిట్ చేసిన సంవత్సరాల సంఖ్య | | |
|---|---|---|---|---|
| | | మిగిలిపోయినవి. | వర్తమాన | మొత్తం. |
| 1 | మునిసిపాలిటీలు | 152 | 84 | 236 |

**ఆడిట్ చేసిన మొత్తములు**

2003- 2004 వ సంవత్సరంలో రూ. 696.28 కోట్లు ఆదాయము రూ. 656.48 కోట్లు వ్యయమునకు సంబంధించి ఆడిటు నిర్వహించడమైనది.

**<u>ఆడిటు అభ్యంతరములు</u>**

పలు ఆడిటు అభ్యంతరముల క్రింద వివరించిన 16 కేటగిరీలుగా విభజించడమైనది.

1. అకౌంటు అంకెలలో తేడాలు
2. కేటాయించిన నిధుల కంటె అధికంగ వినియోగించడం
3. నిధుల మళ్ళింపు/గ్రాంటుల మళ్ళింపు
4. రద్దుకాదగు తేదికి పూర్వం గ్రాంట్లను వినియోగించకపోవడం
5. నిధులను/గ్రాంటులను సక్రమంగా వినియోగించకపోవడం
6. బకాయిలను వసూలు చేయకపోవడం
7. అడ్వాన్సుల పెండింగు సర్దుబాటు
8. నియమావళిని ఆధిక్రమించడం
9. వోచర్లు, జీతభత్యములనుండి కంటింజెంటు బిల్లుల నుంచి తగ్గించిన మొత్తాన్ని సదరు ఖాతాలకు జమ చేయకపోవడం
10. రికార్డులను సమర్పించకపోవడం
11. నిధుల దుర్వినియోగం
12. అధికంగ చెల్లింపులు
13. వృధా ఖర్చులు
14. లెక్క చెప్పని నగదు/స్టోర్సు ల సందర్భాలు
15. వినియోగ ధృవీకరణ పత్రముల పెండింగు
16. ఇతరములు

17. అందుకొన్న డిమాండు డ్రాఫ్టులు/ చెక్కులు/బ్యాంకుల చెక్కులు మొదలైనవి సకాలంలో సొమ్ము చేసుకొనక పోవడం

నివేదిక సంవత్సరంలో రూ. 174.63 కోట్ల మొత్తానికి సంబంధించి మొత్తం 4297 అభ్యంతరాలను ప్రస్తావించడమయింది. నివేదిక సంవత్సరంలో కేటగిరివారిగా, సంస్థవారీగా ప్రస్తావించిన ఆడిటు అభ్యంతరాల సంఖ్యను నివేదికకు అనుసంధించిన 5 నుండి 5(17) వరకు గల పట్టికల లో చూపించడమయినది.

సంబంధిత రికార్డులు / పత్రాల ఆధారంగా యింతకు క్రితం ప్రస్తావించిన లోపాలకు సమాధానాలు అందిన మీదట, సమాధానాలు సంతృప్తిగా ఉన్న సందర్భాలలో ఆడిటు అభ్యంతరాలను పరిష్కరించడమయినది. ఆడిటు అభ్యంతరాలను పరిష్కరించడం కోసం హాజరు కావడానికి అసిస్టెంటు ఆడిటు అధికారి, జిల్లా ఆడిటు అధికారి, ప్రాంతీయ డిప్యూటీ డైరెక్టరులకు అధికార మివ్వడమయినది.

ఆడిటు ముగిసేనాటికి యింకా పరిష్కారం కావలసిన అనేక ఆడిటు అభ్యంతరాలు ఆడిటు నివేదికలో వుంటాయి.

2003-2004 సంవత్సరంలో (2004 - 05 లో నిర్వహించినవి) ఆడిటు ముగిసేనాటికి, రూ. 636.82 కోట్ల మొత్తానికి సంబంధించి సమాధానములు యివ్వవలసిన ఆడిటు అభ్యంతరాలు యింకా 41680 పెండింగులో వున్నాయని గమనించడమైనది.

సంబంధిత ఆడిటులో చేర్చడానికి ఆడిటు పేరాలను ఎంపిక చేయడమయింది. మునిసిపాలిటీలలోని ఆర్థిక పరిపాలనా స్వరుపాన్ని సమీక్ష నివేదిక తెలియ జేస్తుంది. వివరాల నిమిత్తం సంస్థ వారీ ఆడిటు నివేదికలను పరిశీలించవలసినది.

# పార్టు-ఎ

**పార్టు - ఎ**

**2003-04 సంవత్సరాలకు మునిసిపాలిటీల అకౌంట్లపై క్రోడీకరించిన ఆడిటు మరియు సమీక్షా నివేదిక**

## ఉపోద్ఘాతము

1.1 రాష్ట్ర ఆడిటు చట్టం క్రింద, డైరెక్టరును, సదరు చట్టంలో నిర్ధిష్ట పరచిన అనుసూచిలో పేర్కొన్న స్థానిక సంస్థలు, తదితర సంస్థల నిధుల ఆడిటుకు యిన్‌చార్జీగా చేయడమయింది.

1.2 ప్రతి జిల్లాలోను రాష్ట్ర ఆడిటు శాఖ కార్యాలయములు జిల్లా ఆడిటు అధికారి నేతృత్వం క్రింద పనిచేస్తాయి.

1.3 రాష్ట్ర ఆడిటు శాఖ స్థానిక సంస్థల అకౌంట్లను తనిఖీచేసి, అభ్యంతరాలను పొందుపరచిన నివేదికను మునిసిపాలిటీ కమీషనరుకు, అభ్యంతరాలు నవరించుటకై తగు చర్య నిమిత్తము పంపబడును.

1.4 1989, రాష్ట్ర ఆడిటు చట్టం క్రింద, డైరెక్టరు, శాసనానికి విరుద్ధంగా చేసిన ప్రతి ఖర్చు అంశాన్ని అనుమతించకుండా ఉండే అధికారాన్ని, అట్టి వ్యయాన్ని చేసిన వ్యక్తి పై లేదా చేయడానికి అధికారం యిచ్చిన వ్యక్తి పై సదరు మొత్తాన్ని సర్‌చార్జ్ చేసే అధికారాన్ని కలిగి ఉంటారు. అట్టి వ్యక్తి నిర్లక్ష్యం లేదా దుర్వర్తన వల్ల ఏదేని లోటు, నష్టం లేదా లాభదాయకత లేని పైకానికి సంబంధించి బాధ్యులైన ఎవరేని వ్యక్తి పై, ఏదేని మొత్తానికి లెక్క చూపదగ ఉండి, అట్టి మొత్తాన్ని ఆ వ్యక్తి లెక్కలోకి తీసుకోకుండా ఉన్నందుకు సదరు వ్యక్తి పై డైరెక్టరు సర్‌చార్జ్ చేయవచ్చును. అట్టి ప్రతి సందర్భంలోను, సదరు వ్యక్తి నుండి రావలసిన మొత్తాన్ని ఆయన ధృవీకరించాలి.

## ఆడిట్ల పరిధి

2.1 మునిసిపాలిటీలకు సంబంధించిన క్రింది అంశాలను రాష్ట్ర ఆడిటు శాఖ తన పోస్టు ఆడిట్‌లో చట్ట రీత్యా కలిగిన అధికారంతో పరిశీలించి, ప్రభుత్వ సమగ్ర పాలనలో ముఖ్యపాత్రను పోషిస్తోంది.

మునిసిపాలిటీల ద్వారా వసూలు చేయబడిన పన్నులు, ఫీజులు, మొదలైనవానికి సంబంధించిన అన్ని వివరములు, దానికి సంబంధించిన పద్దు పుస్తకమునందు సక్రమముగా నమోదు చేయుట,

ట్రెజరీ లేదా బ్యాంకు నందుగల నిధులను నియత కాలికంగా తనిఖీ చేయడంపై తగినంత శ్రద్ధ చూపుతున్నారా,

ఖర్చు చేసిన మొత్తానికి సంబంధించి ఆ అంశంక్రింద మునిసిపల్ కౌన్సిల్ కు బడ్జటునందు కేటాయింపు ఉన్నదా లేదా, మరియు ఆ ఖర్చు చేయుటకుగాను సంబంధిత అధికారి నుండి ప్రభుత్వ ఉత్తర్వులు/ఆదేశాల మేరకు సమగ్ర అనుమతి ఉన్నదీ లేనిదీ,

ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీ చట్టం 1965 మరియు దానికి అనుబంధమైన నిబంధనలకనుగుణంగా నిధులను దానికి సంబంధించిన కార్యక్రమముల కొరకై ఖర్చు చేయడం గురించి.

ఖర్చు చేసిన విధానం ప్రభుత్వ నిర్దేశాలకు అనుగుణముగ ఉన్నదీ/ చెల్లింపులను సరియగు పద్దు క్రింద విభజించి సంబంధిత మునిసిపాలిటీల పద్దు పుస్తకములందు నమోదు చేసి సక్రమంగ చెల్లిస్తున్నదీ

ఖర్చు చేసిన సొమ్ముకు సంబంధించిన వోచర్లు నిర్వహించడం.

పలు విధాలుగ సమకూరే గ్రాంటులను సక్రమంగ నమోదు చేసిగొని, వాటిని సంబంధిత కార్య కలాపాలకై వినియోగించడం.

2.2 రాష్ట్ర ఆడిటు శాఖ ఖర్చు చేసిన మొత్తాన్ని ఔచిత్య పరంగ సముచిత ఆడిటు నిర్వహిస్తుంది.

<u>ప్రస్తుత సంవత్సరములో మునిసిపల్ కౌన్సిల్స్ అందుకొన్న గ్రాంట్లు</u>

3.1 రాష్ట్ర ప్రభుత్వము నుండి మరియు కేంద్ర ప్రభుత్వము నుండి అప్పగించబడిన ప్రణాళికలను అమలుపరచుటకు మరియు వారి పరిధిలోని ప్రాంతాల అభివృద్ధి నిమిత్తం మునిసిపాలిటీలకు నిధులు మంజూరు అవుతాయి.

3.2 2003-04 కు సంబంధించి మునిసిపాలిటీల ఆదాయ వ్యయములందు కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వము విడుదల చేసిన గ్రాంటులు కూడ కలిసి వుంటాయి. మునిసిపాలిటీలకు పలు విధాలుగ అందిన గ్రాంటుల వివరాలు పట్టిక నెం:3 నందు వివరించబడినది.

## ప్రస్తుత ఆడిటు స్థితి

4.1 ఈ సంవత్సరములో 236 సంవత్సరముల మునిసిపాలిటీల ఆడిటు 2003-04 సంవత్సరము వరకు క్రింద వివరించినట్లుగా పూర్తిచేయబడినది.

ప్రస్తుత సంవత్సరపు (కరెంటు) ఆడిటు పాత బకాయిలు (ఎరియర్స్) మొత్తము

| ప్రస్తుత సంవత్సరపు (కరెంటు) ఆడిటు | పాత బకాయిలు (ఎరియర్స్) | మొత్తము |
|---|---|---|
| 84 | 152 | 236. |

4.2. రాష్ట్ర ఆడిటు శాఖ రూ.69628.00 లక్షల ఆదాయము మరియు రూ.65648.87 లక్షల వ్యయమునకు సంబంధించి ఆడిటు నిర్వహించినది. మునిసిపాలిటీ వారీగ వాటికి సంబంధించిన ఆదాయ వ్యయములు పట్టిక నెం: 2 నందు వివరించబడినవి.

**ఆడిటు ఆక్షేపణలు**

5.1 రాష్ట్ర ఆడిటు చట్టం 1989 లో నిర్దేశించిన విధానాల ప్రకారం 2003-04 సంవత్సరమునకు సంబంధించి మునిసిపాలిటీల ఆడిటు నిర్వహించి గుర్తించిన పలు లోపాలను ఆ మునిసిపాలిటీ కు సంబంధించిన నివేదికలో పొందుపరచి తగు చర్య నిమిత్తమై ముఖ్య కార్యనిర్వహణాధికారులకు పంపబడినవి.

5.2. ప్రస్తుత సంవత్సరపు మునిసిపాలిటీల ఆడిటు నందు రూ.17463.83 లక్షల మొత్తంతో ప్రమేయం గల 4297 ఆడిటు అభ్యంతరాలను లేవనెత్తడము జరిగినది.

5.3. మునిసిపాలిటీ వారీగా లేవనెత్తిన ఆడిటు ఆక్షేపణలు వానితో ప్రమేయం వున్న సొమ్ము వివరాలు తెలిపే క్రోడీకరించిన ఏకీకృత పట్టిక నెం: 5 గా జతపరచబడినది.

**5.4 ఆడిటు అభ్యంతరముల వర్గీకరణ:**

పలు ఆడిటు లాభ్యంతరములను క్రింద వివరించిన 17 కేటగిరీలుగా విభజించడమైనది.

అకౌంటు అంకెలలో తేడాలు

కేటాయించిన నిధుల కంటె అధికంగ వినియోగించడం

నిధుల మళ్ళింపు/గ్రాంటుల మళ్ళింపు

రద్దుకాదగు తేదికి పూర్వం గ్రాంట్లను వినియోగించకపోవడం

నిధులను/గ్రాంటులను సక్రమంగా వినియోగించకపోవడం

బకాయిలను వసూలు చేయకపోవడం

అడ్వాన్సుల పెండింగు సర్దుబాటు

నియమావళిని ఆధిక్రమించడం

వోచర్లు, జీతభత్యములనుండి కంటింజెంటు బిల్లుల నుంచి తగ్గించిన మొత్తాన్ని సదరు ఖాతాలకు జమ చేయకపోవడం

రికార్డులను సమర్పించకపోవడం

నిధుల దుర్వినియోగం

అధికంగ చెల్లింపులు

వృధా ఖర్చులు

లెక్క చెప్పని నగదు/స్టోర్సు ల సందర్భాలు

వినియోగ ధృవీకరణ పత్రముల పెండింగు

ఇతరములు

అందుకొన్న డిమాండు డ్రాఫ్టులు/ చెక్కులు/బ్యాంకుల చెక్కులు మొదలైనవి సకాలంలో సొమ్ము చేసుకొనక పోవడం

5.5 ఆడిటు నివేదికలలో ఆక్షేపించిన పలు అంశాలను క్రోడీకరించి కేటగిరీ వారీగా ఆడిటు ఆక్షేపణలను పట్టికలు నెం: 5(1) నుండి 5(17) వరకు ఈ నివేదికకు జత పర్చబడినవి.

5.6. ఆడిటు ముగించేనాటికి పలు అభ్యంతరాలు పరిష్కరింప బడకుండా నిలిచి వున్నాయి. ఆ విధంగా నిలిచిపోయిన అభ్యంతరాల వివరాలు పట్టిక నెం: 6 గా జత చేయడమైనది.

ఈ ఏడాదికి సంబంధించి కొన్ని ఎంపిక చేసిన ఆడిటు ఆక్షేపణలు దిగున పేర్కొనడమైనది.

**1. అకౌంటు అంకెలలో తేడా**

6.1 ఆడిటు చేసినపుడు ఆకౌంటు అంకెలలో తేడాలను గుర్తించడం జరిగినది.ఉదా: ఒక ప్రత్యేక అకౌంటు కు సంబంధించి ప్రారంభ నిల్వ, ఆ ప్రత్యేక అకౌంటు కు సంబంధించిన గత సంవత్సరపు ముగింపు నిల్వతో సరిపోవకపోవడం, నగదు పుస్తకములోని గత సంవత్సరపు ముగింపు నిల్వను ప్రస్తుత సంవత్సరపు ప్రారంభపు నిల్వగా చూపకపోవడం, ట్రెజరీ నిల్వలు నగదు పుస్తకపు నిల్వలతో సరిపోవకపోవడం, సరిపోల్చినపుడు దానికి కారణాలు గుర్తింపలేకపోవడం, మొదలైనవి.

ట్రెజరీ నిల్వలకు, నగదు పుస్తకము నిల్వలకు మధ్య వ్యత్యాసాలను సరిపోల్చుకొని తగినంత కాలవ్యవధులలో అకౌంట్లు తనిఖీ చేసుకొని సరిగా వున్నదీ లేనిదీ గమనించకపోవడం కూడ ఆడిటు లో ద్యోతకమైనది.

పైన గమనించిన విషయములు సంబంధిత నివేదికలందు ఆక్షేపించ బడినవి.

6.2. అకౌంట్ల లోని అంకెలలో తేడాలకు సంబంధించి 39 ఆడిటు పేరాలను రూ. 29.99 లక్షలు మొత్తాన్ని సరిపోల్చకపోవడం ఏకీకృత పట్టిక నెం: 5(1) గా జతపర్చబడినది.

అట్టి కొన్నింటిని క్రింద వివరించడమైనది.

6.2 <u>మునిసిపల్ కౌన్సిల్- కదిరి- అనంతపురం జిల్లా.</u>

<u>నగదు పుస్తకము ముగింపు నిల్వ, ట్రెజరీ పాసు పుస్తకము ముగింపు నిల్వ లలో వ్యత్యాసము- సరిపోల్చవలసిన ఆవశ్యకత:</u>

ఈ క్రింద వివరించిన విధంగా తే 31-03-2004 ది నాటికి అనంతపురం జిల్లా, కదిరి మునిసిపాలిటీ నందలి సాధారణ నిధుల నగదు పుస్తకము ముగింపు నిల్వ ట్రెజరీ పాసు పుస్తకము ముగింపు నిల్వ తో సరిపోవుట లేదు.

| నగదు పుస్తకము ముగింపు నిల్వ | ట్రెజరీ పాసు పుస్తకము ముగింపు నిల్వ | వ్యత్యాసము |
|---|---|---|
| రూ.28,98,789-64 | రూ.18,46,398-64 | రూ.10,52,391-00 |

(సాధారణ నిధుల ఆడిటు నివేదికనందలి పేరా నెం: 7)

## 2. <u>కేటాయించిన గ్రాంట్ల కంటె అధికంగ వినియోగించడం</u>

7.1. మునిసిపాలిటీలు ప్రభుత్వము నుంచి కొన్ని నిర్దిష్ట ప్రయోజనాల కొర్రకై ఖర్చు చేయుటకు గాను గ్రాంటు-ఇన్-ఎయిడ్ లను అందుకొంటున్నాయి. ఆ విధంగా ఖర్చు చేసిన మొత్తానికి వినియోగ ధృవ పత్రాలను సమర్పించవలసినది.

7.2. ఆడిటు అనుక్రమంలో కొన్ని మునిసిపాలిటీలు కేటాయించిన దానిని మించి గ్రాంటు ఖర్చు చేయడం ఆడిటు దృష్టికి రాబడినది. ఈ విధంగా అధికంగా ఖర్చు చేసిన సొమ్ము మరొక గ్రాంటుకు సంబంధించి వినియోగించకుండా వదలివేసిన మొత్తాన్నుంచి తీసి ఖర్చు చేయడానికి దారితీస్తుంది. ఈ విధమైన ఆర్థిక పరమైన క్రమశిక్షణారాహిత్యాన్ని తక్షణం ఆపడానికై తగు చర్యలు తీసుకోవడం ఎంతైనా అవసరం. వీలైనంతవరకు కేటాయించిన గ్రాంటు కంటె అధికంగా వినియోగించిన మొత్తాన్ని దానికి కారణాలు వివరిస్తూ గ్రాంటు మంజూరుచేయు అధికారికి సమర్పించి అధికంగా వినియోగించిన మొత్తాన్ని తిరిగి మంజూరు చేయించుకోవడం తప్పనిసరి.

7.3. పై తెల్పిన విధంగా కేటాయించిన గ్రాంటు కంటె అధికంగా వినియోగించిన గ్రాంటుల వివరాలు పట్టిక నెం: 5(2) లో క్రోడీకరించి నివేదికతో జతపరచడమైనది. దీన్నుంచి సంబంధిత నివేదికలలోని 19 పేరాలలో వివరించిన విధంగా కేటాయించిన గ్రాంటు కంటె రూ.109.95 లక్షల మొత్తాన్ని అధికంగా వ్యయం చేసినట్లుగా గమనించగలము.

7.4. సంబంధిత మునిసిపాలిటీల ఆడిటు నివేదికలలో ఆక్షేపించిన పై తెల్పిన కొన్ని అభ్యంతరాలను క్రింద వివరించడమైనది.

## 3. నిధుల మళ్ళింపు/గ్రాంటుల మళ్ళింపు

8.1. మునిసిపాలిటీలు ఆస్తి పన్ను, ప్రకటన పన్ను, ఖాళీ స్థలాలపై పన్ను మరియు నివాస గృహములకు, పరిశ్రమలకు/వ్యాపారులకు నీటి ఛార్జీలు మొదలైన పన్నులను విధించి వసూలు చేసే అధికారం కలిగి ఉన్నాయి. మునిసిపాలిటీ పరిధిలో నూతన భవన నిర్మాణానికై బిల్డింగు లైసెన్సు ఫీజు వసూలు చేసే అధికారం కూడ ఉంది. మునిసిపాలిటీ ప్రాంతంలో వారి వ్యాపారం నిర్వహించుటకై, వ్యాపారుల నుండి డి & ఒ. ట్రేడ్స్ లైసెన్సు ఫీజు కూడ వసూలు చేసే అధికారం ఉంది. కొన్ని మునిసిపాలిటీలు తమ ఆస్తులను లీజుకివ్వడం ద్వారా కూడ కొంత ఆదాయాన్ని సముపార్జిస్తాయి. ఈ విధంగా సమకూరిన ఆదాయం సంబంధిత సాధారణ నిధులందు జమ చేసి వాటిని సంబంధిత చట్టం/నిర్దేశాలకనుగుణంగా కేటాయించిన ప్రయోజనాలకొర్కై వ్యయం చేయవలసి వుంది. ఆంధ్ర ప్రదేశ్ మునిసిపాలిటీల చట్టం 1965 లోని సెక్షను 130 క్రింద గల టాక్సేషను మరియు ఆర్థిక విషయముల అనుబంధము లోని 39 వ నిబంధన మునిసిపాలిటీ నిధులను ఏ ప్రయోజనాల నిమిత్తం ఖర్చు చేయవలసినదీ వివరిస్తుంది. ఈ నియమాల ప్రకారము, ప్రకటింపబడిన విధులు, చట్ట రీత్యా మరియు అప్పగింపబడిన విధులు మరియు మునిసిపాలిటీలో రక్షణ, ఆరోగ్యము, విద్య, నివసించే జనులకు రవాణా సౌకర్యము మొదలైన అన్ని రకముల అవసరార్థము, నిర్వహణకు సంబంధించిన ఇతర ఖర్చులు, మిగిలిన మునిసిపాలిటీ పరిధిలోని ప్రాంతానికి సంబంధించిన అనుకోని అత్యవసర ఖర్చుల నిమిత్తం ఈ నిధులను వినియోగించవలసి ఉన్నది. మునిసిపాలిటీ పరిధిని దాటి చేయవలసిన ఖర్చుకు ప్రభుత్వ అనుమతి పొందవలసి ఉంది.

8.2 ప్ర.ఉ.నెం: 1886 ఎం.ఎ తేదీ 22-11-1965 లో జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారము, ప్రభుత్వం నుండి ముందుగా అనుమతి లేకుండ క్రింద చూపిన కేటాయించిన నిధులను (ఇయర్ మార్క్ చేయబడిన నిధులు) తత్కాలికంగా కూడ వేరు ప్రయోజనాల కొరకు వీరు వినియోగించడానికి అనుమతింపబడదు

1. నీరు మరియు డ్రైనేజీ టాక్సు నిధులు
2. ప్రావిడెంటు ఫండు తో సహా డిపాజిట్టులు
3. లైటింగు టాక్సు నిధి
4. లోను నిధులు
5. ప్రత్యేక ప్రభుత్వ నిధులు
6. ఎలిమెంటరీ విద్యా నిధులు
7. సంపదలను అమ్మడం ద్వారా లభించిన పెద్ద మొత్తాలలో రాబడి
8. చందాలు.

8.3. **మునిసిపల్ కౌన్సిల్- శ్రీకాళహస్తి- చిత్తూరు జిల్లా.**

నీటి సరఫరా నిధులను కరువు నివారణ నిధులకు మళ్ళింపు- రూ.1,80,000/-లు.

రూ.1,80,000/-లు ప్రభుత్వ అనుమతి లేకుండా నీటి సరఫరా నిధులను కరువు నివారణ నిధులకు మళ్ళింపు చేయబడినవి.

(ఆడిటు నివేదికలోని పేరా నెం: 3)

8.4. **మునిసిపల్ కౌన్సిల్- యెల్లందు- ఖమ్మం జిల్లా.**

ప్రభుత్వ అనుమతి లేకుండా ఒక నిధి నుండి మరొక నిధికి మళ్ళింపు- రూ.10,76,342/-లు

రూ.10,76,342/-ల పూర్తి మొత్తాన్ని ప్రభుత్వ అనుమతి లేకుండా ఒక నిధి నుండి మరొక నిధికి కింద చూపిన విధంగా క్రమ విరుద్ధముగా మళ్ళింపు చేయబడినది.

| క్రమ | ఏ స్కీము/గ్రాంటు | ఏ స్కీము/గ్రాంటు కు | మొత్తము |
|---|---|---|---|

| సంఖ్య | నిమిత్తం అందినది | మళ్ళించినది | రూ. |
|---|---|---|---|
| 1 | టి.ఎస్.పి. గ్రాంటు | ఎన్.ఎస్.డి.పి.పనులు | 2,43,521/- |
| 2 | టి.ఎస్.పి. గ్రాంటు | ఎన్.ఎస్.డి.పి. ట్రాన్స్ ఫర్ | 2,12,821/- |
| 3 | ఎస్.జి.ఆర్.వై | ఉద్యోగుల జీతాలు | 1,00,000/- |
| 4 | ఎన్.ఎస్.డి.పి. | కరెంటు ఛార్జీలు | 1,50,000/- |
| 5 | నాన్-ప్లాను గ్రాంటు | ఎస్.జి.ఆర్.వై | 70,000/- |
| 6 | నాన్-ప్లాను గ్రాంటు | ఎ.ఎస్.సి. | 1,00,000/- |
| 7 | నాన్-ప్లాను గ్రాంటు | ఇసేవా | 2,00,000/- |
| | | మొత్తము: | **10,76,342/-** |

(ఆడిటు నివేదికలోని పేరా నెం:15)

8.5. **<u>మునిసిపల్ కౌన్సిల్- నిజామాబాదు- నిజామాబాదు జిల్లా.</u>**

నీటి సరఫరా నిధులను ఇతర మిస్లేనియస్ ఖర్చులకు మళ్ళింపు- రూ.6,40,218/-లు.

ప్రభుత్వ అనుమతి లేకుండా నీటి సరఫరా నిధులనుంచి రూ.6,40,218/-లను ఇతర మిస్లేనియస్ ఖర్చులకు క్రింద చూపిన విధంగా మళ్ళింపబడినవి.

| క్రమ సంఖ్య | వోచరు నెం: తేదీ | వివరములు | మొత్తము రూ. |
|---|---|---|---|
| 1 | 1/04-04-2003 | మునిసిపాలిటీ వాహనములు మరియు లీజుకు తీసుకొన్న వాహనముల ఇంధన ఛార్జీలు | 30,311/- |
| 2 | 4/10-04-2003 | శ్రీ జి.ఆంథోనీ, రిటైర్డు జూ.ఆ. కు ఆర్జిత సెలవు నగదుగా మార్చుకొనుట | 60,244/- |
| 3 | 5/10-04-2003 | శ్రీ జి.ఆంథోనీ, రిటైర్డు జూ.ఆ. కు 1999 వేతన సవరణ బకాయిలు | 13,690/- |
| 4 | 6/15-04-2003 | డి.3.10.02 న డ్రాట్ గేజ్ లైను ప్రారంభోత్సవమునకు ప్రకటన ఛార్జీలు | 6,750/- |
| 5 | 51/19-04-2003 | దసరా, ఇందిర్ ఉత్సవము మరియు షబె-బాత్ పండుగలకు 1000w బల్బులను అద్దెకు తీసుకొని అమర్చుట | 18,500/- |
| 6 | 49/19-04-2003 | రెవెన్యూ సెక్షను కొరకు జీపు నెం .8025-W.84 అద్దెకు తీసుకొనుట | 11,360/- |
| 7 | 99/23-04- | ఇంధన ఛార్జీల చెల్లింపు | 43,686/- |

| | | | |
|---|---|---|---|
| | 2003 | | |
| 8 | 105/13-05-2003 | ప్రకటన ఛార్జీలు | 5,160/- |
| 9 | 113/17-06-2003 | మునిసిపాలిటీ అద్దె వాహనాలకు ఇంధన ఛార్జీలు | 71,961/- |
| 10 | 115/17-06-2003 | 36 మండలాల లో జల చైతన్య ప్రోగ్రాము. | 24,100/- |
| 11 | 116/20-06-03 | జె.బి.రిజిస్ట్రేషను ఛార్జీలు మరియు ఇతర ఛార్జీలు | 7,975/- |
| 12 | 117/20-06-2003 | ఎం.సి, నిజామాబాదు సెల్యులర్ నెం: 9848074229 కు చెల్లింపు | 1,573/- |
| 13 | 117/20-06-2003 | ఎం.సి, నిజామాబాదు సెల్యులర్ నెం: 9848074229 కు చెల్లింపు | 1,390/- |
| 14 | 118/20-06-2003 | ప్రకటన ఛార్జీలు | 6,000/- |
| 15 | 122/ 20-06-2003 | 5/03 కు ఎం.సి, నిజామాబాదు కు వాహనము నెం: 25-T-9999 కు అద్దె ఛార్జీలు | 12,000/- |
| 16 | 121/ 20-06-2003 | 25/1974(కంప్యూటరు గది) కు టి.పి.బిల్లు చెల్లింపు | 2,160/- |
| 17 | 128/ 07-07-2003 | 25/1974(కంప్యూటరు గది) కు టి.పి.బిల్లు చెల్లింపు, T.P. 234800, T.P. 221001, 221002, 222303, 221952 | 20,307/- |
| 18 | 129/ 07-07-2003 | ఎం.సి, నిజామాబాదు సెల్యులర్ నెం: 9848074229 కు చెల్లింపు | 2,278/- |
| 19 | 131/ 25-07-2003 | గ్రామీణ ప్రాంతాల్లో తే14-07-2003 దీ & తే15-07-2003 దీ న వాలలంటీరు ట్రైనింగు ప్రోగ్రాము కొరకు. | 5,080/- |
| 20 | 159 / 26-07-2003 | శ్రీ పి.తిమ్మా రెడ్డి, మునిసిపల్ స్టాండింగు కౌన్సిలు, హైదరాబాదు వారికి లీగలు ఛార్జీల నిమిత్తం | 2,530/- |
| 21 | 160/ 26-07-2003 | శ్రీ పి.తిమ్మా రెడ్డి, మునిసిపల్ స్టాండింగు కౌన్సిలు, హైదరాబాదు వారికి లీగలు ఛార్జీల నిమిత్తం | 2,530/- |
| 22 | 161 / 26-07- | టెలిఫోను నెం: 229224 యొక్క టెలిఫోను ఛార్జీల | 949/- |

| | | | |
|---|---|---|---|
| | 2003 | నిమిత్తం | |
| 23 | 163/ 07-08-2003 | ఎం.సి, నిజామాబాదు సెల్యులర్ నెం: 9848074229 కు చెల్లింపు | 1,804/- |
| 24 | 166 / 16-08-2003 | మునిసిపాలిటీ అద్దె వాహనాలకు ఇంధన ఛార్జీలు | 43,505/- |
| 25 | 165 / 14-08-2003 | పని చేయుచున్న వాహనములకు డీసెల్ ఛార్జీల నిమిత్తం | 94,871/- |
| 26 | 179 / 19-09-2003 | టెలిఫోను నెం: 229224 యొక్క టెలిఫోను ఛార్జీల నిమిత్తం | 4,806/- |
| 27 | 190 / 18-10-2003 | మ్డి.పి.ఒ. నుంచి క్లోరైట్స్ కొనుగోలు నిమిత్తం | 9,072/- |
| 28 | 195 / 21-10-2003 | పనిచేయని వాహనములకు అవసరమైన కొనుగోళ్ళు. | 9,487/- |
| 29 | 254 / 22-01-2004 | పలు ప్రాంతాల్లో లబ్ధిదారులకు రేషను కార్డుల పంపిణీ. | 16,335/- |
| 30 | 265 / 30-01-2004 | గణేశ్ ఉత్సవమునకు 1000w బల్బులను అద్దెకు తీసుకొని అమర్చుట | 24,420/- |
| | | **మొత్తము** | **6,40,218/-** |

(ఆడిటు నివేదికలోని పేరా నెం:2)

8.6. **మునిసిపల్ కౌన్సిల్- వనపర్తి- మహబూబ్ నగర్ జిల్లా.**

గ్రాంటు నిధులను కార్యాలయ ఉపయోగార్థము ఇతర మిస్లేనియస్ ఖర్చులకు మళ్ళింపు- రూ.15,66,733/-లు.

రూ.15,66,733/-ల పూర్తి మొత్తాన్ని ప్రభుత్వ అనుమతి లేకుండా.సాధారణ నిధులనుంచి కార్యాలయ ఉపయోగార్థము ఇతర మిస్లేనియస్ ఖర్చులకు క్రింది విధంగా మళ్ళింప బడినవి.

| క్రమ సంఖ్య | గ్రాంటు పేరు | వినియోగించిన ప్రయోజనము | మొత్తము రూ. |
|---|---|---|---|
| 1 | రోడ్డు గ్రాంటు | విద్యుత్ సామగ్రి కొనుగోలు | 13,630/- |
| 2 | రోడ్డు గ్రాంటు | డ్రైన్ల నిర్మాణము | 3,131/- |
| 3 | రోడ్డు గ్రాంటు | సామాన్య మరియు టి.డి. నిధుల వర్కు బిల్లుల నుంచి మినహాయించిన ఆదాయపు పన్ను చెల్లింపు | 5,479/- |

| | | | |
|---|---|---|---|
| 4 | రోడ్డు గ్రాంటు | విశాలాంధ్ర వార్తా పత్రికకు ప్రకటన ఖర్చుల చెల్లింపు | 3,000/- |
| 5 | రోడ్డు గ్రాంటు | ఎస్.సి.నెం. 2164 యొక్క విద్యుత్ వినియోగపు ఛార్జీలు | 5,252/- |
| 6 | రోడ్డు గ్రాంటు | కారు అద్దె ఛార్జీలు | 4,200/- |
| 7 | రోడ్డు గ్రాంటు | ఫోటోగ్రఫి ఛార్జీలు | 1,200/- |
| 8 | రోడ్డు గ్రాంటు | జౌపాలా ఛార్జీలు | 2,000/- |
| 9 | ఎస్.జె.ఎస్.ఆర్.వై. (వి.ఇ.ఎస్.పి) | 09/2003 కు పి.హెచ్ ఉద్యోగుల జీతభత్యములకు | 3,67,558/- |
| 10 | ఎస్.జె.ఎస్.ఆర్.వై. (వి.ఇ.ఎస్.పి) | సి.సిఛార్జీలు | 50,000/- |
| 11 | ఐ.డి.ఎస్.ఎం.టి | పనులలో గ్రావెలింగు కొరకు | 35,360/- |
| 12 | ఐ.డి.ఎస్.ఎం.టి | ఐ.బి & బి.పి.ఎల్ సర్వే ఫారముల డి.టి.పి మరియు కంప్యూటరైజేషను ఛార్జీలు | 4,885/- |
| 13 | ఐ.డి.ఎస్.ఎం.టి | జె.వ్. ప్రోగ్రాము కు లైను కొనుగోలు | 24,465/- |
| 14 | ఐ.డి.ఎస్.ఎం.టి | ఇతర గ్రాంటుల వర్కు బిల్లులలోని ఆదాయపు పన్ను చెల్లింపులు | 11,058/- |
| 15 | ఐ.డి.ఎస్.ఎం.టి | సి.సి ఛార్జీలు | 1,00,000/- |
| 16 | ఇ.జె.యు.ఎస్. | నీటి సరఫరా సామగ్రి | 12,055/- |
| 17 | ఇ.జె.యు.ఎస్. | విద్యుత్ సామగ్రి కొనుగోలు | 46,410/- |
| 18 | ఇ.జె.యు.ఎస్. | IDSMT A/c No. 0110005112102 of SBH కు సొమ్ము డ్రా చేసి సర్దుబాటు చేయడం | 88,000/- |
| 19 | ఇ.జె.యు.ఎస్. | నీటి సరఫరా సామగ్రి కొనుగోలు | 17,800/- |
| 20 | ఇ.జె.యు.ఎస్. | 03-03-2003 నుంచి 02-08-2003 వరకు డీసెల్ కొనుగోలు | 52,105/- |
| 21 | ఇ.జె.యు.ఎస్. | సి.సి.ఛార్జీలు | 50,000/- |
| 22 | ఇ.జె.యు.ఎస్. | ఉద్యోగుల వేతన బిల్లులు | 1,67,638/- |

| | | | |
|---|---|---|---|
| 23 | ఇ.జె.యు.ఎస్. | 06/2003 కు నీటి సరఫర కాంట్రా క్టు కూలీలకు | 67,200/- |
| 24 | ఇ.జె.యు.ఎస్. | కాంట్రాక్ట్ కూలీల జీతము | 3,480/- |
| 25 | ఇ.జె.యు.ఎస్. | 06-07-2003 కు కాట్రాక్టు టైపిస్టు కు చెల్లింపులు | 6,254/- |
| 26 | ఇ.జె.యు.ఎస్. | శ్రీ సాయి ఇంటర్నెట్ కంప్యూటర్స్ కు డేటా పని | 6,000/- |
| 27 | ఇ.జె.యు.ఎస్. | రికార్డులను అప్ డేట్ చేయుటకు సెక్షను రైటర్లకు చెల్లింపులు | 28,080/- |
| 28 | ఇ.జె.యు.ఎస్. | ఖాజా మొయినుద్దీన్, కాంట్రాక్ట్ లేబరు కు జీతము చెల్లింపు | 2,58,680/- |
| 29 | ఇ.జె.యు.ఎస్. | ఆంధ్ర జ్యోతికి ప్రకటన ఖర్చులు | 8,500/- |
| 30 | డెవలప్ మెంట్ ఛార్జీలు | కారు అద్దె ఛార్జీలు | 4,950/- |
| 31 | డెవలప్ మెంట్ ఛార్జీలు | జెరాక్సు మరియు టైపు | 400/- |
| 32 | ఎన్.ఎస్.డి.పి. | విద్యుత్ సామగ్రి కొనుగోలు | 16,300/- |
| 33 | ఎన్.ఎస్.డి.పి. | కౌన్సిల్ సభ్యులకు ఆనరోరియం | 32,800/- |
| 34 | ఎన్.ఎస్.డి.పి. | డీసెల్ కొనుగోలు | 68,833/- |
| | | **మొత్తము** | **15,66,733/-** |

(ఆడిటు నివేదికలోని పేరా నెం:26)

8.7. **మునిసిపల్ కౌన్సిల్- గుడివాడ- కృష్ణా జిల్లా.**

మునిసిపల్ కౌన్సిల్ సాధారణ నిధులను ఇతర ప్రయోజనాలకై మళ్ళింపు- రూ.19,94,868/-లు.

గుడివాడమునిసిపల్ కౌన్సిల్, కృష్ణా జిల్లా సాధారణ నిధులకు చెందిన రూ.19,94,868/-ల పూర్తి మొత్తాన్ని క్రింద చూపిన నిధులకు ప్రభుత్వ అనుమతి లేకుండా కింద వివరించినట్లుగా మళ్ళింపు చేయబడినవి.

| వోచరు నెం: | మళ్ళింపు చేసిన మొత్తము | మళ్ళింపు చేసిన ప్రయోజనము |
|---|---:|---|
| 589 / 07-1998 | 80,000/- | మాస్టరు ప్లాను |
| 1373 / 11-1998 | 3,00,000/- | రెండవ విడత ఎల్.సి.ఎస్. |

| | | |
|---|---|---|
| 1629 / 12-1998 | 1,10,069/- | నీటి సరఫరా |
| 2232 / 03-1999 | 9,25,600 | వరద గ్రాంటు |
| 2265 / 03-1999 | 5,79,199/- | ఎన్.ఎస్.డి.పి. |
| **మొత్తము** | **19,94,868/-** | |

(1998-99 ఆడిటు నివేదికలోని పేరా నెం: 13) (2003-04 లో ఆడిటు పూర్తి చేయ బడినది.)

8.8. మునిసిపల్ కౌన్సిల్- గుడివాడ- కృష్ణా జిల్లా.
మునిసిపల్ కౌన్సిల్ సాధారణ నిధులను ఇతర ప్రయోజనాలకై మళ్ళింపు- రూ.32,53,863/-లు.
2002-03 సంవతరములోని గుడివాడ మునిసిపల్ కౌన్సిల్, కృష్ణా జిల్లా సాధారణ నిధులకు చెందిన రూ.32,53,863/-ల పూర్తి మొత్తాన్ని క్రింద చూపిన నిధులకు ప్రభుత్వ అనుమతి లేకుండా కింద వివరించినట్లుగా మళ్ళింపు చేయబడినవి.

| వోచరు నెం: | మొత్తము రూ. | మళ్ళింపు చేసిన ప్రయోజనము |
|---|---|---|
| 72 / 04-2002 | 2,98,302/- | స్కూలు బిల్డింగు గ్రాంటు |
| 324 / 05-2002 | 1,31,144/- | స్కూలు బిల్డింగు గ్రాంటు |
| 735 / 08-2002 | 3,38,895/- | స్కూలు బిల్డింగు గ్రాంటు |
| 972 / 09-2002 | 3,27,997/- | స్కూలు బిల్డింగు గ్రాంటు |
| 1157 / 10-2002 | 87,413/- | ఎం.పి. గ్రాంటు |
| 1158 / 10-2002 | 2,77,619/- | స్కూలు బిల్డింగు గ్రాంటు |
| 1249 / 10-2002 | 2,01,000/- | జె.బి.నిధులు |
| 1266 / 10-2002 | 1,47,826/- | పి.ఎఫ్.రుణాలు |
| 1374 / 11-2002 | 2,72,400/- | స్కూలు బిల్డింగు గ్రాంటు |
| 1563 / 12-2002 | 2,77,053/- | స్కూలు బిల్డింగు గ్రాంటు |
| 1562 / 12-2002 | 2,42,593/- | ఎం.పి. గ్రాంటు |
| 1715 / 01-2003 | 2,81,888/- | స్కూలు బిల్డింగు గ్రాంటు |
| 1716 / 01-2003 | 58,443/- | ఎం.పి. గ్రాంటు |

| | | |
|---|---|---|
| 1976 / 02-2003 | 50,000/- | పి.ఎఫ్.రుణాలు |
| 2128 / 03-2003 | 2,61,290/- | స్కూలు బిల్డింగు గ్రాంటు |
| **మొత్తము** | **32,53,863/-** | |

(సాధారణ నిధుల లెక్కలపై ఆడిటు నివేదికలోని పేరా నెం:66).

## 4. రద్దుకాదగు తేదికి పూర్వం గ్రాంట్లను వినియోగించకపోవడం

9.1 కొన్ని నిర్దిష్టమైన ప్రణాళికలను అమలు పర్చడం కొరకు ప్రభుత్వం కొన్ని ప్రత్యేక గ్రాంటులను స్థానిక సంస్థలకు విడుదల చేస్తుంది. ప్రత్యేక గ్రాంటులను సూచనల / పరిధుల మేరకు కేటాయించిన ప్రయోజనాల కొర్రకై నిర్ణీత కాలపరిమితి లోపల వ్యయపర్చాలి. లేనిపక్షంలో గ్రాంటు మంజూరు చేయు అధికారి నిర్దేశించిన సమయాన్ని పెంచకపోతే ఆ గ్రాంటు ప్రభుత్వానికి తిరిగి చేరిపోతుంది.

9.2 తగినంత సమయము అనుమతించినప్పటికి కొన్ని మునిసిపాలిటీలు విడుదలైన గ్రాంటులను నిర్ణీత సమయములోపల కేటాయించిన ప్రయోజనాల కొర్రకై వినియోగించకపోవడం వల్ల అధిక మొత్తం వినియోగపడక మిగిలిపోవడం ఆడిటు లో గమనించబడినది. ఈ నిర్ణీత సమయాన్ని పెంచడానికి గ్రాంటు మంజూరు చేసిన అధికారికి విన్నవించడం జరుగుట లేదు. దీనివల్ల గ్రాంట్లు విడుదల చేసిన ప్రణాళికలు సమర్ధవంతంగా మరియు సంపూర్ణంగా అమలు జరగడము లేదు. కొన్ని చోట్ల వినియోగించకుండా మిగిలిపోయిన గ్రాంటులను తిరిగి గ్రాంటు మంజూరుచేయు అధికారికి జమ చేయడము లేదు.

9.3 స్థానిక సంస్థల నివేదికలలో ఆక్షేపించిన పైన పేర్కొన్న కొన్ని అభ్యంతరాలను క్రింద వివరించడమైనది. అటువంటి కొన్ని గమనించిన కేసులను పట్టిక నెం:5(4) గా నివేదికతో జత పరచబడినది.

9.4. <u>మునిసిపల్ కౌన్సిల్- ఆదోని- కర్నూలు జిల్లా.</u>

<u>ప్రణాళికలు- నిరర్థకముగా బ్యాంకులలో ఉన్న మొత్తాలు- క్రమ విరుద్ధము- వాపసు చేయవలసిన ఆవశ్యకత.</u>

2003-04 సంవత్సరములో ఆదోని మునిసిపాలిటీ రికార్డులను పరిశీలించగా, పలు స్కీముల నిమిత్తం విడుదలైన మొత్తాలు నిరర్థకముగా బ్యాంకులలో ఉంచబడినవి. పై మొత్తాలను ప్రణాళిక పనుల నిమిత్తం వెచ్చింపలేదు మరియు దీనికిగల కారణములను ఆడిటుకు తెలియజేయ లేదు. సంవత్సరముల తరబడి పలు ప్రణాళికల అమలు నిమిత్తం విడుదలైన మొత్తాలను నిరర్థకముగా ఉంచుటవలన మిగిలిన మొత్తాన్ని సంబంధిత ఖాతా పద్దుకు జమ చేసి చలానను ఆడిటుకు సమర్పించవలసినది.

| క్రమ సంఖ్య | స్కీము పేరు | ప్రారంభ నిల్వ | విడుదలైన మొత్తము | మొత్తము | ఖర్చు చేయబడిన మొత్తము | మిగులు |
|---|---|---|---|---|---|---|
| 1 | డీసెంట్రలైజ్డ్ ప్రోగ్రాం | 607.13 | 405.28 | 1057.41 | - | 1057.41 |
| 2 | ఎ.పి.ఎస్.హెచ్ | 1218.28 | - | 1218.28 | - | 1218.28 |
| 3 | కరువు | 3982.84 | - | 3982.84 | - | 3982.84 |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 4 | పి.ఎఫ్ | 21034.00 | - | 21034.00 | - | 21034.00 |
| 5 | లైసెంగు | 2023.45 | 197.81 | 2221.26 | - | 2221.26 |
| 6 | పరిశుభ్రత మరియు పచ్చదనం | 9758.00 | - | 9758.00 | - | 9758.00 |
| 7 | వరద | 109648.44 | 3964.24 | 113612.68 | - | 113612.68 |
| 8 | నీరు- మీరు | 11160.44 | 403.50 | 11563.94 | - | 11563.94 |
| 9 | స్థలాల అమ్మకము | 18735.93 | 677.74 | 19413.67 | - | 19413.67 |
| 10 | మాస్టరు ప్లాను | 116123.08 | 4198.32 | 120321.40 | - | 120321.40 |
| 11 | పార్కు గ్రాంటు | 1190.78 | 40.16 | 1149.94 | - | 1149.94 |
| 12 | ఎస్.బి | 10767.12 | - | 10767.12 | - | 10767.12 |
| 13 | బి.ఎస్.వై | 2826.54 | 102.02 | 2928.56 | - | 2928.56 |
| 14 | యు.డబ్ల్యు. ఇ. పి | 323255.28 | 11686.98 | 334943.86 | - | 334943.86 |
| 15 | ఎలిమెంటరీ విద్యా నిధి | 188584.68 | 8786.30 | 197370.98 | - | 197370.98 |
| 16 | ఎలక్షను నిధి | 2935.28 | - | 2935.28 | - | 2935.28 |

9.5. **మునిసిపల్ కౌన్సిల్- ఆదోని- కర్నూలు జిల్లా.**

యు.డి.పి.ఇ.ప్రణాళికలు- నిరర్థకముగా బ్యాంకులలో ఉన్న సబ్సిడీ మొత్తాలు- తగు చర్య నిమిత్తం.

మునిసిపాలిటీ అందించిన వివరముల ప్రకారము, బ్యాంకర్లచే స్పాన్సరు చేయబడిన యు.పి.డి.ఇ. స్కీము కింద యూనిట్ హోల్డర్లకు ఇవ్వబడిన సబ్సిడి మొత్తము యూనిట్ హోల్డర్ల అకౌంటుకు జమ చేయకుండ బ్యాంకు ఖాతాలో నిరర్ధకముగా ఉంచబడినది. ఇది మునిసిపాలిటీకు వాపసు చేయ లేదు. కారణములను ఆడిటుకు తెలియపరచ లేదు.

యు.ఎస్.ఇ.పి. నియమముల ప్రకారము సబ్సిడీ ఖాతాను లబ్ధిదారులకు సర్దుబాటు చేయుటకై తగు చర్య తీసుకొనవలసినది.

13 స్పాన్సరు చేసిన బ్యాంకులలో 9 బ్యాంకు ఖాతాలను మాత్రమే కమీషనరు చూపడం జరిగినది. ఈ 9 బ్యాకులలో రూ.480981.76లు క్రింద చూపిన విధంగా నిరర్థకముగా ఉన్నది.

| క్ర. సం | బ్యాంకు పేరు | 01-04-2003 నాటికి ప్రారంభ నిల్వ | వడ్డీ | మునిసి పాలిటీ అందుకొన్న సొమ్ము | మొత్తము | యూనిట్లకు ఇవ్వబడిన మొత్తము | 31-03-2004 నాటికి మిగులు |
|---|---|---|---|---|---|---|---|

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1 | ఎస్.బి.ఐ. (ఎంవై) | 59711.60 | 1957.16 | - | 61668.76 | Com 25 | 61643.76 |
| 2 | సెంట్రల్ బ్యాంకు | 22250.00 | - | - | 22250.00 | - | 22250.00 |
| 3 | వెస్.బి. మైసూర్. | 79500.00 | - | - | 79500.00 | - | 79500.00 |
| 4 | సిండికేట్ | 91195.00 | - | 49500.00 | 140695.00 | 39000.00 | 101695.00 |
| 5 | ఆంధ్రా | 13350.00 | 827.00 | 121050.00 | 135227.00 | 66000.00 | 69227.00 |
| 6 | కార్పొరేషను | 39010.00 | 699.00 | - | 39709.00 | 6000.00 | 33709.00 |
| 7 | కెనరా | 14294.00 | 949.00 | 82500.00 | 97743.00 | 63975.00 | 33768.00 |
| 8 | విజయ | 96417.00 | 1622 | 67500.00 | 165539.00 | 92520.00 | 73019.00 |
| 9 | ఇండియన్ | 39750.00 | 140.00 | - | 39890.00 | 33750.00 | 6140.00 |

9.6. <u>మునిసిపల్ కౌన్సిల్- రామచంద్రాపురం- తూర్పు గోదావరి జిల్లా.</u>
<u>గ్రాంట్లు పూర్తిగా వినియోగించక పోవడం- తక్షణ చర్య నిమిత్తం.</u>

2003-04 సవత్సరమునకు సంబంధించిన గ్రాంటు రిజిష్టరును పరిశీలించగా, ఎన్.ఎస్.డి.పి. క్రింద మొత్తము రూ.45,31,451/-లు విడుదల కాగా, రూ.45,83,363/-లు మాత్రమే ఖర్చు చేయడం వలన ప్రారంభపు నిల్వతో కలుపుకొని రూ.25,19,373/-లు మొత్తము వినియోగింప బడక మిగిలిపోయింది. గ్రాంటు రద్దగు తేదీకి ముందుగా ఈ మొత్తాన్ని వినియోగించుటకై తగు చర్య తీసుకొనవలసినది.

| | |
|---|---|
| ప్రారంభ నిల్వ | రూ. 24,10,694/- |
| 2003-04 నందు అందిన మొత్తము | రూ. 45,31,451/- |
| వడ్డీ మొత్తము | Rs. 1,60,591/- |
| మొత్తము | రూ. 71,02,736/- |
| ఖర్చు | రూ. 45,83,363/- |
| **ముగింపు నిల్వ** | రూ. **25,19,373/-** |

(సాధారణ నిధుల లెక్కలపై ఆడిటు నివేదికలోని పేరా నెం:6(3)).

9.7. **<u>మునిసిపల్ కౌన్సిల్- జగిత్యాల- కరీం నగర్ జిల్లా.</u>**

ప్రభుత్వము మునిసిపాలిటీలకు కొన్ని ప్రత్యేక గ్రాంటులను, వాటిని వినియోగించి నిర్దిష్ట స్కీములను అమలుపరచుటకై విడుదల చేస్తుంది. ప్రత్యేక గ్రాంటులను సూచనల/ పరిధుల మేరకు కేటాయించిన ప్రయోజనాల కొరకై నిర్ణీత కాలపరిమితి లోపల వ్యయపర్చాలి. లేనిపక్షంలో గ్రాంటు మంజూరు చేయు అధికారి నిర్దేశించిన ఆ గ్రాంటు కు సంబంధించిన కాలపరిమితిని పెంచకపోతే ఆ గ్రాంటు ప్రభుత్వానికి

తిరిగి చెందుతుంది. రద్దగు తేదీ లోపల విడుదలైన గ్రాంటును మునిసిపల్ కమీషనర్లు వినియోగించక పోవడం, అందువలన పెద్ద మొత్తాలలో గ్రాంట్లు వినియోగింప బడక వదలివేయడం ఆడిటు నందు గమనించబడినది. ఈ నిర్ణీత కాలపరిమితిని పెంచడానికి గ్రాంటు మంజూరు చేసిన అధికారికి విన్నవించడం జరుగుట లేదు. దీనివల్ల గ్రాంట్లు విడుదల చేసిన ప్రణాళికలు సమర్ధవంతంగా మరియు సంపూర్ణంగా అమలు జరగడము లేదు. కొన్ని చోట్ల వినియోగించకుండా వదలివేసిన గ్రాంటులను తిరిగి గ్రాంటు మంజూరుచేయు అధికారికి జమ చేయడము లేదు. వాని వివరములు క్రింద చూపబడినవి.

| క్ర. సం | గ్రాంటు పేరు | విడుదలైన గ్రాంటు రూ. | వినియోగించిన గ్రాంటు రూ. | వినియోగించని మొత్తము రూ. |
|---|---|---|---|---|
| 1 | ఎస్.జె.ఎస్.ఆర్.వై (రివాల్వింగు నిధి) | 12,86,000/- (12.00L+0.86 L) | 12,65,000/- | 21,000/- |
| 2 | ఎస్.జె.ఎస్.ఆర్.వై (యు.ఎస్. ఇ.పి.) | 12,90,000/- (0.90L+1L+1L+10.00L) | 3,91,500/- | 8,98,500/- |
| 3 | ఎస్.జె.ఎస్.ఆర్.వై (డి.డబ్ల్యు.ఎ.సి.యు.ఎ) | 13,50,000/- (1L+12.50L) | 3,51,250/- | 9,98,750/- |
| 4 | మధ్యాహ్న భోజన పథకము | 3,21,033/- | 50,987/- | 2,70,046/- |
| 5 | ఎమ్.పి. లాడ్ | 6,50,000/- | 0 | 6,50,000/- |
| 6 | ఎన్.ఒ.ఎ.పి | 8,72,850/- | 8,23,000/- | 49,850/- |
| 7 | వికలాంగుల పింఛను | 20,625/- | 14,875/- | 5,750/- |
| 8 | ఉన్న చేపల మార్కెట్ ను అభివృద్ధి పరచడం | 2,00,000/- | 0 | 2,00,000/- |
| 9 | పి.హెచ్.I & II ఇఇ, హెచ్.బి, వరంగల్, క్రింద నీటి సరఫరా పైపు లైను | 4,80,000/- | 0 | 4,80,000/- |

## <u>5. నిధులను/గ్రాంటులను సక్రమంగా వినియోగించకపోవడం</u>

10.1 నిధులను/గ్రాంటులను సక్రమముగా వినియోగించకపోవడాన్ని ఆడిటు నందు చాలా సందర్భాలలో గమనించడం జరిగినది. అట్టి కొన్నింటిని క్రింద తెలుపబడినవి.

10.2. రూ 4.51లక్షల ప్రమేయం గల 8 సందర్భాలు ఆడిటు లో ఆభ్యంతరపరచడము జరిగినది.

10.3. అట్టి సందర్భాలు పట్టిక నెం: 5(5) లో పొందుపరచి నివేదిక తో జతపర్చడమైనది.

10.4. **<u>మునిసిపల్ కౌన్సిల్- జగ్గయ్యపేట- కృష్ణా జిల్లా.</u>**
**<u>ఎల్.సి.ఎస్.గ్రాంటు- సక్రమముగా వినియోగించకపోవడం- రూ.8.10 లక్షలు.</u>**

ఎ.పి.యు.ఎఫ్.ఐ.డి.సి, మానేజింగు డైరెక్టరు లేఖ నెం:682/98/ఎ.పి.యు.ఎఫ్.ఐ.డి.సి/ఐ.సి.ఇ.ఎస్ తేది 01-02-2002 ద్వారా శానిటేషను అభివృద్ధి నిమిత్తం విడుదలైన రూ.8.10లక్షలు ఎఫ్.డి.ఆర్ క్రింద బ్యాంకు లో జమ చేయబడినది.

పై మొత్తాన్ని మునిసిపలిటీ ఉద్యోగుల వేతనాల చెల్లింపు కై వోచరు నెం: 285 నుండి 322 వరకు తేదీ 03-08-2002 ద్వారా డ్రా చేసి ఖర్చు చేయబడినది.

ఎ.పి.యు.ఎఫ్.ఐ.డి.సి, మానేజింగు డైరెక్టరు విడుదల చేసిన పై మొత్తాన్ని దాన్ని కేటాయించిన ప్రయోజనానికై కాకుండా వేరే ప్రయోజనాల నిమిత్తం ఖర్చు చేయబడినది. కనుక ఇది నిధులను సక్రమముగా వినియోగింపక పోవడం అవుతుంది మరియు దీనికి ప్రభుత్వ ఆమోదము పొందవలసి ఉంది.

(ఆడిటు నివేదికలోని పేరా నెం:45).

10.5. <u>మునిసిపల్ కౌన్సిల్- కడప- కడప జిల్లా.</u>

**<u>ఎలిమెంటరీ విద్యా నిధులు- వేతనముల గ్రాంటు వేరే ప్రయోజనాలకై వినియోగించడం- నిధులను సక్రమముగా వినియోగించక పోవడం- రూ.15,84,719/-లు.</u>**

కడప మునిసిపాలిటీకి రూ.1,29,78,008/-లను ఎలిమెంటరీ విద్యా నిధుల క్రింద వేతనముల గ్రాంటుగా సర్దుబాటు చేయగా, దాన్నుంచి ఉద్దేశించబడిన ప్రయోజనములకు కాకుండా వేరే ప్రయోజనాల నిమిత్తం రూ.15,84,719/-లు డ్రా చేసి క్రింద చూపిన విధంగా ఖర్చు చేయబడినది. ఇది క్రమరహితము మరియు నిధులను సక్రమముగా వినియోగించక పోవడం అవుతుంది.

| క్రమ సంఖ్య | వివరములు | ఖర్చు చేసిన మొత్తము రూ. |
|---|---|---|
| 1 | అద్దెలు | 14,401/- |
| 2 | కంటింజెన్సీలు | 50,271/- |
| 3 | స్టేషనరీ | 15,000/- |
| 4 | ప్రావిడెంటు ఫండు లోను | 4,15,805/- |
| 5 | ప్రావిడెంటు ఫండు వడ్డీ | 3,72,265/- |
| 6 | వాహనపు అడ్వాన్సు | 2,70,000/- |
| 7 | వివాహపు అడ్వాన్సు | 95,000/- |
| 8 | ఉపాధ్యేతర సిబ్బంది మరియు కంటింజెంటు స్వీపర్ల జీతాలు | 3,51,977/- |
| | **మొత్తము** | **15,84,719/-** |

( ఆడిటు నివేదికలోని పేరా నెం:4).

10.6. <u>మునిసిపల్ కౌన్సిల్- జగిత్యాల- కరీం నగర్ జిల్లా.</u>

మునిసిపాలిటీ నిధులు- రేషను కార్డులకై ఖర్చు చేయడం- అనుమతింపబడదు- నిధులను సక్రమముగా వినియోగింపక పోవడం- రూ.36,276/-లు.

ఎస్.జె.ఎస్.ఆర్.వై.(సి.డి.ఎస్) ప్రోగ్రాము నిధులనుంచి రూ.36,276/-లను క్రింద చూపిన విధంగా ప్రజలకు రేషను కార్డుల సరఫరా నిమిత్తం వెచ్చింప బడినది.

| తేది | మొత్తము రూ. |
|---|---:|
| 06-11-2003 | 2,520/- |
| 28-11-2003 | 12,712/- |
| 20-12-2003 | 21,044/- |
| **మొత్తము** | **36,276/-** |

ప్రజలకు రేషను కార్డులను సరఫరా చేయడం మునిసిపాలిటీలకు నిర్దేశించ లేదు. కనుక పై విధంగా ఖర్చు చేసిన మొత్తము అనుమతింపబడదు మరియు నిధులను సక్రమముగా వినియోగించక పోవడం అవుతుంది.

( ఆడిటు నివేదికలోని పేరా నెం:6(1)).

## 6. బకాయిలను వసూలు చేయకపోవడం.

**పన్నులు మరియు ఇతరములను వసూలు చేయకపోవడం/తక్కువగా వసూలు చేయడం- కాలపరిమితి ముగిసి కాలదోషం పట్టడానికి అవకాశం కలుగ జేయడం- మానేజిమెంటు కేసులతో కలిపి తక్కువ వసూళ్ళు**

11.1. మునిసిపాలిటీల రాబడిని పరిశీలించగా, చాలా కాలంగా వసూలు చేయని మొత్తాలను గుర్తించడం మరియు కాల పరిమితి ముగిసి కాలదోషం పట్టే ఆవకాశాలుండటం గమనించబడినది.డిస్ట్రెయింట్, ప్రాసిక్యూషన్, లేదా కోర్టులో కేసులు మొదలైన పలు విధాలుగా బకాయిలు వసూలు చేయుటకై చట్టపరమైన నిబంధనలున్నప్పటికిని, ఈ బకాయిలు కాల దోషం పట్టకమునుపే వసూలు చెయుటకై తగు చర్యలు తీసుకొంటునట్లుగా ఆడిటుకు అగుపించడము లేదు. ఎగ్జిక్యూటివ్ అధికారులు తగు చర్య సకాలంలో తీసుకొని ఈ బకాయిలను వసూలు చేసినట్లైతే, ప్రభుత్వ గ్రాంటు మీద ఆధార పడటం తగ్గి పోతుంది. చాలా వరకు అన్ని మునిసిపాలిటీలలో సంవత్సరము వారీగా వసూలు చేయవలసిన బకాయిల వివరములు తయారు చేయడము లేదు మరియు ఆడిటుకు చూపడం లేదు. అందువలన, ఆంధ్ర ప్రదేశ్ మునిసిపాలిటి చట్టం 1965 లోని 365(1) సెక్షను ప్రకారము ఆ సంవత్సరములో బకాయిలను వసూలు చేయవలసిన కాలపరిమితి ముగియడం వల్ల కాలదోషం పట్టే బకాయిల వివరములు తెలియడం లేదు.

11.2. ఆంధ్ర ప్రదేశ్ మునిసిపాలిటి చట్టం 1965 లోని 374(1) సెక్షను ప్రకారము, అధికారుల నిర్లక్ష్యము వలన మునిసిపాలిటీకి నష్టం వాటిల్లిన పక్షంలో, దానికి బాధ్యులైన వారే ఆ నష్టాన్ని భరించవలసి ఉంటుంది. అనుమతింపబడిన సమయం లోపల బకాయిల వసూలుకై తగు చట్ట పరమైన చర్యలు తీసుకొనక పోవడం వల్ల, పన్నులు, ఇతర బకాయిలు కాలదోషం పడుతున్నాయి. చాలా మునిసిపల్ కౌన్సిళ్ళలో దీనికి బాధ్యులైన వారిపై వారి నిర్లక్ష్యానికి ఏ విధమైన చర్య తూసుకొంటున్నట్లుగా గోచరించుట లేదు. ఆడిటు నివేదికలలో లేవనెత్తిన అట్టి కొన్ని వసూలు చేయవలసిన బకాయిలను క్రింద వివరించడమైనది.

11.3. బకాయిలు వసూలు చేయకపోవడానికి సంబంధించిన క్రోడీకరించిన పట్టికనెం;5(6) ను నివేదికతో జతపరచడ మైనది. ఈ సంవత్సరములో రూ.3243.21 లక్షల ప్రమేయంతో గల 357 అభ్యంతరములు లేవనెత్తినట్లుగా తెలియుచున్నది.

**మునిసిపాలిటీలు**

క్రింది పట్టికలో చూపినట్లుగా, పన్నులు, ఇతర బకాయిల నిమిత్తం మునిసిపాలిటీలలో రూ.576.84 లక్షల మొత్తము వసూలు కావలసి ఉంది.సంవత్సర ప్రారంభములోని డిమాండు ప్రకారము పన్ను వసూళ్ళపై గల చట్టము మరియు నిబంధనల, పలు సూచనల మేరకు వసూలు చేయవలసిన, పన్నులు, ఇతరములను నిర్ణయించడం జరుగుతుంది. ఈ బకాయిల వసూలు మునిసిపాలిటీల స్వయం ప్రతిపత్తికై దోహదపడుతుంది కనుక ఎగ్జిక్యూటివ్ అధికారులు వారికి ఆంధ్ర ప్రదేశ్ మునిసిపాలిటి చట్టం 1965 లోని 56వ సెక్షను క్రింద గల అధికారాలను ఉపయోగించి బకాయిలను వసూలు చెయుటకై సమర్ధవంతమైన చర్యలు తీసికొనవలసినది. సంవత్సరము చివరి నాటికి వసూలు చేయక మిగిలిపోయిన బకాయిలు కొన్ని క్రింద చూపబడినవి.

| క్రమ సంఖ్య | మునిసిపాలిటీ పేరు మరియు జిల్లా | మొత్తము (రూ.లక్షలలో) | వివరములు | ఆడిటు నివేదికలోని పేరా నెం. |
|---|---|---|---|---|
| 1 | రామ చంద్రాపురము, తూర్పు గోదావరి జిల్లా | 74.03 | లో కాస్టు శానిటేషను క్రింద రుణ మంజూరు | 8.1 |
| 2 | నూజివీడు, కృష్ణా జిల్లా | 30.27 | లో కాస్టు శానిటేషను క్రింద రుణ మంజూరు | 7 |
| | | 0.13 | దుకాణపు అద్దెలు | 29 |
| 3 | మహబుబ్ నగర్, మహబూబ్ నగర్ జిల్లా | 1.91 | వేలంపాట మరియు లీజులు | 7 |
| 4 | భోన్ గిర్, నల్గొండ | 1.03 | స్థలాల వేలం పాట | 20 |
| 5 | నిడద వోలు, పశ్చిమ గోదావరి | 0.02 | దుకాణపు గదుల అద్దెలు మరియు భవనముల అద్దెలు | 26 |
| | | 2.86 | దుకాణపు గదుల అద్దెలు మరియు లీజులు | 29 |
| 6 | కదిరి, అనంతపురము | 2.87 | నీటి ఛార్జీలు | 10 |
| | | 2.45 | నీటి ఛార్జీలు | 12 |
| | | 1.34 | బిల్డింగు లైసెన్సు ఫీజు | 14 |
| 7 | మహబుబ్ నగర్, మహబూబ్ నగర్ జిల్లా | 0.05 | స్లాటర్ హౌస్ ఫీజు | 20 |
| | | 38.15 | దుకాణపు గదుల అద్దెలు | 21 |
| 8 | హిందూపూర్, | 0.83 | లైసెన్సు ఫీజు | 7(ఎ) |

| | | | | |
|---|---|---|---|---|
| | అనంతపురము | 0.41 | లైసెన్సు ఫిజు | 7 |
| | | 6.67 | దుకాణపు గదుల అద్దెలు | 7(సి) |
| | | 153.28 | ఇంటి పన్ను పాత బకాయిలు | 6(బి) |
| | | 0.007 | ఇంటి పన్ను | 7(2) |
| | | 0.01 | లైసెన్సు ఫిజు తక్కువగా వసూలు చేయడం | 7(బి) |
| 9 | బాపట్ల, గుంటూరు | 0.67 | ఖాళీ స్థలము పై పన్ను | 7(బి) |
| | | 0.99 | క్వార్టర్ల అద్దెలు | 9(e) |
| 10 | తెనాలి, గుంటూరు | 25.55 | ఇంటి పన్ను, వి.ఎల్.టి, వ్యవసాయ భూమిపై పన్ను, నీటి ఛార్జీలు | 6.1 |
| | | 3.47 | ప్రకటన పన్ను | 6.12 |
| | | 0.01 | ఖాళీ స్థలము పై పన్ను | 6.5 |
| | | 0.12 | లీజులు | 6.6 |
| | | 4.29 | దుకాణపు గదుల అద్దెలు | 6.7 |
| | | 12.43 | దుకాణపు గదుల అద్దెల పాత బకాఅయిలు | 6.8 |
| | | 0.14 | లైసెన్సు ఫీజు | 6(15) |
| | | 2.97 | లైసెన్సు ఫీజు మరియు ఏవర్ | 6(16) |
| | | 0.06 | ఎన్ క్రోచ్ మెంటు ఫీజు | 11 |
| | | 1.95 | స్థలము అనుమతి మరియు ఎన్ క్రోచ్ మెంటు ఫీజు | 6(10) |
| 11 | తాడిపత్రి, అనంతపురము | 2.94 | ఎన్ క్రోచ్ మెంటు ఫీజు | 7.1 |
| | | 1.61 | లైసెన్సు ఫీజు | 7(11) |

| | | | | |
|---|---|---|---|---|
| 12 | పెడన, కృష్ణా జిల్లా | 0.51 | లైసెన్సు ఫీజు | 6 |
| | | 0.61 | దుకాణపు గదుల అద్దెలు | 10 |
| | | 1.43 | నీటి ఛార్జీలు | 3 |
| | | 30.06 | ఇంటి పన్ను | 2 |
| 13 | జగిత్యాల, కరిం నగర్ | 0.90 | దుకాణముల లీజు | 8(VI) |
| | | 6.85 | దుకాణపు గదుల ఫీజులు | 8(II) |
| | | 1.12 | మార్కెట్ ఫిజు | 8(IV) |
| 14 | జనగాం, వరంగల్ | 4.11 | క్వార్టర్లు మరియు దుకాణపు గదుల అద్దెలు | 4(3) |
| 15 | గుడివాడ, కృష్ణా జిల్లా | 0.69 | క్వార్టర్లు మరియు దుకాణపు గదుల అద్దెలు | 15 |
| | | 15.61 | పి.టి, నీటి ఛార్జీలు ఎమరియు వి.ఎల్.టి, ఎన్ క్రోచ్ మెంటు ఫీజు, లైసెన్సు ఫీజు | 19 |
| 16 | రేపల్లె, గుంటూరు | 6.87 | లీజులు | 13 |
| | | 0.12 | స్థలము అనుమతి మరియు ఎన్ క్రోచ్ మెంటు ఫీజు | 10 |
| | | 0.11 | ప్రకటన పన్ను | 11 |
| 17 | మంగళ గిరి, గుంటూరు | 6.63 | లీజులు మరియు షాపు అద్దెలు | 11 |
| 18 | మాచెర్ల, గుంటూరు | 0.70 | లీజులు | 10 |
| 19 | బెల్లంపల్లి, ఆదిలాబాదు | 0.63 | లీజులు | 13 |
| 20 | కాగజ్ నగర్, ఆదిలా బాదు | 0.90 | రోజువారీ దుకాణములు | 15(i) |
| | | 0.01 | స్లాటర్ హౌస్ లు | 15(ii) |
| 21 | చీరాల, గుంటూరు | 3.42 | షాపు అద్దెలు | 7 |

| | | | | |
|---|---|---|---|---|
| | | 4.33 | షాపు అద్దెలు | 8 |
| 22 | ధర్మవరం, అనంతపురం | 12.80 | నీటి ఛార్జీలు | 9(ఎ) |
| | | 52.77 | పి.టి, నీటి ఛార్జీలు ఎమరియు వి.ఎల్.టి | 9 |
| 23 | ఏలూరు, పశ్చిమ గోదావరి | 22.66 | ఇంటి పన్ను | 16 |
| | | 16.98 | ఇంటి పన్ను | 17 |
| 24 | పుంగనూరు, చిత్తూరు | 0.01 | బెటర్ మెంటు ఛార్జీలు | 19 |
| | | 0.06 | టౌను ప్లానింగు వారి డ్రైను హార్వెస్టింగు పిట్ కొరకు తక్కువ వసూలు | 20 |
| 25 | కామా రెడ్డి, నిజామాబాదు | 12.43 | టాపు ఫీజు | 4 |
| | **మొత్తము** | **576.84** | | |

11.4. <u>**మునిసిపల్ కౌన్సిల్- మహబూబ్ నగర్- మహబూబ్ నగర్ జిల్లా.**</u>

<u>**షాపుల అద్దె వసూళ్ళు- మిస్లేనియస్ డిమాండు రిజిష్టరు నిర్వహించక పోవడం వలన కొన్ని నెలలు వసూలు చేయక పోవడం.**</u>

ఐ.డి.ఎస్.ఎం.టి. మరియు సాధారణ నిధుల క్రింద నిర్మించిన షాపుల అద్దెలు ఇరసల్ నామా లోని వసూళ్ళు పరిశీలించగా, మిస్లేనియస్ డిమాండు రిజిష్టరును సక్రమముగా నిర్వహించక పోవడం వలన, కొన్ని నెలల కు షాపుల అద్దెలు ఇరసల్ నామా లో నమోదు కాక పోవడం గమనింపబడినది. అది సమర్పించక పోవడం వలన క్షుణ్ణంగా పరిశీలించడానికి వీలు కాదు. కనుక, మిస్లేనియస్ డిమాండు రిజిష్టరును సరిగా నిర్వహించి అద్దెల వసూలుకు సంబంధించిన ఎంట్రీలు నమోదు చేసి సంవత్సరాంతానికి డి.సి.బి. తయారు చేయవలసి ఉన్నది.

| **క్రమ సంఖ్య** | **షాపు నెం** | **కిరాయి దారుని పేరు** | **నెలకు అద్దె రూ.** | **వసూలు కాని నెలలు** |
|---|---|---|---|---|
| 1 | 25 | శ్రీ పాండు | 2,400/- | 06/2003 నుండి 08/2003 వరకు |
| 2 | 02 (ఎం.జి) | శ్రీ వహీద్ | 2,245/- | 08/2004 |
| 3 | 03 (ఎం.జి) | శ్రీ హనుమంతా రెడ్డి | 2,245/- | 08/2004 |
| 4 | 11 (ఎం.జి) | శ్రీ వీరయ్యా | 1,260/- | 08/2004 |

( ఆడిటు నివేదికలోని పేరా నెం: 16).

11.5. <u>**మునిసిపల్ కౌన్సిల్- హిందూపూర్- అనంతపురం జిల్లా.**</u>

**డి.& ఒ. ట్రేడ్ల డిమాండు రిజిష్టరులు- వసూలు చేసినట్లుగా చూపబడిన మొత్తము- టార్గెట్లను సాధించక పోవడం వల్ల ఎదురయ్యే డిపార్టుమెంటు ప్రొసీడింగులను తప్పించుకొనుటకై వసూలు చేసినట్లుగా చూపడం- పరిశీలించవలసిన ఆవశ్యకత.**

శానిటరీ ఇన్స్పెక్టర్లు నిర్వహించే డి.& ఒ.ట్రేడ్ల డిమాండు రిజిష్టరులు పరిశీళించగా, ఆడిటు పేరా లో వివరించినట్లుగా కొంత మంది డి.& ఒ ట్రేడర్ల నుంచి రూ.30,950/-లు వసూలు చెసినట్లుగాను, మిగులు నిల్ గాను చూపడం జరిగినది. అంతే గాక, డిమాండు రిజిష్టరులో ఎం.ఎల్.నెం. మరియు తేది సంబంధిత కాలంలకు ఎదురుగా నమోదు చేయబడినవి. కానీ, రోజువారీ వసూళ్ళ రిజిష్టరు పరిశీలించగా, డిమాండు రిజిష్టరులో నమోదు చేసిన తేదీన ఆ డి.& ఒ ట్రేడర్ల నుంచి ఏ విధమైన వసూలు లేదని తెలియవచ్చినది.

అందువలన, విపులముగా పరిశీలన జరిపి, మునిసిపల్ నిధులకు జమ చేయకుండా నిధులను దుర్వినియోగ పరచిన పక్షంలో, ఆ మొత్తాన్ని వసూలు చేసి నిధులకు జమచేయవలసినది. అంతేగాక, నియత కాలికంగా, రోజువారీ వసూళ్ళ రిజిష్టరు తో డిమాండు రిజిష్టరును పరిశీలించినచో, పై విధమైన లోపాలు తొలగించి తద్వారా మునిసిపల్ నిధులకు వాటిల్లే నష్టాన్ని అరికట్టవచ్చును.

(ఆడిటు నివేదికలోని పేరా నెం: 7(బి)).

## 7. అడ్వాన్సుల పెండింగు సర్దుబాటు

12.1 ఫైనాన్షియల్ కోడ్ లోని ఆర్టికల్ 99 ప్రకారము నిర్దిష్ట ప్రయోజనాలకై తీసుకొన్న తాత్కాలిక అడ్వాన్సులను సాధ్య మైనంత త్వరగా పూర్తి బిల్లులు, వోచర్లు, సమర్పించి అడ్వాన్సులను సర్దుబాటు చేయవలసియున్నప్పటికీ కొన్ని అడ్వాన్సులు చాలా కాలం వరకు సర్దుబాటు చేయకుండా పెండింగు ఉండటం ఆడిటు లో గమనించబడినది. ఈ విషయాన్ని సంబంధిత ఆడిటు నివేదికలందు ఆక్షేపించడము జరిగినది. కార్య నిర్వహణ అధికారులు, డ్రాయింగు అధికారులు అడ్వాన్సులను సర్దుబాటుచేయడములో విఫలమైన విషయాన్ని నివేదికలో ప్రస్తావించబడినది.

12.2 డ్రాయింగు అధికారులు తగు చర్యలు తీసుకొనని కారణంగా కొన్ని అడ్వాన్సులు బకాయిపడిపోవడం ఆడిటు నందు గమనించబడినది.

12.3 పై పేర్కొన్న అంశాలు పట్టిక నెం: 5(7) లో నమోదుచేసి నివేదికతో జత చేయడమైనది.

12.4 అట్టి కొన్ని అభ్యంతరాలను క్రింద ఉదహరించబడినవి.

12.5. **మునిసిపల్ కౌన్సిల్- చిత్తూరు- చిత్తూరు జిల్లా.**
**క్రమ విరుద్ధముగా మంజూరు చేసిన అడ్వాన్సులు- రూ.1, 79,000/-లు**

నిబంధనలకు లోబడి మరియు ఎక్కువగా కాకుండా గుర్తింపబడిన ప్రయోజనాల నిమిత్తం మాత్రమే అడ్వాన్సులు మంజూరు చేయవలసి ఉంది. చిత్తూరు మునిసిపల్ కౌన్సిలు ఆడిటులో అవసరానికి మించి ఆర్ధిక నిబంధనలు పాటించకుండా, మంత్రిగారి ప్రోగ్రాములు, మొదలైన వాటి నిమిత్తం రూ.1,79,000/-ల అడ్వాన్సు మంజూరు చేయబడినది.ఒక సంవత్సరము గడచినప్పటికిని, ఎగ్జిక్యూటివ్ అధికారుల చర్య లేమి కారణంగా, ఈ అడ్వాన్సు సర్దుబాటు కాలేదు.

(ఆడిటు నివేదికలోని పేరా నెం: 101).

**అడ్వాన్సుల పెండింగు సర్దుబాటు- మిస్లేనియస్ ప్రయోజనములు.**

నిర్దిష్ట ప్రయోజనాల నిమిత్తం వివిధ మునిసిపాలిటీలలో ఆడ్వాన్సులు చెల్లించి, పెండింగు సర్దుబాటులో ఉన్న ఆడ్వాన్సులను క్రింద చూపబడినవి.

(ఎ) సర్దుబాటు కాని కంటింజెంటు అడ్వాన్సులు.

నిర్దిష్ట ప్రయోజనాల నిమిత్తం తాత్కాలికంగా చెల్లించిన అడ్వాన్సులు, వాటికి సంబంధించిన విపులమైన బిల్లులు, వోచర్లతో సమర్పించక, సర్దుబటుకాకుండా, పెండింగులో ఉన్నాయి.

| క్రమ సంఖ్య | మునిసిపాలిటీ పేరు, జిల్లా | అడ్వాన్సు ప్రయోజనము | ఔట్ స్టాండింగు అడ్వాన్సు రూ. | ఆడిటు పేరా నెం. |
|---|---|---|---|---|
| 1 | రేపల్లె, గుంటూరు | జె.బి.ఆరోగ్య అవసరములు, మొదలైనవి | 1,12,500/- | 8 |
| 2 | జగిత్యాల, కరీం నగర్ | డీసెలు ఖరీదు | 2 2,000/- | 9 (3) |
| 3 | సిరిసిల్ల, కరీం నగర్ | జె.బి. మరియు తదితరములు | 1,13,000/- | 2 (2) |
| 4 | మహబూబ్ నగర్, మహబూబ్ నగర్ జిల్లా | సివిల్ పనులు | 5,67,000/- | 8 |
| 5 | సంగా రెడ్డి, మెదక్ | మోటర్లు మరియు కంప్యూటర్ల మరమ్మత్తులు, మొదలైనవి. | 23,000/- | 9 |
| 6 | నల్గొండ, నల్గొండ | సున్నము కొనుగోలు, మరమ్మత్తులు, మొదలైనవి | 4,34,700/- | 21 |
| 7 | నిజామా బాదు | సున్నము కొనుగోలు, మరమ్మత్తులు, మొదలైనవి | 61,580/- | 5 |

## 8. నియమావళిని అతిక్రమించడం

13.1 నిర్లక్ష్యంవలన గానీ లేదా తెలియకపోవడం వలన గానీ కొన్ని మునిసిపాలిటీలు వాటి నిధుల నుంచి ధనాన్ని వెచ్చించే సమయంలో ప్రభుత్వ నియమాలు/ నిర్దేశాలు పాటించక నియమాలు అతిక్రమించడాన్ని ఆడిటు లో గ్రహించబడినది.కొన్ని సందర్భాలలో మునిసిపాలిటీ నిధులు కేటాయించిన/అనుమతించిన వాటికి కాకుండా వేరే ప్రయోజనాల కొరకు వ్యయపర్చడము జరిగినది. చాలా కొన్ని సందర్భాలలో ప్రభుత్వ ఉత్తర్వులు తప్పుగా అర్ధం చేసుకొనడము జరిగినది. ఆ విధంగా నియమావళిని అధిక్రమించి చేసిన వ్యయాన్ని సంబంధిత ఆడిటు నివేదికలందు అభ్యంతర పరచబడినది. నివేదికతో జత చేసిన పట్టిక నెం: 5(8) లో చూపిన విధంగా రూ.1469.38 లక్షలతో ప్రమేయం ఉన్న 734 అభ్యంతరాలను సంబంధిత ఆడిటు నివేదికలందు ఆక్షేపించడమైనది.

అందులో కొన్ని క్రింద వివరించడమైనది.

**(ఎ) కొన్ని విధుల నిర్వహణలలో విఫలం కావడము.**

13.2. **మునిసిపల్ కౌన్సిల్- తాండూరు- రంగా రెడ్డి జిల్లా.**

**సాలిడ్ వేస్ట్‌మానేజ్ మెంట్- ప్రైవేటు శానిటేషను- ప్రైవేటు శానిటేషను వర్కర్ల నియామకం- అవసరపు వివరములు తెలియ జెప్పకపోవడం- అభ్యంతరకరము- రూ.13,40,082/-లు.**

ఈ ఏడాది సాలిడ్ వేస్ట్ తొలగించడానికై ప్రైవేటు శానిటేషను వర్కర్లకు రూ.13,40,082/-లు ఖర్చు చేసినారు. తాండూరు లోని అనేక వార్డులలోని సాలిడ్ వేస్ట్/చెత్త ను తీసివేయుటకై ప్రైవేటు శానిటేషను వర్కర్లన్ను నియమించడం జరిగినది.

ప్రైవేటు శానిటేషను వర్కర్లన్ను నియమించవలసిన ఆవశ్యకతను, ఎంత మంది వర్కర్లు అవసరమో గణించిన విధానము ఆడిటుకు తెలియపరచ లేదు.

మునిసిపల్ అడ్మినిస్ట్రేషను, హైదరాబాదు కమీషనరు మరియు డైరెక్టరు వారి స.నెం: 2871/97/ఎ2 తేది 31-10-97 నందలి పరిశుభ్రత నిర్వహణ, శానిటేషనును ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడము, సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ కు సంబంధించిన సూచనల ప్రకారము, మొదటగా, ప్రతి రోజూ తయారయ్యే సాలిడ్ వేస్, మునిసిపల్ ఉద్యోగులచే దాన్ని తొలగించడానికి పట్టే సమయము లకు మధ్య దూరాన్ని గుర్తించవలెను.

వారి సూచనల ప్రకారము, ఒక వ్యక్తి ఒక రోజుకు, 2 కి లో మీటర్ల రోడ్డు పొడవున ఊడ్చుట మరియు 2 కిలోమీటర్ల పొడవున ఉన్న మురుగు డ్రైన్లను శుభ్రపరచడము చేయవచ్చును. ఆ విధంగా పని కేటాయించి, తదుపరి ప్రైవేటు వ్యక్తుల, వాహనాల అవసరాన్ని గణించవలసి ఉంటుంది.

చెత్త తొలగించే పనికి ఒక వాహనానికి 5 గురు వ్యక్తులను నియమించవచ్చును. ఒక ట్రాక్టరు ఒక రోజుకు 5 మెట్రిక్ టన్నుల చెత్తను తొలగిస్తుంది.

అంతేగాక, ప్ర.ఉ.నెం; 581 ఎం.ఎ.& యు.డి. శాఖా తేది 06-11-96 ప్రకారము, పరిశుభ్రతకు సంబంధించిన పనిని, పదవీవిరమణ చేసి సొసైటీగా ఉన్న హెల్తు వర్కర్లకు లేదా వానిపై అధారపడి పనిచేసేవారికి, వారు టెండరులో పాల్గొన్న పక్షంలో అప్పగించవచ్చును.

మొత్తం మీద పరిశుభ్రతను నిర్వహించడానికి అవసరమయ్యే మనుషుల మరియు మిషన్ల ఆవశ్యకత, అందుబాటులో ఉన్న మునిసిపల్ ఉద్యోగుల ద్వారా నిర్వర్తింపగల పరిశుభ్రత ఎంత వరకు నిర్వహించగలిగేదీ, మిగిలినపట్టణ ప్రాంతంలోని పరిశుభ్రతకై కాంట్రాక్టు పద్ధతిపై కావలసిన పనివారు మొదలైన వానిపై సరియైన అవగాహన ఉండవలసినది.

ఫైళ్ళను పరిశీలించిన మీదట, ఫలానా వార్డు నుంచి చెత్త పేరుకు పోయిందని వచ్చిన ఫిర్యాదుల అధారంగా, ప్రైవేటు వాహనాల, పనివాళ్ళ ఆవశ్యకత ఉన్నట్లుగా అధికారులు నమోదు చేసియున్నారు. దీని వలన ప్రైవేటు వాహనాలను అద్దెకు తీసుకొనే విషయం లో సరియైన పద్ధతి పాటింపబడదు. ఈ ప్రైవేటు వాహనాల రేట్లను నిర్ణయించడానికై, టెండర్ల ద్వారా కాకుండా, కొటేషన్లను తీసుకొనడం జరిగినది. సూచనల ప్రకారము ఏ విధమైన అగ్రిమెంటు చేసుకొన లేదు. సూచనల ప్రకారము చెత్త తొలగింపు ఎంతవరకూ జరిగినదీ ఆడిటుకు తెలియపరచ లేదు. పనివాళ్ళ కాంట్రాక్టు ఎం/ఎస్ దాసప్ప మరియు సుధాకర్ లకు అప్పగించబడినది. వార్డు నెం: 1 నుంచి 7 వరకు పనిచేయడానికి 19 మంది మగ పనివాళ్ళు, 27 మంది స్త్రీలు అవసరమని ఫైలునందు నమోదు చేయబడినది.

ఆయా ప్రాంతాలకు సంబంధించినన వివరములు, తయారయే చెత్త పరిమాణము తెలియకుండా మరియు టెండర్లు పిలువకుండా, ఈ పనులను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించబడినది.

పై కారణాల వలన ఖర్చు చేసిన రూ.13,40,082/-లు మొత్తము ఆడిటు నందు అభ్యంతరకరము.

( ఆడిటు నివేదికలోని పేరా నెం: 7).

13.3. **మునిసిపల్ కౌన్సిల్- జగిత్యాల- కరీం నగర్ జిల్లా:**

**58 షాపుల అద్దెలపై ఆక్రమణ అధికారము- లీజులకు ఇవ్వకపోవడం- మునిసిపాలిటీ నిధులకు నష్టం:**

ఈ సంవత్సరములో నెం: 1నుంచి 29 వరకు గల 29 షాపులను ఆగష్టు 2003 నుంచి లీజుకు ఇవ్వ లేదు. ప్రస్తుతము లీజుకు తీసుకొన్న వ్యక్తి అద్దెను 331/3% పెంచుతూ లీజు కాలాన్ని పెంచుటకై అగ్రిమెంటు కుదుర్చుకొన్నదీ, లేదా ప్రస్తుతపు మార్కెట్ ధర ప్రకారము, ఏది ఎక్కువైతే అది,మరియు కౌన్సిలు లీజును రెన్యూ చేసిన వివరములు తెలియ లేదు. ఈ రెన్యువల్స్, లీజుకు తిసుకొన్న వ్యక్తులు

బకాయిలు పూర్తిగా చెల్లించిన పక్షంలో మాత్రమే చేయవలెను. కాని అన్ని కేసులలో కూడ, 31-07-2003 తరువాత కూడ, బకాయిలు పెండింగు ఉన్నాయి. ఆ విధంగా పాత అద్దెల ప్రకారము మరియు హెచ్చించవలసిన 33 1/3% ప్రకారము పోగొట్టుకొన్న ఆదాయము రూ.4,91,058/-లు.

| షాపు నెం. | కాలము | మొత్తము రూ. |
|---|---|---|
| 1 | 08/2003 నుంచి 03/2004 వరకు | 25,120/- |
| 2 | 08/2003 నుంచి 03/2004 వరకు | 30,976/- |
| 3 | 08/2003 నుంచి 03/2004 వరకు | 27,776/- |
| 4 | 08/2003 నుంచి 03/2004 వరకు | 16,024/- |
| 5 | 08/2003 నుంచి 03/2004 వరకు | 8,544/- |
| 6 | 08/2003 నుంచి 03/2004 వరకు | 5,344/- |
| 7 | 08/2003 నుంచి 03/2004 వరకు | 5,608/- |
| 8 | 08/2003 నుంచి 03/2004 వరకు | 4,272/- |
| 9 | 08/2003 నుంచి 03/2004 వరకు | 3,200/- |
| 10 | 08/2003 నుంచి 03/2004 వరకు | 4,272/- |
| 11 | 08/2003 నుంచి 03/2004 వరకు | 9,018/- |
| 12 | 08/2003 నుంచి 03/2004 వరకు | 9,018/- |
| 13 | 08/2003 నుంచి 03/2004 వరకు | 13,088/- |
| 14 | 08/2003 నుంచి 03/2004 వరకు | 23,496/- |
| 15 | 08/2003 నుంచి 03/2004 వరకు | 8,016/- |
| 16 | 08/2003 నుంచి 03/2004 వరకు | 6,944/- |
| 17 | 08/2003 నుంచి 03/2004 వరకు | 5,344/- |
| 18 | 08/2003 నుంచి 03/2004 వరకు | 3,850/- |
| 19 | 08/2003 నుంచి 03/2004 వరకు | 5,880/- |
| 20 | 08/2003 నుంచి 03/2004 వరకు | 13,408/- |
| 21 | 08/2003 నుంచి 03/2004 వరకు | 26,704/- |

| | | |
|---|---|---|
| 22 | 08/2003 నుంచి 03/2004 వరకు | 25,632/- |
| 23 | 08/2003 నుంచి 03/2004 వరకు | 22,962/- |
| 24 | 08/2003 నుంచి 03/2004 వరకు | 32,146/- |
| 25 | 08/2003 నుంచి 03/2004 వరకు | 25,632/- |
| 26 | 08/2003 నుంచి 03/2004 వరకు | 25,632/- |
| 27 | 08/2003 నుంచి 03/2004 వరకు | 25,848/- |
| 28 | 08/2003 నుంచి 03/2004 వరకు | 35,248/- |
| 29 | 08/2003 నుంచి 03/2004 వరకు | 42,056/- |
| | **మొత్తము** | **4,91,058/-** |

షాపు నెం: 30 నుంచి 58 వరకు ఎవరి అధీనంలో ఉన్నదీ, వారి పేరు మరియు అడ్రసు, వారు చేయు వ్యాపారముల వివరములు రికార్డులందు లభ్యమగుట లేదు. ప్రస్తుతపు లీజు కాలము, లీజు తీసుకొన్న రిఫరెన్సు నెం, లీజుకు తీసుకొన్న వ్యక్తి చెల్లించవల్సిన పాత మరియు ప్రస్తుతపు బకాయిల వివరములు ఆడిటుకు చూపలేదు. 2003-04 సంవత్సరమునకు రావలసిన పాత, ప్రస్తుతపు బకాయిలను, షాపు కొలతల వివరములు, లీజుకు తీసుకొన్న వ్యక్తి పేరు మరియు అడ్రసు, వసూలు చేసిన మొత్తము, మొదలైన వివరములు నమోదు చేసి 31-03-2004 సంవత్సరాంతానికి వసూలు చేయవలసిన మొత్తాలను లెక్కించవలసినది. ఈ మిగిలిన మొత్తాన్ని అపరాధ రుసుముతో సహా వసూలు చేసి మునిసిపాలిటి నిధులకు జమ చేయవలసినది.
( ఆడిటు నివేదికలోని పేరా నెం: 10(18)).

## (బి) కొనుగోళ్ళు- నియమాలను పాటించక పోవడం.

**14.1.** <u>మునిసిపల్ కౌన్సిల్స్.</u>

<u>కొనుగోళ్ళు- టెండర్లు పిలవక పోవడం- నియమాలను పాటించక పోవడం.</u>

దోమలను చంపు పౌడరు, పొగ పెట్టే మిషను, కరెంటుకు సంబంధించిన పరికరములు, టెండర్లకు కావలసిన పత్రములు, మొదలైన కొనుగోళ్ళ కొరకు రూ.14,23,473/-లు ఖర్చు చేయబడినది. పోటీ రేట్ల ద్వారా లబ్ధి పొందుటకై టెండర్లను పిలవ లేదు. సమయానుకూలముగా ప్రభుత్వము జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారము మరియు ప్ర.ఉ.నెం; 451 ఎం.ఎ. తేది.06-06-70 లో జారీ చేసిన ఎ.పి.యం. టెండరు నియమాల ప్రకారము, పై కొనుగోళ్ళు టెండర్లు పిలిచిన తరువాత చేయవలెను. అవి లేని పక్షంలో ఖర్చు చేసిన రూ.14,58,092/-లు ఆడిటునందు అభ్యంతర పరచడమైనది.

| క్రమ సంఖ్య | మునిసిపాలిటి పేరు మరియు జిల్లా | కొనుగోలు చేసిన వస్తువు వివరములు | చెల్లించిన మొత్తము రూ. | ఆడిటు నివేదిక లోని పేరా నెం. |
|---|---|---|---|---|

| | | | | |
|---|---|---|---|---|
| 1 | బాపట్ల, గుంటూరు | విద్యుత్ సామగ్రి | 3,96,066/- | 7 |
| 2 | కోరుట్ల, కరీం నగర్ | పొగ పెట్టే మిషను | 1,06,000/- | 4 (8) |
| 3 | నల్గొండ, నల్గొండజిల్లా | టెండరు బిడ్ పత్రములు | 81,600/- | 25 |
| 4 | నల్గొండ, నల్గొండజిల్లా | విద్యుత్ సామగ్రి | 7,38,169/- | 29 |
| 5 | జనగాం, వరంగల్ | దోమలను చంపు పొడి | 1,01,638/- | 6 (1) |
| | | **మొత్తము** | **14,23,473/-** | |

**(సి) నియమాలకు విరుద్ధముగా నియామకాలు/పదోన్నతులు చేయడం.**

15.1. **మునిసిపల్ కౌన్సిల్- చిలకలూరి పేట- గుంటూరు జిల్లా.**

**వ్యవస్థాపన- శ్రీమతి.బి. శ్రీదేవి, జూనియర్ అసిస్టేంటు- కారుణ్య కారణాలపై షరతుల మీద నియమించబడటం- సకాలంలో పొందవలసిన విద్యార్హతలు పొందక పోవడం- తొలగించడానికై లేదా తక్కువ పోస్టులో నియమించడానికై సకాలంలో తగిన చర్య తీసుకొనక పోవడం- గౌరవనీయ ఎ.పి.ఎ.టి. ఉత్తర్వులపై అప్పీలు చేయక పోవడం- ప్రభుత్వ ఉత్తర్వులు లేకుండా సర్వీసును క్రమబద్ధీకరించడం- క్రమ విరుద్ధము.**

ఆర్.డి.కం ఎ.సి., ఎం.ఎ., గుంటూరు వారి ప్రొ.నెం:567/99/ఎ1 తేది 11-04-99 ద్వారా శ్రీమతి బి.శ్రీదేవి, కారుణ్య కారణాలపై నియమించబడిన తేదీ నుంచి 3 సంవత్సరముల లోపల ఇంటర్మీడియేట్ విద్యార్హతలు పొందవలెనన్న షరతుపై జూనియర్ అసిస్టెంటుగా నియమింప బడినది. ఈమె జూనియర్ అసిస్టెంటు గా 13-04-99 న విధులకు హాజరయినది.

ఆర్.డి.కం ఎ.సి., ఎం.ఎ., గుంటూరు వారి ప్రొ.నెం:520/2002/ఎ1 తేది 20-04-2002 ద్వారా శ్రీమతి బి.శ్రీదేవి, కావలసిన విద్యార్హతలు పొందుటకై మరి రెండు సంవత్సరముల సమయము, అనగా 12-04-2004 వరకు అనుమతింపబడినది.

అనుమతించిన మొత్తము 5 సంవత్సరముల సమయము 12-04-2004 తో పూర్తి ఐనప్పటికి, సదరు వ్యక్తి విద్యార్హతలు పొందుటలో సఫలము కాలేదు. ప్ర.ఉ.నెం; 969 జి.ఎ.(సర్వీసులు.ఎ) శాఖ తేది 27-10-95 లోని పేరా 6 ప్రకారము ఏ విధమైన చర్య తీసుకొన లేదు.

2 నెలల, 7 రోజులు గడచిన పిదప, చిలకలూరిపేట మునిసిపాలిటీ కమీషనరు ప్రొ.నెం: 961/2004/సి1 తేది 19-06-2004 లో తక్కువ పోస్టులో తిరిగి నియామకం చేయుటకై, ఆమె అంగీకారం కొరకు నోటీసు ఇవ్వబడినది.

ఈ మధ్య కాలంలో, ఆమె ఆంధ్ర ప్రదేశ్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ నందు కేసు ఫైలు చేయడం, ఒ.ఎ.నెం: 3386/04 లోని ఎం.ఎ.నెం:2189/04 లందు ఆమెను తక్కువ పోస్టులో నియామకం చేయరాదని, ప్ర.ఉ.నెం: 289 తేది 04-08-2000 ప్రకారము ఆమెకు మరొక సంవత్సరము అర్హత ఉన్నదనీ తీర్పునిచ్చింది.

ప్ర.ఉ.నెం: 289 తేది 04-08-2000 లలోని పేరా 3 ప్రకారము, ఆ ఉత్తర్వులు జారీ చేసిన తేదీ నుండి ఒక సంవత్సరము పాటు కావలసిన కనీస విద్యార్హతలు పొందుటకై కాలపరిమితిని ఎక్కువ చేసింది అనగా, 03-08-2001 వరకు హెచ్చింపబడినది. అందులో ఈ లాభము ఒక్క సారికికి మాత్రమే పరిమితమని స్పష్టముగా చెప్పబడినది.

ప్ర.ఉ.లలో అనుమతించిన కాల పరిమితి 03-08-2001 తో పూర్తి కావడం వలన మరియు సదరు వ్యక్తికి ఇంతకు మునుపే 12-04-2004 వరకు అనగా 03-08-2001 తదుపరి కూడ కాలపరిమితి ఇవ్వడం, వలన పై ప్రభుత్వ ఉత్తర్వులు ఈమెకు వర్తించవు.

అదే ఉద్దేశ్యంతో, చిలకలూరి పేట మునిసిపల్ కమీషనరు పై తీర్పు మీద లీగలు ఒపీనియను కొరకు శ్రీ.డి శ్రీనివాస రావు, అడ్వొకేటు మరియు మునిసిపల్ అడ్మినిస్ట్రేషను స్టాండింగు కౌన్సిల్ ను సంప్రదించబడినది. కానీ, వీరి అభిప్రాయము ఇంతవరకు అందలేదని చెప్పబడినది. కారణములు ఆడిటుకు తెలియ జేయ లేదు.

ప్ర.ఉ.నెం: 289 తేది 04-08-2000 లలోని అదేశాలను తప్పుగా వివరించి తీర్పు ఇచ్చినప్పటికి, లీగలు ఒపీనియను తీసుకొని పై తీర్పును ప్రశ్నిస్తూ అప్పీలు వేయుటకై ఎటువంటి చర్య తీసుకొనియుండ లేదు.

పై తీర్పు పై ఏ విధమైన అప్పీలు చేయకుండా మరియు ప్రభుత్వము నుంచి ఆదేశాలు పొందకుండా, సదరు వ్యక్తి సర్వీసులను 13-04-1999 నుంచి క్రమబద్ధీకరింపబడినవి మరియు ఆర్.డి.కం ఎ.సి., ఎం.ఎ., గుంటూరు వారి ప్రొ.నెం; ఎల్.డిస్.నెం: 763/2004-ఎ1 తేది 15-12-2004 ద్వారా, వీరి ప్రొబేషను డిక్లేరు చేయబడినది. కానీ, వీరి సేవా పుస్తకమునందు, విద్యార్హతలు సంపాదించినదీ, లేనిదీ, పరీక్ష జరిగిన చివరి తేదీ, మొదలైన వివరములు సేవా పుస్తకమునందు నమోదు చేయ లేదు.

ప్ర.ఉ.నెం; 969 జి.ఎ.(సర్వీసులు.ఎ) శాఖ తేది 27-10-95 లోని పేరా 6 ప్రకారము ఏ విధమైన చర్య తీసుకొన కుండా, వీరి సర్వీసులను క్రమబద్ధీకరించడం, క్రమ విరుద్ధము మరియు ఆడిటునందు అభ్యంతర పరచడమైనది.

(ఆడిటు నివేదికలోని పేరా నెం: 4(19)).

15.2. **<u>మునిసిపల్ కౌన్సిల్- షేర్ లింగంపల్లి- రంగా రెడ్డి జిల్లా.</u>**

**<u>వ్యవస్థాపన- శ్రీ.ఇ.యు.రమేష్ కుమార్, ఎన్.ఎం.ఆర్.-5 సంవత్సరముల సర్వీసు పూర్తి కాకుండా, మరియు ప్ర.ఉ.నెం: 212 ఆర్థిక మరియు ప్రణాళిక తేది 22-04-94 లోని షరతులను పూర్తి చేయకుండా 4వ తరగతి ఉద్యోగి గా అబ్సార్బ్ చేసి సర్వీసును క్రమబద్ధీకరించడం- తదుపరి అసిస్టెంటు ఇంజనీరు గా పదోన్నతి పొందడం- క్రమ విరుద్ధము.</u>**

శ్రీ.ఇ.యు. రమేష్, అసిస్టెంటు ఇంజనీరు, సేవా పుస్తకమును పరిశీలించగా, అతను ఎన్.ఎం.అర్.ప్రాతిపదికన 17-07-90 న నియమించబడినారు. తరువాత, వీరు రెగ్యులర్ టైం స్కేలు రూ.740-1150 నందు 24-02-96 నుంచి అబ్సార్బ్ కాబడినారు.

ప్ర.ఉ.నెం: 212 ఆర్థిక మరియు ప్రణాళిక తేది 22-04-94 లోని ఆదేశాల ప్రకారము, ఎన్.ఎం.అర్.ప్రాతిపదికన పనిచేయువారు 25-11-1993 నాటికి 5 సంవత్సరములు పూర్తి చేసి ఉండి, ఖచ్చితమైన ఖాళీ ఉంటె, ముందుగా ప్రభుత్వ అనుమతితో, ఆ ఖాళి నందు అబ్సార్బ్ చేయబడెదరు.

కానీ, సదరు వ్యక్తి 5 సంవత్సరములు పూర్తి చేయక పోవడం వలన, ప్ర.ఉ.నెం: 212 ఆర్థిక మరియు ప్రణాళిక తేది 22-04-94 లోని మిగిలిన షరతులను కూడ పూర్తి చేయనందున, వీరిని, 4వ తరగతి ఉద్యోగి గా అబ్సార్బ్ చేయడం, తదుపరి అసిస్టెంటు ఇంజనీరు గా పదోన్నతి పొందడం క్రమ విరుద్ధము మరియు దీనిని సవరించవలెను.

(ఆడిటు నివేదికలోని పేరా నెం: 9(డి)).

## <u>9. వోచర్లు, జీతభత్యములనుండి కంటింజెంటు బిల్లుల నుంచి తగ్గించిన మొత్తాన్ని సదరు ఖాతాలకు జమ చేయకపోవడం</u>

16.1. వర్కు బిల్లులు, వేతన బిల్లులు మొదలైన వాటి నుండి చేసిన తగ్గింపులు సంబంధిత ప్రభుత్వ ఖాతాలకు పుర్తిగా జమ చేయక పోవడం లేదా కొంత మేరకు జమ చేయడం ఆడిటులో గమనించబడినది. కొన్ని తగ్గింపులు సదరు ప్రభుత్వ ఖాటాలకు నిర్ణీత సమయంలో జమ చేయని పక్షంలో అపరాధరుసుముతో పాటు క్రమశిక్షణా చర్య తీసుకోగల నియమాలు ఉన్నప్పటికీ, పై పేర్కొన్న తగ్గింపులు సంబంధిత ప్రభుత్వ ఖాతాలకు జమ చేయడము లేదు.

16.2 సాధారణంగా వర్కు బిల్లులు / వేతన బిల్లుల నుండి తగ్గించిన మొత్తాలు క్రింద వివరించిన ప్రభుత్వ ఖాతాలకు జమ చేయవలసి ఉంటుంది.

<u>వర్కుబిల్లులు:</u>

1. ఆదాయ పన్ను
2. అమ్మకపు పన్ను
3. సీనరేజి పన్ను

<u>వేతన బిల్లులు</u>

1. ఆదాయ పన్ను
2. వృత్తి పన్ను
3. ఎ.పి.జి.ఎల్.ఐ ప్రీమియం/రుణం తగ్గింపులు
4. ప్రావిడెంటు ఫండు (ప్రభుత్వ ఉద్యోగులకు)
5. జి.ఐ.ఎస్ ప్రీమియము

16.3. పై పేర్కొన్న రూ.385.06 లక్షలతో ప్రమేయం ఉన్న 210 ఆడిటు అభ్యంతరాలను పట్టిక నెం: 5(9) గా నివేదికతో జత పరచబడినది.

అందులో కొన్ని క్రింద వివరించబడినవి.

16.4. **<u>ఆదాయపు పన్ను తగ్గింపులు జమ చేయక పోవడం/ కొంత మేరకు జమ చేయడం.</u>**

ఆదాయ పన్ను చట్టం 1961 లోని సెక్షను 200 కింద వర్కు బిల్లులనుంచి, వేతన బిల్లుల నుంచి ఎవరైతే ఆదాయపు పన్నును మినహాయిస్తారో, వారు మినహాయింపు చేసిన తేదీ నుంచి మరుసటి నెల మొదటి వారంలోగా, ఆదాయపు పన్ను శాఖకు జమ చేయ వలసి ఉంటుంది. లేని పక్షంలో దానికి డ్రాయింగు & డిస్బర్సింగు అధికారి సెక్షను 201 (1) క్రింద పూర్తి బాధ్యులు మరియు సెక్షను 201(1ఎ) క్రింద జమచేయవలసిన మొత్తముపై వడ్డీ సంవత్సరమునకు 15% ను ఆ పన్ను జమ చేసేవరకు చెల్లించవలసి ఉంటుంది. మరియు సెక్షను 221 క్రింద అపరాధ రుసుము తో పాటు సెక్షను 276బి క్రింద 3 నెలల నుంచి 7 సంవత్సరముల వరకు జైలు శిక్ష మరియు జరిమానా విధించవచ్చును. ఈ ఏడాది ఆడిటులో వర్కు బిల్లుల నుంచి మొదటే తగ్గించిన ఆదాయపు పన్నును, ఆడిటు పూర్తయే వరకు కూడ కేంద్ర ప్రభుత్వ నిధులకు జమ చేయక పోవడం ఆడిటు నందు గమనింపబడినది. అటువంటి గమనించిన అవకతవకలను సంబంధిత ఆడిటు నివేదికలందు అభ్యంతరపరచడమైనది. అటువంటి సందర్భాలు క్రింద వివరించడమైనది.

| క్రమ సంఖ్య | మునిసిపాలిటీ పేరు, జిల్లా | తగ్గించిన మొత్తము రూ. | జమ చేసిన మొత్తము రూ. | మిగులు రూ. | ఆడిటు నివేదిక లోని పేరా నెం |
|---|---|---|---|---|---|
| 1 | పాల్వంచ, ఖమ్మం | 2,29,156/- | - | 2,29,156/- | 15 |
| 2 | యెల్లందు, ఖమ్మం | 1,62,783/- | - | 1,62,783/- | 37 |
| 3 | కొత్తగూడెం, ఖమ్మం | 89,410/- | 19,445/- | 69,965/- | 20 |
| 4 | వనపర్తి, మహబూబ్ నగర్ | 61,505/- | - | 61,505/- | 38 (I) |
| 5 | జగిత్యాల, కరీమ్ నగర్ | 4,98,598/- | - | 4,98,598/- | 11 (I) |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 6 | సిరిసిల్ల, కరీం నగర్ | 2,32,614/- | - | 2,32,614/- | 4 (2) |
| 7 | కోరుట్ల, కరీం నగర్ | 2,93,375/- | - | 2,93,375/- | 5 (3) |
| 8 | నల్గొండ, నల్గొండ | 2,27,497/- | - | 2,27,497/- | 33 |
| 9 | కామా రెడ్డి, నిజామాబాదు | 1,03,248/- | - | 1,03,248/- | 7 (1) |
| 10 | కదిరి, అనంత పురం | 652/- | - | 652/- | 32 |
| 11 | చీరాల, ప్రకాశం | 5,313/- | - | 5,313/- | 15 |
| 12 | చీరాల, ప్రకాశం | 5,822/- | - | 5,822/- | 16 |
| | **మొత్తము** | **19,09,973/-** | **19,445/-** | **18,90,528/-** | |

16.5. **<u>అమ్మకపు పన్ను తగ్గింపబడినది కానీ జమ చేయక పోవడం/ కొంత మేరకు జమ చేయడం.</u>**

ఎ.పి.జి.ఎస్.టి చట్టం 1957 (సమయానుగుణంగా సవరించిన) రెవెన్యూ శాఖ ఉత్తర్వుల నం. 556 (సి I-II) తేది. 07.08.2000 ను ప్రభుత్వ మెమో నం.4638 / సి.టి - II (1) తేది. 02.01.2003 తో కలిపి చదువగా, రోడ్లు వేయడం, వాటి మరమ్మత్తులు మరియు కెనాల్స్ త్రవ్వడం, వాటి మరమ్మత్తులు లాంటి సివిల్ కాంట్రాక్టులకు నియమము 6 క్రింద సబ్ రూల్ 3(2) ప్రకారం నిర్ణయించిన టర్నోవర్ మీద 2% అమ్మకపుపన్ను మరియు పైతరగతుల కాంట్రాక్టులు కాకుండా మిగిలిన అన్నిరకాల కాంట్రాక్టులకు నిర్ణయించిన టర్నోవర్ పై 4% అమ్మకపుపన్ను సదరు వర్కుబిల్లుల నుంచి మినహాయించి, అట్లు మినహాయించిన తేదీనుంచి వారము లోపల ప్రభుత్వ నిధులకు జమ చేయవలసి ఉంది. అట్లు చేయనిపక్షంలో ఆ మొత్తాన్ని డ్రాయింగ్ అధికారి తను వ్యక్తిగతంగా చెల్లించడమేకాక ఆ మొత్తం మీద 24% అపరాధ రుసుము కూడా ప్రభుత్వ నిధులకు జమచేయవలసి ఉంటుంది.

పనిబిల్లులలో మినహాయించిన అమ్మకపుపన్ను ఆడిట్ చివరివరకు కూడా రాష్ట్ర నిధులకు జమచేయలేదు. అట్టి అక్రమాలను గుర్తించి సంబంధిత ఆడిట్ నివేదికలో చూపించబడినది. అటువంటి కొన్ని కేసులు క్రింద వివరించబడినవి.

| క్రమ సంఖ్య | మునిసిపాలిటీ పేరు, జిల్లా | తగ్గించిన మొత్తము రూ. | జమ చేసిన మొత్తము రూ. | మిగులు రూ. | ఆడిటు నివేదిక లోని పేరా నెం |
|---|---|---|---|---|---|
| 1 | ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా | 2,145/- | - | 2,145/- | 35 |
| 2 | పాల్వంచ, ఖమ్మం | 1,20,113/- | - | 1,20,113/- | 14 |
| 3 | కొత్తగూడెం, ఖమ్మం | 79,084/- | 3,733/- | 75,351/- | 21 |
| 4 | వనపర్తి, మహబూబ్ నగర్ | 1,76,078/- | - | 1,76,078/- | 38 (4) |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 5 | కోరుట్ల, కరీం నగర్ | 3,25,958/- | - | 3,25,958/- | 5 (1) |
| 6 | నల్గొండ, నల్గొండ | 1,99,136/- | - | 1,99,136/- | 33 |
| 7 | కామా రెడ్డి, నిజామాబాదు | 44,830/- | - | 44,830/- | 7 (1) |
| 8 | కదిరి, అనంత పురం | 1,54,489/- | - | 1,54,489/- | 32 |
| 9 | చీరాల, ప్రకాశం | 3,712/- | - | 3,712/- | 15 |
| 10 | చీరాల, ప్రకాశం | 2,598/- | - | 2,598/- | 16 |
| | **మొత్తము** | **11,08,143/-** | **3,733/-** | **11,04,410/-** | |

16.6. **మినహాయించిన సీనరేజ్ ఫీజు చెల్లించకపోవడం/కొంత మొత్తమే చెల్లించడం.**

ఇండస్ట్రీస్ మరియు కామర్స్ శాఖ ఉత్తర్వుల నం. 331 తెది. 21.06.2000 మరియు వాటి సంబంధిత షెడ్యూలు 1, 2 ప్రకారం ఏదేని స్థలము నుంచి మైనర్ మినరల్స్ రవాణా చేసినా లేదా వాడినా, సీనరేజ్ ఫీజు లేదా డెడ్ రెంటు (రెండింటిలో ఏది ఎక్కువైతే అది) వసూలుచేసి దానిని రాష్ట్ర ప్రభుత్వ కన్సాలిడేటెడ్ నిధికి ఆజిల్లా సహాయ సంచాలకులు, భూగర్భనిధులు మరియు గనుల శాఖ వారి ద్వారా జమచేయవలసి ఉంటుంది. కాని పనిబిల్లులనుండి మినహాయించిన సీనరేజ్ ఫీజును ప్రభుత్వ నిధికి ఆడిట్ చివరివరకు జమచేయకపోవడం లేదా కొంత మాత్రమే జమచేయడం జరిగింది. ఇట్టి లోపాలను సంబంధిత ఆడిట్ నివేదికలో చూపడం జరిగింది. అటువంటి కొన్ని సందర్భాలు క్రింద వివరించడమైనది.

| క్రమ సంఖ్య | మునిసిపాలిటీ పేరు, జిల్లా | సీనరేజీ ఫీజు తగ్గించిన మొత్తము రూ. | జమ చేసిన మొత్తము రూ. | మిగులు రూ. | ఆడిటు నివేదిక లోని పేరా నెం |
|---|---|---|---|---|---|
| 1 | బాపట్ల, గుంటూరు | 6,60,895/- | - | 6,60,895/- | 8 (a) |
| 2 | పాల్వంచ, ఖమ్మం | 3,45,677/- | - | 3,45,677/- | 13 |
| 3 | యెల్లందు, ఖమ్మం | 1,66,990/- | - | 1,66,990/- | 36 |
| 4 | కొత్తగూడెం, ఖమ్మం | 1,84,321/- | - | 1,84,321/- | 19 |
| 5 | వనపర్తి, మహబూబ్ నగర్ | 90,645/- | - | 90,645/- | 38 (2) |
| 6 | సిరిసిల్ల, కరీం నగర్ | 1,52,473/- | - | 1,52,473/- | 4 (I) |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 7 | సిరిసిల్ల, కరీం నగర్ | 2,01,843/- | - | 2,01,843/- | 4 (3) |
| 8 | కోరుట్ల, కరీం నగర్ | 2,91,182/- | - | 2,91,182/- | 5 (2) |
| 9 | నల్గొండ, నల్గొండ | 2,02,238/- | - | 2,02,238/- | 33 |
| 10 | కామా రెడ్డి, నిజామాబాదు | 99,969/- | - | 99,969/- | 7 (1) |
| 11 | కదిరి, అనంత పురం | 99,764/- | - | 99,764/- | 32 |
| 12 | చీరాల, ప్రకాశం | 12,671/- | - | 12,671/- | 15 |
| 13 | చీరాల, ప్రకాశం | 11,329/- | - | 11,329/- | 16 |
| 14 | నిజామాబాదు | 3,07,363/- | - | 3,07,363/- | 5 (V) |
| | మొత్తము | **28,27,360/-** | - | **28,27,360/-** | |

16.7. <u>మినహాయించిన వృత్తి పన్ను రాష్ట్ర నిధులకు జమ చేయక పోవడం.</u>

ఆంధ్ర ప్రదేశ్ వృత్తి, వ్యాపారాల, ఉద్యోగాలకు సంబంధించిన పన్నుల చట్టం(1987 యాక్ట్ నెం;22) అనుసరించి, ప్ర.ఉ.నెం: 202 ఆర్థిక మరియు ప్రణాళిక (ఎఫ్.డబ్ల్యు.పి.టి-1) శాఖ తేది 21-08-87 నందు జీతము లేదా వేతనము సంపాదించే వ్యక్తులపై వృత్తి పన్ను విధించడం మరియు ఆ వ్యక్తులనుంచి వృత్తి పన్ను యజమాని చెల్లించే జీతము/వేతనము నుంచి మినహాయింపులపై ప్రభుత్వము ఆదేశాలను జారీ చేసినది. సదరు వ్యక్తులకు జీతము చెల్లించినా/ లేకున్నా, వారి జీతము/వేతనము నుంచి మినహాయించినా/లేకున్నా, యజమాని ఆ వ్యక్తులందరి తరపున వృత్తి పన్ను చెల్లించవలసి ఉంటుంది. దానికి యజమానే బాధ్యత, జవాబుదారీ.

ఈ పన్నును ఉద్యోగుల నెలసరి వేతన బిల్లుల నుంచి సమయానుకూలముగా నిర్దేశించిన రేట్లప్రకారము మినహాయించి, వేతన బిల్లులనుంచి చేసిన అట్టి మినహాయింపులను రాష్ట్ర నిధులకు వెంటనే జమ చేయవలసినదిగా, ప్రభుత్వ ఉత్తర్వులు స్పష్టీకరిస్తున్నాయి. కానీ, ఉద్యోగుల వేతన బిల్లులనుంచి మినహాయించిన వృత్తి పన్నును ఆడిటు పూర్తయేనాటి వరకు కూడ రాష్ట్ర నిధులకు జమ చేయక పోవడం ఆడిటునందు గమనింప బడినది. మరియు అట్టి లోపాలను సంబంధిత ఆడిటు నివేదికలందు ఎత్తి చూపడమైనది. అట్టి కొన్ని కేసులు క్రింద చూపబడినవి.

| క్రమ సంఖ్య | మునిసిపాలిటీ పేరు, జిల్లా | తగ్గించిన మొత్తము రూ. | జమ చేసిన మొత్తము రూ. | మిగులు రూ. | ఆడిటు నివేదిక లోని పేరా నెం |
|---|---|---|---|---|---|
| 1 | రామ చంద్రాపురము, తూర్పు గోదావరి జిల్లా | 29,640/- | - | 29,640/- | 11 |
| 2 | నల్గొండ, నల్గొండ | 49,818/- | - | 49,818/- | 32 |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 3 | భోన్ గిర్, నల్గొండ | 29,590/- | - | 29,590/- | 16 |
| 4 | నిజామాబాదు, నిజామాబాదు | 1,30,025/- | - | 1,30,025/- | 5 (ii) |
| 5 | కామా రెడ్డి, నిజామాబాదు | 27,280/- | - | 27,280/- | 4 |
| | **మొత్తము** | **2,66,353/-** | - | **2,66,353/-** | |

16.8. **<u>మునిసిపల్ కౌన్సిల్- భోన్ గిర్- నల్గొండ జిల్లా.</u>**

**<u>జి.పి.ఎఫ్ చందా జీతభత్యముల బిల్లులలో మినహాయించుట - సంబంధిత ఖాతాలో జమచేయక పోవుట.</u>**

జి.పి.ఎఫ్ నిబంధన 10(1) ఎం ప్రకారం ప్రతినెల ఉద్యోగి, మూల వేతనము పై 9% మినహాయించి (భీమా లేకుండా) చందా క్రింద జి.పి.ఎఫ్ ఖాతాలో జమచేయాలి. అట్టి మినహాయించిన మొత్తము సంబంధిత అధికారులద్వారా అతని/ఆమె ఖాతాలో జమ అయ్యేటట్లు చూడాలి. అలా జమచేయనట్లైతే ఉద్యోగి తాను ఎట్టి తప్పు చేయకనే ఆచందాను, దానిపై వచ్చు వడ్డీని నష్టపోతాడు.

మునిసిపల్ కౌన్సిల్, భోన్ గిర్, నల్గొండ జిల్లా ఆడిట్ క్రమంలో రూ. 8,000/- లు జి.పి.ఎఫ్ చందాక్రింద ఉద్యోగుల జీతాలలో మినహాయించి సంబంధిత ఖాతాలో జమచేయకపోవడం గమనించబడినది.

(ఆడిట్ నివేదిక లోని పేరా నం.16)

16.9. **<u>తగ్గించిన/వసూలు చేసిన జి.ఐ.ఎస్. ప్రీమియం లు జమ చేయక పోవడం లేదా కొంత మేర జమ చేయడం.</u>**

ప్ర.ఉ.నెం; 293 ఆర్థిక మరియు ప్రణాళిక (ఎఫ్.డబ్ల్యు. ఎడ్మిన్-2) శాఖ తేది 08-10-84 ద్వారా ప్రభుత్వము ఫామిలీ బెనిఫిట్ స్థానంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉద్యోగుల గ్రూపు భీమా పథకము 1984 ను 1-11-84 నుండి ప్రవేశపెట్టినది. 1-11-84 నాటికి సర్వీసులో ఉన్న ఉద్యోగులు మరియు 1-11-84 తరువాత సర్వీసులో చేరిన ఉద్యోగులందరు ఈ స్కీమునందు తప్పనిసరిగా సభ్యులు కావలెను. సంబంధిత డ్రాయింగు & డిస్బర్సింగు అధికారి వేతన బిల్లుల నుంచి గ్రూపు ఇన్సూరెన్సు ప్రీమియంలను సంబంధిత వర్గీకరించిన గ్రూపులలోని రేట్ల ప్రకారము మినహాయించి రాష్ట్ర నిధులకు తక్షణమే జమ చేయవలసి ఉంది. కానీ, కొన్ని కేసులలో వేతన బిల్లుల నుంచి మినహాయించిన జి.ఐ.ఎస్. ప్రీమియం లు ఆడిటు పూర్తి అయ్యేవరకు రాష్ట్ర నిధులకు జమ చేయకపోవడం ఆడిటునందు గమనించబడినది.

అటువంటి కొన్ని కేసులు క్రింద చూపబడినవి.

| క్రమ సంఖ్య | మునిసిపాలిటీ పేరు, జిల్లా | తగ్గించిన మొత్తము రూ. | ఆడిటు నివేదిక లోని పేరా నెం |
|---|---|---|---|
| 1 | నల్గొంద, నల్గొండ | 39,529/- | 32 |
| 2 | భోన్ గిర్, నల్గొండ | 19,730/- | 16 |
| | మొత్తము | **59,259/-** | |

16.10. **<u>మునిసిపల్ కౌన్సిల్- కామారెడ్డి- నిజామాబాదు జిల్లా.</u>**

**<u>మినహాయించిన టర్నోవరు టాక్సు జమ చేయక పోవడం.</u>**

ప్రి.ఉ.నెం; 556 /రెవెన్యూ(సి.టి-2) శాఖ తేది 07-08-2000 ప్రకారము, రహదారులపై 2%, నిర్మాణ పనులపై 4% చొప్పున టర్నోవరు టాక్సు వసూలు చేసి ప్రభుత్వ అకౌంటుకు జమ చేయవలసి ఉంది. మునిసిపల్ కౌన్సిల్, కామారెడ్డి, నిజామాబాదు జిల్లా ఆడిటునందు వర్కు బిల్లులనుంచి ముందుగనే టర్నోవరు టాక్సు కింద వసూలు చేసిన రూ.71,501/-లు ఆడిటు పూర్తయ్యే నాటి వరకు రాష్ట్ర ప్రభుత్వ అకౌంటుకు జమ చేయ లేదు.

(ఆడిట్ నివేదిక లోని పేరా నం. 7(1))

16.11. <u>మినహాయించిన ఉద్యోగుల సంక్షేమ నిధి జమ చేయక పోవడం.</u>

ప్రి.ఉ.నెం: 173 ఆర్థిక మరియు ప్రణాళిక శాఖ తేది 25-05-80 లోని ఆదేశాల క్రింద ఈ నిధి తయారుచేయబడినది మరియు దీని ప్రకారము, ప్రభుత్వ ఉద్యోగులు, స్థానిక సంస్థలు, వర్కు ఛార్జ్ ఉద్యోగులు, కంటింజెంటు ఉద్యోగులు, ఎయిడెడ్ సంస్థల ఉద్యోగులు, అందరు ఖచ్చితముగా ఈ ఉద్యోగ సంక్షేమ నిధియందు సభ్యులుగా చేరవలసి ఉంది. కొత్తగా చేరినప్పుడు, మొదటి చందాను మొదటి నెల జీతం నుంచి రూ. 50/-లు ఏక మొత్తం గా మినహాయించవలెను. ప్రతి సభ్యుడు, సాలీన రూ.10/- లు చొప్పున జమ చేయవలెను. ఈ చందా సభ్యులకు ఏప్రిల్ నెలలో చెల్లించే మార్చి నెల తాలూకు వేతనాన్నుంచి ప్రతి సంవత్సరము మినహాయింపబడుతుంది.

| క్రమ సంఖ్య | మునిసిపాలిటీ పేరు, జిల్లా | తగ్గించిన మొత్తము రూ. | ఆడిటు నివేదిక లోని పేరా నెం |
|---|---|---|---|
| 1 | నిజామా బాదు, నిజామా బాదు | 6,070/- | 5 (ii) |

16.12. <u>వసూలు చేసిన గ్రంధాలయ రుసుము కొంత మేరకు జమ చేయడం:</u>

కొన్ని కేసులందు గ్రంధాలయ రుసుము వసూలు చేసినపటికి, సంబంధిత జిల్లా గ్రంధాలయ నిధులకు జమ చేయకపోవడం వలన ఆ మొత్తాలు సంబంధిత సంస్థలందే ఉండిపోవడం ఆడిటునందు గమనింపబడినది. అటువంటి గమనించిన లోపాలు క్రింద వివరింపబడినవి.

| క్రమ సంఖ్య | మునిసిపాలిటీ పేరు, జిల్లా | తగ్గించిన మొత్తము రూ. | జమ చేసిన మొత్తము రూ. | జమ చేయవలసిన మొత్తము రూ. | ఆడిటు నివేదిక లోని పేరా నెం |
|---|---|---|---|---|---|
| 1 | సదాశివ పేట, మెదక్ | 1,58,665/- | 52,271/- | 1,06,394/- | 18 |

16.13. <u>ఆదాయపు పన్ను మినహాయింపక పోవడం</u>

ఆదాయపు పన్ను చట్టము 1961 లోని సెక్షను 192(ఎ) ప్రకారము ఉద్యోగుల జీతముల నుంచి ముందుగానే మినహాయింప వలసిన బాధ్యత డ్రాయింగు అధికారిపై ఉంది. ఆదాయపు పన్నును సాలుసరి ఆదాయపు అంచనా ఆధారంగా, ఆ మొత్తము మినహాయింపు పరిధి దాటి ఉన్న పక్షంలో గణించవలసి ఉంది.(2002-03 సంవత్సరమున కు మినహాయింపు పరిధి రూ.50,000/-లు) ఆదాయపు పన్ను జమ చేయని పక్షంలో దానికి డ్రాయింగు & డిస్బర్సింగు అధికారి సెక్షను 201 (1) క్రింద పూర్తి బాధ్యులు

మరియు సెక్షను 201(1ఎ) క్రింద జమచేయవలసిన మొత్తముపై వడ్డీ సంవత్సరమునకు 15% ను ఆ పన్ను జమ చేసేవరకు చెల్లించవలసి ఉంటుంది. మరియు సెక్షను 221 క్రింద అపరాధ రుసుము తో పాటు సెక్షను 276బి క్రింద 3 నెలల నుంచి 7 సంవత్సరముల వరకు జైలు శిక్ష మరియు జరిమానా విధించవచ్చును.

ఆదాయపు పన్ను చట్టము 1961 లోని సెక్షను 192(బి)(జి) ప్రకారము వర్కు బిల్లులనుంచి ఆదాయపు పన్నును 2%, మరియు దానిపై సర్ ఛార్జీ 0.04% చొప్పున అంచనా రేట్లు రూ.20,000/- లు దాటి ఉంటే వసూలు చేయవలసి ఉంది. ఈ ఏడాది ఆడిటులో వర్కు బిల్లుల నుంచి మరియు వేతన బిల్లుల నుంచి ఆదాయపు పన్నును, ఆడిటు పూర్తయే వరకు కూడ మినహాయింప బడక పోవడం ఆడిటు నందు గమనింపబడినది. అటువంటి గమనించిన అవకతవకలను సంబంధిత ఆడిటు నివేదికలందు అభ్యంతరపరచడమైనది.

అటువంటి సందర్భాలు క్రింద వివరించడమైనది.

| క్రమ సంఖ్య | మునిసిపాలిటీ పేరు, జిల్లా | తగ్గింపని మొత్తము రూ. | ఆడిటు నివేదిక లోని పేరా నెం |
|---|---|---|---|
| 1 | తెనాలి, గుంటూరు | 53,349/- | 9 (2) |
| 2 | కొత్తగూడెం, ఖమ్మం | 53,204/- | 23 |
| | **మొత్తము** | **1,06,453/-** | |

## 10. రికార్డులను సమర్పించకపోవడం

17.1 కొన్ని మొత్తాలు డ్రా చేసి పలు ప్రయోజనాల నిమిత్తము ఖర్చు చేయడం, సంబంధిత వోచర్లను ఆడిటుకు ప్రదర్శించక పోవడం, అదే విధంగా నిర్మణాల నిమిత్తం కొంత మొత్తాన్ని డ్రా చేసి ఖర్చు చేయడం, దానికి సంబంధించిన మెజరుమెంటు పుస్తకము ఆడిటుకు సమర్పించకపోవడం, మొదలైనవి ఆడిటు నందు గమనించబడినవి. అటువంటి కొన్ని కేసులు క్రింద ఉదహరించబడినవి.

అటువంటి గమనించిన కేసులు పట్టిక నెం; 5(10) గా నివేదికతో జత పరచబడినది.

17.2. <u>చెల్లించిన వోచర్లు చూపక పోవడం</u>

కొన్ని మొత్తాలు డ్రా చేసి పలు ప్రయోజనాలకై వెచ్చించినట్లుగా చెప్పబడినది. కానీ చెల్లింపు చేసిన వోచర్లు ఆడిటుకు చూపలేదు. అవి లేని పక్షంలో ఖర్చు చేసిన మొత్తాన్ని ఆడిటునందు అనుమతింప బడదు. అట్టి గమనించిన అవకతవకలను సంబంధిత ఆడిటు నివేదికలందు అభ్యంతరపరచడమైనది.

అటువంటి కొన్ని సందర్భాలు క్రింద వివరించడమైనది.

| క్రమ సంఖ్య | మునిసిపాలిటీ పేరు, జిల్లా | నిమగ్నమైన మొత్తము రూ. | ఆడిటు నివేదిక లోని పేరా నెం. |
|---|---|---|---|
| 1 | నల్గొండ, నల్గొండ | 2,54,059/- | 41 |
| 2 | నల్గొండ, నల్గొండ | 2,48,900/- | 42 |

| | | | |
|---|---|---|---|
| 3 | నిజామాబాదు, నిజామాబాదు | 4,21,620/- | 6 (ii) |
| 4 | నిజామాబాదు, నిజామాబాదు | 46,43,567/- | 6 (iii) |
| 5 | మహబుబ్ నగర్, మహబూబ్ నగర్ | 3,47,733/- | 43 |
| 6 | కదిరి, అనంత పురము | 2,45,443/- | 39 |
| 7 | కదిరి, అనంత పురము | 49,022/- | 40 |
| 8 | ఏలూరు, పశ్చిమ గోదావరి | 5,95,116/- | 9 (vi) |
| 9 | ఏలూరు, పశ్చిమ గోదావరి | 3,89,378/- | 6 (1) |
| 10 | రామ చద్రా పురము, పశ్చిమ గోదావరి | 62,761/- | 12 (x) |
| | **మొత్తము** | **72,57,599/-** | |

17.3. కట్టడాల నిర్మాణం- సంబంధిత మెజరుమెంటు పుస్తకములు, అంచనాలు సమర్పించకపోవడం
ఈ ఏడాదిలో, క్రింది వోచర్లలో రూ.1,96,59,362/-ల మొత్తాన్ని డ్రా చేసి నిర్మాణ కార్యకలాపాలకై వెచ్చించినట్లుగా నమోదు చేయబడినది. కానీ, దానికి సంబంధించిన మంజూరు చేసిన అంచనాలు, మెజరుమెంటు పుస్తకములు, అగ్రిమెంటు వివరాలు మొదలైనవిపరిశీలనార్థము ఆడిటుకు సమర్పించలేదు. అట్టి కొన్ని కేసులు క్రింద వివరించడమైనది.

| **క్రమ సంఖ్య** | **మునిసిపాలిటీ పేరు, జిల్లా** | **నిమగ్నమైన మొత్తము రూ.** | **ఆడిటు నివేదిక లోని పేరా నెం.** |
|---|---|---|---|
| 1 | నల్గొండ, నల్గొండ | 5423164/- | 43 |
| 2 | సిద్దిపేట, మెదక్ | 862509/- | 47 |
| 3 | నరసాపురము, పశ్చిమ గోదావరి | 721593/- | 47 |
| 4 | ఏలూరు,పశ్చిమ గోదావరి | 469180/- | 9 (xvi) |
| 5 | కామారెడ్డి, నిజామాబాదు | 1855040/- | 8 (I) |
| 6 | ఒంగోలు, ప్రకాశం | 3575284/- | 49 (NSDP) |
| 7 | మహబూబ్ నగర్, మహబూబ్ నగర్ | 232000/- | 44 |
| 8 | తెనాలి, గుంటూరు | 3702698/- | 10 (4) |
| 9 | కదిరి, అనంత పురము | 1080842/- | 38 |

| | | | |
|---|---|---|---|
| 10 | యెల్లందు, ఖమ్మం | 877445/- | 52 |
| 11 | మ్కొత్తగూడెం, ఖమ్మం | 859607/- | 27 |
| | **మొత్తము** | **1,96,59,362/-** | |

17.4. <u>**మునిసిపల్ కౌన్సిల్- సిద్ధిపేట- మెదక్ జిల్లా.**</u>
<u>**నొమ్ము విలువకు సంబంధించిన రశీదు పుస్తకములు.**</u>

స్టాకు రిజిష్టరు లోని నొమ్ము విలువను రశీదు పుస్తకములతో పరిశీలించగా, క్రింది రశీదు పుస్తకములు, క్రింది ఉద్యోగులకు పన్నులు, ఫీజుల వసూళ్ళ నిమిత్తం జారీ చేయ బడినవి.

| దుద్యోగుల పేరు | రశీదు పుస్తకము నెం. | జారి చేసిన తేది |
|---|---|---|
| 1 జి. ఆనందదం, బిల్లు కలెక్టరు | 200/19901 to 20000 | 10-01-2002 |
| 2. జి.మల్లయ్య, బిల్లు కలెక్టరు | 55/2005401 TO 020005500 | 12-12-2002 |
| 3. కె. బభాగ్యా రెడ్డి, బి.డి.ఆర్. | 1558/155701 TO 155800 | 31-03-2002 |
| | 1568/156701 TO 156800 | 30-09-2002 |

కానీ, ఈ ఏడాది చేసిన వసూళ్ళను పరిశీలించుటకై అసలు రశీదు పుస్తకములు ఆడిటుకు సమర్పించ లేదు.
(ఆడిటు నివేదిక లోని పేరా నెం; 19)

17.5. <u>**మునిసిపల్ కౌన్సిల్- నిర్మల్- ఆదిలాబాదు జిల్లా.**</u>
<u>**చలానులు చూపక పోవడం- రూ.72,783/-లు.**</u>

క్రింది మొత్తాలు క్రింద వివరించినట్లుగ జమ చేయబడినవి, కానీ, సంబంధిత చలానాలు, జమ చేసిన మొత్తము సరిగా ఉన్నదీ, లేనిదీ తెలుసుకొనుటకై ఆడిటుకు సమర్పించ లేదు.

| క్రమ సంఖ్య | వోచరు నెం. తేది | వివరములు | మొత్తము రూ. |
|---|---|---|---|
| 1 | 03 / 09-2003 | 2001-02 మరియు 2002-03 కు, 04/2002 నుండి 08/2003 వరకు {రోడ్డు గ్రాంటు క్రింద} చేపట్టిన నిర్మాణపు వర్కు బిల్లులనుండి తగ్గించిన సీనరేజి ఫీజు మంచిర్యాల గనులు మరియు భూగర్భ శాఖకు జమ చేయబడినది | 70,908/- |
| 2 | 887 / 03-2004 | 2003-04 సంవత్సరమునకు డెప్యూటి ఎలెక్ట్రికల్ ఇంజనీరు, నిజామాబాదు లేఖ నెం. Dy. E1/NZB D. No. 56/04, తేది 31-01-2004 ప్రకారము హె.టి. నీటి సరఫరా, వార్షిక తనిఖీ ఛార్జిలు | 1,875/- |

| | | | |
|---|---|---|---|
| | | మొత్తము | 72,783/- |

(ఆడిటు నివేదిక లోని పేరా నెం; 25)

17.6. <u>మునిసిపల్ కౌన్సిల్స్</u>

<u>వసూలు చేయవలసిన బిల్లులు సమర్పించక పోవడం- రూ.66,86,296/-లు.</u>

బిల్లు మరియు రశీదులను ముందుగా వ్రాసి వసూలు నిమిత్తం జారీ చేయుటకై బిల్లు కలెక్టర్లకు అంద జేస్తారు. ప్రతి వసూలు చేయని పన్ను మొత్తానికి సంబంధించిన బిల్లు రశీదు బిల్లు కలెక్టర్ల వద్ద ఉంటుంది. కానీ, వసూలు చేయని పన్నులకు సంబంధించిన బిల్లు రశీదులు పరిశీలనార్థము ఆడిటుకు చూప లేదు.

వసూలు చేయవలసిన మొత్తాలకు సంబంధించిన బిల్లులు లేని పక్షంలో, పన్నులు వసూలు చేసి, వాటిని ఈ పని అప్పగింపబడిన క్రింది స్థాయి అధికారులు మునిసిపాలిటీ నిధులకు జమ చేయనట్లుగా భావించవలసి ఉంటుంది. మరియు దీని వలన మునిసిపాలిటీ నిధులకు నష్టం వాటిల్లుతుంది.

| క్రమ సంఖ్య | మునిసిపాలిటీ పేరు మరియు జిల్లా | విలువ | ఆడిటు నివేదిక లోని పేరా నెం. |
|---|---|---|---|
| 1 | ఒంగోలు, ప్రకాశం | 64,76,416 (PT) | 35 |
| 2 | రేపల్లె, గుంటూరు | 2,09,880/- (WT) | 16 |
| | **మొత్తము** | **66,86,296/-** | |

## <u>11. నిధుల దుర్వినియోగము</u>

18.1. సొమ్మును దుర్వినియోగము చేసిన ఉదంతాలను ఆడిటు నివేదికలందు ఆక్షేపించడమైనది.

18.2. ఆడిటులో అభ్యంతర పరచిన నిధుల దుర్వినియోగమునకు సంబంధించి క్రోడీకరించిన పట్టిక నెం:5(11) నివేదికతో జత పరచబడినది.రూ.99.76 లక్షల ప్రమేయంతో గల 80 అభ్యంతరాలను సందంధిత ఆడిటు నివేదికలందు లేవనెత్తడమైనది.

18.3. పలు విధాలుగా జరుగబడిన దుర్వినియోగమునకు సంబంధించిన కొన్ని కేసులు క్రింద ఉదహరించబడినవి.

18.4. <u>మునిసిపల్ కౌన్సిల్- యెమ్మిగనూరు- కర్నూలు జిల్లా.</u>

<u>అవసరమైన దాని కంటె అధికంగా డ్రా చేయడం- మునిసిపాలిటీ నిధులకు జమ చేయక పోవడం- నేరుగా దుర్వినియోగము-రూ.2,00,000/-లు</u>

2003-04 సంవత్సరమునకు సంబంధించిన కర్నూలు జిల్లా లోని యెమ్మిగనూరు,మునిసిపల్ కౌన్సిల్ నగదు పుస్తకమును పరిశీలించగా, ఎన్.ఎస్.డి.పి. పనుల చెల్లింపు నిమిత్తం వోచరు నెం:172 నుంచి 180 వరకు, చెక్కు నెం: 50995420 తేది23-02-2004 ద్వారా, రూ.11,78,400/-లు డ్రా చేయబడినది. కానీ వోచర్ల ద్వారా ఖర్చు చేయబడిన అసలు సొమ్ము రూ.9,78,400/-లు మాత్రమే. నిర్వాహక అధికారులచే బాధ్యతారహితంగా రూ.2,00,000/-లు అధికంగా డ్రా చేయబదినది. ఈ మొత్తము ఆడిటు ముగిసే వరకు వసూలు చేయబడలేదు.

(ఆడిటు నివేదిక లోని పేరా.నెం: 8(1))

18.5. డ్రా చేసిన మొత్తము- తక్కువ చెల్లింపులు- నిధుల దుర్వినియోగము- రూ.14,763/-లు.

పలు ప్రయోజనాల నిమిత్తం సెల్ఫు చెక్కుల ద్వారా డ్రా చేసిన మొత్తము పూర్తిగా చెల్లింపని కారణంగా నిధుల దుర్వినియోగమునకు దారితీయబడినది. కొన్ని అట్టి కేసులు క్రింద వివరించబడినవి.

| క్రమ సంఖ్య | మునిసిపాలిటీ పేరు మరియు జిల్లా | వోచరు నెం. తేది | డ్రా చేసిన మొత్తము రూ. | చెల్లించిన మొత్తము రూ. | దుర్వినియోగము చేసిన మొత్తము రూ. |
|---|---|---|---|---|---|
| 1 | షేరిలింగం పల్లి, రంగా రెడ్డి | 143 / 04-2003 | 28,900/- | 26,700/- | 2,200/- |
| | | 420 / 06-2003 | 28,900/- | 27,800/- | 1,100/- |
| | | 567 / 07-2003 | 28,900/- | 26,700/- | 2,200/- |
| | | 1151 / 09-2003 | 28,900/- | 27,800/- | 1,100/- |
| | | 1274 / 10-2003 | 28,900/- | 24,500/- | 4,400/- |
| | | 1535 / 12-2003 | 28,900/- | 27,800/- | 1,100/- |
| | | 845 / 08-2003 | 28,900/- | 27,800/- | 1,100/- |
| | | | | **మొత్తము** | **13,200/-** |
| 2 | మహబూబ్ నగర్ | 1149 / 06-2003 | 98,678/- | 97,115/- | 1,563/- |

పై మొత్తాన్ని అపరాధపు వడ్డీతో సహా వసూలు చేయుటకై తగు చర్యలు తీసుకొని మునిసిపలిటీ నిధులకు జమ చేయవలసినది.

18.6. **<u>మునిసిపల్ కౌన్సిల్- పాల్వంచ- ఖమ్మం జిల్లా.</u>**

**<u>రికార్డులను మార్చడం ద్వారా నిధుల దుర్వినియోగము- వసూలు చేయవలసిన ఆవశ్యకత- రూ.45,000/-లు.</u>**

మునిసిపాలిటీ పరిధిలో కోతులను పట్టుకొన్నందుకై పారితోషికము చెల్లింపు నిమిత్తం, పాల్వంచ మునిసిపాలిటీ శానిటరీ ఇన్స్పెక్టరుచే, తే.01-02-2003 దీ న అడ్వాన్సుగా రూ.45,000/-లు డ్రా చేయబడినది. రూ.49,000/-లకు శానిటరీ ఇన్స్పెక్టరు చే సమర్పించబడిన అడ్వాన్సు సర్దుబాటు బిల్లును

పరిశీలించగా, కోతులను పట్టినవారినుంచి తీసుకొన్న సబ్ వోచర్లు/రశీదులు దిద్దబడి ఉండటం గమనించబడినది మరియు క్రింద వివరించిన విధంగా నిధుల దుర్వినియోగము చేయబడినది.

| | | | |
|---|---|---|---|
| 1 | Rpt తేది 17-02-2003 | ఒక్కొక్కటి @ 125/- చొప్పున 14 కోతులకు రూ.1,750/- | కోతుల సంఖ్య ను 94 గా దిద్దబడినది మరియు రూ.11,750/- అనగా, రూ.10,000/- అధికం |
| 2 | Rpt తేది 07-03-2003 | ఒక్కొక్కటి @ 125/- చొప్పున 10 కోతులకు రూ.1,250/- | కోతుల సంఖ్య ను 90 గా దిద్దబడినది మరియు రూ.11,250/- అనగా, రూ.10,000/- అధికం |
| 3 | Rpt తేది 25-02-2003 | ఒక్కొక్కటి @ 125/- చొప్పున 6 కోతులకు రూ.750/- | కోతుల సంఖ్య ను 86 గా దిద్దబడినది మరియు రూ.10,750/- అనగా, రూ.10,000/- అధికం |
| 4 | Rpt తేది 10-02-2003 | ఒక్కొక్కటి @ 125/- చొప్పున 6 కోతులకు రూ.750/- | కోతుల సంఖ్య 6 ను 126 గా దిద్దబడినది మరియు రూ.750/-ను రూ.15,750/- అనగా, రూ.15,000/- అధికం |

(ఆడిటు నివేదిక లోని పేరా.నెం: 10)

18.7. <u>పన్నులు మరియు పన్నులు కాని ఇతరముల వసూళ్ళు- మునిసిపాలిటీ నిధులకు సొమ్ము జమ చేయక పోవడం- నిధుల దుర్వినియోగము-రూ.5,12,800/-లు.</u>

నియమావళి ననుసరించి మునిసిపాలిటీ నిధులకు సంబంధించిన అకౌంట్లను సక్రమముగా నిర్వహించడం మరియు వసూలు చేసిన సొమ్ముకు లెక్క చూపడం మునిసిపాలిటీ అకౌంటెంటు బాధ్యత. ప్రస్తుత సందర్భాలలో (క్రింద వివరించిన), బిల్లు కలెక్టర్లచే పన్నులు, ఇతరముల ద్వారా వసూలు చేయబడిన సొమ్ము, వారు మునిసిపాలిటీ అకౌంటెంటుకు అప్పగించినప్పటికి, మునిసిపాలిటీ అకౌంటెంటు వాటికి చిట్టా లో నమోదు చేయకుండాను మరియు మునిసిపాలిటీ నిధులకు జమ చేయక దుర్వినియోగపరచడమైనది.

| క్రమ సంఖ్య | మునిసిపాలిటీ పేరు మరియు జిల్లా | రశీదు నెం. తేది | వసూలు చేసిన మొత్తము రూ. | అకౌంటెంటు చే దుర్వినియోగ పరచబడిన మొత్తము రూ. | ఆడిటు నివేదిక లోని పేరా నెం; |
|---|---|---|---|---|---|
| 1 | కాగజ్ నగర్, ఆదిలా బాదు | 29253 to 29257 / 22-01-2004 | 7,215/- | 7,215/- | 13 |
| 2 | ఆదిలా బాదు, ఆదిలా బాదు | 2004487 to 2004500 / 05-06-2003 | 8,668/- | 8,668/- | 19 |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 3 | తెనాలి, గుంటూరు. | 05-2003 to 06-2004 | 90,200/- | 90,200/- | 23 |
| 4 | తాడిపత్రి, అనంత పురము | DD. No. 813478 / 13-05-2003 | 10,000/- | 10,000/- | 54 |
| 5 | కదిరి, అనంత పురము | 02-2003 నుండి 06-2003 వరకు అందిన డి.డి. | 28,000/- | 28,000/- | 58 |
| 6 | సిద్దిపేట, మెదక్ | 03-2004నుండి 10-2004వరకు | 18,887/- | 18,887/- | 24 |
| 7 | నల్గొండ, నల్గొండ | 03-2003 to 12-2004 | 5,86,743/- | 2,75,407/- | 44, 45 & 46 |
| 8 | మెదక్, మెదక్ | 03-2004 | 78,707/- | 78,707/- | 12 |
| 9 | కరీం నగర్, కరీం నగర్ | 03-2003 to 11-2004 | 4,716/- | 4,716/- | 13 |
| | | | **మొత్తము** | **5,12,800/-** | |

పై మొత్తాన్ని అపరాధపు వడ్డీతో సహా వసూలు చేయుటకై తగు చర్యలు తీసుకొని మునిసిపలిటీ నిధులకు జమ చేయవలసినది.

18.8. **<u>మునిసిపల్ కౌన్సిల్- మెదక్- మెదక్ జిల్లా.</u>**

**<u>పోస్టలు స్టాంపుల కొనుగోల్లుకై డ్రా చేసిన మొత్తము- అకౌంటు లోకి తీసికొనక పోవడం- నిధుల దుర్వినియోగము-రూ.4,000/-లు.</u>**

వోచరు నెం: 456/30-10-2003 నందు పోస్టలు స్టాంపుల కొనుగోలు నిమిత్తం రూ.4,000/-లు డ్రా చేయబడినది. కానీ, స్టాంపులు కొనుగోలు చేయ లేదు మరియు స్టాంపు అకౌంటులో స్టాకు నమోదు చేయ లేదు.ఆ విధంగా డ్రా చేసిన మొత్తము దుర్వినియోగ పరచబడినది.

(ఆడిటు నివేదిక లోని పేరా.నెం: 12)

18.9. **<u>మునిసిపల్ కౌన్సిల్- జగిత్యాల- కరీం నగర్ జిల్లా.</u>**

ఇరుసల్ నామా లో తప్పు కూడికలు చేయడం ద్వారా నిధుల దుర్వినియోగము- రూ.44,506/-లు

కరీం నగర్ జిల్లా, జగిత్యాల మునిసిపల్ కౌన్సిల్ యొక్క ఇరుసల్ నామాను పరిశీలించగా, వివిధ తేదీలలో ఇరుసల్ నామాలో చేసిన నమోదులను బిల్లు కలెక్టర్లు తప్పుగా కూడటం వలన రూ.44,506/-ల మొత్తము క్రింద చూపిన విధంగా దుర్వియోగపరచబడినది.

| క్రమ సంఖ్య | బిల్లు కలెక్టరు పేరు | వసూలు చేసిన తేదీలు | సరియైన మొత్తము రూ. | ఇరుసల్ నామాలో తీసుకొన్న మొత్తము రూ. | దుర్వినియోగము రూ. |
|---|---|---|---|---|---|
| 1 | శ్రీ ఎ. శ్రీ | 07-2003 to | 10,74,613/- | 10,33,471/- | 41,142/- |

| | | | | | |
|---|---|---|---|---|---|
| | కాంత్ | 03-2004 | | | |
| 2 | శ్రీ కె. నారాయణ | 07-2003 to 03-2004 | 1,83,350/- | 1,80,340/- | 3,010/- |
| 3 | శ్రీ జె.శ్రీనివాస్ | 09-2003 | 2,674/- | 2,320/- | 354/- |
| | | | | మొత్తము | **44,506/-** |

(ఆడిటు నివేదిక లోని పేరా.నెం: 13(1))

18.10. **<u>మునిసిపల్ కౌన్సిల్- సిద్దిపేట- మెదక్ జిల్లా.</u>**

**<u>రశీదుల ద్వారా పన్నులు మరియు పన్నులు కాని ఇతర వసూళ్ళు- చెల్లించిన వ్యక్తికి వేరు చేసి ఇచ్చిన రశీదులను తిరిగి సంపాదించి కౌంటర్ ఫాయిల్ కు అతికించడం- రిజిష్టరులో డిమాండు తీసివేయడం- వసూలు చేసిన సొమ్ము దుర్వినియోగపరచడం- రూ.48,762/-లు.</u>**

మెదక్ జిల్లా, సిద్దిపేట మునిసిపల్ కౌన్సిల్ లోని శ్రీ. జి.ఆనందం, బిల్లు కలెక్టరు పన్నులు మరియు పన్నులు కాని ఇతరముల నిమిత్తం, చెల్లించిన వ్యక్తికి రశీదు వేరు చేసి ఇచ్చి ఆ తదుపరి ఇచ్చిన రశీదులను తిరిగి సంపాదించి కౌంటర్ ఫాయిల్ కు అతికించి వసూలు రద్దు చేసినట్లుగా నమోదు చేయబడినది. మరో విధంగా, రిజిష్టరులో డిమాండు వసూలు ఐనట్లుగా నమోదు చేసికొని వాటిని డిమాండు నుండి తీసివేయడం జరిగింది ఆ విధంగా , చెల్లింపుదారుల నుండి బిల్లు కలెక్టరు వసూలు చేసిన రూ.48,762/-లు కింద చూపిన విధంగా దుర్వినియోగ పరచబడినవి.

| క్రమ సంఖ్య | పుస్తకము నెం | రశీదు నెం. తేది | మొత్తము రూ. | వివరములు |
|---|---|---|---|---|
| 1 | 80 | 7918 / 03-3-2004 | 900/- | 12/2002 నుండి 03/2003 వరకు మరియు 04/2003 నుండి 05/2003 వరకు షాపు అద్దె, ఎన్.ఎస్. |
| 2 | 25 | 030002440/ 18-03-2004 | 9,260/- | హెచ్.టి. ఇం.నెం.7-3-51 శ్రీమతి ఉషా కుమారి 04/2002 నుండి 03/2004 వరకు |
| 3 | 25 | 030002476 / 23-03-2004 | 13,080/- | హెచ్.టి. ఇం.నెం.7-1-85/87 శ్రీ సింహాచలము, 04/2002 నుండి 03/2004 వరకు |
| 4 | 31 | 030003019 / 29-03-2004 | 4,420/- | హెచ్.టి. ఇం.నెం. 7-2-123/124 శ్రీమతి జనమమ్మ 04/2002 నుండి 03/2004 వరకు |
| 5 | 39 | 030003809 / 31-03-2004 | 1,440/- | హెచ్.టి. ఇం.నెం 9-4-50 శ్రీ అబ్దుల కరీం 04/2002 నుండి 03/2004 వరకు |
| 6 | 39 | 030003864 / | 10,596/- | హెచ్.టి. ఇం.నెం. 4-4-88 శ్రీ పాపయ్య |

| | | | | |
|---|---|---|---|---|
| | | 31-03-2004 | | 04/2002 నుండి 03/2004 వరకు |
| 7 | 39 | 030003891 / 31-03-2004 | 1,108/- | హెచ్.టి. ఇం.నెం. 5-3-40 శ్రీ E.సోముడు 04/2002 నుండి 03/2004 వరకు |
| 8 | 42 | 030004142 / 31-03-2004 | 3,950/- | హెచ్.టి. ఇం.నెం 3-2-63 శ్రీమతి విజయమ్మ 04/1998 to 03/2004 వరకు |
| 9 | 42 | 030004148 / 31-03-2004 | 1,213/- | హెచ్.టి. ఇం.నెం. 5-3-70 శ్రీమతి రాజమ్మ 04/2001 నుండి 03/2003 వరకు |
| 10 | 42 | 030004152 / 31-03-2004 | 327/- | హెచ్.టి. ఇం.నెం. 4-3-46 శ్రీ చలం 04/2003 నుండి 03/2004 వరకు |
| 11 | 47 | 030004633 / 05-07-2004 | 1,016/- | హెచ్.టి. ఇం.నెం. 7-4-75 శ్రీ పోశట్టి నరహరి 04/2002 నుండి 03/2004 వరకు |
| 12 | 52 | 04005127 / 12-08-2004 | 1,452/- | హెచ్.టి. ఇం.నెం. 5-1-74 శ్రీమతి కె.కళ్యాణి 04/2001 నుండి 09/2004 వరకు |
| | | **మొత్తము** | **48,762/-** | |

(ఆడిటు నివేదిక లోని పేరా.నెం: 22)

18.11. **<u>మునిసిపల్ కౌన్సిల్- సిద్దిపేట- మెదక్ జిల్లా.</u>**

**<u>నగదు పుస్తకముతో చిట్టాను పరిశీలించడం- గ్రంధాలయ రుసుము క్రింద వసూలు చేసిన సొమ్ము, నగదు పుస్తకములో నమోదు చేయక పోవడము మరియు గ్రంధాలయ నిధులకు జమ చేయక పోవడము- మునిసిపాలిటీ నిధుల దుర్వినియోగము- రూ.53,762/-లు- వసూలు చేయవలసిన ఆవశ్యకత.</u>**

నగదు పుస్తకముతో చిట్టాను పరిశీలించగా, గ్రంధాలయ రుసుము క్రింద వసూలు చేసి చిట్టాలో నమోదు చేసిన క్రింద చూపిన సొమ్ము, ఆడిటు ముగిసేనాటి వరకు, నగదు పుస్తకములో నమోదు చేయక పోవడము లేదా నేరుగా గ్రంధాలయ నిధులకు జమ చేయలేదు.

| క్రమ సంఖ్య | చిట్టా పేజి నెం. తేది | గ్రంధాలయ రుసుము క్రింద వసూలు చేసిన మొత్తము రూ. |
|---|---|---:|
| 1 | 2 / 03-05-2004 | 2,012/- |
| 2 | 32 / 25-08-2004 | 5,578/- |
| 3 | 33 / 25-08-2004 | 4,354/- |
| 4 | 33 / 25-08-2004 | 4,265/- |
| 5 | 61 / 25-11-2004 | 10,493/- |
| 6 | 94 / 27-03-2004 | 3,703/- |

| | | |
|---|---|---|
| 7 | 95 / 29-03-2004 | 1,313/- |
| 8 | 96 / 01-04-2004 | 1,955/- |
| 9 | 100 / 27-04-2004 | 20,089/- |
| | మొత్తము | **53,762/-** |

సరైన ఆధారాలు చూపని కారణంగా, వసూలు చేయబడిన సొమ్ము మునిసిపల్ కౌన్సిల్ కాషియరు/అకౌంటెంటు చే దుర్వినియోగపరచబడినట్లుగా ఆడిటు నందు భావించబడినది పై మొత్తాన్ని అపరాధపు వడ్డీతో సహా వసూలు చేయుటకై తగు చర్యలు తీసుకొనుటయే గాక బాధ్యులైన వ్యక్తుల పై నియమాలననుసరించి క్రమశిక్షణా చర్య తీసికొనవలసినది.
(ఆడిటు నివేదిక లోని పేరా.నెం: 25)

## 12 అధికంగ చెల్లింపులు

19.1 క్రింద వివరించిన కారణాల వలన పలు సందర్భాలలో అధిక మొత్తాలను చెల్లించడము జరిగినది.
(ఎ) సరిగా గణించక పోవడం
(బి) బిల్లులలోని కూడికలలోని పొరపాట్లు .
(సి) అనుమతింపరాని క్లైములను అనుమతించడము
(డి) ప్రభుత్వ ఆదేశాలకు సంబంధించిన వివేకము లేకపోవడము

19.2. ఆడిటు లో అభ్యంతర పరచిన అధికంగా చెల్లింపులకు సంబంధించి రూ.91.90 లక్షల ప్రమేయంతో గల 340 ఆడిటు ఆక్షేపణలను క్రోడీకరించిన పట్టిక నెం: 5(12) గా నివేదికతో జత పరచడమైనది.

19.3 అటువంటి కొన్ని కేసులు క్రింద ఉదహరించబడినవి.

**<u>మునిసిపల్ కౌన్సిల్- గుడివాడ- కృష్ణా జిల్లా</u>**

**<u>పింఛను- పింఛను మదింపు విలువను పింఛను నుంచి మినహాయించక పోవడము- క్రమ విరుద్ధము- చెల్లించిన అధిక మొత్తము- రూ.4,24,305/-లు</u>**

పింఛను రిజిష్టరును పరిశీలించగా, క్రింద చూపిన పింఛను దారులు, వారికి మంజూరయిన పింఛను నుంచి 40% మదింపు చేయుటకై అనుమతింపబడి, వారికి పింఛను మదింపు విలువ మొత్తాన్ని చెల్లింపబడినది. కానీ, తగ్గించిన పింఛను చెల్లించునపుడు, ఆంధ్ర ప్రదేశ్ సివిల్ పెన్షన్సు (కమ్యుటేషను) నియమములు 1944 లోని నియమములకు విరుద్ధముగా, మదింపు విలువను పింఛను నుంచి మినహాయించక పోవడము క్రమ రహితము మరియు అధిక చెల్లింపులకు దారి తీయబడినది. ఆవిధంగా అర్హత కలిగిన దాని కంటె రూ.4,24,305/-ల పూర్తి మొత్తాన్ని క్రింద చూపిన విధంగా అధికంగా చెల్లింపబడినది. చెల్లించిన అధిక మొత్తాన్ని సంబంధిత పింఛనుదారులనుంచి వసూలు చేసి మునిసిపాలిటీ నిధులకు జమ చేసి ఆడిటుకు తెలియ పరచవలసినది.

| క్ర. సం | పింఛను దారుని పేరు మరియు హోదా | మంజూరయిన పింఛను రూ. | కమ్యుటేషను పోగా మిగిలిన పింఛను రూ. | చెల్లించిన కాలము | అధిక చెల్లింపు రూ. | మొత్తము సొమ్ము రూ. |
|---|---|---|---|---|---|---|
| 1 | శ్రీ. పి. అర్జున రావు, టి.పి.ఒ | 4350/- | 2610/- | 04-2001 to 03-2004 | 1740/- X 36 M | 62,640/- |
| 2 | శ్రీ ఎస్. శామ్యూల్, | 2155/- | 1293/- | - do - | 862/- X 36 | |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| | గాంగు కూలీ | | | | M | 31,032/- |
| 3 | శ్రీ డి కుమర బాబు, పి.హెచ్ వర్కరు | 2820/- | 1692/- | - do - | 1128/- X 36 M | 40,608/- |
| 4 | శ్రీ డి. వెంకటేశ్వర రావు, పి.హెచ్ వర్కరు | 1975/- | 1196/- | - do - | 779/- X 36 M | 28,044/- |
| 5 | శ్రీ ఎం. సూర్యనరాయణ, జూ.అ. | 2581/- | 1549/- | - do - | 1032/- X 36 M | 37,152/- |
| 6 | శ్రీ. బి.రాజా రాం, అసిస్టెంటు ఇంజినీరు | 5125/- | 3075/- | - do- | 2050/- X 36 M | 73,800/- |
| 7 | శ్రీ.డి.వీర్రాజు, పి.హెచ్ వర్కరు | 2095/- | 1175/- | 11-2001 to 03-2004 | 920 /- X 29 M | 26,680/- |
| 8 | శ్రీ వి.పండయ్య, ఎలెక్ట్రీషియను | 4800/- | 2880/- | 09-2002 to 03-2004 | 1920/- X 19 M | 36,480/- |
| 9 | శ్రీ. పి. త్రిమూర్తులు, శానిటరీ ఇన్ స్పెక్టరు | 2611/- | 1567/- | -do- | 1044/- X 19 M | 19,836/- |
| 10 | శ్రీమతి వి. శాంతమ్మ, ఆయా | 1813/- | 1224/- | -do- | 589/- X 19 M | 11,191/- |
| 11 | శ్రీ ఎం.కానయ్య, డ్రైను మజ్ దూర్ | 2155/- | 1293/- | -do- | 862/- X 19 M | 16,378/- |
| 12 | శ్రీ పి.వెంకటేశ్వర రావు, Swpr | 2215/- | 1177/- | 10-2002 to 03-2004 | 1038/- X 18 M | 18,684/- |
| 13 | శ్రీ పి.బోసు బాబు | 4950/- | 2970/- | 05-2003 to 03-2004 | 1980 /- X 11 M | 21,780/- |
| | | | | | **మొత్తము** | **4,24,305/-** |

(ఆడిటు నివేదిక లోని పేరా.నెం: 66)

19.4. **<u>మునిసిపల్ కౌన్సిల్- ఆదోని- కర్నూలు జిల్లా.</u>**

**<u>కుటుంబ పింఛను చెల్లింపు- అధిక చెల్లింపు- వసూలు చేయవలసిన ఆవశ్యకత-రూ.2,73,134/-లు</u>**

పింఛను చెల్లింపు ఉత్తర్వుల రిజిష్టరును పరిశీలించగా, ఆంధ్ర ప్రదేశ్ సవరించిన పింఛను నియమములు 1980 లోని 50 వ నియమము ప్రకారము, హెచ్చించిన కుటుంబ పింఛను 7 సంవత్సరముల వరకు లేదా పింఛనుదారుడు జీవించియున్న పక్షంలో 65 సంవత్సరములు నిండు వరకు, వీసిలో, ఏది ముందయితే ఆ తెదీ వరకు మాత్రమే చెల్లించి తదుపరి సాధారణ పింఛనుకు తగ్గించవలసి ఉండగా, అట్లు చేయక వీరికి హెచ్చించిన పింఛను మొత్తాన్ని చెల్లించడం వలన, పింఛను దారులకు అధిక మొత్తాన్ని చెల్లింపబడినది.

పై చెల్లింపులు నియమాలననుసరించి సవరించి చెల్లించిన అధిక మొత్తాన్ని బాధ్యులైన వ్యక్తి లేదా వ్యక్తుల నుంచి వసూలు చేసి మునిసిపల్ కౌన్సిల్ నిధులకు జమ చేయ వలసినది.

| క్రమ సంఖ్య | కుటుంబ పింఛనుదారు పేరు | కాలము | అధిక చెల్లింపు మొత్తము రూ. |
|---|---|---|---|
| 1 | బి. లక్ష్మమ్మ | 26-01-1997 నుండి 03-2005 వరకు | 32,870/- |
| 2 | బి. సత్యనారాయణ | 13-11-2003 నుండి 03-2005 వరకు | 2,007/- |
| 3 | బి.వెంకటమ్మ | 06-2003 నుండి 03-2005 వరకు | 2,641/- |
| 4 | వై. రాణి | 04-1999 నుండి 03-2005 వరకు | 255/- |
| 5 | కె.నరసమ్మ | 04-1999 నుండి 03-2005 వరకు | 17,520/- |
| 6 | కె. నరసమ్మ | 27-06-2004 నుండి 03-2005 వరకు | 1,114/- |
| 7 | బి.ఈశ్వరమ్మ | 13-10-2002 నుండి 03-2005 వరకు | 3,511/- |
| 8 | కె.జె.రంగయ్య | 15-08-2003 నుండి 03-2005 వరకు | 2,355/- |
| 9 | కె.సి.రాజమ్మ | 21-08-2000నుండి 03-2005 వరకు | 23,617/- |
| 10 | యు.లింగమ్మ | 16-12-2001 నుండి 03-2005 వరకు | 4,616/- |
| 11 | అమన్నా బీ | 04-1999 నుండి 03-2005 వరకు | 3,956/- |
| 12 | ఎస్.ఎర్రమ్మ | 02-1999 నుండి 03-2005 వరకు | 78,984/- |
| 13 | కె. పద్మావతి | 13-10-2001 నుండి 03-2005 వరకు | 25,065/- |
| 14 | డి కృష్ణ వేణి | 01-2003 నుండి 03-2005 వరకు | 16,653/- |
| 15 | డి సావిత్రమ్మ | 26-03-2001 నుండి 03-2005 వరకు | 5,550/- |
| 16 | కె.పద్మావతి | 08-2000 నుండి 03-2005 వరకు | 17,312/- |
| 17 | జో'.సి.వరాలమ్మ | 25-05-2001 నుండి 03-2005 వరకు | 5,339/- |
| 18 | ఎం.బాష్యమ్మ | 21-02-2000 నుండి 03-2005 వరకు | 6,919/- |
| 19 | వై.బాసమ్మ | 21-02-2000 నుండి 03-2006 | 6,919/- |
| 20 | మెహబూబ్ బీ | 06-2000 నుండి 03-2005 వరకు | 6,583/- |

| | | | |
|---|---|---|---|
| 21 | వై అచ్చుమ్మ | 16-05-2000 నుండి 03-2005 వరకు | 6,636/- |
| 22 | సి.నరసమ్మ | 13-05-2003 నుండి 03-2005 వరకు | 2,712/- |
| | | **మొత్తము** | **2,73,134/-** |

(ఆడిటు నివేదిక లోని పేరా.నెం: 8(1))

**<u>మునిసిపల్ కౌన్సిల్- ఒంగోలు- ప్రకాశం జిల్లా.</u>**

**<u>పనులు- పైపుల కొనుగోలులో ఎస్.ఎస్.ఆర్. రేట్ల కంటె అదికంగా చెల్లించడం- అక్రమము- అధిక చెల్లింపు- వసూలు చేయవలసిన ఆవశ్యకత- రూ.1,40,913/-లు.</u>**

"నీటి సరఫరా పైపు లైను ను ప్రపోజ్ చేసిన రోడ్డు నుంచి కొత్తపట్నం రోడ్డుకు మార్చడం" అనే పని నిమిత్తం రూ.4,33,413/-లు వెచ్చించి కొనుగోలు చేయబడినది. వాని కొలతలు మెజరుమెంటు పుస్తకము నెం;21/02-2003 నందు నమోదు చేయబడినవి.

పైపుల కొనుగోలు వివరములు క్రింది విధంగా ఉన్నాయి.

| | |
|---|---|
| 200 ఎం.ఎం. @ AC C/10 ప్రెజరు పైపు 880 ఆర్.ఎం. @ 315.10 / ఆర్.ఎం. సరఫరా | రూ. 2,77,288/- |
| 150 ఎం.ఎం. @ AC C/10 ప్రెజరు పైపులు 780 ఆర్.ఎం.. @ 200.16 ఆర్.ఎం. సరఫరా | రూ. 1,56,125/- |
| **మొత్తము** | **రూ. 4,33,413/-** |

వీరు, జె.జె.పి.యునైటెడ్ స్టోరీస్ ప్రైవేట్ లిమిటెడ్, నిజామాబాదు నుంచి కొనుగోలు చేయడమైనది.

పై అంశాలకు ఎస్.ఎస్.ఆర్. రేట్లను పరిశీలించగా, అ ధరల కంటె అధిక రేట్ల కు పై వస్తువులను కొనుగోలు చేయబడినవి. ఇది అక్రమము మరియు చెల్లించిన అధిక మొత్తాన్ని బాధ్యులైన వ్యక్తి లేదా వ్యక్తుల నుంచి వసూలు చేయుటకై తగు చర్య తీసికొన వలసినది.

| **పై అంశములకు ఎస్.ఎస్.ఆర్.రేట్లు ఈ విధంగా ఉన్నాయి** | |
|---|---|
| 200 లేం.ఎం. వ్యాసం గల C/-10 AC ప్రెజరు పైపు 780 ఆర్.ఎం. @ 229.20/ఆర్.ఎం. ఖరీదు | రూ 1,78,776/- |
| 150 ఎం.ఎం. వ్యాసం గల AC C/-10 ప్రెజరు పైపు 780 ఆర్.ఎం. @ 145.80/ఆర్.ఎం. ఖరీదు | రూ. 1,13,724/- |
| **మొత్తము** | **రూ. 2,92,500/-** |
| **అధిక చెల్లింపు రూ. 4,33,413/- (-) 2,92,500/- = 1,40,913/-** | |

(ఆడిటు నివేదిక లోని పేరా.నెం: 57)

19.6. **<u>మునిసిపల్ కౌన్సిల్- రామచంద్రాపురం- తూర్పు గోదావరి జిల్లా.</u>**

**<u>విధి నిర్వహణ- వర్కు ఇనస్పెక్టర్లకు తప్పు స్కేలు తీసుకొనుట- అక్రమము- అధిక చెల్లింపు- వసూలు చేయవలసిన ఆవశ్యకత- రూ.94,244/-లు.</u>**

శ్రీ.డి.సత్యనారాయణ, వర్కు ఇన్స్పెక్టరు సేవా పుస్తకమును పరిశీలించగా, వీరు గ్రేడు-4 వర్కు ఇన్స్పెక్టరు గా నియమించబడినప్పటికి, వేతనము మాత్రము గ్రేడు-3 వర్కు ఇన్స్పెక్టరు కి సంబంధించిన స్కేలు రూ.910-1675 నందు రూ.910/-లు మూల వేతనముగా నిర్ణయించినారు. వీరి వేతనము గ్రేడు-4 వర్కు ఇన్స్పెక్టరు కు సంబంధించిన స్కేలు రూ.810-1425 నందు రూ.810/-లు మూల వేతముగా నిర్ణయించవలసి ఉండగా, అట్లు చేయక పోవడం అక్రమము. దీని ఫలితంగా, సదరు వ్యక్తి కి నియామకం జరిగిన నాటి నుంచి అధికంగా చెల్లించడం జరిగినది.

పాత సంవత్సరములు 2001-02 & 2002-03 లందు ఈ లోపాలకు సంబంధించిన అభ్యంతరములు లేవనెత్తినప్పటికి, దీనిని సవరించుటకు మరియు సదరు వ్యక్తి నుంచి చెల్లించిన అధిక మొత్తాన్ని వసూలు చేయుటకై ఎటువంటి చర్య తీసుకొని యుంద లేదు. అందువలన, అతని వేతనమును సవరించి, క్రింద చూపినట్లుగా అధికంగా చెల్లించిన రూ.94,244/-ల మొత్తాన్ని సదరు వ్యక్తి నుంచి వసూలు చేసి మునిసిపల్ కౌన్సిల్ నిధులకు జమ చేయవలసినది.

| కాలము | అధిక చెల్లింపు రూ. |
|---|---|
| 10/87 నుండి 10/02 (2001-02 ఆడిటు నివేదిక ప్రకారము) | 74,278/- |
| 11/02 నుండి 9/03 (2002-03 ఆడిటు నివేదిక ప్రకారము) | 9,192/- |
| 10/03 నుండి 9/04 (2003-04 సంవత్సరము నందు ) | 10,774/- |
| **మొత్తము** | **94,244/-** |

(ఆడిటు నివేదిక లోని పేరా.నెం: 13(11))

19.7. **<u>మునిసిపల్ కౌన్సిల్- యెమ్మిగనూరు- కర్నూలు జిల్లా.</u>**

**<u>కుటుంబ పింఛను చెల్లింపు- సాధారణ కుటుంబ పింఛనుకు బదులుగా హెచ్చించిన కుటుంబ పింఛను ను అర్హత ను మించి చెల్లింపు- అక్రమము- అధిక చెల్లింపు- వసూలు చేయవలసిన ఆవశ్యకత- రూ.66,239/-లు.</u>**

మునిసిపల్ కౌన్సిలు లో పని చేసిన క్రింద చూపిన ఉద్యోగుల పింఛను రికార్డులను పరిశీలించగా, ఆంధ్ర ప్రదేశ్ సవరించిన పింఛను నియమములు 1980 లోని 50 వ నియమము ప్రకారము, వివిధ మొత్తాలలో, హెచ్చించిన కుటుంబ పింఛను 7 సంవత్సరముల వరకు లేదా పింఛనుదారుడు జీవించియున్న పక్షంలో 65 సంవత్సరములు నిండు వరకు, వీనిలో, ఏది ముందయితే ఆ తేదీ వరకు వారికి ఎదురుగా నమోదు చేసిన సమయము వరకు, తదుపరి సాధారణ పింఛను రూ.1275/- చొప్పున చనిపోవువరకు లేదా పునర్వివాహము ఏది ముందైతే అప్పటి వరకు మంజూరు చేయబడినవి. కానీ, అనుమతింపబడిన సమయాన్ని మించి హెచ్చించిన పింఛను మొత్తాన్ని చెల్లించడం అక్రమము మరియు దాని ఫలితంగా సదరు వ్యక్తులకు అధిక మొత్తం చెల్లించడం జరిగినది. ఆ విధంగా చెల్లించిన అధిక మొత్తము రూ.66,239/-లు సంబంధిత వ్యక్తులనుంచి వసూలు చేసి మునిసిపాలిటి నిధులకు జమ చేయ వలసినది.

| క్రమ సంఖ్య | కుటుంబ పింఛను దారుని పేరు (శ్రీ/శ్రీమతి) | చెల్లించిన పింఛను రూ. | అర్హత గల పింఛనురూ. | అధిక చెల్లింపు రు. | కాలము | మొత్తము సొమ్ము (డి.ఆర్.తో కలిపి) రూ. |
|---|---|---|---|---|---|---|
| 1 | రాజాంబీ | 1870/- | 1275/- | 570/- | 07-2002 to | 24,243/- |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| | | | | | 03-2005 | |
| 2 | సి.కురుషా బీ | 1745/- | 1275/- | 470/- | 18-04-2004 to 03-2005 | 7981/- |
| 3 | ఎ.వి.లక్ష్మి | 1792/- | 1275/- | 517/- | 10-03-2003 to 03-2005 | 16,620/- |
| 4 | టి.లక్ష్మి | 1792/- | 1275/- | 517/- | 12-05-2002 to 03-2005 | 17,395/- |
| | | | | | మొత్తము | **66,239/-** |

(ఆడిటు నివేదిక లోని పేరా.నెం: 9(1))

19.8. **<u>మునిసిపల్ కౌన్సిల్- అమలాపురం- తూర్పు గోదావరి జిల్లా.</u>**

**<u>ఎస్టాబ్లిష్ మెంటు- ఉద్యోగులకు కేటాయించిన ప్రభుత్వ క్వార్టర్లు- ఇంటి అద్దె అలవెన్సు మరియు జీతములో 10% మినహాయింపక పోవడం- అక్రమము- అధిక చెల్లింపు- వసూలు చేయవలసిన ఆవశ్యకత- రూ.38,068/-లు.</u>**

మిస్లేనియస్ డిమాండు రిజిష్టరును పరిశీలించగా, 04-2000 నుంచి 03-2004 వరకు ఎల్.ఐ.జి.హెచ్.క్వార్టర్లు ఉద్యోగులచే ఆక్రమించబడి ఉన్నవి. కానీ, ప్రభుత్వము నిర్ణయించిన అద్దెలు వారి నుంచి వసూలు చేయ బడ లేదు. దీనివలన మునిసిపాలిటి నిధులకు నష్టము వాటిల్లినది. క్రింద చూపినవిధంగా ఉద్యోగుల నుంచి వసూలు చేయవలసిన మొత్తము రూ.38,068/-లు ఆ ఉద్యోగుల నుంచి వసూలు చేసి మునిసిపాలిటీ నిధులకు జమ చేయవలసినది.

| క్రమ సంఖ్య | పేరు మరియు హోదా | నెలలు | వేతనము రూ. | హెచ్.ఆర్. ఎ. రూ. | హెచ్.ఆర్.ఎ.+ 10% ఎమాల్యుమెంట్స్ రూ. |
|---|---|---|---|---|---|
| 1 | శ్రీ డి.ఎస్.రాధా కృష్ణ,వర్కు ఇన్స్పెక్టరు | 04-2003 | 5300/- | 530/- | 530+131 |
| | | 05-2003 | 5300/- | 530/- | 530+131 |
| | | 06-2003 | 5300/- | 530/- | 530+131 |
| | | 07-2003 | 5300/- | 530/- | 530+143 |
| | | 08-2003 | 5300/- | 530/- | 530+143 |
| | | 09-2003 | 5300/- | 530/- | 530+143 |
| | | 10-2003 | 5300/- | 530/- | 530+143 |
| | | 11-2003 | 5300/- | 530/- | 530+160 |

| | | | | | |
|---|---|---|---|---|---|
| | | 12-2003 | 5300/- | 530/- | 530+160 |
| | | 01-2004 | 5300/- | 530/- | 530+160 |
| | | 02-2004 | 5470/- | 547/- | 530+166 |
| | | 03-2004 | 5470/- | 547/- | 530+166 |
| | | | మొత్తము | **6,394/-** | **6394+1777** |
| 2 | శ్రీ కె.సత్యనారాయణ, రికార్డు అసిస్టెంటు | 04-2003 | 4700/- | 470/- | 470+115 |
| | | 05-2003 | 4700/- | 470/- | 470+115 |
| | | 06-2003 | 4700/- | 470/- | 470+115 |
| | | 07-2003 | 4700/- | 470/- | 470+127 |
| | | 08-2003 | 4850/- | 485/- | 485+131 |
| | | 09-2003 | 4850/- | 485/- | 485+131 |
| | | 10-2003 | 4850/- | 485/- | 485+131 |
| | | 11-2003 | 4850/- | 485/- | 485+147 |
| | | 12-2003 | 4850/- | 485/- | 485+147 |
| | | 01-2004 | 4850/- | 485/- | 485+147 |
| | | 02-2004 | 4850/- | 485/- | 485+147 |
| | | 03-2004 | 4850/- | 485/- | 485+147 |
| | | | మొత్తము | **5,760/-** | **5760+1600** |
| 3 | శ్రీమతి. ఎస్.శ్రీనివాసమ్మ, అటెండరు | 04-2003 | 3750/- | 375/- | 375+92 |
| | | 05-2003 | 3750/- | 375/- | 375+92 |
| | | 06-2003 | 3750/- | 375/- | 375+92 |
| | | 07-2003 | 3750/- | 375/- | 375+101 |
| | | 08-2003 | 3750/- | 375/- | 375+101 |

| | | | | | |
|---|---|---|---|---|---|
| | | 09-2003 | 3750/- | 375/- | 375+101 |
| | | 10-2003 | 3850/- | 385/- | 385+104 |
| | | 11-2003 | 3850/- | 385/- | 385+116 |
| | | 12-2003 | 3850/- | 385/- | 385+116 |
| | | 01-2004 | 3850/- | 385/- | 385+116 |
| | | 02-2004 | 3850/- | 385/- | 385+116 |
| | | 03-2004 | 3850/- | 385/- | 385+116 |
| | | | **మొత్తము** | **4,560/-** | **4560+1263** |

| సంగ్రహము. | | |
|---|---|---|
| 1 | శ్రీ డి.ఎస్.రాధా కృష్ణ | రూ. 14,565/- |
| 2 | శ్రీ కె.సత్యనారాయణ | రూ.13,120/- |
| 3 | శ్రీమతి. ఎస్.శ్రీనివాసమ్మ | రూ. 10,383/- |
| | **మొత్తము** | **రూ. 38,068/-** |

(ఆడిటు నివేదిక లోని పేరా.నెం: 63)

19.9. **<u>మునిసిపల్ కౌన్సిల్- రేపల్లె- గుంటూరు జిల్లా.</u>**

**<u>కుటుంబ పింఛను చెల్లింపు- సాధారణ కుటుంబ పింఛనుకు బదులుగా హెచ్చించిన కుటుంబ పింఛను ను అర్హత ను మించి చెల్లింపు- అక్రమము- అధిక చెల్లింపు- వసూలు చేయవలసిన ఆవశ్యకత- రూ.34,539/-లు.</u>**

మునిసిపల్ కౌన్సిలు లో పింఛను చెల్లింపు ఉత్తర్వులను పరిశీలించగా, ఆంధ్ర ప్రదేశ్ సవరించిన పింఛను నియమములు 1980 లోని 50 వ నియమము నకు విరుద్ధముగా చివరి జీతముపై 50% హెచ్చించిన కుటుంబ పింఛను 7 సంవత్సరముల వరకు లేదా పింఛనుదారుడు జీవించియున్న పక్షంలో 65 సంవత్సరములు నిండు వరకు, వీనిలో, ఏది ముందయితే ఆ తేదీ కి తదుపరి కూడ సాధారణ పింఛను కు బదులుగా చెల్లింపబడినవి. దాని ఫలితంగా సదరు కుటుంబ పింఛనుదారులకు చెల్లించిన రూ.34,537/-ల అధిక మొత్తం సంబంధిత వ్యక్తి లేదా వ్యక్తులనుంచి వసూలు చేసి మునిసిపాలిటి నిధులకు జమ చేయ వలసినది.

**<u>(1) జి. నాగమ్మ- కుటుంబ పింఛను దారు.</u>**

రేపల్లె మునిసిపల్ కమీషనరు ప్రొ.నెం.847/97/సి2 మరియు జిల్లా ఆడిటు అధికారి ఎల్.ఎఫ్.నెం: 948/10/ఎ2/97-98 తేది 02-06-97 ప్రకారము 09-10-2003 నుంచి సాధారణ కుటుంబ పింఛను చెల్లించవలసి ఉండగా, వీరికి నెలకి రూ.1,840/-చొప్పున 2/2005 వరకు హెచ్చించిన కుటుంబ పింఛను చెల్లింపబడినది.

| క్ర. | కాలము | చెల్లించిన | అర్హత గల | అధిక | నెలల | మొత్తము |
|---|---|---|---|---|---|---|

| సం | | కుటుంబ పింఛను రూ. | కుటుంబ పింఛను రూ. | చెల్లింపు రూ. | సంఖ్య | రూ. |
|---|---|---|---|---|---|---|
| 1 | 09-10-2003 నుండి 31-10-2003 వరకు | 2,156/- | 1,494/- | 662 /- | 22/31 రోజులు | 470/- |
| 2 | 11/2003 నుండి 12/2003 వరకు | 2,156/- | 1,494/- | 662 /- | 2 | 1,324/- |
| 3 | 01/2004 నుండి 03/2004 వరకు | 2,156/- | 1,494/- | 662/- | 3 | 1,986/- |
| 4 | 04/2004 నుండి 06/2004 వరకు | 2,156/- | 1,494/- | 662/- | 3 | 1,986/- |
| 5 | 07/2004 నుండి 12/2004 వరకు | 1,840/- 591/- 2,431/- | 1,275/- 410/- 1,685/- | 746/ | 6 | 4,476/- |
| 6 | 01/2005 నుండి 02/2005 వరకు | 1,840/- 633/- 2,473/- | 1,275/- 438/- 1,713/- | 760/- | 2 | 1,520/- |
| | | | | | మొత్తము | **11,762/-** |

**(2) శ్రీ. టి.సత్యనారాయణ, (శానిటరీ మేస్త్రీ) భార్య శ్రీమతి రౌతు. అంకమ్మ (ఉద్యోగి నెం.డి.ఆర్.చెల్లింప బడినది)**

సాధారణ కుటుంబ పింఛను రూ.01-07-2002 నుంచి రూ.1281/-ల చొప్పున చెల్లించవలసి ఉండగా, హెచ్చించిన కుటుంబ పింఛను రూ.2134/-చొప్పున 02/2005 వరకు చెల్లించబడినది.

| క్రమ సంఖ్య | కాలము | చెల్లించిన కుటుంబ పింఛను రూ. | అర్హత గల కుటుంబ పింఛను రూ. | అధిక చెల్లింపు రూ. | నెలల సంఖ్య | మొతము రూ. |
|---|---|---|---|---|---|---|
| 1 | 04/2003 నుండి 03/2004 వరకు | 2,134/- | 1,281/- | 853/- | 12 | 10,236/- |
| 2 | 04/2004 నుండి 02/2005 వరకు | 2,134/- | 1,281/- | 853/- | 11 | 9,383/- |
| | | | | | మొత్తము | **19,619/-** |

**(3) శ్రీమతి.ఎ.అప్పలమ్మ.**

సాధారణ కుటుంబ పింఛను రూ.01-07-2003 నుంచి రూ.1275/-ల చొప్పున చెల్లించవలసి ఉండగా, హెచ్చించిన కుటుంబ పింఛను రూ.1403/-చొప్పున 02/2005 వరకు చెల్లించబడినది.

| క్రమ సంఖ్య | కాలము | చెల్లించిన కుటుంబ పింఛను రూ. | అర్హత గల కుటుంబ పింఛను రూ. | అధిక చెల్లింపు రూ. | నెలల సంఖ్య | మొతము రూ. |
|---|---|---|---|---|---|---|
| 1 | 01/2003 నుండి 03/2004 వరకు | 1,403/-<br>241/- | 1,275/-<br>219/- | 128/-<br>22/- | 9 | 1,350/- |
| | | | | **150/-** | | |
| 2 | 04/2004 నుండి 06/2004 వరకు | 1,403/-<br>241/- | 1,275/-<br>219/- | 128/-<br>22/- | 3 | 450/- |
| | | | | **150/-** | | |
| 3 | 07/2004 నుండి 12/2004 వరకు | 1,403/-<br>451/- | 1,275/-<br>410/- | 128/-<br>41/- | 6 | 1,014/- |
| | | | | **169/-** | | |
| 4 | 01/2005 నుండి 02/2005 వరకు | 1,403/- | 1,275/- | 128/-<br>44/- | 2 | 344/- |
| | | | | | **మొత్తము** | **3,158/-** |

| సంగ్రహము. | | |
|---|---|---|
| 1 | జి.నాగమ్మ | రూ. 11,762/- |
| 2 | ఆర్.అంకమ్మ | రూ. 19,619/- |
| 3 | శ్రీమతి.ఎ.అప్పలమ్మ. | రూ. 3,158/- |
| | **మొత్తము** | **రూ. 34,539/-** |

(ఆడిటు నివేదిక లోని పేరా.నెం: 21)

19.10. **<u>మునిసిపల్ కౌన్సిల్- భీమవరం- పశ్చిమ గోదావరి జిల్లా.</u>**

**<u>ఎస్టాబ్లిష్ మెంటు- ఎఫ్.ఆర్.22(బి) క్రింద అనుమతింపబడని వేతన నిర్ణయము- అధిక చెల్లింపు- వసూలు చేయవలసిన ఆవశ్యకత- రూ.31,556/-లు.</u>**

శ్రీ ఎస్.రామాంజనేయులు, డ్రైవరు ఫైలు చేసిన ఒ.ఎ.నెం:5166/1997 లోని ట్రిబునల్ తీర్పు తేదీ28-08-2003 ననుసరించి, భీమవరం, మునిసిపల్ కౌన్సిల్ కమిషనరు ప్రో.నెం: డి.డి.బి.నెం.2378/02/ఇ1 తేది 19-01-2004 ప్రకారము సదరు వ్యక్తికి హెవీ వెహికల్ స్కేలు అమలుచేయు నిమిత్తం, 22-08-97 నుంచి అనగా కోర్టులో కేసు ఫైలు చేసిన తేదీ నుంచి, వోచరు నెం;2176 తేది 12-03-2004 ద్వారా రూ.29,686/-లు డ్రా చేసి చెల్లించడం జరిగినది.

వీరి సేవా పుస్తకమును, వేతన నిర్ణయ ఉత్తర్వులను పరిశీలించగా, వీరు సర్వీసులో 06-03-1986 న నియామకం ఐనప్పటినుంచి లైట్ విహికల్ డ్రైవరు స్కేలు రూ.410-625 నందు వేతనము నిర్ణయించి, సమయానుకూలముగా క్రమబద్ధీకంరిచబడినది.
ఇతను హెవీ వెహికల్ డ్రైవరు గా 26-02-93 నుంచి పదోన్నతి పొందినందువలన వీరి వేతనము ఎఫ్.ఆర్.22(బి) క్రింద 01-03-94 నుంచి క్రింద వివరించిన విధంగా నిర్ణయింపబడినది. మరియు సమయానుకూలముగా క్రమబద్ధీకంరిచబడినది.
ప్రస్తుతము, ట్రిబ్యునల్ తీర్పు ప్రకారము భీమవరం, మునిసిపల్ కౌన్సిల్ కమిషనరు సదరు వ్యక్తికి హెవీ వెహికల్ డ్రైవరు స్కేలు రూ.450-700 ను 06-03-86 నుండి అమలు జేయుటకై, రో.నెం:2378/02/ఇ1 తేది 19-01-2004 నందు వేతన నిర్ణయ ఉత్తర్వులు 27-08-97 నుంచి ఆర్థిక లాభంతో జారీ చేయబడినవి .సదరు వ్యక్తికి హెవీ వెహికల్ డ్రైవరు స్కేలు నందు నియమించబడిన తేదీ నుంచి వేతన నిర్ణయము చేసినపుడు, మరల 26-02-93 నుంచి పదోన్నతిపై సదరు వ్యక్తికి హెవీ వెహికల్ డ్రైవరు స్కేలు ఇస్తున్నట్లుగా, ఎఫ్.ఆర్.22(బి) క్రింద వేతన నిర్ణయము చేయడము క్రమ విరుద్ధము. వీరికి ఎఫ్.ఆర్.22(బి) క్రింద వేతన నిర్ణయము చేయుటకు అర్హత లేదు.
పై విధంగా తప్పు వేతన నిర్ణయ కారణంగా సదరు వ్యక్తికి అర్హతను మించి అధికంగా చెల్లించడం జరిగినది. కనుక, సదరు వ్యక్తి వేతన నిర్ణయమును సవరించి 12/2004 వరకు అధికంగా చెల్లించిన మొత్తము రూ.31,556/-లను వసూలు చేసి మునిసిపల్ కౌన్సిల్ నిధులకు జమ చేయవలసినది.

| వేతనము నిర్ణయించినది | | నిర్ణయింపవలసిన వేతనము. |
|---|---|---|
| 06-03-1986 నియామకపు తేది | 450/- (450-700) | 450/- (450-700) |
| వేతన సవరణ 1986<br>01-07-1986 కు వేతన స్థిరీకరణ | 950/- (950-30-1250-35-1670) | 950/- (950-30-1250-35-1670) |
| వార్షిక వృద్ధి 03-1987 | 980/- | 980/- |
| వార్షిక వృద్ధి 03-1988 | 1010/- | 1010/- |
| ఎఫ్.పి. యింక్రిమెంటు 26-11-1988 నుండి | 1010+30 ఎఫ్.పి | 1010+30 ఎఫ్.పి |
| వార్షిక వృద్ధి 03-1989 | 1040+30 | 1040+30 |
| వార్షిక వృద్ధి 03-1990 | 1070+30 | 1070+30 |
| వార్షిక వృద్ధి 03-1991 | 1100+30 | 1100+30 |
| వార్షిక వృద్ధి 03-1992 | 1130+30+100 ఎస్.పి | 1130+30+100 ఎస్.పి |
| 01-07-1992 నుండి 1993 వేతన సవరణ స్కేళ్ళ లో వేతన | 2195+30+100 (1875-50-2075- | 2195+30+100 (1875-50-2075-60-2375- |

| | | | |
|---|---|---|---|
| స్థిరీకరణ | 60-2375-75-2750-90- 3200-110-3750) | 75-2750-90- 3200-110-3750) | |
| 26-02-1993 న హెచ్.వి డ్రైవరు గా పదోన్నతి | | | |
| నోషనల్ గా వేతన నిర్ణయము (ఎన్నుకొన్న తేదీ, యింక్రిమెంటు తేది కనుక) | 2255+30 (1875+3750) | హెవీ వెహికల్ డ్రైవరు స్కేలు లో ఉన్నందున అతనికి అర్హత లేదు | |
| ఎఫ్.ఆర్ 22(బి) ప్రకారము 03-1993 నుండి నోషనలు యింక్రిమెంటు | 2315+30 | | |
| తదుపరి స్టేజి లో వేతన నిర్ణయము 01-03-1993 | 2375+30 (1875-3750) | 01-03-1993 | 2255+30 |
| వార్షిక వృద్ధి 03-1994 | 2450/- | వార్షిక వృద్ధి 03/1994 | 2315/- |
| వార్షిక వృద్ధి 03-1995 | 2525/- | I/c 06-03-1994<br>Special Grade 8 Years I/c 03-1995 | 2375+30<br>2450/- |
| వార్షిక వృద్ధి 03-1996 | 2600/- | వార్షిక వృద్ధి 03-1996 | 2525/- |
| వార్షిక వృద్ధి 03-1997 | 2675/- | వార్షిక వృద్ధి 03-1997 | 2600/- |
| వార్షిక వృద్ధి 03-1998 | 2750/- | వార్షిక వృద్ధి 03-1998 | 2675/- |
| PRC 1998 Pay fixed as on 01-07-1998 | 5300+30 (3550+7150) | PRC 01-07-1998 | 5150+30 |
| వార్షిక వృద్ధి 03-1999 | 5470+30 | వార్షిక వృద్ధి 03-1999 | 5300+30 |
| వార్షిక వృద్ధి 03-2000 | 5640+30 | వార్షిక వృద్ధి 03-2000 | 5470+30 |
| 26-02-2001 నుండి 8 సంవత్సరముల స్కేలు మంజూరు | 5810+30 (3750-7650) | - | - |

| | | | |
|---|---|---|---|
| వేతన వృద్ధి 03-2001 | 5980+30 | వార్షిక వృద్ధి 03-2001 | 5640+30 |
| వార్షిక వృద్ధి 03-2002 | 6150+30 | వార్షిక వృద్ధి 03-2002 | 5810+30 |
| వార్షిక వృద్ధి 03-2003 | 6350+30 | వార్షిక వృద్ధి 03-2003 | 5980+30 |
| వార్షిక వృద్ధి 03-200 | 6550+30 | వార్షిక వృద్ధి 03-2004 | 6150+30 |

(ఆడిటు నివేదిక లోని పేరా.నెం: 8(1))

19.11. మునిసిపల్ కౌన్సిల్- సామాల్ కోట- తూర్పు గోదావరి జిల్లా.

ట్రాక్టరు అద్దె ఛార్జీలు అధిక చెల్లింపులు- వసూలు చేయవలసిన అవశ్యకత-రూ.29,250/-లు.

2003-04 నందు సామాల్ కోట మునిసిపాలిటీ ట్రైలర్లతో సహా 4 ట్రాక్టర్లను చెత్తను ఎత్తడానికి రోజుకు రూ.325/-లు, ట్రైలరుకు రూ.50/-ల చొప్పున సెలవు దినములు విడచి పని దినములకు మాత్రమే తీసికొనబడినవి. 2003-04 సంవత్సరపు ట్రాక్టర్ల అద్దె ఛార్జీల టెండరు ఫైలు పరిశీలించిన మీదట, పబ్లిక్ హెల్తు వర్కర్లు, మొదలగువారు వాడుకొన్న సెలవు దినములను బట్టి, అద్దె ఛార్జీలు కాంట్రాక్టర్లకు చెల్లించవలసి ఉంది.ఒక వర్కరు సెలవు వాడుకొన్నా లేదా, మూకుమ్మడిన సెలవు తీసుకొన్నా కాంట్రాక్టరుకు అద్దె ఛార్జీలు చెల్లించబడవు.

నోటు ఫైలు నెం: 83/2003 ఎఫ్1 ను పి.హెచ్.వర్కర్ల అటెండెన్సు రిజిష్టరుతో పోల్చినపుడు, క్రింద చూపిన సెలవులు వినియోగించుకొనబడినవి. కానీ< ట్రాక్టరు అద్దెలు క్రింద చూపిన నెలలలోని సెలవు దినములకు కూడ కంట్రాక్టరుకు చెల్లించబడినది.

| క్రమ సంఖ్య | నెల | పని చేసిన దినముల సంఖ్య | చెల్లించిన పని దినములు | అధికంగా చెల్లించిన పని దినములు | | అధిక చెల్లింపు రూ. |
|---|---|---|---|---|---|---|
| 1 | 5/2004 | 20 దినములు | 21 దినములు | 1 దినము | 1 x 1,300 | 1,300/- |
| 2 | 6/2004 | 24 దినములు | 26 దినములు | 2 దినములు | 2 x 1,300 | 2,600/- |
| 3 | 7/2004 | 27 దినములు | 30 దినములు | 3 దినములు | 3 x 1,300 | 3,900/- |
| 4 | 8/2004 | 25 దినములు | 26 దినములు | 1 దినము | 1 x 1,300 | 1,300/- |
| 5 | 9/2004 | 25 | 30 | 5 | 5 x 1,300 | 6,500/- |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| | | దినములు | దినములు | దినములు | | |
| 6 | 10/2004 | 25 దినములు | 31 దినములు | 5 దినములు | 5 x 1,300 | 7,150/- |
| 7 | 11/2004 | 23 దినములు | 25 దినములు | 2 దినములు | 2 x 1,300 | 2,600/- |
| 8 | 12/2004 | 24 దినములు | 24 దినములు | 1 దినము | 1 x 1,300 | 1,300/- |
| 9 | 1/2005 | 25 దినములు | 27 దినములు | 2 దినములు | 2 x 1,300 | 2,600/- |
| | | | | | **అధిక చెల్లింపు** | **29,250/-** |

(ఆడిటు నివేదిక లోని పేరా.నెం: 12(1))

19.12 **<u>మునిసిపల్ కౌన్సిల్- గుడివాడ- కృష్ణా జిల్లా.</u>**

**<u>ఎస్టాబ్లిష్ మెంటు- అనుమతింప బడని కాలానికి ఫిజికల్లీ హాండికాప్డ్ అలవెన్సు మంజూరు- అక్రమము- అధిక చెల్లింపులు- వసూలు చేయవలసిన అవశ్యకత-రూ.27,600/-లు.</u>**

వికలాంగులకు అనుమతింప బడిన అలవెన్సును హెచ్చిస్తూ ప్ర.ఉ.(పి).నెం; 511 (ఆర్థిక) శాఖ తేది 11-06-2004 ద్వారా హెచ్చిస్తూ ప్రభుత్వము ఆదేశాలు జారీ చేసినది. ఈ హెచ్చింపబడిన అలవెన్సును ఉత్తర్వులు జారీ అయిన తేదీ నుండి అనగా 11-06-2004 నుండి చెల్లింపవలయును, కానీ, రికార్డులు పరిశీలించిన మీదట హెచ్చింపబడిన పి.హెచ్. అలవెన్సును 04/99 నుండి క్రింద చూపిన విధంగా ప్రభుత్వ ఆదేశాలకు విరుద్ధముగా అక్రమముగా మంజూరు చేయబడినది.

| క్రమ సంఖ్య | ఉద్యోగి పేరు మరియు హోదా | కాలము | చెల్లించిన మొత్తము రూ. |
|---|---|---|---|
| 1 | శ్రీ. సి.హెచ్. రగుమా కుమార్, బి.యి.డి అసిస్టెంటు | 04/1999 నుండి 12/2004 | 6,900/- |
| 2 | శ్రీ. ఆర్.ఎస్.దీక్షిత్, బి.యి.డి అసిస్టెంటు | 04/1999 నుండి 12/2004 | 6,900/- |
| 3 | శ్రీ జి.రాజ శేఖర్, జూనియరు అసిస్టెంటు | 04/1999 నుండి 12/2004 | 6,900/- |
| 4 | శ్రీ సి.హెచ్. శివ రామ కృష్ణ, మునిసిపల్ కమీషనరు | 04/1999 నుండి 01/2005 | 6,900/- |
| | | **మొత్తము** | |

| | | | |
|---|---|---|---|
| | | | **27,600/-** |

పై విధంగా చెల్లించిన అధిక మొత్తము రూ.27,600/-లను బాధ్యులైన వ్యక్తి లేదా వ్యక్తుల నుంచి వసూలు చేసి మునిసిపల్ కౌన్సిల్ నిధులకు జమ చేసి ఆడిటుకు తెలియపరచవలసినది.
(ఆడిటు నివేదిక లోని పేరా.నెం: 32)

19.13. <u>మునిసిపల్ కౌన్సిల్- రామచంద్రాపురం- తూర్పు గోదావరి జిల్లా.</u>

<u>ఎస్టాబ్లిష్ మెంటు- ఒకే సంవత్సరములో రెండు సార్లు వేతవ వృద్ధి మంజూరు చేయడం- అక్రమము- అధిక చెల్లింపులు- వసూలు చేయవలసిన అవశ్యకత-రూ.26,740/-లు.</u>

శ్రీమతి జి.ఆర్. జానకి, ఎస్.జి.టి., సేవా పుస్తకమును పరిశీలించగా, సదరు వ్యక్తికి 01-07-1996 వ తేదీ నుండి వేతనము రూ.3,110/- నుంచి రూ.3310/-కి హెచ్చించుతూ, వార్షిక వేతన వృద్ధి మంజూరు చేయబడినది. కానీ, వీరికి వేతనము రూ.3,110/- (+90/-) నుంచి రూ.3200/-కి హెచ్చించుతూ, వార్షిక వేతన వృద్ధి మంజూరు చేయవలసి ఉండగా, పై విధంగా మంజూరు చేయడం అక్రమము. ఆ విధంగా, సదరు టీచరుకు 01-07-96 నుండి 2 ఇంక్రిమెంట్లు మంజూరు చేయడం వలన, ఆ తేదీ నుండి అధిక చెల్లింపునకు దారి తీసినది.

పాత సంవత్సరములు 2001-02 & 2002-03 లందు ఈ లోపాలకు సంబంధించిన అభ్యంతరములు లేవనెత్తినప్పటికి, దీనిని సవరించుటకు మరియు సదరు వ్యక్తి నుంచి చెల్లించిన అధిక మొత్తాన్ని వసూలు చేయుటకై ఎటువంటి చర్య తీసుకొని యుండ లేదు. అందువలన, ఆమె వేతనమును సవరించి, అధికంగా చెల్లించిన రూ.26,740/-ల మొత్తాన్ని సదరు వ్యక్తి నుంచి వసూలు చేసి మునిసిపల్ కౌన్సిల్ నిధులకు జమ చేయవలసినది.

| కాలము | అధిక చెల్లింపు రూ. |
|---|---|
| 07/1996 నుండి 02/2002 వరకు (2001-02 ఆడిటు నివేదిక ప్రకారము) | 16,205/- |
| 03/2002 నుండి 02/2003 వరకు (2002-03ఆడిటు నివేదిక ప్రకారము) | 3,951/- |
| 03/2003 నుండి 09/2004 వరకు (2003-04 సంవత్సరము నందు) | 6,584/- |
| **మొత్తము** | **26,740/-** |

(ఆడిటు నివేదిక లోని పేరా.నెం: 6(5))

19.14. <u>మునిసిపల్ కౌన్సిల్- తెనాలి- గుంటూరు జిల్లా.</u>

<u>ఎస్టాబ్లిష్ మెంటు-1993 వేతన సవరణ స్కేళ్ళలో తప్పుగా వేతనము నిర్ణయించడం- క్రమ విరుద్ధము- అధిక చెల్లింపులు- వసూలు చేయవలసిన అవశ్యకత-రూ.21,037/-లు.</u>

శ్రీ వి.యం.లక్ష్మీపతి రావు, సేవా పుస్తకమును పరిశీలించగా, 18-02-1992 నుంచి కంపోస్టు మేస్త్రీ స్కేలు నందు డ్రా చేయుచున్న వేతనము రూ.815/-+15/-పి.పి ను బట్టి పదోన్నతి పొందిన పోస్టుకు సంబంధించిన స్కేలు రూ.950-30-1250-35-1670 నందు రూ.950/-+15/-పి.పి. గా నిర్ణయింప బడినది. తదుపరి వీరు1993 వేతన సవరణ స్కేళ్ళలో 01-07-1992 నుంచి వేతన నిర్ణయము చేయవలసినదిగా కోరడం వలన వీరి వేతనము రూ.1875-3750 నందు రూ.1875/-లకు బదులుగా రూ.1925/-లు +15/-పి.పి నిర్ణయించబడినది. ఈ విధంగా ఒక మెట్టు అధికంగా రూ.1875/-లకు

బదులుగా రూ.1925/-లు +15/-పి.పి నిర్ణయించబడుటకు కారణములు తెలియరాలేదు. అందువలన, వీరి వేతనము, తదుపరి మంజూరు చేసిన ఇంక్రిమెంట్లు సవరించి క్రింద చూపిన విధంగా క్రమబద్ధీకరించి, సదరు వక్తికి చెల్లించిన అధిక మొత్తము రూ.21,037/-లను దానికి బాధ్యులైన వ్యక్తి లేదా వ్యక్తులనుండి వసూలు చేసి మునిసిపాలిటి నిధులకు జమ చేయవలసినది.

| ముందుగా నిర్ణయించిన వేతనము | | నిర్ణయించవలసిన వేతనము | |
|---|---|---|---|
| 01-07-1992- 1993 వేతన స్కేళ్ళలో వేతన స్థిరీకరణ | 1925+15 (1875+3750) | 01-07-1992 నాటికి వేతనము | 950+15 |
| | | డి.ఎ. @ 83% | 788-50 |
| | | పి.పి.పై డి.ఎ. | 12-45 |
| | | వేతనము పై 10% లేదా కనీసము | 100-00 |
| | | | 1850-98 (లేదా) 1851 |
| | | తదుపరి స్టేజీ | 1875 |
| | | 01-07-1992 | 1875+15 (1875-3750) |
| 01-02-1993 వార్షిక వృద్ధి | 1975+15 | 01-02-1993 | 1925+15 (1875+3750) |
| 01-02-1994 వార్షిక వృద్ధి | 2025+15 | 01-02-1994 | 1975+15 |
| 01-02-1995 వార్షిక వృద్ధి | 2075+15 | 01-02-1995 | 2025+15 |
| 01-02-1996 వార్షిక వృద్ధి | 2135+15 | 01-02-1996 | 2075+15 |
| 01-02-1997 వార్షిక వృద్ధి | 2195+15 | 01-02-1997 | 2135+15 |
| 24-10-1997 శానిటరీ యినస్పెక్టరు గా పదోన్నతి, ఎఫ్.ఆర్ 22 (a) (i) | 2255+15 (2075-4270) | 24-10-1997 శానిటరీ యినస్పెక్టరు గా పదోన్నతి, ఎఫ్.ఆర్ 22 (a) (i) కింద వేతన స్థిరీకరణ | 2195+15 (2075-4270) |
| 01-02-1998 లోయరు పోస్టు | 2255+15 | 01-02-1998 లోయరు పోస్టు | 2195+15 |

| | | | |
|---|---|---|---|
| లో వార్షిక వృద్ధి మంజూరు | (1875-3750) | లో వార్షిక వృద్ధి మంజూరు | (1875-3750) |
| 01-02-1998 ఎఫ్.ఆర్ 22 (బి) కింద వేతన స్థిరీకరణ | 2375+15 (2075-4270) | 01-02-1998 ఎఫ్.ఆర్ 22 (బి) కింద వేతన స్థిరీకరణ ( అనగా, లోయరు పోస్టులో నార్మల్ యింక్రిమెంటు తేదీ) | 2315+15 (2075+4270) |
| 01-07-1998- 1999వేతన స్కేళ్ళలో వేతన స్థిరీకరణ | 4550+15 (3950-8150) | 01-07-1998- 1999 వేతన స్కేళ్ళలో వేతన స్థిరీకరణ | 4430+15 (3950-8150) |
| 01-02-1999 వార్షిక వృద్ధి | 4700+15 (3950-8150) | 01-02-1999 వార్షిక వృద్ధి | 4550+15 (3950-8150) |
| 01-02-2000 వార్షిక వృద్ధి | 4850+15 | 01-02-2000 వార్షిక వృద్ధి | 4700+15 |
| 01-02-2001 వార్షిక వృద్ధి | 5000+15 | 01-02-2001 వార్షిక వృద్ధి | 4850+15 |
| 01-02-2002 వార్షిక వృద్ధి | 5150+15 | 01-02-2002 వార్షిక వృద్ధి | 5000+15 |
| 01-02-2003 వార్షిక వృద్ధి | 5300+15 | 01-02-2003 వార్షిక వృద్ధి | 5150+15 |
| 01-02-2004 వార్షిక వృద్ధి | 5470+15 | 01-02-2004 వార్షిక వృద్ధి | 5300+15 |
| 01-02-2005 వార్షిక వృద్ధి | 5640+15 (3950-8150) | 01-02-2005 వార్షిక వృద్ధి | 5470+15 (3950-8150) |

(ఆడిటు నివేదిక లోని పేరా.నెం: 12(2))

19.15. **మునిసిపల్ కౌన్సిల్- తాడిపత్రి- అనంతపురం జిల్లా.**

**ఎస్టాబ్లిష్ మెంటు-** ప్ర.ఉ.నెం.330 విద్య తేదీ 10-08-1983 ప్రకారము గ్రేడు-1 పండిట్ హోదా లో వేతన నిర్ణయము చేసిన తదుపరి క్రమ విరుద్ధముగా ఇంక్రిమెంటు మంజూరు- అధిక చెల్లింపులు- వసూలు చేయవలసిన అవశ్యకత-రూ.20,577/-లు.

ప్ర.ఉ.నెం.330 విద్య తేదీ 10-08-1983 ప్రకారము, శ్రీ ఎస్.వెంకట రమణ, గ్రేడు-2 పండిట్ కు, గ్రేడు-1 పండిట్ హోదా కు అవసరమయిన అర్హతలు పొందిన కారణంగా, గ్రేడు-1 స్కేలులో వేతన నిర్ణయము చేయబడినది. సదరు వ్యక్తి కి పాత పోస్టు లో ఇంక్రిమెంటు తేదీ నాటికి తదుపరి వార్షిక ఇంక్రిమెంటు ఎఫ్.ఆర్.31(2) ను అన్వయించి కొత్త పోస్టులో అనుమతించడం సరి కాదు. దాని వివరములు క్రింద చూపబడినవి.

ముందుగా నిర్ణయించిన వేతనము | నిర్ణయించవలసిన వేతనము

| | | | |
|---|---|---|---|
| 10-08-1983 నాటికి వేతనము | 630 (530-15-190-20-850) | | 630 (530-850) |
| ప్ర.ఉ.నెం: 330 విద్యా తేది 10-08-1983 ప్రకారము 10-08-1983 నాటికి వేతనము | 700 (700-30-1060-35-1200) | 10-08-1983 | 700 (700-30-1060-35-1200) |
| తదుపరి వార్షిక వృద్ధి 16-03-1984 | 730 | 10-08-1984 | 730+30 |
| I PT- 01-04-1984 నుండి మంజూరు | 730+30 | | |
| 16-03-1985 | 760+30 | 10-08-1985 | 760+30 |
| 16-03-1986 | 790+30 | | |
| 01-07-1986 నుండి 1986 వేతన సవరణ స్కేళ్ళలో వేతనము | 790+30 | | 760+30 |
| డి.ఎ. 72% (790+30) | 590-40 | | 576-00 |
| 10% వేతనంము | 82-00 | | 79-00 |
| | 1462-00 | | 1418-00 |
| 01-07-1986 నుండి తదుపరి స్టేజి | 1480 (1280-50-1780-60-2440) | 01-07-1986 | 1430 (1280-50-1780-60-2440) |
| 01-03-1987 | 1530+30 | 01-08-1986 | 1480+30 |
| 01-03-1988 | 1580+30 | 01-08-1987 | 1530+30 |
| 01-03-1989 | 1630+30 | 01-08-1988 | 1580+30 |
| 01-03-1990 | 1680+30 | 01-03-1990 | 1630+30 |
| 01-03-1991 | 1730+30 | 01-03-1991 | 1680+30 |
| 01-03-1992 | 1780+30 | 01-03-1992 | 1760+30 |
| 1993 వేతన సవరణ స్కేళ్ళు | 1780+30 | 01-08-1991 | 1730+30 |

| | | | |
|---|---|---|---|
| డి.ఎ. 83% | 1502-30 | | 1460-80 |
| 10% బి.పి | 178-00 | | 173-00 |
| మొత్తము | 3460-30 (లేదా) 34600-00 | | 3363-80 (లేదా) 3364-00 |
| తదుపరి స్టేజీ నుండి వేతన స్థిరీకరణ 01-07-1992 | 3530 (2525-75-2750-90-3200-110-3750-130-4400-160-5200-90-5040) | | 3420 (2525-5040) |
| 01-07-1992 నుండి వేతన స్థిరీకరణ | | | 3530 (2525-5040) |
| 01-03-1993 | 3640 | 01-08-1992 | 3750 |
| 10-08-1993 నుండి స్పెషల్ గ్రేడు లో వేతన నిర్ణయము | 3750 (2600-5580) | 01-08-1993 | 3750 |
| 01-03-1994 | 3880 | 01-08-1994 | 3880 |
| 01-03-1995 | 4010 | 01-08-1995 | 4010 |
| 01-03-1997 | 4270 | 01-08-1997 | 4270 |
| 01-03-1998 | 4400 | | |
| 1999 వేతన సవరణ స్కేళ్ళు 01-07-1998 నుండి | 4400-00 | | 4270-00 |
| డి.ఎ. 66% | 2904-00 | | 2818-20 |
| 25% టి.ఆర్ | 1100-00 | | 1067-50 |
| Total: | 8404-00 | | 8155-70 |
| 01-07-1998 నుండి తదపరి స్టేజి | 8700 (5000-10600) | | 8400 (5000-10600) |
| 01-03-1999 | 9000 | 01-08-1998 | 8700 |

| | | | |
|---|---|---|---|
| | | 01-08-1999 | 9000 |
| 10-08-1999 నుండి స్పెషల్ గ్రేడు స్కేలులో వేతన నిర్ణయము | 9300 (5000-10600) | 10-08-1999 | 9300 (5980-12100) |
| 01-03-2000 | 9600 | 10-08-2000 | 9600 |
| 01-03-2001 | 9900 | 10-08-2001 | 9900 |
| 01-03-2002 | 10250 | 10-08-2002 | 10250 |
| 01-03-2002 | 10600 | 10-08-2003 | 10600 |
| 01-03-2003 | 10950 | 10-08-2004 | 10950 |

ఆ విధంగా, సదరు వక్తికి చెల్లించిన అధిక మొత్తము రూ.20,577/-లను దానికి బాధ్యులైన వ్యక్తి లేదా వ్యక్తులనుండి వసూలు చేసి మునిసిపాలిటి నిధులకు జమ చేయవలసినది.
(ఆడిటు నివేదిక లోని పేరా.నెం: 13(3))

19.16. <u>ఎస్టాబ్లిష్ మెంటు - కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స చేయించుకొన్నందువల్ల ప్రోత్సాహక ఇంక్రిమెంట్లు, అదనపు విద్యార్హతలు పొందినందుకు గాను 1999 వేతన సవరణ స్కేళ్ళ లో అదనపు ఇంక్రిమెంట్ల మంజూరు- అనుమతింపబడదు- వసూలు చేయవలసిన ఆవశ్యకత- రూ.18,704/-లు</u>

1999 వేతన సవరణ స్కేళ్ళ లో అదనపు విద్యార్హతలు కలిగిన వారికి అదనపు ఇంక్రిమెంట్లు, కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స చేయించుకొన్నందువల్ల ప్రోత్సాహక ఇంక్రిమెంట్లు ఇవ్వడానికి వేతన నిర్ణయ సంఘము సిఫారసు చేయలేదు. దీనినే, ప్రభుత్వ మెమోనెం: 35784/481/ఎ2/పిఎల్-1/2001 ఆర్థిక మరియు ప్రణాళిక శాఖ తేదీ 07-11-2001నందు మరల చెప్పబడినది. కానీ, కొన్ని మునిసిపల్ కౌన్సిళ్ళ లోని ఉద్యోగులకు క్రింది విధముగా కృష్ణా జిల్లా గ్రంధాలయ సంస్థ ఉద్యోగుల సేవా పుస్తకములను పరిశీలించిన మీదట క్రింద వివరించిన ఉద్యోగులకు 1999 వేతన సవరణ స్కేళ్ళ లో అదనపు విద్యార్హతలు కలిగిన వారికి అదనపు ఇంక్రిమెంట్లు, కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స చేయించుకొన్నందువల్ల ప్రోత్సాహక ఇంక్రిమెంట్లు, ప్రభుత్వ మెమోనెం: 35784/481/ఎ2/పిఎల్-1/2001 ఆర్థిక మరియు ప్రణాళిక శాఖ తేదీ 07-11-2001 లోని ఆదేశాలకు విరుద్ధంగా మంజూరు చేయబడినవి, ఫలితంగా, అధిక చెల్లింపులు చేయడమైనది. వివరములు ఈ విధంగా ఉన్నవి.

| క్రమ సంఖ్య | మునిసిపాలిటీ పేరు మరియు జిల్లా | ఉద్యోగి పేరు మరియు హోదా | మంజూరు చేసిన యిన్సెంటివ్ యింక్రిమెంటు విలువ రూ. | కాలము | చెల్లించిన మొత్తము రూ. | ఆడిటు పేరా నెం. |
|---|---|---|---|---|---|---|
| 1 | తాడిపత్రి, అనంత పురము | శ్రీ. డి సుబ్రహ్మన్యం, గాంగ్ కూలి | 60/- | 7/99 నుండి 3/2004 వరకు | 3,420/- | 13 (i) |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 2 | తాడిపత్రి, అనంత పురము | శ్రీ పి. వీరన్న, టి.పి.బి.ఒ. | 105/- | 10/03 నుండి 3/2004 వరకు | 630/- | 13 (ii) |
| 3 | సత్తెనపల్లి, గుంటూరు | శ్రీమతి. బాలమ్మ, పి.హెచ్ వర్కరు | 60/- | 6/2000 నుండి 1/05 వరకు | 3,360/- | 5 (2) |
| 4 | సత్తెనపల్లి, గుంటూరు | శ్రీ కె.చంద్ర శేఖర్, టైపిస్టు | 80/- | 11/01నుండి 1/2005 వరకు | 2,987/- | 5 (1) |
| 5 | సత్తెనపల్లి, గుంటూరు | శ్రీ హనీఫ్. మహమ్మద్, జూనియర్ అసిస్టెంటు | 120/- | 5/03 నుండి 1/2005 వరకు | 2,520/- | 5 (1) |
| 6 | అమలాపురము, తూర్పు గోదావరి | శ్రీ. పి. వెంకటేశ్వర రావు, రికార్డు అసిస్టెంటు | 100/- | 11/99నుండి 9/2004 వరకు | 5,787/- | 63 |
| | | | | మొత్తము | **18,704/-** | |

చెల్లించిన అధిక మొత్తము రూ.18,704/-లను సంబంధ్ధిత వ్యక్తులనుండి వసూలు చేసి మునిసిపాలిటి నిధులకు జమ చేయుటకై తగు చర్య తీసి కొనవలసినది.

19.17. **<u>మునిసిపల్ కౌన్సిల్- కొవ్వూరు.- పశ్చిమ గోదావరి జిల్లా.</u>**
**<u>పనులు- డీవియేషను పట్టిక లోని పరిమాణముల కంటె ఎక్కువ పరిమాణమునకు చెల్లింపులు- అక్రమము- అధిక చెల్లింపులు- వసూలు చేయవలసిన అవశ్యకత-రూ.16,964/-లు.</u>**

"బిల్డింగు వీధి వద్ద సి.సి. రోడ్డు అభివృధ్ధి" పనులకు సంబంధించిన అంచనాలు, మెజరుమెంటు పుస్తకము మరియు డీవియేషను పట్టిక లను పరిశీలించగా, చెల్లింపులను ఆ పట్టిక ప్రకారము అనుమతించుటకై డీవియేషను పట్టికను తయారు చేసినప్పటికి, కొన్ని వస్తువులకు సంబంధించిన చెల్లింపులు డీవియేషను పట్టిక కంటె అధికంగా చెల్లింపబడినవి. ఇది అక్రమము మరియు క్రింద చూపిన వస్తువులపై అధిక మొత్తము చెల్లించుటకు దారి తీసినది.

| క్రమ సంఖ్య | పని పేరు | వ్యత్యాసపు పట్టిక ప్రకారము అనుమతింప వలసిన పరిమాణము | అనుమతింప బడిన పరిమాణము క్యూ.మీ | డీధిక పరిమాణము క్యూ.మీ | క్యూ.మీ కు ధర రూ. | అధిక చెల్లింపు రూ. |
|---|---|---|---|---|---|---|
| 1 | కంకర వసూలు మర్యా | 460.2 Cu Mt | 512 | 51.80 | 165.57 | 8,576/- |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| | సరఫరా | | | | | |
| 2 | కంకర పరచుటకు | 445 Cu Mt | 495.302 | 50.32 | 166.7 | 8388/- |
| | | | | | మొత్తము | **16,964/-** |

పై విధంగా చెల్లించిన అధిక మొత్తము రూ.16,964/-లను దీనికి బాధ్యులైన వ్యక్తులనుండి వసూలు చేసి మునిసిపాలిటి నిధులకు జమ చేయుటకై తగు చర్య తీసికొనవలసినది.

(ఆడిటు నివేదిక లోని పేరా.నెం: 54)

**19.18. <u>మునిసిపల్ కౌన్సిల్- తెనాలి- గుంటూరు జిల్లా.</u>**

**<u>ఎస్టాబ్లిష్ మెంటు-1993 వేతన సవరణ స్కేళ్ళలో తప్పుగా వేతనము నిర్ణయించడం- క్రమ విరుద్ధము- అధిక చెల్లింపులు- వసూలు చేయవలసిన అవశ్యకత-రూ.15,123/-లు.</u>**

శ్రీ డి. విజయ కుమార్, సేవా పుస్తకమును పరిశీలించగా, తే 01-10-1992 దీ నుంచి శానిటరీ మేస్త్రీ నుంచి జూనియర్ అసిస్టెంటుగా పదోన్నతి పొందిన కారణంగా, సదరు వ్యక్తికి క్రింది పోస్టు లో రూ.740-15-950-20-1150 స్కేలు నందు డ్రా చేయుచున్న వేతనము రూ.800/-లను బట్టి పదోన్నతి పొందిన పోస్టుకు సంబంధించిన స్కేలు రూ.910-30-1240-35-1625 నందు రూ.910/-లు గా తే 01-10-1992 దీ నుండి నిర్ణయింప బడినది. తదుపరి వీరు 1993 వేతన సవరణ స్కేళ్ళలో 01-07-1992 నుంచి, వీరి వేతనము రూ.1745-3420 నందు రూ.1745/-లకు బదులుగా రూ.1785/-లు క్రమ విరుద్ధముగా నిర్ణయించబడినది. అందువలన, వీరి వేతనము, తదుపరి మంజూరు చేసిన ఇంక్రిమెంట్లు సవరించి క్రింద చూపిన విధంగా క్రమబద్ధీకరించి, సదరు వక్తికి చెల్లించిన అధిక మొత్తము రూ.15,123/-లను దానికి బాధ్యులైన వ్యక్తి లేదా వ్యక్తులనుండి వసూలు చేసి మునిసిపాలిటి నిధులకు జమ చేయవలసినది.

| నిర్ణయింప బడిన వేతనము | | నిర్ణయింప వలసిన వేతనము | |
|---|---|---|---|
| 01-10-1992 | 1785 (1745-3420) | 01-10-1992 | 1745 (1745-3420) |
| 01-10-1993 | 1825 | 01-10-1993 | 1785 |
| 01-10-1994 | 1875 | 01-10-1994 | 1825 |
| 01-10-1995 | 1925 | 01-10-1995 | 1875 |
| 01-10-1996 | 1975 | 01-10-1996 | 1925 |
| 01-10-1997 | 2025 | 01-10-1997 | 1975 |
| 01-10-1998 | 2075 | 01-10-1998 | 2025 |
| 01-07-1998-1999 వేతన సవరణ స్కేళ్ళలో వేతన | 3950 (3290-6550) | 01-07-1998 Pay | 1975-00 |

స్థిరీకరణ

| | | | |
|---|---|---|---|
| | | D.A 66% | 1303-50 |
| | | I.R 25% | 493-75 |
| | | | 3772-25 |
| | | 01-07-1998 నుండి నిర్ణయింప వలసిన వేతనము | 3850-00 (3290-6550) |
| 01-10-1998 | 4070 | 01-10-1998 | 3950 |
| 01-10-1999 | 4190 (3290-6550) | 01-10-1999 | 4070 (3290-6550) |
| 01-10-2000 | 4310 | 01-10-2000 | 4190 |
| 01-10-2000 నుండి స్పెషల్ గ్రేడు పోస్టులో వేతన నిర్ణయము | 4430 (4190-8700) | 01-10-2000 నుండి ఎఫ్.ఆర్. 22 (ఎ)(i) క్రింద స్పెషల్ గ్రేడు పోస్టులో నిర్ణయిమ్ప వలసిన వేతనము | 4310 (3550-7150) |
| 01-10-2001 | 4550 | 01-10-2001 | 4430 |
| 01-10-2002 | 4700 | 01-10-2002 | 4550 |
| 07-03-2003 నుండి సీనియరు అసిస్టెంటు గా పదోన్నతి | 4850 (4190-8700) | 07-03-2003 నుండి సీనియరు అసిస్టెంటు గా పదోన్నతి మరియు ఎఫ్.ఆర్. 22 (ఎ) (i) క్రింద వేతఎన నిర్ణయము | 4700 (4190-8700) |
| 01-10-2003 | 5000 (4190-8700) | 01-10-2003 నుండి ఎఫ్.ఆర్ 31 (2) క్రింద వేతన నిర్ణయము | 4850 (4190-8700) |
| 01-10-2004 | 5150 | 01-10-2004 | 5000 |

(ఆడిటు నివేదిక లోని పేరా.నెం: 12(1))

19.19. **<u>మునిసిపల్ కౌన్సిల్- చీరాల- ప్రకాశం జిల్లా.</u>**

**ఎస్టాబ్లిష్ మెంటు- ఆర్జిత సెలవు నగదు ను అధికంగా మంజూరు చేయుట- క్రమ విరుద్ధము- వసూలు చేయవలసిన అవశ్యకత-రూ.12,749/-లు.**

శ్రీ. జె.ఇజాక్, పదవీ విరమణ చేసిన టీచరునకు వోచరు నెం: 83/06-2003 ద్వారా 47 రోజుల ఆర్జిత సెలవు నగదు నిమిత్తము రూ.13,027/-లను చెల్లించడమైనది. కానీ, వీరి ఆర్జిత సెలవు ఖాతా ప్రకారము, సదరు వ్యక్తికి ఒక్క రోజు మాత్రమే ఆర్జిత సెలవు నగదు గా మార్చుకొనుటకు అర్హత గలదు. వీరి సేవా పుస్తకమును పరిశీలించగా, ఎయిడెడ్ సర్వీసునందు సంపాదించిన 37 రోజుల అర్జిత సెలవును ప్రస్తుతపు సర్వీసులోకి తీసుకొని రాబడినది. కానీ, ప్ర.మె.నెం: 3612/జి-2/71-16 తేది 19-02-76 నందలి ప్రభుత్వ సర్వీసులోనికి అడుగు పెట్టిన వెంటనే ఎయిడెడ్ సర్వీసు లాప్స్ అవుతుందనే ఆదేశాలప్రకారము, పై విధంగా ఆర్జిత సెలవును ఈ సర్వీసులోనికి తీసుకొనడం క్రమరహితము. అంతేగాక, సదరు వ్యక్తి ఆర్జిత సెలవు ఖాతాలో 12 రోజులు ఏ విధమైన కారణములు లేకుండా, క్రమవిరుద్ధముగా జమ చేయబడినవి.

ఆ విధంగా, సదరు వక్తి, 34+12=46 రోజుల అర్జిత సెలవును క్రమ విరుద్ధముగా అనుమతింపబడుట వలన, వీరికి ఆర్జిత సెలవు నగదుగా మార్చుకొనుటకు ఒక్క రోజు మాత్రమే అర్హత ఉన్నది. అందువలన వీరికి అర్హత లేని 46 రోజుల కాలానికి చెల్లించిన రూ.12,478/-లను, సదరు వ్యక్తి నుంచి వసూలు ఛేసి చేసి మునిసిపాలిటీ నిధులకు జమ చేయవలసినది.

(ఆడిటు నివేదిక లోని పేరా.నెం: 5(2))

19.20. **మునిసిపల్ కౌన్సిల్- తెనాలి- గుంటూరు జిల్లా.**

**ఎస్టాబ్లిష్ మెంటు- 24 సంవత్సరములు పూర్తి చేసిన పిదప ఇంక్రిమెంటు మంజూరు చేసి తిరిగి సంవత్సర కాలము పూర్తి గాక మునుపే వార్షిక వృద్ధి మంజూరు చేయుట- క్రమ విరుద్ధము- అధిక చెల్లింపులు- వసూలు చేయవలసిన అవశ్యకత-రూ.12,617/-లు.**

శ్రీ యం. మధు బాబు, బి.ఇ.డి. అసిస్టెంటు, సేవా పుస్తకమును పరిశీలించగా, తే 18-08-2001 దీ నాటికి వీరు బి.ఇ.డి. అసిస్టెంటు హోదా లో 24 సంవత్సరములు పూర్తి చేసినందువలన, ఒక ఇంక్రిమెంటు, వేతనము రూ.10950/- నుంచి రూ.11,300/-లకు హెచ్చిస్తూ, మంజూరు చేయబడినది.ప్ర.ఉ.(పి) నెం: 311 ఆర్థిక మరియు ప్రణాళిక శాఖ తేది 20-08-93 లోని అదేశాల ప్రకారము 24 సంవత్సరముల ఇంక్రిమెంటు మంజూరు చేసిన తదుపరి సంవత్సరము పూర్తి అయిన తరువాత అనగా, 08/2002 నుంచి మాత్రమే వార్షిక ఇంక్రిమెంటు మంజూరు చేయవలసి ఉంది. కానీ, ప్రస్తుత కేసులో, వార్షిక ఇంక్రిమెంటు 08/2002 కు బదులుగా, 01-01-2002 నుంచి అక్రమముగా మంజూరు చేయడం వలన, అధిక మొత్తము చెల్లింపబడినది. ఆ విధంగా, క్రింద చూపిన విధంగా గణించి, సదరు వక్తికి చెల్లించిన అధిక మొత్తము రూ.12,617/-లను సంబంధిత వ్యక్తి నుండి వసూలు చేసి మునిసిపాలిటి నిధులకు జమ చేయవలసినది.

1. బి.ఇ.డి. అసిస్టెంటు గా నియామకపు తేదీ. 10-12-1976 ఉదయం.
2. 24 సంవత్సరములు పూర్తి చేసిన తేదీ మరియు నిర్ణయించిన వేతనము. 01-08-2001 , రూ.10,950/-(5,980-12,100).

| నిర్ణయింప బడిన వేతనము | | నిర్ణయింప వలసిన వేతనము | |
|---|---|---|---|
| 01/2002 | 11300+70+160<br>5980-12100 | 08/2002 | 11300+70+160<br>5980-12100 |
| 01/2003 | 11650+70+160<br>5980-12100 | 08/2003 | 11650+70+160<br>5980-12100 |

| | | | |
|---|---|---|---|
| 01/2004 | 12100+70+160 / 5980-12100 | 08/2004 | 12100+70+160 / 5980-12100 |
| 01/2005 | 12100+450+450+70+160 / 5980-12100 | | |

<u>తేడా లేదా వ్యత్యాసము</u>

| | వేతనము | డి.ఎ | హెచ్.ఆర్.ఎ. | మొత్తము | నెలల సంఖ్య | మొత్తము రూ. |
|---|---|---|---|---|---|---|
| 01/2002 నుండి 06/2002 వరకు | 350/- | 77/- | 44/- | 471/- | 6 | 2,826/- |
| 07/2002 | 350/- | 88/- | 44/- | 480/- | 1 | 480/- |
| 01/2003 నుండి 06/2003 వరకు | 390/- | 94/- | 44/- | 488/- | 6 | 2,928/- |
| 07/2003 | 350/- | 106/- | 44/- | 500/- | 1 | 500/- |
| 01/2004 నుండి 06/2004 వరకు | 450/- | 144/- | 56/- | 650/- | 6 | 3,900/- |
| 07/2004 | 450/- | 155/- | 56/- | 661/- | 1 | 661/- |
| 1/2005 నుండి 02/2005 వరకు | 450/- | 155/- | 56/- | 661/- | 2 | 1,322/- |
| | | | | | మొత్తము | **12,617/-** |

(ఆడిటు నివేదిక లోని పేరా.నెం: 12(7))

19.21. <u>మునిసిపల్ కౌన్సిల్- సిద్దిపేట- మెదక్ జిల్లా.</u>

<u>అడ్వాన్సు- అడ్వాన్సును మినహాయించకుండా, సర్దుబాటు బిల్లును అనుమ</u>తించడం- క్రమ విరుద్ధము- అధిక చెల్లింపులు- వసూలు చేయవలసిన అవశ్యకత-రూ.10,000/-లు.

శ్రీ. జి.వాసుదేవ రెడ్డి, మునిసిపల్ అసిస్టెంటు ఇంజినీరు కు నీటి సరఫరా పైపు లైను నిర్వహణ నిమిత్తం, వోచరు నెం: 31 తేదీ 16-04-2003 ద్వారా రూ. 10,000/- డ్రా చేసి చెల్లింపు చేయబడినది. శ్రీ. జి.వాసుదేవ రెడ్డి చే నీటి సరఫరా పైపు లైను మరమ్మత్తుకై ఖర్చు చేసిన రూ15,626/-లతో సహా, రూ.28,008/-లకు అడ్వాసు సర్దుబాటు బిల్లు సమర్పించినపుడు, వీరు తీసుకొన్న అడ్వాన్సు తాలూకు రు.10,000/-లు మినహాయించక బిల్లు అనుమతించిన కారణంగా, వీరికి రూ.10,000/- అధికంగ చెల్లించబడినదిపై మొత్తాన్ని దీనికి బాధ్యులైన వారి నుండి వసూలు చేసి మునిసిపాలిటీ నిధులకు జమ చేయవలసినది

(ఆడిటు నివేదిక లోని పేరా.నెం: 28)

19.22 **<u>మునిసిపల్ కౌన్సిల్- జగిత్యాల- కరీం నగర్ జిల్లా.</u>**

**<u>ఎస్టాబ్లిష్ మెంటు- సెలవు కాలానికి అధిక చెల్లింపులు- క్రమ విరుద్ధము- వసూలు చేయవలసిన అవశ్యకత-రూ.9,701/-లు.</u>**

జగిత్యాల మునిసిపల్ కౌన్సిల్ కమీషనరు ప్రొ.నెం:1516/ఎ3/2003 తేదీ 05-02-2004 నందు , ఆ కౌన్సిలు లో పని చేసే శ్రీ నరసయ్య, పి.హెచ్ వర్కరుకు 19-11-2002 నుంచి 10-12-2002 వరకు అనగా 23 రోజుల ఆర్జిత సెలవు మరియు 11-12-2002 నుంచి 31-03-2003 అనగా 111 రోజుల అర్ధ జీతపు సెలవు మంజురు చేసి, పై సెలవు కాలానికి జీతము నిమిత్తము రూ.23,209/-లు డ్రా చేసి చెల్లించబడినది.

కానీ, 11-12-2002 నుంచి 31-03-2003 అనగా 111 రోజుల అర్ధ జీతపు సెలవు కాలానికి పూర్తి జీతభత్యములు రూ. 19,402/-లు డ్రా చేసి క్రమ విరుద్ధముగా చెల్లించడం వలన, సదరు వ్యక్తికి అధిక మొత్తము చెల్లించబడినది. 11-12-2002 నుంచి 31-03-2003 వరకు కమ్యుటెడ్ సెలవు కాకుండా, అర్ధ జీతపు సెలవు మంజూరు ఛేయుట వలన, రూ.9,701/-లు మాత్రమే డ్రా చేయుటకు అర్హతను కలిగి యున్నారు. సదరు వ్యక్తి సేవా పుస్తకమును పరిశీలనార్ధము అడిటు కు సమర్పించ లేదు.

అందులన వీరికి చెల్లించిన అధిక మొత్తము రూ.9,701/-లు అభ్యంతరకరము మరియు బాధ్యులైన వ్యక్తి లేదా వ్యక్తుల నుంచి వసూలు ఛేసి మునిసిపాలిటీ నిధులకు జమ చేయవలసినది.

(ఆడిటు నివేదిక లోని పేరా.నెం: 14(2))

19.23. **<u>మునిసిపల్ కౌన్సిల్- మాచెర్ల- గుంటూరు జిల్లా.</u>**

**<u>పనులు- మెజరుమెంటు పుస్తకములో నమోదు చేసిన కొలతలు- తప్పుగా గణించడము- వసూలు చేయవలసిన అవశ్యకత- రూ.8,947/-లు.</u>**

| | |
|---|---|
| పని పేరు | 19 వ వార్డు లో కాశిం వీధి వద్ద సిమెంటు కాంక్రీటు వేయడం |
| పరిపాలన మంజూరు | సి.ఆర్.నెం. 818 తేది 30-10-2002 రూ. 80,000/-లకు, సి.ఆర్.నెం. 1104 తేది 24-05-2003, రూ. 83,000/-లకు |
| టెక్నికల్ మంజూరు | 181/02-03 తేది: 25-03-2003, ఇ ఇ (పి.హెచ్), స్పెషల్ డివిజను, నరసరావు పేట |
| అంచనా | రూ. 80,000/-, రూ. 83,000/- |
| కాంట్రాక్టరు | శ్రీ యు. బాల వీరయ్య |
| మెజరుమెంటు పుస్తకము నెం. | పేజీలు 71 నుండి 86 వరకు 6/99-2000 |
| వోచరు నెం. | సి.సి. మొదటి మరియు చివరి 1102/02-2004, తేది: 07-02-2004, రూ. 55,000/-లకు |

| 2 | తుని, తూర్పు గోదావరి | 14,490/- | 7 (4) |

| | | | |
|---|---|---|---|
| 3 | కావలి, నెల్లూరు | 27,24,532/- | 8 (3) |
| 4 | కొవ్వూరు, నెల్లూరు | 65,51,740/- | 8 (3) |
| 5 | భువనగిరి, నల్లగొండ | 3,58,930/- | 17 |
| 6 | షాద్ నగర్, మహబూబ్ నగర్ | 1,60,67,652/- | 14 |
| 7 | కొడకండ్ల, వరంగల్ | 18,14,647/- | 4 (1) |
| 8 | జనగాం, వరంగల్ | 32,78,666/- | 5 (1) |
| 9 | నంద్యాల, కర్నూలు | 3,91,928/- | 15 |
| 10 | జగిత్యాల, కరీంనగర్ | 21,45,997/- | 4 (I) |
| 11 | పొన్నూరు, గుంటూరు | 17,97,930/- | 11 (c) |
| 12 | రేపల్లె, గుంటూరు | 98,34,966/- | 9 (I) |
| 13 | దుగ్గిరాల, గుంటూరు | 33,83,218/- | 9 (4) |
| 14 | తిరుపతి, చిత్తూరు | 13,01,997/- | 11 |
| 15 | ఎస్ మగులూరు, ప్రకాశం | 25,98,706/- | 5 |
| 16 | అద్దంకి, ప్రకాశం | 22,78,744/- | 9 (a) |
| 17 | భీమవరం, విశాఖపట్నం | 10,66,188/- | 14 |
| 18 | యలమంచిలి, విశాఖపట్నం | 94,531/- | 15 |
| | **మొత్తము** | **5,57,36,976/-** | |

14.3 <u>వ్యవసాయ మార్కెట్ కమిటీ- పొందూరు- శ్రీకాకుళం జిల్లా.</u>

శ్రీ. వి.గోవింద రాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ, పొందూరు సూపర్ వైజరు, ప్రమాదంలో రశీదు పుస్తకము నెం:687 పోగొట్టడం- పుస్తకము దొరకక పోవుట, వసూలు వివరములు తెలియక పోవుట- పరిశోధనావశ్యకత.

ఆడిటు క్రమములో, ఆడిటు శాఖ వారి ఆదేశాలకనుగుణంగా, వ్యవసాయ మార్కెట్ కమిటీ, పొందూరులో పోయిన రశీదు పుస్తకము నెం:687 గురించి పరిశోధించ వలసి ఉంది. కానీ, వ్యవసాయ మార్కెట్ కమిటీ వారు ఆడిటు చివరి వరకు అలా చేయ లేదు. కావున, వసూలు చేసిన సొమ్ముకు సంబంధించిన నిజానిజాలు తెలియవు.

(ఆడిటు నివేదిక లోని పేరా నెం.12)

## <u>10. నిధుల దుర్వినియోగము</u>

15.1 సొమ్మును దుర్వినియోగము చేసిన ఉదంతాలను గమనించి ఆడిటు నివేదికలందు ఆక్షేపించడమైనది.

15.2 ఆడిటులో అభ్యంతర పరచిన నిధుల దుర్వినియోగమునకు సంబంధించి క్రోడీకరించిన పట్టిక నెం:4(10) నివేదికతో జత పరచబడినది.రూ.15.33 లక్షల ప్రమేయంతో గల 80 అభ్యంతరాలను సందంధిత ఆడిటు నివేదికలందు లేవనెత్తడమైనది.

15.3 పలు విధాలుగా జరుగబడిన దుర్వినియోగమునకు సంబంధించిన కొన్ని కేసులు క్రింద ఉదహరించబడినవి.

15.4 <u>వ్యవసాయ మార్కెట్ కమీటీ- జోగి పేట- మెదక్ జిల్లా.</u>
<u>సిట్టింగు ఫీజు- సొమ్ము డ్రా చేయుట- కొంత మాత్రమే చెల్లించుట- నిధుల దుర్వినియోగము- రూ.1,398/-లు.</u>

రూ.1,398/-లు వ్యవసాయ మార్కెట్ కమీటీ నిధుల నుండి ఛైర్మను మరియు ఇతర కమిటీ సభ్యుల సమావేశానికై, వారి సిట్టింగు ఫీజు కొరకు డ్రా చేయబడినది.

| క్రి. సం | వోచరు నెం: తేదీ | డ్రా చేసిన మొత్తము రూ | సమావేశము తేదీ |
|---|---|---|---|
| 1 | 57 / 18-08-2003 | 420/- | 12-08-2003 |
| 2 | 58 / 18-08-2003 | 216/- | 12-08-2003 |
| 3 | 103 / 18-11-2003 | 126/- | 17-11-2003 |
| 4 | 104 / 18-11-2003 | 270/- | 17-11-2003 |
| 5 | 139 / 29-01-2004 | 240/- | 28-01-2004 |
| 6 | 140 / 29-01-2004 | 126/- | 28-01-2004 |
| | **మొత్తము** | **1,398/-** | |

అక్విటెన్సు రిజిష్టరు ప్రకారము ఎట్టి పైకము సభ్యులకు చెల్లించ లేదు. ఈ మొత్తము దుర్వినియోగపరచబడినది కాబట్టి అపరాధపు వడ్డీతో సహా వసూలు చేయవలసి ఉంది.
(ఆడిటు నివేదిక పేరా నెం.)

15.5 మార్కెటు ఫీజు- నగదు రశీదుల ద్వారా వసూలు చేయుట, వ్యవసాయ మార్కెట్ కమీటీ నిధులకు జమ చేయక పోవుట- నిధుల దుర్వినియోగము-రూ.79,330/-లు.

మార్కెటు ఫీజు (1% వ్యాపార వస్తు రూపంలో) మార్కెట్ కమీటీ వారి ముఖ్య ఆదాయము. అలా వసూలు చేసిన మొత్తాన్ని కమిటీ నిధులకు జమ చేయక రూ.79,330/-ల నిధుల దుర్వినియోగమునకు పాల్పడినారు.

| క్రమ సంఖ్య | వ్యవసాయ మార్కెట్ కమీటీ పేరు, జిల్లా | వసూలు చేసిన మొత్తము, తేదీ రూ. | జమ చేసిన మొత్తము | దుర్వినియోగము చేసిన | ఆడిటు నివేదిక పేరా నెం |
|---|---|---|---|---|---|

| | | | | మొత్తము | |
|---|---|---|---|---|---|
| 1 | సత్తుపల్లి, ఖమ్మం | 28,430/-<br>30-06-2004 | 6480/- | 21,950/- | 8 |
| 2 | సత్తుపల్లి, ఖమ్మం | 38,890/-<br>21-07-2004 | - | 38,850/- | 8 |
| 3 | కొసిగి, మహబూబ్ నగర్ | 4,750/-<br>06-2004 | - | 4,750/- | 4 |
| 4 | పాల్కొల్, గుంటూరు | 67/-<br>10-04-2004 | - | 6,710/- | 12 |
| 5 | ఎస్ మొగులూరు, ప్రకాశం. | 700/-<br>08-2003 | - | 700/- | 6 |
| 6 | వలిగొండ, నల్లగొండ | 6,370/-<br>2,800/-<br>21.4.04 2946 నుండి 2950 తేది .26.4.04 మరియు 2896 నుండి 2900 తేది 27.4.04 | - | 6,370/- | 11 |
| | **మొత్తము** | | | **79,330/-** | |

ఈ మొత్తాన్ని అపరాధ వడ్డీ తో తిరిగి వసూలు చేస్తూ, ప్ర.ఉ.నెం: 25 జి.ఎ.డి. తేది 03-02-2004 ప్రకారము చర్య తీసికొన వలెను.

15.6 డ్రా చేసిన మొత్తము- పూర్తిగా చెల్లించక పోవడం లేదా సంబంధిత ఖాతాలలో జమ చేయక పోవడం- నిధుల దుర్వినియోగము- రూ.6,090/-లు.

నగదు ఖాతా పుస్తకము మరియు సంబంధిత రికార్డుల పరిశీలనలో, సెల్ఫ్ చెక్కుల ద్వారా డ్రా చేసిన మొత్తాన్ని పూర్తిగా సంబంధిత పనికై వాడక పోవడం లేదా సంబంధిత ఖాతాలో జమ చేయక పోవడం, క్రింద చూపిన విధంగా నిధుల దుర్వినియోగమునకు దారి తీసింది.

| క్రమ సంఖ్య | వ్యవసా య మార్కెట్ కమిటీ పేరు, జిల్లా | డ్రా చేసిన మొత్తమి రూ. | చెల్లించిన మొత్తము రూ. | దుర్వినియోగము చేసిన మొత్తము | ఆడిటు నివేదిక పేరా నెం |
|---|---|---|---|---|---|
| 1 | మదకశిర, అనంతపురం | 24,497/- | 23,287/- | 1,210/- | 6 |
| 2 | ధర్మవరం, అనంతపురం. | 26,917/- | 25,917/- | 1,000/- | 6 |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 3 | పత్తికొండ, కర్నూలు | 25,306/- | 21,426/- | 3,880/- | 12 |
| | **మొత్తము:** | | | **6,090/-** | |

దుర్వినియోగము చేసిన మొత్తము అపరాధపు వడ్డీతో సహా వసూలు చేయుటకై తగు చర్య తీసికొన వలసినది.

## 11. అధికంగ చెల్లింపులు

16.1 క్రింద వివరించిన కారణాల వలన పలు సందర్భాలలో అధిక మొత్తాలను చెల్లించడము జరిగినది.

(ఎ) సరిగా గణించక పోవడం

(బి) బిల్లులలోని కూడికలలోని పొరపాట్లు.

(సి) అనుమతింపరాని క్లైములను అనుమతించడము

(డి) ప్రభుత్వ ఆదేశాలకు సంబంధించిన అవగాహన లేకపోవడము

16.2 ఆడిటు లో అభ్యంతర పరచిన అధికంగా చెల్లింపులకు సంబంధించి రూ.171.15 లక్షల ప్రమేయంతో గల 194 ఆడిటు ఆక్షేపణలను క్రోడీకరించిన పట్టిక నెం: 4(11) గా నివేదికతో జత పరచడమైనది. అటువంటి కొన్ని కేసులు క్రింద ఉదహరించబడినవి.

16.3 వ్యవసాయ మార్కెట్ కమిటీ- మేడ్చల్- రంగా రెడ్డి జిల్లా

రుణాలు- గృహ నిర్మాణ రుణము అర్హత కంటె ఎక్కువ మంజూరు చేయుట- అపరాధ వడ్డీతో వసూలు చేయవలసిన ఆవశ్యకత- రూ.93,000/-లు.

ప్ర.ఉ.నెం:122 ఆర్థిక మరియు ప్రణాళిక శాఖ తేది 20-08-1999 ప్రకారము, గృహ నిర్మాణానికై ఇచ్చు రుణము మంజూరుకు అర్హతలు క్రింది విధంగా ఉన్నాయి.

| వేతనము | అర్హత |
|---|---|
| 1. రూ. 5,300/- వరకు | పే కు 60 రెట్లు లేదా రూ. 2.5 లక్షలలో ఏది తక్కువైతే అది |
| 2. రూ.5300/- పైన మరియు రూ.8400/- వరకు | పే కు 60 రెట్లు లేదా రూ. 3.0 లక్షలలో ఏది తక్కువైతే అది |
| 3. రూ.8400/- పైన మరియు రూ.12,100/- వరకు | పే కు 60 రెట్లు లేదా రూ. 3.95 లక్షలలో ఏది తక్కువైతే అది |
| 4. రూ.12,000/- పైబడి | పే కు 60 రెట్లు లేదా రూ. 4.5 లక్షలలో ఏది తక్కువైతే అది |

రూ.3,450/-లు వేతనముగాగల శ్రీ ఎం. శ్రీనివాస్, మార్కెట్ సూపర్ వైజరుకు పైన చెప్పిన నిబంధనకు వ్యతిరేకంగా, రూ.3,00,000/-లు చెక్కు నెం: 969204 రూపేణా మంజూరు చేసి చెల్లించినారు. నిబంధన ప్రకారము, అతను రూ.2,07,000/-ల గృహ నిర్మాణ రుణానికి మాత్రమే అర్హులు. కానీ, రూ.3,00,000/-లు మంజూరు చేయబడినది.ఈ హెచ్చుగా మంజూరు చేయబడిన రూ.93,000/-లు క్రమ విరుద్ధము.

కావున, హెచ్చుగా చెల్లించిన మొత్తము రూ.93,000/-లు తిరిగి అపరాధ వడీతో సహా వసూలు చేసి వ్యవసాయ మార్కెట్ కమీటీ నిధులకు జమ చేయూటకై తగు చర్యలు తీసికొన వలసిన ఆవశ్యకత ఉన్నది. (ఆడిటు నివేదిక లోని పేరా నెం:13(1))

16.4 <u>వ్యవసాయ మార్కెట్ కమీటీ- నూజివీడు- కృష్ణా జిల్లా</u>

<u>వ్యవస్థాపన- శ్రీ ఎస్.సాంబశివరావు, అసిస్టెంటు మార్కెట్ సూపర్ వైజరు నుండి జూనియర్ మార్కెట్ సూపర్ వైజరు గా రివర్షను కాబడుట- అధిక చెల్లింపులు- వసూలు చేయవలసిన ఆవశ్యకత- రూ.26,219/-లు.</u>

శ్రీ ఎస్.సాంబశివరావు, సేవా పుస్తకము ప్రకారము, అతను అసిస్టెంటు మార్కెట్ సూపర్ వైజరు నుండి జూనియర్ మార్కెట్ సూపర్ వైజరు గా తగిన అర్హతలు సంపాదించని కారణంగా, రివర్షను కాబడినట్లుగా తెలియుచున్నది. అతని వ్యక్తిగత వేతనములో రూ26,219/-లు అధికంగా చెల్లించినట్లు కనుగొనబడినది. ఈ మొత్తాన్ని నూజివీడు వ్యవసాయ మార్కెట్ కమీటీ కార్యదర్శి ప్రొ.నెం;89/99 తేది 02-03-2001 ప్రకారము సదరు వ్యక్తి జీతభత్యముల నుండి వసూలు చేయవలసినది.

కానీ, ఈ మొత్తాన్ని వసూలు చేయుటకై వ్యవసాయ మార్కెట్ కమీటీ ఎట్టి చర్యలు తీసుకొన లేదు. కాబట్టి ఈ మొత్తము వెంటనే వసూలు చేసి వ్యవసాయ మార్కెట్ కమీటీ నిధులకు జమ చేయవలసినది. (ఆడిటు నివేదిక లోని పేరా నెం:16)

16.5 <u>వ్యవస్థాపన - కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స చేయించుకొన్నందువల్ల ప్రోత్సాహక ఇంక్రిమెంట్లు, అదనపు విద్యార్హతలు పొందినందుకు గాను 1999 వేతన సవరణ స్కేళ్ళ లో అదనపు ఇంక్రిమెంట్ల మంజూరు- క్రమ విరుద్ధము- వసూలు చేయవలసిన ఆవశ్యకత- రూ.23,330/-లు.</u>

1999 వేతన సవరణ స్కేళ్ళ లో అదనపు విద్యార్హతలు కలిగిన వారికి అదనపు ఇంక్రిమెంట్లు, కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స చేయించుకొన్నందువల్ల ప్రోత్సాహక ఇంక్రిమెంట్లు ఇవ్వడానికి వేతన నిర్ణయ సంఘము సిఫారసు చేయలేదు. దీనినే, ప్రభుత్వ మెమోనెం: 35784/481/ఎ2/పిఎల్-1/2001 ఆర్థిక మరియు ప్రణాళిక శాఖ తేదీ 07-11-2001నందు మరల చెప్పబడినది. కానీ, పలు జిల్లాల లోని వ్యవసాయ మర్కెట్ కమిటీల లోని ఉద్యోగులకు క్రింది విధముగా 1999 వేతన సవరణ స్కేళ్ళ లో అదనపు విద్యార్హతలు కలిగిన వారికి అదనపు ఇంక్రిమెంట్లు, కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స చేయించుకొన్నందువల్ల ప్రోత్సాహక ఇంక్రిమెంట్లు, ప్రభుత్వ మెమోనెం: 35784/481/ఎ2/పిఎల్-1/2001 ఆర్థిక మరియు ప్రణాళిక శాఖ తేదీ 07-11-2001 లోని ఆదేశాలకు విరుద్ధంగా మంజూరు చేయబడినవి, ఫలితంగా, అధిక చెల్లింపులు చేయడమైనది. ఈ విధంగా, అధిక చెల్లింపులు పొందిన వారి నుండి పై మొత్తము రూ.13,747/-లు వసూలు చేసి వ్యవసాయ మార్కెట్ కమిటీ నిధులకు జమ చేయవలసినది.

| క్ర. సం | ఉద్యోగి పేరు | వ్యవసాయ మార్కెట్ కమిటీ పేరు, జిల్లా | మంజూరు చేసిన ఇంక్రిమెంటు | ఇంక్రిమెంటు చెల్లించిన కాలము | మొత్తము రూ. | ఆడిటు పేరా నెం |
|---|---|---|---|---|---|---|
| 1 | శ్రీ పి. యహోషువ, ఎ.ఎం.ఎస్ | నూజివీడు, కృష్ణ | అదనపు విద్యార్హత | 12 / 2002 నుండి 02/2004 | 4847/- | 15 |
| 2 | శ్రీ కె. నారాయణ స్వామి, జె.ఎ | రాయదుర్గం, అనంతపురం | కుటుంబ నియంత్రణ | 08/1999 నుండి 02/2004 | 5400/- | 5 (1) |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 3 | శ్రీ కె. శివారెడ్డి, టైపిస్టు | వినుకొండ, గుంటూరూ | కుటుంబ నియంత్రణ | 08/1999 నుండి 05/2004 | 2420/- | 13 (a) |
| 4 | శ్రీ కె. సాంబిరెడ్డి, వాచ్‌మెన్ | వినుకొండ, గుంటూరు | కుటుంబ నియంత్రణ | 05/2003 నుండి 05/2004 | 1,080/- | 13 (a) |
| 5 | శ్రీ సి.హెచ్. శ్రీనివాస రావు, ఎ.ఎం.ఎస్ | అనపర్తి, తూర్పు గోదావరి | కుటుంబ నియంత్రణ | 04/2001 నుండి 06/2004 | 4,680/- | 12 (4) |
| 6 | శ్రీ డి.వీ.ఆర్. రాజు, జె.ఎ | జగ్గంపేట, తూర్పు గోదావరి | అదనపు విద్యార్హత | 05/1999 నుండి 06/2004 | 4,903/- | 6 (1) |
| | | | | **మొత్తము** | **23,330/-** | |

16.6 వ్యవసాయ మార్కెట్ కమీటీ- చిలకలూరి పేట- గుంటూరు జిల్లా.
వ్యవస్థాపన- శ్రీ వి. సంజీవ రావు, వాచ్ మన్ కు క్రమ విరుద్ధముగా వేతనము అధికం చేయడం- అధిక చెల్లింపులు- వసూలు చేయవలసిన ఆవశ్యకత- రూ.13,881/-లు.

సెక్రెటరీ, చిలకలూరి పేట వ్యవసాయ మార్కెట్ కమీటీ ప్రొ.నెం: 67/బి/2000 తేదీ21-03-2000 ద్వారా శ్రీ వి. సంజీవ రావు, వాచ్ మన్ కు, అతని జూనియరు అయిన శ్రీ. ఎస్.మరియ దాసు తో సమానంగా వేతనము అధికం చేయబడినది.

అతని జూనియరు అయిన శ్రీ. ఎస్.మరియ దాసు సేవా పుస్తకమును పరిశీలించగా, అతను రూ.15/-లను 24-12-1987 నుండి ఫామిలీ ప్లానింగు ఇంక్రిమెంటు డ్రా చేయడం, అతని సీనియరు అయిన శ్రీ వి. సంజీవ రావు, వాచ్ మన్ కు ఆ ఇంక్రిమెంటు డ్రా చేయడానికి అర్హత లేకపోవడం గమనించబడినది. ఈ ఫామిలీ ప్లానింగు ఇంక్రిమెంటు డ్రా చేయడం వలన 1993 వేతన సవరణ స్కేళ్ళలో జూనియరు వేతనము సీనియరు వేతనము కంటె ఎక్కువ స్టేజీ వద్ద నిర్ణయింపబడినది.

ఆ విధంగా, శ్రీ వి. సంజీవ రావు, వాచ్ మన్ కు క్రమ విరుద్ధముగా వేతనము అధికం చేయడం వలన చెల్లించిన అధిక మొత్తము రూ.13,881/-లు సదరు వ్యక్తి నుంచి వసూలు చేసి, వ్యవసాయ మార్కెట్ కమిటీ నిధులకు జమ చేయవలసినది.

(ఆడిట్ నివేదికలోని పేరా నెం.5)

16.7 వ్యవసాయ మార్కెట్ కమీటీ- సత్తెనపల్లి- గుంటూరు జిల్లా.
ప్రావిడెంటు ఫండు- ఉద్యోగుల ప్రావిడెంటు ఫండు ఖాతా లో అధికంగా వడ్డీ జమ చేయడం- క్రమ విరుద్ధము- వసూలు చేయవలసిన ఆవశ్యకత- రూ.6,442/-లు.

క్రింది ఉద్యోగుల ప్రావిడెంటు ఫండు లెడ్జరులను పరిశీలించగా, వారి ఖాతాలలో జమ గాబడిన మిగులు నిల్వలపై అనుమతింపబడిన రేట్ల కంటె అధిక రేట్ల ప్రకారము వడ్డీ గణించబడినది.దీని కారణంగా వారి అకౌంట్లలో అధిక మొత్తాలను జమ చేయబడినవి. ఈ లోపాన్ని 2002-03 సంవత్సరపు ఆడిటు నివేదికలో అభ్యంతరపరచబడినది. కానీ, పై లోపాన్ని ఆ వ్యవసాయ మార్కెట్ కమీటీ లో పనిచేయుచున్న ఉద్యోగుల విషయంలో సవరింపబడినది కానీ, బదిలీపై వెళ్ళిన క్రింద చూపిన ఉద్యోగులకు సంబంధించిన అకౌంట్లలో సవరణ గాని చేయలేదు. అందువలన, క్రింద తెల్పిన ఉద్యోగుల

ప్రావిడెంటు ఫండు అకౌంట్లను ప్రస్తుతము సదరు వ్యక్తులు పనిచేయుచున్న వ్యవసాయ మార్కెట్ కమిటీలతో ఉత్తరప్రత్యుత్తరములద్వారా, సవరింపచేసి, వారికి జమ చేసిన మొత్తము రూ.6,442/-లను సత్తెనపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ నిధులకు వాపసు చేయవలసినది.

| క్ర. సం. | ఉద్యోగి పేరు | 31-03-2003 వరకు బ్యాలెన్సు | జమ ఐన వడ్డీ (10.8 %) రూ. | జమ చేయ వలసినది (9%) రూ.. | జమచేసిన ఎక్కువ మొత్తము రూ. |
|---|---|---|---|---|---|
| 1 | జె. పేరి రెడ్డి, సూపర్వైజర్ | 4,57,750/- | 4120/- | 3433/- | 687/- |
| 2 | వి. రాఘవేంద్ర రావు, టైపిస్టు | 3,78,458/- | 3406/- | 2838/- | 568/- |
| 3 | జి. అంజయ్య, జె.ఎం.ఎస్ | 6,26,456/- | 5638/- | 4698/- | 940/- |
| 4 | టి. బాబూరావు, అటెండరు | 6,83,814/- | 6154/- | 5128/- | 1026/- |
| 5 | ఎం. షరీఫ్, అటెండరు | 2,30,606/- | 2075/- | 1730/- | 345/- |
| 6 | బి. రాము, అటెండరు | 1,23,893/- | 1115/- | 929/- | 186/- |
| 7 | కె. సాంబయ్య, వాచ్‌మెన్ | 13,26,476/- | 11,938/- | 9949/- | 1989/- |
| 8 | కె. దుర్గయ్య, వాచ్‌మెన్ | 2,33,453/- | 2101/- | 1751/- | 350/- |
| 9 | జె. రామ దాసు, వాచ్‌మెన్ | 2,33,172/- | 2099/- | 1748/- | 351/- |
| | | | | మొత్తము | **6442/-** |

(ఆడిట్ నివేదికలోని పేరా నెం.5 (ఎ))

16.8 <u>వ్యవసాయ మార్కెట్ కమిటీ- చీరాల- ప్రకాశం జిల్లా.</u>

<u>పనులు- అగ్రిమెంటు రేట్ల కంటె అధిక రేట్లు అనుమతింపబడటం- క్రమ విరుద్ధము- అధిక చెల్లింపులు- రూ.5,599/-లు.</u>

పని పేరు వేటపాలెం మార్కెట్ యార్డుకు అప్రోచ్ రోడ్డు

మెజర్మెంటు పుస్తకం నం. 155 / 2003-04

ఎస్టిమేటు Rs. 4,95,000/-

నిర్వహించే ఏజెన్సీ ఉషోదయ గ్రూపు, ఛైర్మన్. బి రమాదేవి

మెజరుమెంటు పుస్తకము లోని 2వ పేజీ ని పరిశీలించగా, లూమీ మరియు క్లేయీ మట్టిలో 217.45 క్యూబిక్ మీటర్ల పునాదుల త్రవ్వకము జరిగినది.అగ్రిమెంటు ప్రకారము ఒక క్యూబిక్ మీటరుకు రూ.22.5 ల చొప్పున చెల్లింపు చేయవలసి ఉన్నది. కానీ, మెజరుమెంటు పుస్తకము లోని 33 వ పేజీ ని పరిశీలించగా, అగ్రిమెంటు రెట్ల ప్రకారము (217.45 ..22.5) రూ4,893/-లకు బదులుగా, ఒక క్యూబిక్ మీటరుకు రూ.48.25 ల చొప్పున,(217.45 ..48.25) రూ10,492/-లు చెల్లింపు చేయబడినది.ఆ విధంగా పని నిర్వహించే ఏజన్సీకి,(రూ.10492-4,893/-) చెల్లించిన అధిక మొత్తము, రూ.5,599/-లను సంబంధిత వ్యక్తులనుంచి వసూలు చేసి వ్యవసాయ మార్కెట్ కమిటి నిధులకు జమ చేయవలసినది.

(ఆడిట్ నివేదికలోని పేరా నెం.9)

16.9 వ్యవసాయ మార్కెట్ కమీటీ- కొ వ్వూరు- నెల్లూరు జిల్లా.

వ్యవస్థాపన- శ్రీ.చెన్నయ్య, జె.ఎం.ఎస్.యొక్క సస్పెన్షను కాలాన్ని ఆర్జిత సెలవు మరియు అర్ధ జీతపు సెలవుగా మంజూరు చేసి క్రమబద్ధీకరించడం- 120 రోజుల కంటె పై బడి హెచ్.ఆర్.ఎ. చెల్లించడం- క్రమ విరుద్ధము- వసూలు చేయవలసిన ఆవశ్యకత-రూ.4,642/-లు.

శ్రీ.చెన్నయ్య, జూనియరు మార్కెటింగు సూపర్ వైజరుకు 07-10-2002 నుంచి 21-04-2003 వరకు 197 రోజుల ఆర్జిత సెలవు మరియు 22-04-2003 నుంచి 30-06-2003 వరకు 70 రోజులు అర్ధ జీతపు సెలవుగా మంజూరు చేసినందున, వోచరు నెం178/03 తేదీ 29-11-2003 ద్వారా రూ.25,011/-లు డ్రా చేసి చెల్లింపబడినది. పై సెలవును సస్పెన్షను కాలాన్ని క్రమబద్ధీకరిస్తూ, మంజూరుచేయబడినది.

వీరి బిల్లును పరిశీలించగా, ప్ర .ఉ.నెం:107 ఆర్థిక మరియు ప్రణాళిక శాఖ తేది.15-12-88 లోని, సెలవులో ఉన్న ఉద్యోగులకు హెచ్.ఆర్.ఎ. 4 మాసాల వరకు మాత్రమే వర్తిస్తుందన్న నియమాలకు విరుద్ధముగా, వీరికి 120 రోజులకు మించి హెచ్.ఆర్.ఎ.ను మంజూరు చేసి చెల్లించడము జరిగినది. ఆవిధంగా, సదరు వ్యక్తి 07-10-2002 నుంచి 06-02-2003 వరకు మాత్రమే హెచ్.ఆర్.ఎ.డ్రా చేయూటకు అర్హత ఉండగా, మొత్తము సెలవు కాలానికి హెచ్.అర్.ఎ.అనుమతింపబడినది. కనుక 07-02-2003 నుంచి 30-06-2003 వరకు వీరికి చెల్లించిన హెచ్.ఆర్.ఎ. మొత్తము రూ.4,642/-లు క్రమవిరుద్ధము మరియు వీరి నుండి ఆ మొత్తాన్ని వసూలు చేసి, వ్యవసాయ మార్కెట్ కమిటీ నిధులకు జమ చేయవలసినది.

(ఆడిట్ నివేదికలోని పేరా నెం.9)

16.10 వ్యవసాయ మార్కెట్ కమీటీ- కోడూరు- కడప జిల్లా.

ప్రావిడెంటు ఫండు- ప్రావిడెంటు ఫండు లెడ్జరు నందు తప్పుగా వడ్డి గణించడం- అధిక మొత్తాన్ని బదిలీ చేయడం- క్రమ విరుద్ధము- వాపసు చేయవలసిన ఆవశ్యకత- రూ.4,589/-లు.

శ్రీ ఎన్. హనుమన్న, కోడూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రెటరీ, ప్రావిడెంటు ఫండు లెడ్జరు లోని 21 వ పేజీని పరిశీలించగా, నెలవారీ క్యుములేటివ్ మొత్తాలు రూ.50,77,568/-లకు బదులుగా, రూ.54,67,868/- లుగా తప్పుగా నమోదు చేయబడినవి. తప్పుగా గణించిన నెలసరి మొత్తము రూ.54,67,868/-లపై వడ్డీ రూ.42,671/-లను గణించి అనుమతించ బడినది. కానీ, వీరికి కరెక్టుగా గణించిన మొత్తము రూ.50,77,568/-లపై 9% చొప్పున గణించగా వచ్చే వడ్డీ రూ.38,082/-లు మాత్రమే. ఆ విధంగా, వీరికి వడ్డీ రూపేణా, రూ.4569/-లు ( 42671-38082) అధికంగా చెల్లింపబడినది. సదరు వ్యక్తి బదిలీ కారణంగా, ఈ మొత్తాన్ని, మైదుకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కు బదిలీ చేయబడినది.అందువలన శ్రీ ఎన్. హనుమన్న, కోడూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రెటరీ

నుంచి రూ.4,569/-లను వసూలు చేసి వ్యవసాయ మార్కెట్ కమిటీ నిధులకు జమ చేయుటకై తగు చర్యలు తీసుకొనవలసినది.
(ఆడిట్ నివేదికలోని పేరా నెం.8)

## 12. వృధా ఖర్చులు

17.1. ఆంధ్రప్రదేశ్ ఫైనాన్సియల్ కోడ్ లోని 3 వ పరిశ్చేదం తో పాటు స్థానిక సంస్థల నిధులకు ఖర్చు చేయడం పై ప్రభుత్వం వివిధ ఆదేశాలను జారీ చేసినప్పటికి ఆడిటులో ఈ క్రింది విధంగా గుర్తించడమయినది.
పబ్లికు నిధుల నుండి ఏదైన ఖర్చు చేసేటపుడు లేదా చేయటానికి ఆదేశాలిచ్చేటప్పుడు ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ఆర్థిక జీత భత్య సూత్రాలను ఉల్లంఘించ కుండా చూడాలి. స్వంత పైకాన్ని ఖర్చు చేయడంలో పాటించే సాధారణ కుశలతనే తన నియంత్రణలో గల ప్రభుత్వ నిధులను ఖర్చు చేయటంలో ప్రతి ప్రభుత్వ ఉద్యోగి పాటించాలి. అయితే, స్థానిక సంస్థల నిధులను కొన్ని సమయాలలో సదరు సూత్రాలను పాటించకుండ వినియోగించడం వల్ల, వృధా వ్యయం జరుగుతున్నది. సంబంధిత స్థానిక సంస్థలలో 2003-04 సంవత్సరపు ఆడిటు నివేదికలలో నియంత్రింప తగిన, అసాధారణ, సరయిన పద్ధతి ప్రకారము ఖర్చు చేయని కొన్ని కేసులను ఈ క్రింద వివరించడమయింది.

17.2 వృధా ఖర్చులకు సంబంధించిన క్రోడీకరించిన పట్టిక నెం:4(12) నివేదిక తో జతపరచబడినది. దీన్నుంచి, రూ.33.39 లక్షల మొత్తానికి వృధా ఖర్చులకు సంబంధించిన అభ్యంతరములు లేవనెత్తినట్లుగా గమనింపగలము.

17.3. వృధా చేసిన మొత్తాలకు సంబంధించి వర్గీకరించి ఆడిటు నివేదికలలో లేవనెత్తిన కొన్ని అట్టి అభ్యంతరాలను క్రింద వివరించడమైనది.

17. 4 పలు అంశాలను ప్రకటించు నిమిత్తం చేసిన వ్యయము:
ప్రజా నిధులను ప్రకటన ఖర్చులకు, ఫేర్ వెల్ మీటింగులకు, స్వాగత సత్కారాలకు, సానుభూతి సందేశాలకు, పదవీ విరమణ శుభా కాంక్షలకు, మొదలైన వాని నిమిత్తం చేసిన క్రింద వివరించిన అన్ని ఖర్చులను ఆడిటు నందు అభ్యంతరపరచబడినవి. పై అంశాలలో ఒక్కటి కూడ, పరిపాలనకు సంబంధించినది లేదు అందువలన వృధాగా ఖర్చు చేయడం/ ప్రజా నిధులను సక్రమముగా వినియోగించక పోవడం అవుతుంది. రాష్ట్ర అభివృద్ధిని గురించిన ప్రచారమునకై ప్రభుత్వములో దీనికి ప్రత్యేకముగా సమాచారము మరియు ప్రజా సంబంధాల శాఖ ఉండగా, పై అంశాలకై ఈ సంస్థలు ఖర్చు చేయుటకు వీలు లేదు.

| క్ర. సం. | వ్యవసాయ మార్కెట్ కమిటీ పేరు, జిల్లా | వ్యయము వివరాలు | ఖర్చుచేసిన మొత్తము | ఆడిటు నివేదిక పేరా నెం |
|---|---|---|---|---|
| 1 | మోతుకూరు, నల్లగొండ | అభివృద్ధి కార్యక్రమాల ప్రచురణకై, ప్రకటన ఛార్జీలు | 13,650/- | 13 |
| 2 | కడప, కడప | అభివృద్ధి కార్యక్రమాల ప్రచురణకై, ప్రకటన ఛార్జీలు | 27,000/- | 9 |

| | | మొత్తము: | 40,650/- | |
|---|---|---|---|---|

## 13. లెక్క చెప్పని నగదు/ స్టోర్స్ సందర్భముల వివరములు

18.1 ఆడిటు అనుక్రమంలో, పలు సందర్భాలలో లెక్క చెప్పని నగదు/ స్టోర్స్ వివరములు గమనింపబడినవి. అట్టి కొన్ని గనించిన విషయములు క్రింద వివరింపబడినవి.

8.2. పలు సందర్భాలలో లెక్క చెప్పని నగదు/ స్టోర్స్ వివరములకు సంబంధించిన క్రోడీకరించిన పట్టిక నెం:4(13) ను నివేదికతో జతపరచబడినది. దీన్నుంచి, ఈ ఏడాది, రూ.24.98 లక్షలతో ప్రమేయం గల 27 అభ్యంతరములను లేవనెత్తడమైనది.

## 14. వినియోగ ధృవీకరణ పత్రముల పెండింగు

19.1. ఆంధ్రప్రదేశ్ ఫైనాన్షియల్ కోడ్ వాల్యూం-1 లోని ఆర్టికల్ 211-ఎ లోని ఆదేశాల ప్రకారము నిర్దేశించిన నమూనాలో ఆడిటు ఆధికారిచే ధృవీకరించిన వినియోగ ధృవీకరణ పత్రములను పంపడం గ్రాంటు అందుకొన్న అధికారి బాధ్యత. కానీ, కొన్ని జిల్లాలలో పలు వ్యవసాయ మార్కెట్ కమిటీల నుంచి వినియోగ ధృవీకరణ పత్రములు పెండింగు ఉన్నట్లుగా ఆడిటు నందు గమనించబడినది. వినియోగ ధృవీకరణ పత్రములను సమర్పించకపోవడం అనేది, సంబంధిత వ్యవసాయ మార్కెట్ కమిటీలకు, తదుపరి గ్రాంటు మంజూరు విషయంలో ఆవరోధం అవుతుంది.

19.2 జిల్లా వారీగా పెండింగులో ఉన్న వినియోగ ధృవీకరణ పత్రముల వివరములు క్రింద వివరించబడినవి.

| క్ర. సం. | జిల్లా పేరు | పెండింగులో ఉన్న వినియోగ ధృవీకరణ పత్రములు | నిమగ్నమైన మొత్తము (రూ. లక్షలలో) |
|---|---|---|---|
| 1 | అదిలాబాద్ | 1 | 28.41 |
| 2 | అనంతపురం | 4 | 303.49 |
| 3 | చిత్తూరు | 4 | 13.37 |
| 4 | కడప | 1 | 0.25 |
| 5 | కరీంనగర్ | 55 | 719.87 |
| 6 | కృష్ణ | 17 | 35.35 |
| 7 | కర్నూలు | 2 | 9.94 |
| 8 | నెల్లూరు | 17 | 309.30 |
| 9 | నిజామాబాద్ | 6 | 531.33 |

| | | | |
|---|---|---|---|
| 10 | ప్రకాశం | 18 | 201.88 |
| 11 | రంగారెడ్డి | 1 | 757.53 |
| 12 | శ్రీకాకుళం | 6 | 147.88 |
| 13 | విశాఖపట్నం | 1 | 0.25 |
| 14 | పశ్చిమ గోదావరి | 18 | 2454.26 |
| | **మొత్తము:** | **151** | **5513.11** |

## 15. పెండింగు లో ఉన్న సర్ఛార్జి చేసిన మొత్తాల వసూలు

20.1 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆడిటు చట్టం 1989 లోని సెక్షను 10 మరియు ప్రభుత్వ ఉత్తర్వు నెం: 130 ఆర్థిక మరియు ప్రణాళిక శాఖ తేదీ 08-09-2000 లో జారీ చేసిన రాష్ట్ర ఆడిటు శాఖ నిబంధనలలోని 9 వ నిబంధన ప్రకారము, వ్యవసాయ మార్కెట్ కమిటీ నిధులకు నష్టం కలగడానికి బాధ్యులైన వారిపై సర్ఛార్జ్ చేయగల అధికారం రాష్ట్ర ఆడిటు శాఖ సంచాలకులు కలిగియున్నారు. ఆ విధంగానే రాష్ట్ర ఆడిటు శాఖ సంచాలకులు సర్ఛార్జి సర్టిఫికేట్లు జారీ చేస్తున్నారు.

20.2 ఒక సారి సర్ఛార్జి సర్టిఫికేటు జారీ చేసిన తరువాత సర్ఛార్జి చేయబడిన వ్యక్తి అది అందుకొన్న 60 రోజులలోగా సదరు మొత్తాన్ని జమ చేయడం లేదా ప్రభుత్వమునకు సంబంధిత విషయమై వివరణ ఇవ్వాలి.

20.3 సర్ఛార్జి చేయబడిన వ్యక్తి సదరు మొత్తాన్ని జమ ఛేయక లేదా ప్రభుత్వమునకు వివరణ ఇవ్వకుండా ఉన్న పక్షంలో సర్ఛార్జి చేసిన సర్టిఫికేట్లను, సర్ఛార్జి చేసిన అధికారి, సంబంధిత జిల్లా కలెక్టరుకు భూమి శిస్తు బకాయిలు వసూలు చేసే విధంగా వసూలు చేయడానికై తగు చర్య నిమిత్తము పంపవలసి ఉంటుంది.

20.4. 2002-03 సంవత్సరమునకు సర్ఛార్జి చేసిన మొత్తాల వసూలు క్రింద చూపిన విధంగా ఆడిటు పూర్తి అయ్యేనాటికి పెండింగులో ఉన్నవి.

| క్ర. సం. | జిల్లా పేరు | పెండింగులో ఉన్న సర్ఛార్జి సర్టిఫికేట్లు | నిమగ్నమైన మొత్తము రూ. |
|---|---|---|---|
| 1 | అనంతపురం | 35 | 2,18,752/- |
| 2 | కడప | 5 | 8,404/- |
| 3 | కరీం నగర్ | 4 | 3,019/- |
| 4 | ఖమ్మం | 1 | 1,000/- |
| 5 | కృష్ణా | 2 | 1,67,351/- |

| | | | |
|---|---|---|---|
| 6 | కర్నూలు | 3 | 11,960/- |
| | **మొత్తము** | **50** | **4,10,486/-** |

## 16.ఇతరములు.

21.1 వ్యవసాయ మార్కెట్ కమిటీ- తాడిపత్రి- అనంతపురం జిల్లా.
దుకాణపు గదుల మరియు గోడౌనుల అద్దెలకు సంబంధించిన రిజిష్టరు సక్రమముగా నిర్వహించక పోవడం.

2003-04 సంవత్సరమునకు అద్దెల రూపంలో రూ.1,03,079/-లు వసూలు చేయబడినది. కానీ, దీనికి సంబంధించిన రిజిష్టరు, లీజుకివ్వబడిన గోడౌన్ల సంఖ్య, నిర్ణయించిన అద్దె, లీజు కాలము, వసూలు చేసిన పాత బకాయిలు మరియు ఈ సంవత్సరపు బకాయిల వివరములు విడిగా, పరిశీలనార్ధము, ఆడిటుకు అందుబాటులో లేవు. ఆ వివరములు లేని పక్షంలో అద్దెల రూపంలో వసూలు చేయబడిన మొత్తము సరియైనదీ లేనిదీ ఆడిటు నందు ధృవీకరించుట సాధ్యపడదు.
(ఆడిట్ నివేదికలోని పేరా నెం.6(1))

21.2 వ్యవసాయ మార్కెట్ కమిటీ- తాడిపత్రి- అనంతపురం జిల్లా.
డి.సి.బి.రిజిష్టరు నిర్వహణ- కొన్ని లోపాలు.

2003-04 సంవత్సరమునకు మార్కెట్ ఫీజు యొక్క డిమాండు, వసూలు, నిల్వలకు సంబంధించిన రిజిష్టరు సక్రమముగా నిర్వహించ లేదు.రిజిష్టరు లో నమోదు చేసిన నెలసరి వసూళ్ళను ఆర్థిక సంవత్సరాంతానికి కూడిక చేయ లేదు. గత సంవత్సరపు మార్కెట్ ఫీజు బకాయిలను, తదుపరి సంవత్సరమునకు తీసుకు రాబడ లేదు.

2003-04 సంవత్సరమునకు మార్కెట్ ఫీజు యొక్క డిమాండు, వసూలు, మిగులు లకు సంబంధించిన సంగ్రహమును తయారు చేయ లేదు మరియు సెక్రెటరీ చేత ధృవీకరించబడ లేదు. ఈ లోపాల కారణంగా, సరియైన మార్కెట్ ఫీజు యొక్క డిమాండు, వసూలు, మిగులు విలువలు పరిశీలించుట సాధ్యము కాదు.
(ఆడిట్ నివేదికలోని పేరా నెం.6(3))

21.3 వ్యవసాయ మార్కెట్ కమిటీ- పాటిపాక- తూర్పు గోదావరి జిల్లా.
స్టాకులు- ఎరువులు మరియు మందులు- ఎం/ఎస్ ఉషా ఆగ్రో ఏజెన్సీస్ కు తిప్పి పంపబడినవి- దాని ఖరీదు మార్కెట్ నిధులకు సర్దుబాటు కాకపోవడం.

ఫైలు నెం: 148/97 తేది 10-10-2000 ను పరిశీలించగా, తే 15-09-2000 దీ న రూ.77,290/-ల విలువ గల ఎరువులు మరియు మందులు, ఎం/ఎస్ ఉషా ఆగ్రో ఏజెన్సీస్, టి.నగర్, రాజమండ్రి కు తిప్పి పంపబడినవి, కానీ, ఎరువులు మరియు మందుల ఖరీదు, ఇప్పటివరకు, ఆ కంపెనీ నుండి వసూలు చేయబడ లేదు.
పై మొత్తాన్ని, ఆ కంపెనీ నుండి వసూలు చేయుటకై సమర్థవంతమైన తగు చర్యలు తీసుకొని ఫలితము ఆడిటుకు తెలియజేయవలసినది.
(ఆడిట్ నివేదికలోని పేరా నెం.12)

21.4 వ్యవసాయ మార్కెట్ కమిటీ- గుంటూరు జిల్లా.
తక్షణ అవసరాలు లేకుండా పెద్ద మొత్తాలలో సొమ్ము డ్రా చేయడం- రైతులకు ఆర్.బి.పి. క్రింద రుణాలు ఇవ్వడానికై డ్రా చేయబడిన సొమ్ము- మిగిలిన సొమ్ము వ్యవసాయ మార్కెట్ కమిటీ నిధులకు బదులుగా సేవింగ్స్ ఖాతాలో జమ చేయడం- క్రమ విరుద్ధము.

రైతులకు, రైతు బంధు పథకము క్రింద రుణాలు ఇవ్వడానికై వోచరు నెం:468 తేది 18-03-2004 ద్వారా రూ.2.00 కోట్లు పూర్తి మొత్తాన్ని డ్రా చేసి దాన్నుంచి, రూ.1,70,000/- లు రైతులకు రుణాల పంపిణీ చేయబడినది. మిగిలిన రూ.1,98,22,000/-లు ఆంధ్రా బ్యాంకు లోని సేవింగ్స్ ఎకౌంటు ఖాతా నెం:873 నందు జమ చేయబడినది.

వ్యవసాయ మార్కెట్ కమిటీ నిధుల నుండి, తక్షణ అవసరాలు లేకుండా పెద్ద మొత్తాలలో సొమ్ము డ్రా చేయడం, ఆడిటునందు క్రమరహితముగా భావించబడినది. పై మొత్తాన్ని సేవింగ్స్ బ్యాంకు ఖాతాలో జమ చేయడం, అందుబాటులో ఉన్న వ్యవసాయ మార్కెట్ కమిటీ నిధుల నుంచి ప్రభుత్వ దృష్టి మళ్ళించడానికి తీసుకొన్న చర్య గా భావించబడుతున్నది.

(ఆడిట్ నివేదికలోని పేరా నెం.48)

21.5 <u>వ్యవసాయ మార్కెట్ కమిటీ- పులివెందుల- కడప జిల్లా.</u>

<u>ప్రావిడెంటు ఫండు- వ్యవసాయ మార్కెట్ కమిటీ నిధుల నుంచి వడ్డీ చెల్లింపు- అర్హత ను మించి అనుమతించడం- రూ.7,027/-లు</u>

2003-04 సంవత్సరపు ఆడిటు అనుక్రమములో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉద్యోగుల ప్రావిడెంటు ఫండ్ల వడ్డీ నిమిత్తం, ప్రావిడెంటు ఫండు అకౌంటుకు రూ.60,943/-లు జమ చేయడం గమనింపబడినది. ప్రావిడెంటు ఫండు అకౌంట్ పై 9% వడ్డీ రేటు చొప్పున పై మొత్తము గణించబడినది. కానీ, ప్ర.ఉ.నెం:624 ఆర్థిక (పెన్షను-2) తేదీ 02-09-2003 నందు 2003-04 సంవత్సరమునకు ప్రావిడెంటు ఫండు అకౌంట్ పై అనుమతింపబడిన వడ్డీ రేటు 8% మాత్రమే.

కనుక ప్రావిడెంటు ఫండు అకౌంట్ పై 8% వడ్డీ రేటు చొప్పున గణించిన మొత్తము రూ.53,916/-లు (పట్టిక జతపరచబడినది). కనుక ఈ వ్యత్యాసాన్ని రూ.7,027/-లను, ప్రావిడెంటు ఫండు అకౌంటు నుంచి డ్రా చేసి వ్యవసాయ మార్కెట్ కమిటీ నిధులకు జమ చేసి ఆడిటుకు తెలియజేయ వలసినది.

ప్రావిడెంటు ఫండు అకౌంటు నుంచి డ్రా చేసి వ్యవసాయ మార్కెట్ కమిటీ నిధులకు జమ చేయవలసిన మొత్తమును చూపు పట్టిక

| క్ర. సం. | ఉద్యోగి పేరు మరియు హోదా | గుణించిన వడ్డీ @ 9% | గుణించవలసిన వడ్డీ @ 8% | తేడా రూ. |
|---|---|---|---|---|
| 1 | బి.హెచ్. శ్రీనివాస రాజు, ఎస్.జి. సెక్రటరీ | 2,683/- | 2,385/- | 298/- |
| 2 | డి. తిమ్మా రెడ్డి, సెక్రటరీ - జి..II | 97/- | 86/- | 11/- |
| 3 | ఆర్. శ్రీనివాసులు, సెక్రటరీ - జి..II | 5,502/- | 4,633/- | 869/- |
| 4 | కె. రామచంద్రుడు, సహాయ సెక్రటరీ | 19,343/- | 17,194/- | 2,149/- |
| 5 | డి. పుల్లయ్య, సూపర్వైజర్ | 2,285/- | 2,031/- | 254/- |
| 6 | డి. రామచంద్రా రెడ్డి, సూపర్వైజర్ | 1,094/- | 992/- | 102/- |
| 7 | సి. రామకృష్ణా రెడ్డి, సూపర్వైజర్ | 7,469/- | 6,639/- | 830/- |
| 8 | ఎం. ఆంజనేయులు, గ్రేడర్ | 1,358/- | 1,207/- | 151/- |
| 9 | రెం. మురళి, టైపిస్టు | 2,305/- | 2,048/- | 257/- |

| | | | | |
|---|---|---|---|---|
| 10 | ఆర్. సాంబశివ రెడ్డి, ఎ.ఎం.ఎస్ | 377/- | 335/- | 42/- |
| 11 | టి. మస్తాన్ వలి, ఎ.ఎం.ఎస్ | 2,337/- | 2,077/- | 260/- |
| 12 | సెన్. దాదాపీర్, జె..ఎం.ఎస్ | 323/- | 272/- | 51/- |
| 13 | జి. సిద్ధయ్య, జె..ఎం.ఎస్ | 1,974/- | 1,755/- | 219/- |
| 14 | ఎన్. వర ప్రసాద్ రెడ్డి, జె..ఎం.ఎస్ | 2,558/- | 2,273/- | 285/- |
| 15 | వి. సూర్య నారాయణ, జె..ఎం.ఎస్ | 673/- | 599/- | 74/- |
| 16 | ఎస్.ఖాదిర్ బాషా, జె..ఎం.ఎస్ | 2,467/- | 2,193/- | 274/- |
| 17 | ఎస్.ఖాదిర్ బాషా, జె..ఎం.ఎస్ | 173/- | 154/- | 19/- |
| 18 | పి. ఫిరోజ్ ఖాన్, జె..ఎం.ఎస్ | 501/- | 445/- | 56/- |
| 19 | ఎల్. సారమ్మ, అటెండర్ | 1,573/- | 1,398/- | 175/- |
| 20 | పి. ఓబులమ్మ, అటెండర్ | 1,431/- | 1,272/- | 159/- |
| 21 | బి. జయరాజు , అటెండర్ | 793/- | 705/- | 88/- |
| 22 | పి. శేషన్న, వాచ్‌మన్ | 420/- | 373/- | 47/- |
| 23 | బి. నాగమల్లయ్య, వాచ్‌మన్ | 1,290/- | 1,147/- | 143/- |
| 24 | ఎం. సుబ్బరాం నాయక్, వాచ్‌మన్ | 1,461/- | 1,298/- | 163/- |
| 25 | జి. సుదర్శన్ రెడ్డి, జె.ఎం.ఎస్ | 61/- | 54/- | 7/- |
| 26 | ఎన్. నాగరాజా రావు, సూపర్వైజర్ | 395/- | 351/- | 44/- |
| | **మొత్తము:** | **60,943/-** | **53,916/-** | **7,027/-** |

(ఆడిట్ నివేదికలోని పేరా నెం.21)

21.6 <u>వ్యవసాయ మార్కెట్ కమిటీ- చొప్పదండి- కరీం నగర్ జిల్లా.</u>
<u>పనుల మొత్తము- అంచనాల సంగ్రహములో ఇన్సూరెన్సు కు కేటాయింపు లేకపోవడం.</u>

ప్ర..ఉ.నెం:23 ఐ & సి.ఎ.డి (పి.డబ్ల్యు.సి.డి.డి) శాఖ తేది05-03-99 యొక్క అనుబంధము (1) లోని పేరా నెం.1.03(బి) ప్రకారము, అంచనాల సంగ్రహములో కొంత మొత్తము ఇన్సూరెన్సు కు కేటాయింపు చేయవలెను.అగ్రిమెంటు కాలము, మొదట చేపట్టిన పనుల పై 2 సంవత్సరముల వరకు లోపాల సవరింపు బాధ్యత, మరియు ఇన్సూరెన్సు సంస్థ నుంచి ఒక సంవత్సరమువరకు పనుల నిర్వహణ కొరకు కట్టవలసిన ప్రీమియము వివరములను దృష్టిలో ఉంచుకొని ఈ మొత్తాన్ని కేటాయింపు చేయవలెను.

కానీ, 2003-04 కు సంబంధించిన చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చేపట్టిన పనుల బిల్లులు మరియు ఫైళ్ళను పరిశీలించగా, పై నియమాలను సంబంధిత కార్యనిర్వాహక అధికారులు పాటించక పోవడం వలన ఈ విషయంలో కార్యనిర్వాహక అధికారులదే బాధ్యత.

21.7 వ్యవసాయ మార్కెట్ కమిటీ- గొల్లపల్లి- కరీం నగర్ జిల్లా.

సి.ఎం.ఎఫ్. చెల్లింపుదారుల, ముట్టినట్లుగా రశీదు తీసుకొనక పోవడం- రూ.3,21,611/-లు

రూ.3,21,611/-లకు వోచరు నెం:03/17-04-2003 , రూ.3,21,611/-లకు డి.డి.నెం:941702 తేది19-04-2003.రూ.3,21,611/-లు మార్కెటింగు డైరెక్టరుకు పంపబడినది కానీ, ఆ సంస్థ సొమ్ము పంపినట్లు అధారంగా, సొమ్ము ముట్టిన రశీదును ఆడిటుకు సమర్పించ లేదు.

రశీదు లేని పక్షంలో, రూ.3,21,611/-లు నిమగ్నమై ఉన్న పై కార్య కలాపాలను ఆడిటు నందు ధృవీకరించుట సాధ్యపడదు. పై రశీదును తప్పనిసరిగా పొంది ఆడిటుకు సమర్పించవలసినది.

21.8 వ్యవసాయ మార్కెట్ కమిటీ- ముస్తాబాదు- కరీం నగర్ జిల్లా.

పింఛను విరాళములు- చెల్లింపుదారుల, ముట్టినట్లుగా రశీదు తీసుకొనక పోవడం- రూ.42,010/-లు

వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉద్యోగుల పింఛను విరాళముల నిమిత్తం, రూ.42,010/-లు మార్కెటింగు డైరెక్టరు, ఆం.ప్ర, హైదరాబాదుకు పంపబడినది కానీ, ఆ సంస్థ సొమ్ము పంపినట్లు ఆధారంగా, సొమ్ము ముట్టిన క్రింద వివరించినట్లుగా రశీదును ఆడిటుకు సమర్పించ లేదు. పై రశీదులను తప్పనిసరిగా పొంది ఆడిటుకు సమర్పించవలసినది.

అవి లేని పక్షంలో, రూ.42,010/- లు అభ్యంతరకరము.

| క్రమ సంఖ్య | వోచరు నెం: తేది | సంబంధించిన నెల/ సమయము | మొత్తము రూ. | డి.డి.నెం & తేది. |
|---|---|---|---|---|
| 1 | 7 / 03-4-2003 | 04/2003 | 3,485/- | 414463 / 03-05-2003 |
| 2 | 22 / 30-05-2003 | 05/2003 | 3,485/- | 414592 / 03-06-2003 |
| 3 | 35 / 30-06-2003 | 06/2003 | 3,485/- | 414728 / 04-07-2003 |
| 4 | 50 / 31-07-2003 | 07/2003 | 3,485/- | 414876 / 02-08-2003 |
| 5 | 66 / 30-08-2003 | 08/2003 | 3,485/- | 415011 / 11-09-2003 |
| 6 | 85 / 30-09-2003 | 09/2003 | 3,485/- | 415121 / 03-10-2003 |
| 7 | 95 / 31-10-2003 | 10/2003 | 3,485/- | 415275 / 17-11-2003 |
| 8 | 106 / 30-11-2003 | 11/2003 | 3,485/- | 791562 / 22-12-2003 |
| 9 | 117 / 31-12-2003 | 12/2003 | 3,485/- | 791620 / 07-01-2004 |
| 10 | 132 / 11-02- | 01/2004 | 3,485/- | 791748 / 12-02-2004 |

| | | | | |
|---|---|---|---|---|
| | 2004 | | | |
| 11 | 140 / 03-03-2004 | 02/2004 | 3,580/- | 791838 / 04-03-2004 |
| 12 | 150 / 31-03-2004 | 03/2004 | 3,580/- | 791969 / 31-03-2004 |
| | | **మొత్తము** | **42,010/-** | |

(ఆడిట్ నివేదికలోని పేరా నెం.4(1))

21.9 వ్యవసాయ మార్కెట్ కమిటీ- ఖమ్మం జిల్లా.
మార్కెట్ నిధుల నుంచి ఎ.డి.ఎం. కార్యాలయ టెలిఫోను బిల్లుల చెల్లింపు- క్రమ విరుద్ధము- వాపసు చేయవలసిన ఆవశ్యకత-రూ.24,215/-లు.

మార్కెటింగు అసిస్టెంటు డైరెక్టరు టెలిఫోను నెం:256826 యొక్క టెలిఫోను ఛార్జీల నిమిత్తం, క్రింద చూపిన మొత్తాలు డ్రా చేసి, టెలిఫోను శాఖకు చెల్లింపబడినవి. మార్కెటింగు అసిస్టెంటు డైరెక్టరు, ఖమ్మం వారి టెలిఫోను ఛార్జీలు ప్రభుత్వము చే విడుదల చేయబడే వారి బడ్జెటు నుంచి మాత్రమే చెల్లించవలసి ఉంది కానీ మార్కెట్ నిధుల నుంచి చెల్లించరాదు. రుణ ప్రాతిపదికన మార్కెటింగు అసిస్టెంటు డైరెక్టరు, ఖమ్మం వారి టెలిఫోను ఛార్జీలు ఖమ్మం మార్కెట్ కమిటీ నిధుల నుంచి చెల్లించబడినవి. కానీ, పై చెల్లించిన మొత్తము ఆడిటు పూర్తి అయ్యేనాటివరకు, మార్కెటింగు అసిస్టెంటు డైరెక్టరు, ఖమ్మం వారి కార్యాలయము నుండి ఖమ్మం మార్కెట్ కమిటీ నిధులకు సర్దుబాటు కాలేదు.
అందువలన, మార్కెటింగు అసిస్టెంటు డైరెక్టరు, ఖమ్మం వారి కార్యాలయము నుండి సొమ్ము పొందుటకై తగు చర్యలు తీసుకొని ఆడిటుకు తెలియజేయవలసినది.

| క్రమ సంఖ్య | వోచరు నెం: తేదీ | నెల | చెల్లించిన మొత్తము రూ. |
|---|---|---|---|
| 1 | 46 / 14-05-2003 | 01-03-2003 నుండి 30-04-2003 వరకు | 5,918/- |
| 2 | 142 / 31-07-2003 | 01-05-2003 నుండి 30-06-2003 వరకు | 4,568/- |
| 3 | 211 / 23-09-2003 | 01-07-2003 నుండి 31-08-2003 వరకు | 4,103/- |
| 4 | 311 / 24-11-2003 | 01-09-2003 నుండి 31-10-2003 వరకు | 4,908/- |
| 5 | 391 / 17-01-2004 | 01-01-2004 నుండి 29-02-2004 వరకు | 4,718/- |

| | | | |
|---|---|---|---|
| | | మొత్తము | **24,215/-** |

(ఆడిట్ నివేదికలోని పేరా నెం.20)

21.10. <u>వ్యవసాయ మార్కెట్ కమిటీ- ఎల్లందు- ఖమ్మం జిల్లా.</u>

సాధారణ నిధులనుంచి నోడల్ అధికారి జీపుకు కిరాయి ఛార్జీలు అడ్వాన్సుగా తీసుకొనుట- క్రమ విరుద్ధము- వసూలు చేయవలసిన ఆవశ్యకత- రూ.46,362/-లు.

సాధారణ నిధుల నుంచి రూ.50,012/-లు క్రింద చూపిన పాలనా ఖర్చుల నిమిత్తము డ్రా చేయబడినది. వార్షిక లెక్కలను పరిశీలించగా, పాలనా ఖర్చుల నిమిత్తము తీసుకొన్న రూ.10,350/- మార్కెట్ కమిటీ నిధులకు సర్దుబాటు చేయబడినవి. జన్మ భూమి పాలనా ఛార్జీల నిమిత్తము చేసిన అధిక ఖర్చు రూ.39,662/-లు క్రమ విరుద్ధము.

| క్రమ సంఖ్య | వోచరు నెం: తేదీ | మొత్తము రూ. | వివరములు |
|---|---|---|---|
| 1 | 364 / 22-08-2003 | 8,737/- | నోడల్ ఆఫీసరు జీపు అద్దె ఛార్జీలు |
| 2 | 394 / 22-08-2003 | 7,100/- | నోడల్ ఆఫీసరు జీపు అద్దె ఛార్జీలు |
| 3 | 65 / 12-05-2003 | 6,500/- | నోడల్ ఆఫీసరు జీపు అద్దె ఛార్జీలు |
| 4 | 205 / 30-07-2003 | 13,375/- | జీపు, టెంటు, ఆటో ఛార్జీలు 6500, 4625, 2250 |
| 5 | 209 / 30-07-2003 | 6,500/- | నోడల్ ఆఫీసరు జీపు |
| 6 | 466 / 05-11-2003 | 3,900/- | నోడల్ ఆఫీసరు జీపు |
| 7 | 533 / 01-12-2003 | 3,900/- | నోడల్ ఆఫీసరు జీపు |
| 8 | 707 / 22-03-2004 | 3,000/- | జె.బి.మైక్ |
| 9 | 708 / 22-03-2004 | 3,700/- | క్లై.బి.మైక్ |
| | **మొత్తము:** | **56,712/-** | |
| | అందుకొన్న జె.బి.గ్రాంటు | 10,350/- | |
| | **ఆధికము** | **46,362/-** | |

(ఆడిట్ నివేదికలోని పేరా నెం.61)

21.11.<u>వ్యవసాయ మార్కెట్ కమిటీ- ఆళ్ళగడ్డ- కర్నూలు జిల్లా.</u>

<u>కొనుగోలు రిటర్నులు చూపక పోవడం.</u>

లైసెన్సు ఫీజు డిమాండు రిజిష్టరును పరిశీలించగా, క్రింద చూపిన వ్యాపారులు కమిటికి వారి రిటర్నులను సమర్పించ లేదు. ఆ రిటర్నులను సంబంధిత వ్యాపారుల నుండి పొంది, వారికి సంబంధించిన రికార్డులు

పరిశీలించి, ఏదేని బకాయిలు ఉన్న పక్షంలో వసూలు చేయవలసినది.చివరి గణన చేయకపోవడం వలన ఏదైనా నష్టం వాటిల్లిన పక్షంలో, దానికి బాధ్యులైన వ్యక్తి లేదా వ్యక్తుల నుంచి వసూలు చేయవలసినది.

| క్రమ సంఖ్య. | వ్యాపరి పేరు | పెండింగు ఉన్న రిటర్నులు |
|---|---|---|
| 1 | శ్రీ గణేష్ ట్రేడర్స్ | ఏప్రిల్ 2003 నుండి మార్చి 2004 వరకు |
| 2 | శ్రీ సిద్ధి వినాయక ట్రేడర్స్ | ఏప్రిల్ 2003 నుండి సెప్టెంబరు 2003 వరకు |
| 3 | శ్రీ ఉమామహేశ్వర రైస్ మిల్లు | జనవరి 2004 నుండి మార్చి 2004 వరకు |
| 4 | శ్రీ వెంకట సాయి ట్రేడర్స్ | ఫిబ్రవరి 2004 నుండి మార్చి 2004 వరకు |
| 5 | శ్రీ భీమలింగేశ్వర ట్రేడర్స్ | ఏప్రిల్ 2003 నుండి మార్చి 2004 వరకు |
| 6 | శ్రీ కాణిపాకం వినాయక ట్రేడర్స్ | ఏప్రిల్ 2003 నుండి మార్చి 2004 వరకు |
| 7 | శ్రీ వెంకట గణేష్ దాల్ ప్రొడ్యూసర్స్ | జనవరి 2004 నుండి మార్చి 2004 వరకు |
| 8 | శ్రీ నీలకంఠేశ్వర సీడ్స్ కార్పొరేషన్ | ఏప్రిల్ 2003 నుండి మార్చి 2004 వరకు |
| 9 | శ్రీ తోటం శెట్టి వెంకట సుబ్బ లక్ష్మి | ఏప్రిల్ 2003 నుండి మార్చి 2004 వరకు |
| 10 | ఎస్.జి.ఆర్. దాల్ ప్రొడక్ట్స్ | ఫిబ్రవరి 2004 నుండి మార్చి 2004 వరకు |

(ఆడిట్ నివేదికలోని పేరా నెం.17)

21.12. వ్యవసాయ మార్కెట్ కమిటీ- కర్నూలు జిల్లా.

ఆస్తులు, అప్పులకు సంబంధించిన పట్టికలు- జత పరచక పోవడం.

ప్ర.ఉ.నెం.1900 ఎఫ్& ఎ.శాఖ తేది17-10-69 లోని 84 వ నియమము ప్రకారము, 2003-04 సంవత్సరమునకు సంబంధించిన ఆస్తులు మరియు అప్పుల పట్టికను తయారు చేయలేదు మరియు ఆడిటుకు చూప లేదు. దాన్ని తయారు చేసి ఆడిటుకు సమర్పించ వలసినది. ప్రతి సంవత్సరం ఆడిటు నివేదికలందు ఈ లోపాన్ని ఎత్తి చూపినప్పటికి, అవి నివారింపబడ లేదు.

(ఆడిట్ నివేదికలోని పేరా నెం.9(2))

21.13. వ్యవసాయ మార్కెట్ కమిటీ-మైల వరం- కృష్ణా జిల్లా.

మందులు- మందులను వినియోగించక పోవడం- వాడవలసిన కాలం దాటి పోవడం- దాని కారణంగా నష్టము- వసూలు చేయవలసిన ఆవశ్యకత- రూ.44,537/-లు.

స్టాకు రిజిష్టరు మరియు దానికి సంబంధించిన రికార్డులను ఆడిటు నందు పరిశీలించగా, క్రింద చూపిన కమిటి నిధుల నుంచి కొనుగోలు చేసిన మందులు మరియు కెమికల్సు ను సకాలంలో వినియోగించక పోవడం వలన అవి వినియోగించవలసిన సమయం దాటిపోయిన కారణంగా నిరుపయోగంగా ఉన్నాయి. తద్వారా, రూ.44,537/-ల విలువ గల దిగువ చూపిన, మందుల క్రింద వృధాకావడంవల్ల మార్కెట్ కమిటీ నిధులకు నష్టం వాటిల్లినది.

| క్ర.సం. | ఉత్పత్తి పేరు | ఎక్స్పయిరీ తేదీ | పరిమాణము | ఒక్కింటికి కొనుగోలు ధర రూ. | విలువ మొత్తము రూ. |
|---|---|---|---|---|---|
| 1 | ఎకోలక్స్ 500 మి.లీ | 06/2003 | 15 | 135/- | 2,025/- |
| 2 | సింబేస్టిన్ 1000 మి.లీ | 05/2003 | 36 | 200/- | 7,200/- |
| 3 | హెచ్-45 | 04/2003 | 13 | 190/- | 2,470/- |
| 4 | సెవిన్ - 5 కి. | 05/2003 | 12 | 155/- | 1,860/- |
| 5 | స్ఫెక్స్ 5 కి. | 12/2003 | 1 | 258/- | 258/- |
| 6 | స్ఫెక్స్ 10 కి. | 11/2003 | 5 | 505/- | 2,525/- |
| 7 | కెనోవిట్ 1 కి. | 10/2003 | 19 | 108/- | 2,052/- |
| 8 | టోల్ట్100 మి.లీ | 07/2003 | 16 | 115/- | 1,840/- |
| 9 | టోల్ట్ 250 మి.లీ | 08/2003 | 14 | 265/- | 3,710/- |
| 10 | కేరట్ 500 మి.లీ | 09/2003 | 4 | 235/- | 930/- |
| 11 | కేరట్ 1 లీ | 08/2003 | 7 | 455/- | 3,185/- |
| 12 | కేండ్ టఫ్ట్ 1 లీ | 09/2003 | 11 | 600/- | 6,600/- |
| 13 | క్యూమన్ ఎల్ 500 మి.లీ | 07/2003 | 3 | 85/- | 255/- |
| 14 | ప్లానోఫిక్స్ 500 మి.లీ | 08/2003 | 4 | 110 | 440/- |
| 15 | ప్లానోఫిక్స్ 100 మి.లీ | 06/2003 | 11 | 32/- | 352/- |
| 16 | భీం 100 గ్రా. | 09/2003 | 18 | 330/- | 5,940/- |
| 17 | వెటానోల్ 5 కి. | 10/2003 | 2 | 250/- | 500/- |
| 18 | వెటానోల్ 10 కి. | 10/2003 | 5 | 440/- | 2,200/- |
| 19 | ధ్లూట్ 500 గ్రా. | 10/2003 | 3 | 65/- | 195/- |
| | | | | మొత్తము: | 44,537/- |

(ఆడిట్ నివేదికలోని పేరా నెం.18)

21.14. <u>వ్యవసాయ మార్కెట్ కమిటీ- మైల వరం- కృష్ణా జిల్లా.</u>

<u>గ్రామీణ బందన్ యోజన- గ్రామీణ బందన్ యోజన క్రింద గ్రామీణ గోడౌన్ల నిర్మాణము- రుణాల చెల్లింపు లోని లోటుపాట్లు- తగు చర్య నిమిత్తం.</u>

కేంద్ర ప్రభుత్వ స్కీము, గ్రామీణ బందన్ యోజన క్రింద ప్రొ.నెం: ఇ.సి/టి.1/782/02 తేది 11-06-2002 ద్వారా, మార్కెటింగ్ కమీషనరు మరియు డైరెక్టరు, ఆంధ్ర ప్రదేశ్, హైదరాబాదు వారు18.5 మెట్రిక్ టన్నుల కెపాసిటీ గల గ్రామీణ గోడౌను నిర్మాణానికి అనుమతి మంజూరు చేసి, క్రింద చూపిన ఆర్థిక అంశాలతో దానికి అవసరయిన కాపిటల్ ఇన్ వెస్ట్ మెంట్ అందజేయ బడినది. ఆ విధంగా, ఛైర్మన్ గారి ప్రొ.నెం:44/02 తేది 11-04-2002 నందు 2 గ్రామీణ గోడౌన్లు, ఒకటి వెలగలేరు సబ్ యార్డు దగ్గర, మరొకటి మైలవరం మార్కెట్ యార్డు వద్ద నిర్మిచాలని ప్రపోజ్ చేయబడినది.ఒక్కొక్క నిర్మాణపు విలువ రూ.20,00,000/-లు గా అంచనా వేయబడినది. ఈ విషయంలో పల్లూరు లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, క్రింది షరతులపై (బ్రాంచి లేఖనెం:27-01-2003 ద్వారా), రూ.25,00,000/-లు రుణం మంజూరు చేయడానికి అంగీకరించినది. మంజూరు కాబడిన రుణము మొత్తము, వెలగలేరు సబ్ యార్డు, మైలవరం యార్డుల వద్ద గల ఎస్.బి.ఐ. సేవింగ్స్ అకౌంటు ఖాతా నెం: 00479 మరియు 000480 లలో వరుసగా, నిర్మాణ పనుల కొరకు జమ చేయబడినవి.

(ఎ). ఆర్థిక అంశాలు (ఫైనాన్షియల్ పాటర్న్)

నిర్మాణపు ఖర్చు లో 25% కమిటీ భరించుట

నిర్మాణపు ఖర్చు లో 25% ఎన్.ఎ.బి.ఆర్.డి భరించుట

నిర్మాణపు ఖర్చు లో 50% బ్యాంకు లోను

(బి) విడుదలైన సొమ్ము వివరములు

| తేదీ | మొత్తము<br>రూ. |
|---|---|
| **24-06-2003** | **5,00,000/-** |
| **01-07-2003** | **5,00,000/-** |
| **29-08-2003** | **3,00,000/-** |
| **26-08-2003** | **3,50,000/-** |
| **07-10-2003** | **3,85,000/-** |
| **13-11-2003** | **1,50,000/-** |
| **05-08-2004** | **3,15,000/-** |
| | 25,00,000/- |

(సి) బ్యాంకు షరతులు.

1. రుణము మొత్తము 10 అర్ధ సంవత్సరములలో, ఒక్కొక్క అర్ధ సంవత్సరము రూ.1,50,000/-లు చొప్పున, సంవత్సరమునకు 9.25% సామాన్య వడ్డీతో కలిపి తీర్చవలెను.

2. అప్పు తీర్చవలసిన మొదటి వాయిదా, లోనుకు సంబంధించిన చివరి వాయిదా చెల్లించిన వెంటనే లేదా, నిర్మాణము పూర్తి అయిన వెంటనే, ఏది ముందయితే, ఆపాటి నుంచి మొదలవుతుంది.

(డి) లోటుపాట్లు

మొదటి వాయిదా రుణము తే 24-06-2003 దీ న విడుదల చేయబడి నిధులకు సర్దుబాటు చేయబడినందున, బ్యాంకు షరతుల ప్రకారము, 31-03-2004 తో ముగిసే 2వ అర్ధ సంవత్సరపు చెల్లింపు వివరములు క్రింద చూపబడినవి. ఇది క్రమ విరుద్ధమేకాక, బ్యాంకు షరతులను ఉల్లంఘించడం అవుతుంది. అందువలన, వడ్డీరూపంలో చెల్లించిన అధిక మొత్తాన్ని దానికి బాధ్యులైన వ్యక్తి లేదా వ్యక్తులనుండి వసూలు చేయుటకై తగు చర్య నిమిత్తం సంబంధిత అధికారుల దృష్టికి తీసుకొని రాబడినది

| వోచరు నెం. తేది | వివరములు | మొత్తము రూ. |
|---|---|---|
| **502 / 03-2004** | **అసలు సొమ్ముపై (మొదటి వాయిదా)** | **1,50,00/-** |
| **503 / 03-2004** | **వడ్డీపై** | **86,846/-** |

(ఆడిట్ నివేదికలోని పేరా నెం.13)

21.15.వ్యవసాయ మార్కెట్ కమిటీ-గుడివాడ- కృష్ణా జిల్లా.

రుణము- రుణము మొత్తాన్ని వసూలు చేయక పోవడం- వ్యవసాయ మార్కెట్ కమిటీ, మైలవరం కు ఇవ్వబడినది - తద్వారా నష్ట పోయిన సొమ్ము- తక్షణ చర్య నిమిత్తం- రూ.1.12 కోట్లు.

ప్రభుత్వ ఉత్తర్వుల నం. 113 / వ్యవసాయ & సహకార / (మార్కెటింగ్ - II) తే. 17.05.2003 ప్రకారము రూ. 1,00,00,000/- లు అవసరము ఉన్న రైతులకొరకై, రైతుబంధు పథకం క్రింది రుణాల మంజూరుకై (12 నెలల సమకిస్తీలలో, 12% సామాన్య వడ్డీతో వసూలు చేయునట్లు) వ్యవసాయ మార్కెట్ కమిటీ, మైలవరం కు కేటాయించింది. వోచరు నం. 89/24.05.2003 ప్రకారం అట్టి మొత్తాన్ని డిమాండు డ్రాఫ్టు (నం. 004226 / 42.05.2003) ద్వారా వ్యవసాయ మార్కెట్ కమిటీ, మైలవరం కు పంపించుట జరిగింది. డ్రాఫ్టు ముట్టినట్లుగా వ్యవసాయ మార్కెట్ కమిటీ, మైలవరం కార్యదర్శి గారు తే. 24.05.2003 న ధృవీకరించారు.

ఇందునిమిత్తం, సదరు రికార్డులు తనిఖీ చేయగా అట్టి రుణాలను అసలు కాని వడ్డీ కాని ఒక నయాపైసా కూడా వసూలుచేయలేదు. కాని మొదటి కిస్తీ రూ. 8,33,333/- లు అసలు మరియు వడ్డీ రూపేణా వసూలు అయినట్లుగా తే. 03.06.2004 లో చూపించారు ఇందు విషయంగా తీసుకున్న చర్యలు కూడా ఆడిట్‌కు తెలుపలేదు. దీనివలన వసూళ్ళలో కమిటీ అశ్రద్ధ అవగతమవుతుంది. ఇది చాలా అక్రమము. కావున ఈవిషయమై సత్వర చర్యలు తీసుకోవాలి.

(ఆడిట్ నివేదికలోని పేరా నెం.11)

21.16 వ్యవసాయ మార్కెట్ కమిటీ - మైలవరం - కృష్ణాజిల్లా

సామాన్య ఆర్థిక విశ్లేషణ

ఆడిట్ క్రమంలో, కమిటీ తన తాహతుకు మించి, సాధారణంగా తమ రాబడి/ఖర్చు పరిగణించకుండా, ఎక్కువ మొత్తంలో అప్పులు తీసుకోవడం గమనించబడింది. వివరములు క్రింద ఉదహరించబడ్డాయి:

| సంవత్సరము | అప్పు ఏ సంస్థ నుండి తీసుకున్నది | అప్పు మొత్తం (లక్షలలో) |
|---|---|---|
| 2002-03 | వ్యవసాయ మార్కెట్ కమిటీ, తిరువూరు | 50.00 |
| | స్టేట్ బ్యాంక్ ఆఫ్ యిండియా, పుల్లేరు | 5.00 |
| 2003-04 | వ్యవసాయ మార్కెట్ కమిటీ, గుడివాడ | 100.00 |
| | స్టేట్ బ్యాంక్ ఆఫ్ యిండియా, పుల్లేరు | 25.00 |

పైనుదహరించిన పొరుగు వ్యవసాయ మార్కెట్ కమిటీల వద్దనుండి తీసుకున్న మొత్తమును ఒక సంవత్సరములో 12 సమ నెలసరి వాయిదాల్లపై వరుసగా 12.5% మరియు 12% సంవత్సర వడ్డీతో కలిపి చెల్లించాలి. భారతీయ స్టేట్ బ్యాంకు వద్ద తీసుకున్న మొత్తము 9.5% సంవత్సర వడ్డీతో కలిపి 10 అర్ధసంవత్సర వాయిదాలలో తిరిగి చెల్లించాలి.

రికార్డులను చూడగా, తిరువూరు మరియు గుడివాడ వ్యవసాయ మార్కెట్ కమిటీల నుండి తీసుకున్న అప్పుల రీపేమెంట్ కాలము చెల్లిపోయినట్లు తెలుస్తుంది. వ్యవసాయ మార్కెట్ కమిటీ తిరువూరు నుండి తీసుకున్న అప్పులో ఒక నెలసరి కిస్తీ మాత్రమే చెల్లించినట్లు తెలుస్తూంది. వ్యవసాయ మార్కెట్ కమిటీ, గుడివాడకు ఒక నెలసరి కిస్తీ కూడా చెల్లించలేదు. ఇలా నెలసరి కిస్తీలు చెక్కించకపోవడం వ్యవసాయ మార్కెట్ కమిటీపై ఆర్థిక ఒత్తిడిని పెంచుతుంది.

(ఆడిట్ నివేదికలోని పేరా నెం.17)

21.17 వ్యవసాయ మార్కెట్ కమిటీ - విజయవాడ - కృష్ణాజిల్లా

మార్కెట్ రుసుము - వ్యాపారులనుండి వచ్చు నెలసరి అద్దెలు - పద్దు వ్రాయకపోవుట - సత్వర చర్య నిమిత్తం - రూ. 26,227/-లు

ఆడిట్ క్రమంలో, క్రింద ఉదహరించిన వ్యాపారులనుండి వచ్చు నెలసరి అద్దెలు పద్దు వ్రాయకపోవడం వలన రూ. 26,227/-లు వ్యవసాయ మార్కెట్ కమిటీకి ఆర్థిక నష్టాన్ని తెచ్చింది. కావున సత్వర చర్యలు తీసుకుని, ఇట్టి నష్టానికి కారకులైన వారి నుండి మొత్తాన్ని వసూలుచేసి సంబంధిత నిధులకు జమచేయాలి.

| క్రమ సంఖ్య | వ్యాపారి పేరు | నెలసరి అద్దె ఎంతకాలం వరకు వసూలైనది | బాకీ మొత్తం |
|---|---|---|---|
| 1 | మాధవి కమర్షియల్ కార్పొరేషన్, మార్వాడి దేవాలయ వీధి, విజయవాడ | 12/2003 | నిల్ రిటర్న్స్ |
| 2 | శ్రీ దుర్గా కమర్షియల్ కార్పొరేషన్, విజయవాడ | 12/2003 | 8,448/- |
| 3 | ప్రకాష్ దాల్ & జెనరల్ మర్చంట్, విజయవాడ | 11/2003 | నిల్ రిటర్న్స్ |
| 4 | మహాలక్ష్మి దాల్ & జెనరల్ మర్చంట్, గులాబ్‌చంద్ వీధి, విజయవాడ | 02/2004 | 6,728/- |
| 5 | వెంకటేశ్వర దాల్ & జెనరల్ మర్చంట్, మెయిన్ బజార్ | 11/2003 | నిల్ రిటర్న్స్ |

| | | | |
|---|---|---|---|
| 6 | పద్మాలయ దాల్ & జెనరల్ మర్చంట్ | 11/2003 | నిల్ రిటర్న్ |
| 7 | గుడ్విల్ ట్రేడర్స్, బ్రాహ్మణ వీధి | 12/2003 | 4,843/- |
| 8 | జి. సత్యనారాయణ రావు, సుభాన్ ఆలి వీధి, విజయవాడ | 01/2004 | 4,689/- |
| 9 | రామ దుర్గ దాల్ & జెనరల్ మర్చంట్, విజయవాడ | 12/2003 | 1,519/- |
| | | మొత్తము: | 22,227/- |

(ఆడిట్ నివేదికలోని పేరా నెం.8)

21.18 <u>వ్యవసాయ మార్కెట్ కమిటీ - నల్లగొండ జిల్లా</u>

<u>వాహన నిర్వహణ ఖర్చుల చెల్లింపు - అక్రమఖర్చు - రూ. 12,000/-లు</u>

వోచరు నం. 5, బిల్లు నం. 33/5 ప్రకారం మార్కెట్ కమిటీ సహాయ సంచాలకుల వాహన నిర్వాహణకై రూ. 12,000/-లు ఖర్చు చేయబడినది.

మార్కెట్ కమిటీ సహాయ సంచాలకుల వాహన నిర్వాహణ ఖర్చుకై సంబంధిత అధికారిక పత్రాలను ఆడిట్ కు చూపలేదు.

(ఆడిట్ నివేదికలోని పేరా నెం.14)

21.19 <u>వ్యవసాయ మార్కెట్ కమిటీ - తాండూరు - రంగారెడ్డి జిల్లా</u>

<u>అవాంఛిత శకలాలు మొదలగు వాటిని తొలగించుటకై రోడ్డు గాంగ్ ఉద్యోగుల సేవలు వినియోగించుకోకుండా ఖర్చు - ఆక్షేపిత మొత్తం - రూ. 1,61,345/-లు</u>

రూ.1,61,345/-లు ట్రాక్టరు అద్దె మరియు కూలీల వేతనాల కొరకై, వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలోని ఘనవ్యర్థాన్ని తొలగించడం కోసం ఖర్చు చేశారు. ఈ ఖర్చు క్రింది కారణాల వలన ఆక్షేపించబడింది.

ఈపని కాంట్రాక్టర్లను నియోగించడం వలన చాలా ఎక్కువ మొత్తం ఖర్చయింది. ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ చట్టం 1965 సెక్షన్ 56 ప్రకారం ఇట్టి పనుల నియంత్రణ, పర్యవేక్షణ మరియు అంచనాల బాధ్యత మున్సిపల్ కమీషనరు వారి ఉద్యోగులది. రోడ్డు గాంగ్ మన్ ఉద్యోగుల సేవలు మొరం పోయడం మరియు ఘనవ్యర్థాన్ని తొలగించడానికి వినియోగించుకున్నట్లైతే ఈఖర్చు నియంత్రించబడేది.

పైగా ఈ పని ప్రభుత్వ ఉత్తర్వుల నం.120 ఎం.ఎ తే. 27.02.1990 ప్రకారం టెండర్లు పిలవకుండా కొటేషన్లు పిలిచి కాంట్రాక్టర్లకు ఒప్పజెప్పారు. ప్రభుత్వ ఉత్తర్వుల నం.686 ఎం.ఎ తే. 30.02.1968 రూల్ 12 హెచ్ ప్రకారం ఘనవ్యర్థాన్ని తొలగించడానికి వేలం వేయాలి. ఈ ఉత్తర్వులు కూడా గమనించలేదు. ఎగ్జిక్యూటివ్ అధికారులు ప్రభుత్వ ఉత్తర్వులను ఖాతరు చేయకుండా హెచ్చు మొత్తాన్ని ఖర్చు చేశారు.

కావున సదరు మొత్తము రూ. 1,61,345/-లు ఖర్చు అనుమతించలేము, ఇది ఆక్షేపితము.

| క్రమ సంఖ్య | వోచరు నం. తేది. | మొత్తము రూ. | మొరం వేసిన స్థలము | ఎవరికి చెల్లించినది | ఎన్ని సార్లు | తేది |
|---|---|---|---|---|---|---|
| 1 | 430 / 26-08-2003 | 2,950/- | శాంతినగర్ రోడ్డు ప్రక్కన | - | 5 | 10-08-2002 |
| 2 | 759 / 23-12- | 930/- | వార్డు నం. 14 | ఎం. కృష్ణ | | 12-11- |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| | 2003 | | | | | 2003 |
| 3 | 760 / 23-12-2003 | 980/- | వార్డు నం. 6 | ఎం. కృష్ణ | 3 @ 300/- పరుచు టకు 80/- | 04-11-2003 |
| 4 | 523 / 23-09-2003 | 5,000/- | ఐ.డి.ఎస్.ఎం.టి. సైట్లు లెవలింగ్ చేయడం | జి. గోపాల్ రెడ్డి | | 20-06-2003 |
| 5 | 587 / 15-10-2003 | 1,800/- | ప్రభుత్వ ఆసుపత్రి వద్ద | బొప్పి సురేష్ | 6 | 15-07-2003 |
| 6 | 690 / 21-11-2003 | 5,000/- | భవాని దేవాలయం వద్ద | హరిహర గౌడ్ | 10 @ 400/- | 26-09-2003 |
| 7 | 691 / 21-11-2003 | 3,300/- | భవాని దేవాలయం వద్ద | హరిహర గౌడ్ | 7 | |
| 8 | 761 / 23-12-2003 | 980/- | వార్డు నం. 14 | ఎం. కృష్ణ | 3 | 12-11-2003 |
| 9 | 762 / 23-12-2003 | 980/- | ఈ-సేవ వద్ద | ఎం. కృష్ణ | 3 | 04-11-2003 |
| 10 | 854 / 22-01-2004 | 900/- | మైసమ్మ దేవాలయం వద్ద | - | 2 | 21-01-2004 |
| 11 | 855 / 22-01-2004 | 900/- | - | - | - | 21-09-2004 |
| 12 | 881 / 29-01-2004 | 5,000/- | బోనమ్మ దేవాలయం వద్ద | హరిహర గౌడ్ | 10 | 27-01-2004 |
| 13 | 882 / | 5,000/- | అంబేద్కర్ / అంబా | హరిహర గౌడ్ | - | 27-11- |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| | 29-01-2004 | | భవాని దేవాలయం వద్ద | | | 2003 |
| 14 | 883 / 29-01-2004 | 5,000/- | వార్డు నం 15 లో రాళ్ళు మరియు బురద తీయుట | హరిహర గౌడ్ | - | 28-08-2004 |
| 15 | 689 / 21-11-2003 | 4,800/- | ఎం.ఎల్.ఎ యింటి వద్ద | హరిహర గౌడ్ | 30 | - |
| 16 | 130 / 21-05-2003 | 20,000/- | డబ్రీస్ తీసివేయు చోట | హరిహర గౌడ్ | - | మార్చి 2003 |
| 17 | 329 / 28-01-2003 | 97,825/- | | - | - | 04/03 నుండి 06/03 |
| | **మొత్తము:** | **1,61,345/-** | | | | |

(ఆడిట్ నివేదికలోని పేరా నెం.13)

21.20 <u>వ్యవసాయ మార్కెట్ కమిటీ - రాజాం - శ్రీకాకుళం జిల్లా</u>

<u>వ్యక్తిగత సెక్యూరిటీ డిపాజిటు తక్కువగా జమచేయడం - సత్వర చర్యల ఆవశ్యకత - రూ. 3,050/-లు</u>

వ్యవసాయ మార్కెట్ కమిటీ, రాజాం, శ్రీకాకుళం జిల్లా యొక్క సెక్యూరిటీ డిపాజిటు రిజిష్టరు తనిఖీ చేయగా క్రింద వివరింపబడ్డ సెక్యూరిటీ డిపాజిటు జమచేసినట్లు తెలియవచ్చింది.

1969 వ్యవసాయ మార్కెట్ కమిటీ రూల్ 30 ప్రకారం ఉద్యోగుల నుండి భద్రతా రుసుము వసూలుచేసి, మార్కెట్ కమిటీ ఖాతాలో జమచేసి ఆడిట్ కు నివేదించాలి.

| **క్రమ సంఖ్య** | **ఉద్యోగి పేరు మరియు హోదా** | **వసూలుచేయవలసిన సెక్యూరిటీ డిపాజిటు రూ.** | **వసూలుచేసిన డిపాజిటు రూ.** | **తక్కువ వసూలు చేసినది రూ.** |
|---|---|---|---|---|
| 1 | జి.లక్ష్మణ రావు, గ్రేడు.1 సెక్రెటరి | 2,000/- | - | 2,000/- |
| 2 | కె. యోగేశ్వర పట్నాయక్, ఎ.ఎస్. | 750/- | - | 750/- |
| 3 | జి.వి.ఎల్. కుమారి, జె.ఎ. | 300/- | - | 300/- |
| | | | **మొత్తము** | **3,050/-** |

(ఆడిట్ నివేదికలోని పేరా నెం.20)

హైదరాబాదు,
తేది. 18-01-2008

సంచాలకులు,
రాష్ట్ర ఆడిట్ శాఖ,
ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు.

# పార్టు-బి

# విభాగము - III

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
రాష్ట్ర ఆడిటు శాఖ

# 2003-2004 సంవత్సరపు జిల్లా గ్రంథాలయ సంస్థల ఖాతాల పై ఏకీకృత ఆడిటు మరియు సమీక్షా నివేదిక

సంచాలకులు, రాష్ట్ర ఆడిటు శాఖ,
ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు

## విషయ సూచిక
## పార్టు ఎ


| వరుస సంఖ్య | విషయం | పేజీ సంఖ్య |
|---|---|---|
| I. | ప్రవేశిక | ii |
| II. | సింహావలోకనము | iii |
| 1. | ఉపోద్ఘాతము | 1 |
| 2. | ఆడిటు పరిస్థితి | 2 |

కేటగిరీ వారీగా కొన్ని ఎంపిక చేసిన ఆడిటు ఆభ్యంతరములు 4-14


## విషయ సూచిక
## బి - విభాగము

## 2003 - 04 సంవత్సరానికి గ్రంధాలయ సంస్థల పట్టికల వివరణ


| పట్టిక సంఖ్య | విషయము | పుట సంఖ్య |
|---|---|---|
| 1. | ఆడిట్ల స్థితిని తెలిసే ఏకీకృత పట్టిక | 15 |
| | 1. 2003-2004 సంవత్సరానికి జిల్లా వారీగా గ్రంధాలయ సంస్థల ఆడిటు స్థితిని తెలిపే పట్టిక | 16 |
| 2. | 2003-2004 సంవత్సరానికి గ్రంధాలయ సంస్థల రాబడులు మరియు వ్యయాలను తెలిపే ఏకీకృత పట్టిక | 17 |
| | 1 రాబడులు మరియు వ్యయాలను తెలిపే ఏకీకృత పట్టిక (జిల్లా వారీగా) | 18 |
| | 2. రాబడులు మరియు వ్యయాలను చూపే ఏకీకృత పట్టిక(రాబడులకు సంబంధించిన పద్దు వారీగా) | 19 |
| | 3. రాబడులు మరియు వ్యయాలను చూపే ఏకీకృత పట్టిక(వ్యయానికి సంబంధించిన పద్దు వారీగా) | 20 |
| 3. | 2003-2004 సంవత్సరములో జిల్లా గ్రంధాలయ సంస్థలకు మంజూరు కాబడిన ప్రభుత్వ గ్రాంట్లు, వాని వినియోగపు వివరములు | 21 |
| | 1. వేతన గ్రాంటు కు సంబంధించిన రాబడులు మరియు వ్యయాలు | 22 |
| | 2. పింఛను గ్రాంటు కు సంబంధించిన రాబడులు మరియు వ్యయాలు | 23 |
| | 3. కంటింజెంటు గ్రాంటు కు సంబంధించిన రాబడులు మరియు వ్యయాలు | 24 |
| | 4. యితర గ్రాంటు కు సంబంధించిన రాబడులు మరియు వ్యయాలు | 25 |
| 4. | 2003-2004 సంవత్సరంలో జిల్లా గ్రంధాలయ సంస్థలపై లేవనెత్తిన ఆడిటు అభ్యంతరాలు | 26 |

| | | |
|---|---|---|
| 5. | 2003-2004 సంవత్సరానికి జిల్లా గ్రంధాలయ సంస్థల విషయంలో ఆడిటు అభ్యంతరాల సంఖ్యను (వర్గాల వారీగా), అందుకు సంబంధించిన మొత్తములను తెలియ చేసే పట్టిక. | 27 |
| | 5(1) అకౌంటు అంకెలలో తేడాలు | 28 |
| | 5(2). గ్రాంట్లు/ నిధులు అధిక వినియోగించడం | 29 |
| | 5(3) గ్రాంట్లు / నిధుల మళ్లింపు | 30 |
| | 5(4) గడువు తేదీకి ముందు నిధులు/గ్రాంటులను వినియోగించక పోవడం | 31 |
| | 5(5) నిధులు/గ్రాంటులను సక్రమంగా వినియోగించక పోవడం | 32 |
| | 5(6). బకాయిలు వసూలు చేయకపోవడం | 33 |
| | 5(7). అడ్వాన్సుల సర్దుబాటు పెండింగు | 34 |
| | 5(8). నియమ ఉల్లంఘన | 35 |
| | 5(9) వోచర్లు, జీతభత్యముల నుండి కంటింజెంట్ బిల్లుల నుండి తగ్గించిన మొత్తాన్ని సదరు ఖాతాలకు జమ చేయక పోవడం | 36 |
| | 5(9)(1) తగ్గింపులు జమ చేయక పోవడం/ మినహాయించిన అమ్మకపు పన్ను జమ చేయక పోవడం/ కొంత మేరకే జమ చేయడం | 37 |
| | 5(9)(2) తగ్గింపులు జమ చేయక పోవడం/ మినహాయించిన సీనరేజి ఫీజు జమ చేయక పోవడం/ కొంత మేరకే జమ చేయడం | 38 |
| | 5(9)(3) ఆదాయపు పన్ను మినహాయింపక పోవడం | 39 |
| | 5(9)(4) జి.ఐ.ఎస్. మినహాయింపక పోవడం | 40 |
| | 5(9)(5). యితర తగ్గింపులు అనగా, మ్యారేజి అడ్వాన్సు, గృహ నిర్మాణ అడ్వాన్సు, మొదలైనవి, మినహాయింపక పోవడం | 41 |
| | 5(10). రికార్డులు చూపించకపోవడం | 42 |
| | 5(11). దుర్వినియోగము | 43 |
| | 5(12). అధిక చెల్లింపులు | 44 |
| | 5(13). వృధా వ్యయం | 45 |
| | 5(14). వినియోగ ధృవపత్రముల పెండింగు | 46 |
| | 5(15). ఇతరములు | 47 |
| 6. | 31.3.2005 తేది నాటికి మిగిలిన ఆడిటు అభ్యంతరాలను తెలిపే పట్టిక | 48 |


## ప్రవేశిక

ఆంధ్రప్రదేశ్ శాసన సభచే ఆమోదించబడిన రాష్ట్ర ఆడిటు చట్టం 1989 ద్వారా రాష్ట్ర ఆడిటు శాఖ డైరెక్టరు (గతంలో లోకల్‌ఫండ్ ఆడిటు డైరెక్టరుగా పిలువబడిరి) కు పట్టణ స్థానిక సంస్థలయిన జిల్లా గ్రంధాలయ సంస్థల ఆడిటు నిర్వహించుటకు అధికారము యివ్వబడినది. గతంలో ప్రభుత్వ ఉత్తర్వుల ద్వారా సదరు ఆడిటు నిర్వహించడమైనది.

§·«µÛë ™º˜¿ ª·ù ™Ê§Æ ¶Û§¶¿ ¡É œÆ¨»¡¹þ¶ ¬µ§¬µá¨ ±Î¬µ¿Û ™º˜¿þ¶¿

œ¶†¶¿¡µ§º §ºá ¶ ¬µ§Ô¶œ¶ð§¶Ô¶¿¿¨Í þº§¶íÔº·³·à§¶¿.

ఆడిటు సమయంలో గమనించిన వివిధ ఆడిటు అభ్యంతరముల నివేదిక సంస్థల వారీగా సంబంధిత కార్యనిర్వాహక అధికారులకు జారీచేయడం జరుగుతుంది . వారు ఆడిటు నివేదికలో సూచించిన తప్పులను సవరించి, జనరల్ బాడి ఆమోదం పొందిన సమాధానములను ఆడిటుకు చూపవలసి ఉంటుంది.

2004-05 సంవత్సరములో రాష్ట్ర ఆడిటు శాఖ డైరెక్టరు 23 జిల్లా గ్రంథాలయ సంస్థల ఆడిటును ఈ దిగువ తెలియ చేసిన విధంగా నిర్వహించడం అయినది.

ఆడిటు చేసిన మొత్తము

| | | |
|---|---|---|
| రాబడులు | : | రూ. 46.75 కోట్లు |
| వ్యయాలు | : | రూ. 40.74 కోట్లు |

రాష్ట్ర ఆడిటు చట్టం 1989 లోని సెక్షను 11 ప్రకారం , రాష్ట్ర ఆడిటు శాఖ డైరెక్టరు స్థానిక సంస్థల ఏకీకృత ఆడిటు మరియు సమీక్షా నివేదికను ప్రభుత్వమునకు సమర్పించవలెను. సదరు నివేదిక రాష్ట్ర శాసన సభకు సమర్పించబడును.

చట్టంలో సూచించిన విధంగా రాష్ట్ర ఆడిటు శాఖ డైరెక్టరు, 2003-04 సంవత్సరమునకు సంబంధించిన జిల్లా గ్రంథాలయ సంస్థల ఖాతాల ప్రస్తుత మరియు బకాయిల ఆడిటును 2004-05 సంవత్సరములో నిర్వహించి సమర్పించడమైనది.

సింహావలోకనము

# సింహావలోకనము

**<u>సింహావలోకనము</u>**

రాష్ట్ర ఆడిట్ శాఖ డైరెక్టరు ఆతరువాత వచ్చే ఆర్థిక సంవత్సరంలో జిల్లా గ్రంధాలయ సంస్థల అకౌంట్లకు సంబంధించి పోస్టు ఆడిట్ (చెల్లింపు అనంతర ఆడిట్) ను నిర్వహిస్తారు. సంబంధింత ఆడిట్ నివేదికలలో సంస్థ వారీగా దృష్టికి వచ్చిన వివిధ లోపాలను ప్రస్తావించడమయినది.

జిల్లా ఆడిట్ అధికారి అధిపతిగా జిల్లా ఆడిట్ కార్యాలయల ద్వారా రాష్ట్ర ఆడిట్ శాఖ డైరెక్టరు ఈ జిల్లా గ్రంధాలయ సంస్థల ఆడిట్‌ను నిర్వహిస్తారు. జిల్లా ఆడిట్ కార్యాలయాన్ని సర్కిల్ కార్యాలయం అని అంటారు. జిల్లా ఆడిట్ అధికారి పరిపాలనాపరంగాను, ఆడిట్ పరంగాను ఉభయ విధులలోను జిల్లా అధిపతిగా ఉంటారు జిల్లాలోని జిల్లా పరిషత్తు మండల పరిషత్తులు, గ్రామ పంచాయతీలు, మునిసిపాలిటీలు మున్నగు వాటి ఆడిట్‌ను నిర్వర్తించే నిమిత్తం జిల్లా ఆడిట్ అధికారికి ప్రత్యేక ఆడిట్ కార్యాలయాలు వుంటాయి. ఈ కార్యాలయాలకు అసిస్టెంటు ఆడిట్ అధికారి అధిపతిగా ఉంటారు. ఆయన పరిధిలోని సంస్థల సంఖ్యను బట్టి ఆయనకు సహాయంగా 4 నుండి 5 గురు సీనియరు ఆడిటర్లు ఉంటారు. అసిస్టెంటు ఆడిట్ అధికారుల కార్యాలయాన్ని యూనిట్ కార్యాలయం అంటారు. ప్రాంతీయ

డిప్యూటి డైరెక్టరు అధిపతిగా ఆరు జోన్ల లో ఒక్కొక్కదానికి ఒక్కొక్కటి వంతున రాష్ట్రంలో ఆరు ప్రాంతీయ కార్యాలయాలు వున్నాయి.

నివేదికలో సంవత్సరంలో, సిటీ గ్రంధాలయ సంస్థతో పాటుగా 23 జిల్లా గ్రంధాలయ సంస్థల వర్తమాన ఆడిట్లను చేయగలిగారు.

**ఆడిట్ చేసిన మొత్తములు**

2003- 2004 వ సంవత్సరంలో రూ. 46.75 కోట్లు ఆదాయము రూ. 40.74 కోట్లు వ్యయమునకు సంబంధించి ఆడిటు నిర్వహించడమైనది.

**<u>ఆడిటు అభ్యంతరములు</u>**

పలు ఆడిటు అభ్యంతరములను క్రింద వివరించిన 16 కేటగిరీలుగా విభజించడమైనది.

1. అకౌంటు అంకెలలో తేడాలు
2. కేటాయించిన నిధుల కంటె అధికంగ వినియోగించడం
3. నిధుల మళ్ళింపు/గ్రాంటుల మళ్ళింపు
4. రద్దుకాదగు తేదికి పూర్వం గ్రాంట్లను వినియోగించకపోవడం
5. నిధులను/గ్రాంటులను సక్రమంగా వినియోగించకపోవడం
6. బకాయిలను వసూలు చేయకపోవడం
7. అడ్వాన్సుల పెండింగు సర్దుబాటు
8. నియమావళిని అతిక్రమించడం
9. వోచర్లు, జీతభత్యములనుండి కంటింజెంటు బిల్లుల నుంచి తగ్గించిన మొత్తాన్ని సదరు ఖాతాలకు జమ చేయకపోవడం
10. రికార్డులను సమర్పించకపోవడం
11. నిధుల దుర్వినియోగం
12. అధికంగ చెల్లింపులు
13. వృధా ఖర్చులు
14. వినియోగ ధృవీకరణ పత్రముల పెండింగు
15. సర్ఛార్జి సర్టిఫికేట్ల వసూళ్ళ పెండింగు
16. ఇతరములు

నివేదిక సంవత్సరంలో రూ. 20.57 కోట్ల మొత్తానికి సంబంధించి మొత్తం 334 అభ్యంతరాలను ప్రస్తావించడమయింది. నివేదిక సంవత్సరంలో కేటగిరివారిగా, సంస్థవారీగా ప్రస్తావించిన ఆడిటు అభ్యంతరాల సంఖ్యను నివేదికకు అనుసంధించిన 5 నుండి 5(15) వరకు గల పట్టికల లో చూపించడమయినది.

సంబంధిత రికార్డులు / పత్రాల ఆధారంగా యింతకు క్రితం ప్రస్తావించిన లోపాలకు సమాధానాలు అందిన మీదట, సమాధానాలు సంతృప్తిగా ఉన్న సందర్భాలలో ఆడిటు అభ్యంతరాలను పరిష్కరించడమయినది. ఆడిటు అభ్యంతరాలను పరిష్కరించడం కోసం హాజరు కావడానికి అసిస్టెంటు ఆడిటు అధికారి, జిల్లా ఆడిటు అధికారి, ప్రాంతీయ డిప్యూటీ డైరెక్టరులకు అధికార మివ్వడమయినది.

ఆడిటు ముగిసేనాటికి యింకా పరిష్కారం కావలసిన అనేక ఆడిటు అభ్యంతరాలు ఆడిటు నివేదికలో వుంటాయి.

2003-2004 సంవత్సరంలో (2004 - 05 లో నిర్వహించినవి) ఆడిటు ముగిసేనాటికి, రూ. 75.23 కోట్ల మొత్తానికి సంబంధించి సమాధానములు యివ్వవలసిన ఆడిటు అభ్యంతరాలు యింకా 1520 పెండింగులో వున్నాయని గమనించడమైనది.

సంబంధిత ఆడిటులో చేర్చడానికి ఆడిటు పేరాలను ఎంపిక చేయడమయింది. జిల్లా గ్రంధాలయ సంస్థలలోని ఆర్థిక పరిపాలనా స్వరుపాన్ని సమీక్ష నివేదిక తెలియ జేస్తుంది. వివరాల నిమిత్తం సంస్థ వారీ ఆడిటు నివేదికలను పరిశీలించవలసినది.

# పార్టు-ఎ

## పార్టు - ఎ

## 2003-04 సంవత్సరాలకు జిల్లా గ్రంధాలయ సంస్థల అకౌంట్లపై క్రోడీకరించిన ఆడిటు మరియు సమీక్షా నివేదిక

### ఉపోద్ఘాతము

1.1 రాష్ట్ర ఆడిటు శాఖ, రాష్ట్ర ఆడిటు సంచాలకుల నేతృత్వంలో జిల్లా గ్రంధాలయ సంస్థల అకౌంట్లను 1989 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆడిటు చట్టం, దానిక్రింద జారీచేసిన నియమావళి క్రింద పొందుపరుచబడిన అధికారంతో ఆడిటు చేస్తుంది.

1.2 ప్రతి జిల్లాలోను రాష్ట్ర ఆడిటు శాఖ కార్యాలయములు జిల్లా ఆడిటు అధికారి నేతృత్వం క్రింద పనిచేస్తాయి.

1.3 రాష్ట్ర ఆడిటు శాఖ స్థానిక సంస్థల అకౌంట్లను తనిఖీచేసి, అభ్యంతరాలను పొందుపరచిన నివేదికను జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శికి, అభ్యంతరాలు సవరించుటకై తగు చర్య నిమిత్తము సమర్పించబడును.

1.4 1989, రాష్ట్ర ఆడిటు చట్టం క్రింద, డైరెక్టరు, శాసనానికి విరుద్ధంగా చేసిన ప్రతి ఖర్చు అంశాన్ని అనుమతించకుండా ఉండే అధికారాన్ని, అట్టి వ్యయాన్ని చేసిన వ్యక్తి పై లేదా చేయడానికి అధికారం యిచ్చిన వ్యక్తి పై సదరు మొత్తాన్ని సర్‌చార్జ్ చేసే అధికారాన్ని కలిగి ఉంటారు. అట్టి వ్యక్తి నిర్లక్ష్యం లేదా దుర్వర్తన వల్ల ఏదేని లోటు, నష్టం లేదా లాభదాయకత లేని పైకానికి సంబంధించి బాధ్యులైన ఎవరేని వ్యక్తి పై, ఏదేని మొత్తానికి లెక్క చూపదగ ఉండి, అట్టి మొత్తాన్ని ఆ వ్యక్తి లెక్కలోకి తీసుకోకుండా ఉన్నందుకు సదరు వ్యక్తి పై డైరెక్టరు చార్జి చేయవచ్చును. అట్టి ప్రతి సందర్భంలోను, సదరు వ్యక్తి నుండి రావలసిన మొత్తాన్ని ఆయన ధృవీకరించాలి.

## ఆడిటు పరిధి

2.1 జిల్లా గ్రంధాలయ సంస్థలకు సంబంధించిన క్రింది అంశాలను రాష్ట్ర ఆడిటు శాఖ తన పోస్టు ఆడిట్‌లో పరిశీలించి, ప్రభుత్వ సమగ్ర పాలనలో ముఖ్యపాత్రను పోషిస్తోంది.

జిల్లా గ్రంధాలయ సంస్థలద్వారా వసూలు చేయబడిన "గ్రంధాలయ రుసుము" కు సంబంధించిన అన్ని వివరములు, దానికి సంబంధించిన పద్దు పుస్తకమునందు సక్రమముగా నమోదు చేయుట, ట్రెజరీ లేదా బ్యాంకు నందుగల నిధులను తరచుగా తనిఖీ చేయడంపై తగినంత శ్రద్ధ చూపుతున్నారా,

ఖర్చు చేసిన మొత్తానికి సంబంధించి ఆ అంశంక్రింద జిల్లా గ్రంధాలయ సంస్థకు బడ్జటునందు కేటాయింపు ఉన్నదా లేదా, మరియు ఆ ఖర్చు చేయుటకుగాను సంబంధిత అధికారి నుండి ప్రభుత్వ ఉత్తర్వులు/ఆదేశాల మేరకు సమగ్ర అనుమతి ఉన్నదీ లేనిదీ,

ఆంధ్రప్రదేశ్ గ్రంధాలయ సంస్థల చట్టం 1960 మరియు దానికి అనుబంధమైన నిబంధనలకనుగుణంగా నిధులను దానికి సంబంధించిన కార్యక్రమముల కొరకై ఖర్చు చేయడం గురించి.

ఖర్చు చేసిన విధానం ప్రభుత్వ నిర్దేశాలకు అనుగుణముగ ఉన్నదీ/ చెల్లింపులను సరియగు పద్దు క్రింద విభజించి సంబంధిత జిల్లా గ్రంధాలయ సంస్థల పద్దు పుస్తకములందు నమోదు చేసి సక్రమంగ చెల్లిస్తున్నదీ

ఖర్చు చేసిన సొమ్ముకు సంబంధించిన వోచర్లు భద్రపరచడం.

పలు విధాలుగ జిల్లా గ్రంధాలయ సంస్థలకు సమకూరే గ్రాంటులను సక్రమంగ నమోదు చేసికొని, వాటిని సంబంధిత కార్య కలాపాలకై వినియోగించడం.

2.2 రాష్ట్ర ఆడిటు శాఖ ఖర్చు చేసిన మొత్తాన్ని ఔచిత్య పరంగ ఆడిటు నిర్వర్తిస్తుంది.

2.3. ప్రస్తుత నివేదికకు సంబంధించిన సంవత్సరములో జవహర్ గ్రామీణ సమృద్ధి యోజన ప్రణాళికకు సంబంధించిన అకౌంట్లను రాష్ట్ర ఆడిటు శాఖ ఆదిటు చేయడమైనది.

ప్రస్తుత సంవత్సరములో స్థానిక అధికారులు అందుకొన్న గ్రాంట్లు

3.1 రాష్ట్ర ప్రభుత్వము నుండి మరియు కేంద్ర ప్రభుత్వము నుండి జీతభత్యములు, పింఛనులు, పుస్తకములు, ఫర్నిచరు, చిన్న చిన్న ఖర్చులు, మొదలైన వాటి నిమిత్తం నిధులు మంజూరు అవుతాయి.

3.2 2003-04 కు సంబంధించి జిల్లా గ్రంధాలయ సంస్థ ఆదాయ వ్యయములందు ప్రభుత్వము విడుదల చేసిన గ్రాంటులు కూడ కలిసి వుంటాయి. జిల్లా గ్రంధాలయ సంస్థలకు పలు విధాలుగ అందిన గ్రాంటుల వివరాలు పట్టిక నెం:3 నందు వివరించబడినది.

## ప్రస్తుత ఆడిటు స్థితి

4.1 ఈ సంవత్సరములో అన్ని జిల్లా గ్రంధాలయ సంస్థలు మరియు సిటి గ్రంధాలయ సంస్థల ఆడిటు 2003-04 సంవత్సరము వరకు పూర్తిచేయబడినది.

4.2. రాష్ట్ర ఆడిటు శాఖ రూ.4675.83 లక్షల ఆదాయము మరియు రూ.4074.44 లక్షల వ్యయమునకు సంబంధించి ఆడిటు నిర్వహించినది. జిల్లా గ్రంధాలయ సంస్థ వారీగ వాటికి సంబంధించిన ఆదాయ వ్యయములు పట్టిక నెం: 2(1) నుండి 2(3) వరకు పొందుపరచబడినవి.

## ఆడిటు ఆక్షేపణలు

5.1 రాష్ట్ర ఆడిటు చట్టం 1989 లో నిర్దేశించిన విధానాల ప్రకారం 2003-04 సంవత్సరమునకు సంబంధించి జిల్లా గ్రంధాలయ సంస్థల ఆడిటు నిర్వహించి గుర్తించిన పలు లోపాలను ఆ గ్రంధాలయ సంస్థకు సంబంధించిన నివేదికలో పొందుపరచి తగు చర్య నిమిత్తమై జిల్లా గ్రంధాలయ సంస్థ సెక్రెటరీ కు పంపబడినవి.

5.2. ప్రస్తుత సంవత్సరపు ఆడిటు నందు రూ.2057.24 లక్షల మొత్తంతో ప్రమేయం గల 334 ఆడిటు అభ్యంతరాలను కనుగొనడం జరిగినది.

5.3. జిల్లా గ్రంధాలయ సంస్థ వారీగా కనుగొన్న ఆడిటు ఆక్షేపణలు వానితో ప్రమేయం వున్న సొమ్ము వివరాలు క్రోడీకరించిన ఏకీకృత పట్టికను పట్టిక నెం: 5 గా జతపరచబడినది.

5.3. <u>**కేటగిరీ వారీ గా ఆడిటు అభ్యంతరములు:**</u>

**¡µ¨¿  ™º˜¿ Õ¤¶êÏœ¶§¶¥¶õ¿¨þ¶¿  ºëÏ†¶ ©º©¶§ºÏú»þ¶ 16**
**È˜  º§½¨¿  · ©º¤¶ü»Ïú¶™¶¥Êõþ¶†º.**

అకౌంటు అంకెలలో తేడాలు

కేటాయించిన నిధుల కంటె అధికంగ వినియోగించడం

నిధుల మళ్ళింపు/గ్రాంటుల మళ్ళింపు

కేటాయించిన నిధులను వినియోగించకపోవడం

నిధులను/గ్రాంటులను సక్రమంగా వినియోగించకపోవడం

బకాయిలను వసూలు చేయకపోవడం

అడ్వాన్సుల పెండింగు సర్దుబాటు

నియమావళిని ఆధిక్రమించడం

వోచర్లు, జీతభత్యములనుండి కంటింజెంటు బిల్లుల నుంచి తగ్గించిన మొత్తాన్ని సదరు ఖాతాల క్రింద జమ చేయకపోవడం

రికార్డులను సమర్పించకపోవడం

నిధుల దుర్వినియోగం

అధికంగ చెల్లింపులు

వృధా ఖర్చులు

వినియోగ ధృవీకరణ పత్రముల పెండింగు

సర్ఛార్జ్ చేసిన మొత్తాల పెండింగు

ఇతరములు

5.5 ఆడిటు నివేదికలలో అభ్యంతర పరచిన పలు అంశాలను క్రోడీకరించి కేటగిరీ వారీగా ఆడిటు అభ్యంతరములను పటికలు నెం: 5 నుండి 5(15) వరకు ఈ నివేదికకు జత పర్చబదినవి.

5.6. ఆడిటు ముగించేనాటికి పలు అభ్యంతరాలు పరిష్కరింపబడక నిలిచి వున్నాయి. ఆ విధంగా నిలిచిపోయిన అభ్యంతరాల వివరాలు పట్టిక నెం: 6 గా జత చేయడమైనది.

5.6 ఈ ఏడాదికి సంబంధించి కొన్ని ఎంపిక చేసిన ఆడిటు అభ్యంతరములు దిగున పేర్కొనడమైనది.

## 1. అకౌంటు అంకెలలో తేడా

6.1 ఆడిటు చేసినపుడు ఆకౌంటు అంకెలలో తేడాలను గుర్తించడం జరిగినది. ఉదా: ఒక ప్రత్యేక అకౌంటు కు సంబంధించి ప్రారంభ నిల్వ, ఆ ప్రత్యేక అకౌంటు కు సంబంధించిన గత సంవత్సరపు ముగింపు నిల్వతో సరిపోవకపోవడం, నగదు పుస్తకములోని గత సంవత్సరపు ముగింపు నిల్వను ప్రస్తుత సంవత్సరపు ప్రారంభపు నిల్వగా చూపకపోవడం, ట్రెజరీ నిల్వలు నగదు పుస్తకపు నిల్వలతో సరిపోవకపోవడం, సరిపోల్చినపుడు దీనికి కారణాలు గుర్తింపలేకపోవడం, మొదలైనవి.

ట్రెజరీ నిల్వలకు, నగదు పుస్తకము నిల్వలకు మధ్య వ్యత్యాసాలను సరిపోల్చుకొని తగినంత కాలవ్యవధులలో అకౌంట్లు తనిఖీ చేసుకొని సరిగా వున్నదీ లేనిదీ గమనించకపోవడం కూడ ఆడిటు లో ద్యోతకమైనది.

పైన గమనించిన విషయములు సంబంధిత నివేదికలందు ఆక్షేపించ బడినవి.

6.2. అకౌంట్ల లోని అంకెలలో తేడాలకు సంబంధించి 3 ఆడిటు పేరాలను రూ.9.06 లక్షలు మొత్తాన్ని సరిపోల్చకపోవడం ఏకీకృత పట్టిక నెం: 5(1) గా జతపర్చబడినది.

అట్టి కొన్నింటిని క్రింద వివరించడమైనది.

6.3. <u>జిల్లా గ్రంథాలయ సంస్థ- విశాఖపట్టణం జిల్లా:</u>

<u>నగదు పుస్తకము ముగింపు నిల్వ, ట్రెజరీ పాసు పుస్తకము ముగింపు నిల్వ లలో వ్యత్యాసము సరిపోల్చవలసిన ఆవశ్యకత:</u>

ఈ క్రింద వివరించిన విధంగా 31-03-2004 నాటికి జిల్లా గ్రంథాలయ సంస్థ, విశాఖపట్టణం జిల్లా నందలి నగదు పుస్తకము ముగింపు నిల్వ ట్రెజరీ పాసు పుస్తకము ముగింపు నిల్వ తో సరిపోవుట లేదు.

| నగదు పుస్తకము ముగింపు నిల్వ | ట్రెజరీ పాసు పుస్తకము ముగింపు నిల్వ | వ్యత్యాసము |
|---|---|---|
| రూ.1,29,31,942-72 | రూ.1,44,37,063-25 | రూ.15,05,120-53 |

పై వ్యత్యాసము సరిచూడవలసినది.
(ఆడిటు నివేదిక పేరా నెం: 3)

## 2. కేటాయించిన గ్రాంట్ల కంటె అధికంగ వినియోగించడం

7.1. ఆడిటు అనుక్రమంలో కొన్ని జిల్లా గ్రంధాలయ సంస్థలు కేటాయించిన దానిని మించి గ్రాంటు ఖర్చు చేయడం ఆడిటు దృష్టికి రాబడినది. ఈ విధంగా అధికంగా ఖర్చు చేసిన సొమ్ము మరొక గ్రాంటుకు సంబంధించి వినియోగించకుండా వదలివేసిన మొత్తాన్నుంచి తీసి ఖర్చు చేయడానికి దారితీస్తుంది. ఈ విధమైన ఆర్థిక పరమైన క్రమశిక్షణారాహిత్యాన్ని తక్షణం ఆపడానికై తగు చర్యలు తీసుకోవడం ఎంతైనా అవసరం. వీలైనంతవరకు కేటాయించిన గ్రాంటు కంటె అధికంగా వినియోగించిన మొత్తాన్ని దానికి కారణాలు వివరిస్తూ గ్రాంటు విడుదల చేయు అధికారికి సమర్పించి అధికంగా వినియోగించిన మొత్తాన్ని తిరిగి విడుదల చేయించుకోవడం తప్పనిసరి.

7.2. పై తెల్పిన విధంగా కేటాయించిన గ్రాంటు కంటె అధికంగా వినియోగించిన గ్రాంటుల వివరాలు పట్టిక నెం: 5(2) లో క్రోడీకరించి నివేదికతో జతపరచడమైనది. దీన్నుంచి సంబంధిత నివేదికలలోని 28 పేరాలలో వివరించిన విధంగా కేటాయించిన గ్రాంటు కంటె రూ.713.07 లక్షల మొత్తాన్ని అధికంగా వ్యయం చేసినట్లుగా గమనించగలము.

7.3. సంబంధిత జిల్లా గ్రంధాలయ సంస్థ ఆడిటు నివేదికలలో ఆక్షేపించిన పై తెల్పిన కొన్ని అభ్యంతరాలను క్రింద వివరించడమైనది.

7.4. **<u>జిల్లా గ్రంధాలయ సంస్థ- విశాఖపట్టణం జిల్లా:</u>**

<u>గ్రాంట్లు- నెలవారీ అడ్వాన్సు వేతన గ్రాంటు - అధిక వ్యయం చేయడం - తిరిగి పొందవలసిన ఆవశ్యకత:</u>
సిబ్బంది నెలవారీ జీతభత్యముల కొరకై గ్రంధాలయ సంస్థ డైరెక్టరు, హైదరాబాదు వారు మంజూరు చేసిన అడ్వాన్సు జీతభత్యాల గ్రాంటు రూ.51,00,000/- కాగా ఈ ఏడాదిలో సదరు సిబ్బంది జీతభత్యాల కొరకై రూ.85,08, 844/- వ్యయం చేయడం వలన రూ. 34,08, 844/- మంజూరు చేసిన గ్రాంటు కంటె అధికంగా వ్యయం అయినది. ఈ రూ. 34,08, 844/- ల అధిక వ్యయాన్ని తిరిగి పొందవలసినది.

| క్రమ సంఖ్య | పద్దు | విడుదలైన మొత్తము | వ్యయ పరచినది | అధికంగా వ్యయ పరచినది |
|---|---|---|---|---|
| 1 | అడ్వాన్సు / వేతన గ్రాంటు | రూ.51,00,000/- | రూ.85,08,844/- | రూ.34,08,844/- |

(ఆడిటు నివేదిక పేరా నెం: 6)

## <u>3. నిధుల /గ్రాంటుల మళ్ళింపు</u>

8.1. రాష్ట్ర ప్రభుత్వం/ కేంద్ర ప్రభుత్వం గ్రాంటుల రూపంలో లేదా రుసుము లో తగినంత వాటా రూపంలో లేదా రాష్ట్ర ప్రభుత్వం వసూలు చేసే పన్ను /రుసుము రూపంలో జిల్లా గ్రంధాలయ సంస్థలకు నిధులు సమకూరుస్తున్నాయి. ఈ సంస్థలు చేపట్టిన కొన్ని కార్యకలాపాల కారణంగా కొంత ఆదాయాన్ని సముపార్జిస్తాయి. అదనంగా స్థానిక సంస్థల ద్వారా వచ్చిన ఆదాయం జిల్లా గ్రంధాలయ సంస్థ ల

సాధారణ నిధులకు జమ చేసి వాటిని సంబంధిత చట్టం/నిర్దేశాలకనుగుణంగా కేటాయించిన ప్రయోజనాలకొర్కై వ్యయం చేయవలసి వుంది. కొన్ని ప్రయోజనాలకొర్కై ఉద్దేశించిన నిర్దిష్ట గ్రాంటును ఆ ప్రయోజనాల కొర్కై వ్యయం చేయవలసి వుంది.

8.2 ప్రభుత్వం / సెక్రెటరీ, జిల్లా గ్రంధాలయ సంస్థ నుండి నిర్దిష్టమైన అనుమతి లేకుండ కేటాయించిన ప్రయోజనాల కొరకు కాకుండా వేరొక ప్రయోజనాల్కై గ్రాంటును వినియోగించడానికి అనుమతింపబడదు, మరియు ఇది నిధుల మళ్ళింపుకు దారి తీస్తుంది. ఉద్దేశించిన గ్రాంటుల విషయంలో మంజూరు చేసిన గ్రాంటు మొత్తాన్ని ఉద్దేసించిన ప్రయోజనాల కొరకు మాత్రమే వినియోగించవలసి వుంటుంది. ఆ గ్రాంటు విడుదల చేసిన అధికారి అనుమతి లేకుండా నిధులు మళ్ళింపు చేయరాదు. కానీ, పై విధంగా ప్రభుత్వ ఆదేశాలున్నప్పటికి నిర్దిష్ట గ్రాంట్లు/నిధుల మళ్ళింపు ఆడిటు నందు గుర్తింపబడినది. కొన్ని సందర్భాలలో కొన్ని గ్రాంట్లు పద్దు నుంచి ఆ ఏడాదిలో గ్రాంటు మంజూరు కాక మునుపే నిధులను మళ్ళించి తద్వారా సొమ్ము ఖర్చు చేస్తారు. అటువంటి వాటిని "కేటాయించిన గ్రాంట్ల కంటె అధికంగా వినియోగించడం" అనే అంశం క్రింద ఆక్షేపించబడినవి. పై తెల్పిన సందర్భాలన్నీ పట్టిక నెం: 5(3) లో క్రోడీకరించి నివేదిక తో జత పర్చడమైనది.

## 4. కేటాయించిన నిధులను తగిన సమయంలో వినియోగించకపోవడం

9.1 కొన్ని నిర్దిష్టమైన ప్రణాళికలను అమలు పర్చడం కొరకు ప్రభుత్వం కొన్ని ప్రత్యేక గ్రాంటులను జిల్లా గ్రంధాలయ సంస్థ లకు విడుదల చేస్తుంది. ప్రత్యేక గ్రాంటులను సూచనల / పరిధుల మేరకు కేటాయించిన ప్రయోజనాల కొర్కై నిర్ణీత సమయములోపల వ్యయపర్చాలి. లేనిపక్షంలో గ్రాంటు విడుదల చేయు అధికారి నిర్దేశించిన సమయాన్ని పెంచకపోతే ఆ గ్రాంటు ప్రభుత్వానికి తిరిగి చేరిపోతుంది.

9.2 తగినంత సమయము అనుమతించినప్పటికి కొన్ని జిల్లా గ్రంధాలయ సంస్థలు విడుదలైన గ్రాంటులను నిర్ణీత సమయములోపల కేటాయించిన ప్రయోజనాల కొర్కై వినియోగించకపోవడం వల్ల అధిక మొత్తాన్ని వినియోగపడక మిగిలిపోవడం ఆడిటు లో గమనించబడినది. ఈ నిర్ణీత సమయాన్ని పెంచడానికి గ్రాంటు మంజూరు చేసిన అధికారికి విన్నపించడం జరుగుట లేదు. దీనివల్ల గ్రాంట్లు విడుదల చేసిన ప్రణాళికలు సమర్ధవంతంగా మరియు సంపూర్ణంగా అమలు జరగడము లేదు.కొన్ని చోట్ల వినియోగించకుండా మిగిలిపోయిన గ్రాంటులను తిరిగి గ్రాంటు మంజూరుచేయు అధికారికి జమ చేయడము లేదు.

9.3 స్థానిక సంస్థల నివేదికలలో ఆక్షేపించిన పైన పేర్కొన్న కొన్ని అభ్యంతరాలను క్రింద వివరించడమైనది.

9.4 <u>జిల్లా గ్రంధాలయ సంస్థ , కర్నూలు</u>

**·ëÏ˜¿- ¬µ§½í¬µ¿¨Î ©¶Àþ¶ä ü»¨¸ì ¶ëÏŸ·¨¦¶õ ¬µÏ¬µá „†Íê ¶¿¨ ¶¿ º¯¶› ,©¶í™·þº Ê ¥¶õÏüÁ§¶¿ Õ¦õþ¶ ·ëÏ˜¿- §¶Á.40,000/-- ©¶ê¦¶õ¡µ§¶Ö ¶±Í©¶™¶Ï- ¥ºõ º¨»±Í¦õþ¶ ·ëÏ˜¿ ¥Æõ¿œ¶à¥¶õ¿ §¶Á.40,000/-**

పబ్లిక్ లైబ్రరీస్ డైరెక్టరు, ఆంధ్ర ప్రదేశ్, హైదరాబాదు, వారి ఉత్తర్వులు నెం: 40-సి3/03 తేది 09-12-2003 ద్వారా సర్వీసులో ఉన్న జిల్లా గ్రంధాలయ సంస్థ ఉద్యోగులకు శిక్షణ నిమిత్తము విడుదల చేసిన రూ.40,000/- గ్రాంటు మొత్తము సంవత్సరము చివరివరకు వినియోగించకుండా వదలివేయబడినది. వ్యయపర్చకపోవడానికిగల కారణాలను ఆడిటు కు వివరించలేదు.
(ఆడిటు నివేదిక పేరా నెం: 7).

## 5. నిధులను/గ్రాంటులను సక్రమంగా వినియోగించకపోవడం

10.1 మంజూరు కాబడిన /విడుదలైన నిర్దిష్టమైన గ్రాంటులను కేటాయించిన ప్రయోజనాలకొర్కై గ్రాంటు మంజూరు చేయు అధికారి సూచనలు / పరిధులు/అవధుల మేరకు ఖర్చుచేయవలెను. కానీ, నిర్దిష్టమైన గ్రాంటులను సక్రమముగా వినియోగించకపోవడాన్ని ఆడిటు లో గమనించడం జరిగినది. ఆ విధంగా సక్రమముగా వినియోగించకపోవడాన్ని ఆడిటు నందు అభ్యంతరపరచి సంబంధిత స్థానిక సంస్థ ల ఆడిటు నివేదికలందు పొందుపరచడమైనది.

10.2. పై పేర్కొన్న రూ.4.57 లక్షల ప్రమేయం గల 2 సందర్భాలు ఆడిటు లో ఆభ్యంతరపరచడము జరిగినది.

10.3 అట్టి సందర్భాలు పట్టిక నెం: 5(5) లో పొందుపరచి నివేదిక తో జతపర్చడమైనది.

## 6. బకాయిలను వసూలు చేయకపోవడం.

11.1 జిల్లా గ్రంథాలయ సంస్థ రాబడికి ముఖ్యమైన మార్గము గ్రంథాలయ రుసుమ్. ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ లైబ్రరీస్ చట్టం 1961 లో సెక్షను 20 ప్రకారము మున్సిపాలిటీలు మరియు గ్రామ పంచాయితీలు గ్రంథాలయ రుసుము ను ఆస్తి/ఇంటి పన్ను లో భాగంగా వసూలుచేసి సంబంధిత జిల్లా గ్రంథాలయ సంస్థల గ్రంథాలయ రుసుము ఖాతాలో జమచేయవలసి వుంది. ప్రస్తుతము ప్రతి ఒక్క రూపాయి ఆస్తి/ఇంటి పన్ను లో 8 పైసలు గ్రంథాలయ రుసుము కి వర్తిస్తుంది.

11.2 ప్రతి సంవత్సరము జిల్లా లోని మున్సిపాలిటీలు, గ్రామ పంచాయితీ ల నుంచి తమకు రావలసిన గ్రంథాలయ రుసుము ను గణించి, ఆస్తి/ఇంటి పన్ను వసూలు చేసిన వెంటనే మున్సిపాలిటీలు, గ్రామ పంచాయితీలు గ్రంథాలయ రుసుమును సంబంధిత ఖాతాలో జమచేసేలా తగు చర్య తీసుకోవలసినది.

11.3 కానీ, చాలా గ్రంథాలయ సంస్థలు ఈ విషయంలో తగినంత శ్రద్ధ చూపడము లేదని ఆడిటు నందు గమనించబడినది. మున్సిపాలిటీలు/ గ్రామ పంచాయితీల రికార్డుల ప్రకారము జిల్లా గ్రంథాలయ సంస్థలకు గ్రంథాలయ రుసుము రూపములో రావలసిన సొమ్ము, వసూలు కాబడిన మొత్తము, ఇంకను వసూలు చేయవలసిన మొత్తమునకు సంబంధించిన పట్టికలు తయారు చేసి ప్రతి నెలా లేదా రెగ్యులర్ గా సంబంధిత మున్సిపాలిటీ/ గ్రామ పంచాయితీలు జమ చేస్తున్నదీ లేనిదీ పరిశీలిస్తూ, పర్యవేక్షిస్తూ తమకు రావలసిన గ్రంథాలయ రుసుము పూర్తిగా జమ కాబడేలా జిల్లా గ్రంథాలయ సంస్థలు ప్రయత్నించవలసిన ఆవశ్యకత ఎంతైనా వుంది.

11.4 జిల్లా గ్రంథాలయ సంస్థ తయారు చేసిన డి.సి.బి.పట్టికల ప్రకారము పెద్ద మొత్తాలలో మున్సిపాలిటీలు, గ్రామ పంచాయితీలు గ్రంథాలయ రుసుము క్రింద వసూలు చేసిన సొమ్ము పట్టిక నెం: 5(6) లో చూపిన విధంగా సదరు జిల్లా గ్రంథాలయ సంస్థ గ్రంథాలయ రుసుము పద్దుకు జమ చేయబడక పోవడము ఆడిటునందు గమనించడమైనది.

11.5 గ్రంథాలయ రుసుము పెద్ద మొత్తంలో వసూలు చేసి సంబంధిత జిల్లా గ్రంథాలయ సంస్థలకు జమ చేయని కొన్ని సందర్భాలు క్రింద ఉదహరించబడినవి.

11.6 <u>జిల్లా గ్రంథాలయ సంస్థ- పశ్చిమ గోదావరి జిల్లా</u>

<u>గ్రంథాలయ ఖర్చు- వసూళ్ళు సరిగా గమనించకపోవడము</u>

ఆంధ్ర ప్రదేశ్ గ్రంథాలయ సంస్థల నియమావళి నందలి 18 వ నిబంధన ప్రకారము, సెక్షను 20 క్రింద సబ్ సెక్షను (2) మరియు సవరించిన ప్రభుత్వ ఉత్తర్వులు నెం:391 విద్య తేది 28-10-1994 లో సూచించిన స్థానిక అధికారులనుంచి ఆస్థి పన్ను వసూలు చేసిన తేదీ నుంచి ఒక మాసము లోగా గ్రంథాలయ రుసుము వసూలు చేయవలసి వుంది.

కానీ, ప్రతి స్థానిక సంస్థ నుండి గ్రంథాలయ రుసుము రూపంలో ఎంత సొమ్ము వసూలు కావలసివున్నదీ జిల్లా గ్రంథాలయ సంస్థ నందు వివరాలు లభించడము లేదు.మరియు దీనికి సంబంధించిన డిమాండు రిజిష్టరు జిల్లా గ్రంథాలయ సంస్థలు సరిగా నడపుట లేదు. జిల్లా గ్రంథాలయ సంస్థ అధికారులు స్థానిక

సంస్థలు జమ చేసిన మొత్తాన్ని అనుమతిస్తున్నాయి కానీ ఆ స్థానిక సంస్థల నుంచి ఇంకా ఎంత మొత్తము ఆ ఏడాదిలో జమ చేయవలసి వున్నదీ తెలుసుకోవడము లేదు.

1984-85 నుండి బకాయి వున్న గ్రంధాలయ రుసుము వసూలు చేయడము కొరకు కార్యాలయ అధికారులను సంప్రదించి సమరర్ధవంతమైన చర్యలు తీసుకొనడము ద్వారా మరియు వసూలు కావలసిన సొమ్ము, వసూలయిన మొత్తము, ఇంకను బకాయి వున్న సొమ్ము వివరాలను నమోదుచేసి వాటిని సరిగా పర్యవేక్షింపడం ద్వారా సంస్థ ఆర్ధిక పరిస్థితి మెరుగు పడే అవకాశం వుంది.

పశ్చిమ గోదావరి జిల్లా లో మున్సిపాలిటీలు మరియు గ్రామ పంచాయితీల నుంచి క్రింద చూపబడినట్లుగా పెద్ద మొత్తాలలో గ్రంధాలయ రుసుము జమ కావలసి వుంది.

| క్రమ సంఖ్య | మున్సిపాలిటీ పేరు | 31-03-2004 నాటికి బకాయి ఉన్న గ్రంధాలయ రుసుము |
|---|---|---|
| 1 | ఏలూరు | Rs. 80,00,000/- |
| 2 | పాలకొల్లు | Rs. 39,59,000/- |
| 3 | తాడేపల్లిగూడెం | Rs. 21,45,000/- |
| 4 | నిడదవోలు | Rs. 14,78,000/- |
| 5 | నర్సాపురం | Rs. 23,87,000/- |
| 6 | భీమవరం | Rs. 71,65,000/- |
| 7 | కొ వ్వూరు | Rs. 30,00,000/- |
| 8 | గ్రామ పంచాయితీలు | Rs. 11,20,000/- |
| | మొత్తము | **Rs. 2,92,54,000/-** |

(ఆడిటు నివేదిక నందలి పేరా నెం: 5)

11.7 **<u>జిల్లా గ్రంధాలయ సంస్థ- నల్గొండ జిల్లా</u>**

**<u>జిల్లా గ్రంధాలయ సంస్థలు నడపడము- ప్రోత్సాహకరముగా లేకపోవడము</u>**

వార్తా పత్రికలు, మాస పత్రికలు, పలు అంశాలకు సంబంధించిన పుస్తకాలు, సాహిత్యము నకు సంబంధించిన పుస్తకాలు, మొదలైనవి కొని వాటి ద్వారా ప్రజలలో విఙానాన్ని, రోజువారీ సంఘటనలపై అవగాహన కలిగించడము, జిల్లా గ్రంధాలయ సంస్థల ముఖ్య ఉద్దేశ్యము. పై పుస్తకాలను సెక్షను 18(2) క్రింద స్థానిక అధికారుల నుంచి వసూలు చేసిన గ్రంధాలయ రుసుము నుండి కొనుగోలు చేస్తారు. ఈ గ్రంధాలయ రుసుము ఆస్థి పన్నులో 8% వసూలు చేయవలసి వుంది.

స్థానిక సంస్థల నుంచి బకాయి వున్న గ్రంధాలయ రుసుము వసూలు చేయుటకు ఏ విధమైన చర్యలు తీసికోని కారణంగా గత 5 సంవత్సరాలుగ కొత్త పుస్తకములు కొనుగోలు చేయలేదు. కొత్త పుస్తకములు గత 5 సంవత్సరములుగా కొనుగోలు చేయకపోవడం వల్ల, గ్రంధాలయ ముఖ్య ఉద్దేశ్యము వీగిపోయినది. జనాభా సంఖ్య పెరుగుతున్నప్పటికి గ్రంధాలయాల లో సభ్యత్వ సంఖ్య తగ్గిపోవడం అనేది ఆ గ్రంధాలయం యొక్క ప్రగతి ఎంతగా తగ్గుముఖం పట్టినదీ తెలియజేస్తుంది. ఆంతేకాకుండా గ్రంధాలయ సభ్యుల సంఖ్య తగ్గిపోవడము వల్ల గ్రంధాలయ నిధులు కూడా అభివృద్ధి చెందవు.

కనుక గ్రంధాలయ రుసుము వసూలు చేయడము గురించి, గ్రంధాలయ సభ్యులను పెంపు చేసే విషయములోను గ్రంధాలయ అధికారులు తగు తక్షణ చర్యలు చేపట్టి తద్వారా పలు అంశాలకు సంబంధించిన పుస్తకములను కొనుగోలు చేసి పుస్తక భాండాగారమును పెంపొందించుకొనవలెను.
(ఆడిటు నివేదిక నందలి పేరా నెం: 6).

## 7. అడ్వాన్సుల పెండింగు సర్దుబాటు

12.1 ఫైనాన్షియల్ కోడ్ లోని ఆర్టికల్ 99 ప్రకారము నిర్దిష్ట ప్రయోజనాలకై తీసుకొన్న తాత్కాలిక అడ్వాన్సులను సాధ్యమైనంత త్వరగా పూర్తి బిల్లులు, వోచర్లు, ప్రొడ్యూస్ చేసి అడ్వాన్సులను సర్దుబాటు చేయవలసియున్నప్పటికీ కొన్ని అడ్వాన్సులు చాలా కాలం వరకు సర్దుబాటు చేయకుండా పెండింగు ఉండటం ఆడిటు లో గమనించబడినది. ఈ విషయాన్ని సంబంధిత ఆడిటు నివేదికలందు ఆక్షేపించడము జరిగినది. కార్య నిర్వహణ అధికారులు, డ్రాయింగు అధికారులు అడ్వాన్సులను సర్దుబాటుచేయడములో విఫలమైన విషయాన్ని నివేదికలో ప్రస్తావించబడినది.

12.2 డ్రాయింగు అధికారులు తగు చర్యలు తీసుకొనని కారణంగా కొన్ని అడ్వాన్సులు బకాయిపడిపోవడం ఆడిటు నందు గమనించబడినది.

12.3 పై పేర్కొన్న అంశాలు పట్టిక నెం: 5(7) లో నమోదుచేసి నివేదికతో జత చేయడమైనది.

12.4 అట్టి కొన్ని అభ్యంతరాలను క్రింద ఉదహరించబడినవి.

**సంస్థలకు ఇచ్చిన అడ్వాన్సులు-పెండింగు సర్దుబాటు**

ఆడిటు నందు గ్రహించిన క్రింద వివరించిన సంస్థలకు చెల్లించిన అడ్వాన్సులు ఇంకను సర్దుబాటు కాలేదు.

| క్రమ సంఖ్య | గ్రంధాలయ సంస్థ పేరు, జిల్లా | ఎవరికి చెల్లించినది | చెల్లించిన మొత్తము | ఆడిటు నివేదిక లోని పేరా నెం: |
|---|---|---|---|---|
| 1 | సిటీ గ్రంధాలయ సంసం, హైదరాబాదు | గౌరవనీయ విద్యాశాఖా మంత్రి | 2,00,000/- | 8 |
| 2 | సిటీ గ్రంధాలయ సంసం, హైదరాబాదు | గ్రంధాలయ సంచాలకులు | 5,17,000/- | 8 |

## 8. నియమావళిని అతిక్రమించడం

13.1 నిర్లక్ష్యంవలన గానీ లేదా తెలియకపోవడం వలన గానీ కొన్ని జిల్లా గ్రంధాలయ సంస్థలు వాటి నిధుల నుంచి ధనాన్ని వెచ్చించేసమయంలో ప్రభుత్వ నియమాలు/ నిర్దేశాలు పాటించక నియమాలు అతిక్రమించడాన్ని ఆడిటు లో గ్రహించబడినది. కొన్ని సందర్భాలలో జిల్లా గ్రంధాలయ నిధులు కేటాయించిన/అనుమతించిన వాటికి కాకుండా వేరే ప్రయోజనాల కొరకు వ్యయపర్చడము జరిగినది. చాలా కొన్ని సందర్భాలలో ప్రభుత్వ ఉత్తర్వులు తప్పుగా అర్ధం చేసుకొనడము జరిగినది. ఆ విధంగా నియమావళిని అధిక్రమించి చేసిన వ్యయాన్ని సంబంధిత ఆడిటు నివేదికలందు అభ్యంతర పరచబడినది. నివేదికతో జత చేసిన పట్టిక నెం: 5(8) లో చూపిన విధంగా రూ.226.63 లక్షలతో ప్రమేయం ఉన్న 54 అభ్యంతరాలను సంబంధిత ఆడిటు నివేదికలందు ఆక్షేపించడమైనది.

## 9. వోచర్లు, జీతభత్యములనుండి కంటింజెంటు బిల్లుల నుంచి తగ్గించిన మొత్తాన్ని సదరు ఖాతాల క్రింద జమ చేయకపోవడం

14.1. వర్కు బిల్లులు, వేతన బిల్లులు మొదలైన వాటి నుండి చేసిన తగ్గింపులు సంబంధిత ప్రభుత్వ ఖాతాలకు పూర్తిగా జమ చేయక పోవడం లేదా కొంత మేరకు జమ చేయడం ఆడిటులో గమనించబడినది. కొన్ని తగ్గింపులు సదరు ప్రభుత్వ ఖాటాలకు నిర్ణీత సమయంలో జమ చేయని పక్షంలో అపరాధరుసుముతో పాటు క్రమశిక్షణా చర్య తీసుకోగల నియమాలు ఉన్నప్పటికీ పై పేర్కొన్న తగ్గింపులు సంబంధిత ప్రభుత్వ ఖాతాలకు జమ చేయడము లేదు.

14.2 సాధారణంగా వర్కు బిల్లులు / వేతన బిల్లుల నుండి తగ్గించిన మొత్తాలు క్రింద వివరించిన ప్రభుత్వ ఖాతాలకు జమ చేయవలసి ఉంటుంది.

<u>వర్క్‌బిల్లులు:</u>

1. ఆదాయ పన్ను
2. అమ్మకపు పన్ను
3. సీనరేజి ఫీజు

<u>వేతన బిల్లులు</u>

1. ఆదాయ పన్ను
2. వృత్తి పన్ను
3. ఎ.పి.జి.ఎల్.ఐ. నెలసరి ప్రీమియం/రుణం తగ్గింపులు
4. ప్రావిడెంటు ఫండు (ప్రభుత్వ ఉద్యోగులు)
5. జి.ఐ.ఎస్. ప్రీమియము

14.3. పైపేర్కొన్న రూ.7.02 లక్షలతో ప్రమేయం ఉన్న 11 ఆడిటు అభ్యంతరాలను పట్టిక నెం: 5(9) గా నివేదికతో జత పరచబడినది.

## 10. రికార్డులను సమర్పించకపోవడం

15.1 కొన్ని మొత్తాలు డ్రా చేసి పలు ప్రయోజనాల నిమిత్తము ఖర్చు చేయడం, సంబంధిత వోచర్లను ఆడిటుకు ప్రదర్శించక పోవడం, అదే విధంగా నిర్మణాల నిమిత్తం కొంత మొత్తాన్ని డ్రా చేసి ఖర్చు చేయడం, దానికి సంబంధించిన అంచనాలు, మెజరుమెంటు పుస్తకములు ఆడిటుకు సమర్పించకపోవడం, మొదలైనవి ఆడిటు నందు గమనించబడినవి. అటువంటి కొన్ని కేసులు క్రింద ఉదహరించబడినవి.

15.2. <u>కట్టడాల నిర్మాణం- సంబంధిత మెజరుమెంటు పుస్తకములు, అంచనాలు సమర్పించకపోవడం</u>
క్రింది వోచర్లలో రూ.33,03,000/- మొత్తాన్ని డ్రా చేసి నిర్మాణ కార్యకలాపాలక్రై వెచ్చించినట్లుగా నమోదు చేయబడినది. కానీ, దానికి సంబంధించిన అంచనాలు, మెజరుమెంటు పుస్తకములు, అగ్రిమెంటు వివరాలు మొదలైనవి ఆడిటుకు సమర్పించలేదు. అట్టి కొన్ని కేసులు క్రింద వివరించడమైనది.

| క్రమ సంఖ్య | గ్రంధాలయ సంస్థ పేరు | నిమగ్నమైన మొత్తము రూ. | ఆడిటు నివేదిక లోని పేరా నెం: |
|---|---|---|---|
| 1 | కాకినాడ | 1,20,000/- | 11 (7) |
| 2 | కాకినాడ | 3,00,000/- | 11 (4) |

| | | | |
|---|---|---|---|
| 3 | కరీం నగర్ | 24,33,000/- | 7 (iii) |
| 4 | కరీం నగర్ | 4,50,000/- | 7 (iv) |
| | మొత్తము | **33,03,000/-** | |

## 11. నిధుల దుర్వినియోగము

16.1. సొమ్మును దుర్వినియోగము చేసిన ఉదంతాలను ఆడిటు నివేదికలందు ఆక్షేపించబడినవి.

16.2. ఆడిటులో అభ్యంతర పరచిన నిధుల దుర్వినియోగమునకు సంబంధించి క్రోడీకరించిన పట్టిక నెం: 5(11) నివేదికతో జత పరచబడినది.

16.3. అటువంటి కొన్ని కేసులు క్రింద ఉదహరించబడినవి.

12 అధికంగ చెల్లింపులు

17.1 ºëÏ†¶ ©º©¶§ºÏú»þ¶ ·§¶›¸¨ ©¶¨þ¶ ¡µ¨¿ ¬µÏ†¶§·è¨¨Î

ÕŸº ¶ ¥ÆÕ¿œ·à¨þ¶¿ úÆ¨»ìÏú¶™¶¥¶õ¿ ü§º ºþ¶†º.

(ఎ) సరిగా గణించక పోవడం

(బి) బిల్లులలోని కూడికలలోని పొరపాట్లు.

(సి) అనుమతింపరాని క్లైములను అనుమతించడము

(డి) ప్రభుత్వ ఆదేశాలకు సంబంధించిన అవగాహన లేకపోవడము

17.2. ఆడిటు లో అభ్యంతర పరచిన అధికంగా చెల్లింపులకు సంబంధించి రూ.1.17 లక్షల ప్రమేయంతో గల 22 ఆడిటు ఆక్షేపణలను క్రోడీకరించి పట్టిక నెం: 5(12) గా నివేదికతో జత పరచడమైనది.

17.3 అటువంటి కొన్ని కేసులు క్రింద ఉదహరించబడినవి.

జిల్లా గ్రంధాలయ సంస్థ, కృష్ణా జిల్లా

©¶ê©¶³·á¡µþ¶- Õ†¶þ¶¡µÀ ©º†·ê§¶ñœ¶¨¿ ±ËÏ†ºþ¶Ï†¶¿ ¶¿

·þ¶¿ 1999 ©Èœ¶þ¶ ¬µ©¶§¶› ¬ÇÑ®¶ò ¨Î Õ†¶þ¶¡µÀ

,Ï ºë¥ÆõÏ˜ì ¥¶õÏüÁ§¶¿- Õ ¶ë¥¶õ¥¶õ¿- œ¶ ºÓÏ¡µ©¶¨¬¹þ¶

³Ë¥¶õ¿é §¶Á.31,849/-

1999 వేతన సవరణ స్కేళ్ళ లో అదనపు విద్యార్హతలు కలిగిన వారికి అదనపు ఇంక్రిమెంట్లు, కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స చేయించుకొన్నందువల్ల ప్రోత్సాహక ఇంక్రిమెంట్లు ఇవ్వడానికి వేతన నిర్ణయ సంఘము సిఫారసు చేయలేదు. కానీ, కృష్ణా జిల్లా గ్రంధాలయ సంస్థ ఉద్యోగుల సేవా పుస్తకములను పరిశీలించిన మీదట క్రింద వివరించిన ఉద్యోగులకు 1999 వేతన సవరణ స్కేళ్ళ లో అదనపు విద్యార్హతలు కలిగిన వారికి అదనపు ఇంక్రిమెంట్లు, కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స చేయించుకొన్నందువల్ల ప్రోత్సాహక ఇంక్రిమెంట్లు, ప్రభుత్వ మెమోనెం: 35784/481/ఎ2/పిఎల్-1/2001 ఆర్థిక మరియు ప్రణాళిక శాఖ తేదీ 07-11-2001 లోని ఆదేశాలకు విరుద్ధంగా మంజూరు చేసినారు. కనుక వారికి చెల్లించిన రూ.31,849/- మొత్తాన్ని సదరు ఉద్యోగుల నుంచి వసూలు చేసి గ్రంధాలయ నిధులకు జమ చేయవలసినది.

| క్ర. సం | ఉద్యోగి పేరు | ,Ï‖ ºë¥Æõï¨ì ©º©¶§¶¥¶õ¿ | చెల్లింపు సమయము | ,Ï‖ ºë¥Æõï¨ì ©º¨¿©¶ | చెల్లింపు మొత్తము |
|---|---|---|---|---|---|
| 1 | శ్రీ బి వెంకట కృష్ణారావు, లైబ్రేరియన్ గ్రేడ్-3, నాగాయలంక | ఎక్కువ విద్యార్హత ఇంక్రిమెంటు | 01-10-1998 నుండి 31-03-2004 | 100/- X 66 నెలలు | 6,600/- |
| 2 | శ్రీ టి నారాయణ రావు, లైబ్రేరియన్, కాజ | డిటో | 12-04-1999 నుండి 31-03-2004 | 150/- X 59 నెలలు 19 రోజులు | 8,945/- |
| 3 | శ్రీమతి టి పద్మావతి, లైబ్రేరియన్ గ్రేడ్-3 | " | 11-02-1999 నుండి 31-03-2004 | 100/- X 61 నెలలు 18 రోజులు | 6,164/- |
| 4 | శ్రీ కె మధుసూదన రావు, లైబ్రేరియన్ గ్రేడ్-3 | " | 01-04-2003 నుండి 31-03-2004 | 120/- X 12 నెలలు | 1,440/- |
| 5 | శ్రీ కె వి వి ఎన్ బసవేశ్వర రావు, ఆర్ ఏ, అర్ధమూరు | కుటుంబ నియంత్రణ ఇంక్రిమెంటు | 01-09-2000 నుండి 31-03-2004 | 60/- X 43 నెలలు | 2,580/- |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 6 | శ్రీ ఏ రామచంద్రుడు, ఆర్ ఏ, జడ్ జి ఎస్ | " | 01-04-2000 నుండి 31-03-2004 | 60/- X 48 నెలలు | 2,880/- |
| 7 | శ్రీ షేక్ ఖాలీషా, అటెండర్ | " | 01-09-1999 నుండి 31-03-2004 | 60/- X 54 నెలలు | 3,240/- |
| | | | | **మొత్తము:** | **31,849/-** |

(ఆడిటు నివేదిక నందలి పేరా నెం: 9,10,11,12,13,14, మరియు 15).

17.4. జిల్లా గ్రంధాలయ సంస్థ, తూర్పు గోదావరి జిల్లా

©¶ê©¶³·á¡µþ¶ - ,†˜» Õ†ÆâÕ¨©Æþ¶¿ð ÕŸº¶Ï ·

úÆ¨»ìÏ¡µÀ- Õ ¶ë¥¶õ¥¶õ¿- §·£˜Û©¶¨¬¹þ¶ ³Ë¥¶õ¿é

§¶Á.4346/-

అల్కాట్ గార్డెన్స్ బ్రాంచి గ్రంధాలయము, రాజమండ్రి లో పని చేస్తున్న శ్రీ పి. సూర్యనారాయణ, అటెండరు ను ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ లైబ్రరీస్ డైరెక్టరు, హైదరాబాదు వారి ఉ.నెం:250-ఎ3/02 తేదీ 23-10-2002 ద్వారా అనపర్తి బ్రాంచి గ్రంధాలయమునకు డెప్యుటేషనుపై పంపినారు. సదరు వ్యక్తి అనపర్తి బ్రాంచి గ్రంధాలయములో జనవరి 2003 లో విధులకు హాజరు ఆయినారు. డైరెక్టరు గారి ఉత్తర్వులందు కార్యాలయ స్థానము అనపర్తి అనీ, వీరికి ఏ విధమయిన డిప్యుటేషను అలవెన్సు చెల్లింపబడదనీ స్పష్టంగా ఉంది.

కానీ, పై ఉద్యోగి వేతన బిల్లు పరిశీలించగా మూలవేతనంలో అనపర్తికి సంబంధించిన 10 శాతానికి బదులు రాజమండ్రి కి సంబంధించిన 20 శాతము ఇంటి అద్దె అలవెన్సు కింద చెల్లింపబడినది. వీరు రాజమండ్రిలో కాకుండా అనపర్తిలో పనిచేస్తున్నందువల్ల, వీరు పనిచేయు స్థానమును బట్టి అనగా అనపర్తిలో వర్తించే మూలవేతనంపై 10 శాతము మాత్రమే వీరు డ్రా చేయడానికి అర్హులు. ఈ విధంగా జనవరి 2003 నుంచి అక్టోబరు 2003 వరకు వీరికి అధికంగా చెల్లించిన రూ.4346/- మొత్తాన్ని సదరు ఉద్యోగి నుంచి వసూలు చేసి జిల్లా గ్రంధాలయ సంస్థ నిధులకు జమ చేసి ఆడిటుకు తెలియపరచవలసినది.

(ఆడిటు నివేదిక నందలి పేరా నెం: 12(2)).

## 13. వృధా ఖర్చులు

18.1. ఆంధ్రప్రదేశ్ ఫైనాన్సియల్ కోడ్ లోని 3 వ పరిచ్ఛేదం తో పాటు స్థానిక సంస్థల నిధులకు ఖర్చు చేయడం పై ప్రభుత్వం వివిధ ఆదేశాలను జారీ చేసినప్పటికి ఆడిటులో ఈ క్రింది విధంగా గుర్తించమయింది. పబ్లికు నిధుల నుండి ఏదైన ఖర్చు చేసేటపుడు లేదా చేయటానికి అదేశాలిచ్చేటపుడు ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ఆర్థిక జీత భత్యా సూత్రాలను ఉల్లంఘించ కుండా చూడాలి. స్వంత పైకాన్ని ఖర్చు చేయడంలొ పాటించే సాధారణ కుశలతనే తన నియంత్రణలో గల ప్రభుత్వ నిధులను ఖర్చు చేయటంలో ప్రతి ప్రభుత్వ ఉద్యోగి పాటించాలి. అయితే, స్థానిక సంస్థల నిధులను కొన్ని సమయాలలో సదరు సూత్రాలను పాటించకుండ వినియోగించడం వల్ల, వృధా వ్యయం జరుగుతున్నది.

## 14. వినియోగ ధృవీకరణ పత్రముల పెండింగు

19.1. ఆంధ్రప్రదేశ్ ఫైనాన్షియల్ కోడ్ వాల్యూం-1 లోని ఆర్టికల్ 211-ఎ లోని ఆదేశాల ప్రకారము నిర్దేశించిన నమూనాలో ఆడిటు ఆధికారిచే ధృవీకరించిన వినియోగ ధృవీకరణ పత్రములను పంపడం గ్రాంటు అందుకొన్న అధికారి బాధ్యత. కానీ, కొన్ని జిల్లాలలో వినియోగ ధృవీకరణ పత్రములు క్రింద చూపిన విధంగా పెండింగు ఉన్నట్లుగా ఆడిటు నందు గమనించబడినది. వినియోగ ధృవీకరణ పత్రములను సమర్పించకపోవడం అనేది తదుపరి గ్రాంటు మంజూరు విషయంలో ఆవరోధం అవుతుంది.

| క్రమ సంఖ్య | జిల్లా పేరు | వినియోగ ధృవీకరణ పత్రముల పెండింగు నెం | నిమగ్నమైన మొత్తము (రూ. లక్షలలో) |
|---|---|---|---|
| 1 | గుంటూరు | 1 | 7.09 |
| 2 | కృష్ణా | 2 | 2.80 |
| 3 | నిజామాబాదు | 10 | 8.20 |
| 4 | పశ్చిమ గోదావరి | 1 | 5.5 |
| | మొత్తము | | 23.69 |

## 15. పెండింగు లో ఉన్న సర్ఛార్జి చేసిన మొత్తాల వసూలు

20.1.  ÏŸ¶ë¡µë†ÈÈªø §·«µÛë  ™º˜¿ ú¶˜ÛÏ 1989 ¨Îþº ¬Å¯¶þ¶¿ 10 ¥¶õ§º¦¶õ¿ ¡µë¤¶¿œ¶í „œ¶à§¶¿í þÆÏ: 130  §ºá ¶ ¥¶õ§º¦¶õ¿ ¡µë›¸®»  ¶ ª·– œÈ†½ 08-09-2000 ¨Î ü·§½ úÈ¬¹þ¶ §·«µÛë  ™º˜¿ ª·– þº£ÏŸ¶þ¶¨¨Îþº 9 ©¶ þº£ÏŸ¶þ¶ ¡µë ·§¶¥¶õ¿, ü»¨¸ì  ¶ëÏŸ·¨¦¶õ ¬µÏ¬µá þºŸ¶¿¨  ¶¿ þ¶«µÛÏ  ¶¨ ¶™·þº º £¸Ÿ¶¿ê¨Êþ¶ ©·§º¡É ¬µ§·×§ýØ úÈ¦¶õ ¶¨ ÕŸº ·§¶Ï §·«µÛë  ™º˜¿ ª·– ¬µÏú·¨ ¶¿¨¿  ¶¨» º¦¶õ¿þ·ä§¶¿.  ©ºŸ¶Ï ·þÈ

§·«µÛë  ™º˜¿ ª·– ¬µÏú·¨ ¶¿¨¿ ¬µ§·×§ºØº ¬µ§ºÛ¢¹ È˜¿ì ü·§½

úÈ¬µ¿àþ·ä§¶¿.

20.2. ఒక సారి సర్ఛార్జి సర్టిఫికేటు జారీ చేసిన తరువాత సర్ఛార్జి చేయబడిన వ్యక్తి అది అందుకొన్న 60 రోజులలోగా సదరు మొత్తాన్ని జమ చేయడం లేదా ప్రభుత్వమునకు సంబంధిత విషయమై వివరణ ఇవ్వాలి.

20.3. సర్ఛార్జి చేయబడిన వ్యక్తి సదరు మొత్తాన్ని జమ చేయక లేదా ప్రభుత్వమునకు వివరణ ఇవ్వకుండా ఉన్న పక్షంలో సర్ఛార్జి చేసిన సర్టిఫికేట్లను, సర్ఛార్జి చేసిన అధికారి, సంబంధిత జిల్లా కలెక్టరుకు భూమి శిస్తు బకాయిలు వసూలు చేసే విధంగా వసూలు చేయడానికై తగు చర్య నిమిత్తము పంపవలసి ఉంటుంది.

20.4. జిల్లా గ్రంధాలయ సంస్థ, అనంతపురము- అనంతపురం జిల్లా రూ.30,238/- తో ప్రమేయం ఉన్న 8 సర్ఛార్జి సర్టిఫికేట్లు పెండింగులో ఉన్నట్లు ఆడిటు నందు గమనించబడినది.

## 16. ఇతరములు

21.1. జిల్లా గ్రంధాలయ సంస్థ, చిత్తూరు జిల్లా

**¡¹Ïû¶þ¶¿- „†Íê¶ ©º§¶¥¶õ› úÈ¬¹þ¶ ©·§º º úÆ¨»ìÏú»þ¶ ¡¹Ïû¶þ¶¿, ·ë˜¿ê˜¾¨¿- ·ëÏ˜¿ §½ ‚Ï£§ýð úÈ¦¶õ¶ ±Í©¶™¶Ï-œ¶ ¶¿ ú¶§¶ê þº¥ºõœ¶àÏ - §¶Á.24,47,867/-**

ఈ ఏడాది లో జిల్లా గ్రంధాలయ సంస్థ నిధుల నుంచి రూ.24,47,867/- మొత్తాన్ని పదవీవిరమణ చేసిన జిల్లా గ్రంధాలయ సంస్థ ఉద్యోగులకు పింఛను, గ్రాట్యుటీ నిమిత్తం చెల్లించినట్లుగా ఆడిటు నందు గమనించబడినది. పై వ్యయాన్ని ప్రభుత్వ గ్రాంటు నుంచి ఖర్చు చేయవలసి ఉంది. పై విధంగా చెల్లించిన మొత్తాన్ని గ్రాంటు రూపంలో పబ్లిక్ లైబ్రరీస్ డైరెక్టరు, హైదరాబాదు నుంచి పొంది జిల్లా గ్రంధాలయ సంస్థ నిధులకు రీఇంబర్స్ చేయాడానికి తగు చర్య తీసుకొనవలసి ఉంది.
(ఆడిటు నివేదిక పేరా నెం: 9)

21.2. జిల్లా గ్రంధాలయ సంస్థ- కాకినాడ, తూర్పు గోదావరి జిల్లా
కంప్యూటర్ కొరకు చెల్లించిన మొత్తము - కంప్యూటర్ అందుకోకపోవడం- తగు చర్య నిమిత్తం- రూ.79,800/-

**ü»¨¸ì  ¶ëÏŸ·¨¦¶õ ¬µÏ¬µáá,  · ºþ·™¶ ©·§º „¡µ¦Æõ¸ ·§¶âÏ  ¶Ï¡µÂê˜§ý  Ë§¶ Ê ©Íú¶§ý þÆÏ:3734 /03-2004 ¨Î §¶Á.79,800/- ™·ë úÈ¬¹ ‡¡¹¹˜Æ ·ä¨ü¾ ¬µ§½í¬Å¬ø ¨»¥ºõ˜Æ™ý ¥ÈõþÈÈü»Ï ý ™Ê§Æ ¶Û§¶¿ ¶¿ úÆ¨»ìÏú»þ·§¶¿.  ·þ½, ¬µ†¶§¶¿  ¶Ï¡Åþ½  ™º˜¿ ¡µÂ§ºà Õ¦Èõê©¶§¶ ¶¿  ¶Á™·  ¶Ï¡µÂê˜§ý þ¶¿ ¬µ§¶¢µ§· úÈ¦¶õ¨ÈÈ†¶¿.**
(ఆడిటు నివేదిక లోని పేరా నెం: 14(2))

21.3 జిల్లా గ్రంధాలయ సంస్థ - కరీం నగర్ జిల్లా

**±·œ¶ ©·§·à ¡µœºë ¶¨¿, †ºþ¶ ¡µœºë ¶¨¿, Õ¥¶õé ¶±Í©¶™¶Ï-Õ¤¶êÏœ¶§¶¥¶õ¿- §¶Á. 4,33,889/-**

జిల్లా గ్రంధాలయ సంస్థ మరియు అన్ని శాఖలకు పీరియాడికల్స్ నిమిత్తం మొత్తము రూ.433889/- లు ఖర్చు చేసినట్లుగా ఆడిటునందు గమనించడమైనది. కానీ, పాత వార్తాపత్రికలు, పుస్తకములు అమ్మడం జరగలేదు. ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ లైబ్రరీస్ చట్టం 1960 లోని సెక్షను 13 క్రింద పాత పత్రికలు, వార్తా పత్రికలు అమ్మవలసి ఉంది.

కనుక పాత పత్రికలు, దినపత్రికలు అమ్మి, వచ్చిన ఆదాయాన్ని గ్రంధాలయ నిధులకు జమ చేయడానికై తగు తక్షణ చర్యలు తీసుకొనవలసినది.

(ఆడిటు నివేదిక పేరా నెం:10 (1))



హైదరాబాదు,
తేది. 18-01-2008

సంచాలకులు,
రాష్ట్ర ఆడిటు శాఖ,
ఆంధ్ర ప్రదేశ్, హైదరాబాదు.

--0--

# పార్టు-బి

## జిల్లా గ్రంథాలయ సంస్థల ఖాతాల పట్టికలు

©
సంచాలకులు, రాష్ట్ర ఆడిటు శాఖ,
ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు
2008

సంచాలకులు రాష్ట్ర ఆడిటు శాఖ, ఆం.ప్ర., హైదరాబాదు వారిచే ప్రచురించబడి మద్దాల యిండస్ట్రీస్ హైదరాబాదు వారిచే గుంటూరు నందు ముద్రించబడినది.